సంపుటము-VI-A
నెం. - 2

23 సెప్టెంబర్, 1996
సోమవారం
శక సం. 1918,
అశ్వని - 1

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1.	సభా కార్యక్రమము వాయిదా తీర్మానం గురించి	93
2.	ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు	93
3.	స్వల్ప వ్యవధి ప్రశ్న-వాగ్రూప సమాధానములు	124
4.	జీరో అవర్	130
5.	అర్జీల సమర్పణ	142
6.	సభా కార్యక్రమము.	145
7.	పురపాలక శాఖ మంత్రి ప్రకటన: ఇళ్ళ నిర్మాణములను క్రమబద్ధీకరణ చేయు విషయం గురించి	146
8.	రూలు-304 క్రింద ప్రభుత్వము ధృవీకి విషయము: తుంగభద్ర ఎగు రిజర్వాయరుకు నీటిని కేటాయించవలసిన ఆవశ్యకతను గూర్చి.	[illegible]
9.	అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ నివేదిక (సమర్పించబడినది)	178

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1997

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి
		శ్రీ ఎం. రాజయ్య
		శ్రీమతి వై. సీతాదేవి
		శ్రీ జి. అప్పల సూర్యనారాయణ
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి.వెంకటేశన్
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ బి.సుబ్బారావు
		శ్రీ ఎన్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి.శర్మ
		శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనీభాయి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి.డేవిడ్ జ్ఞానం
		శ్రీ ఖాజా మొహియుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎన్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
చీఫ్ రిపోర్టర్		శ్రీ పి.కాశిరాజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఎనిమిదవ సమావేశము – ఇరవైమూడవ రోజు)

సోమవారం 23, సెప్టెంబర్, 1996

(సభ ఉదయం 8.30 గంటులకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానం గురించి

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, I have given an Adjournment Motion regarding looting of shops and killing of three people.

Mr. Speaker:- I have received an Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi with regard to looting, rioting and burning of shops of minorities in Bhainsa of Adilabad district.

Sri Asaduddin Owaisi:- Sir, in this, the Ruling Party Member Sri Narayana Rao Patel is involved. He is responsible for this.

Mr. Speaker:- I have disallowed it. If you want to say any thing, you say after the Question Hour.

Sri Asaduddin Owaisi:- Is it a Special Mention after the Question Hour?

Mr. Speaker:- Yes.

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

COASTAL ZONE REGULATORY MANAGEMENT PLAN

211. *3461. O: Sarvasri M.Shashidhar Reddy (Sanathnagar), D.Nagender (Asifnagar), K.Rambhupal Reddy (Panyam),

60-863-1

K.R.Suresh Reddy (Balkonda), E.Pratapa Reddy (Atmakur):- Will the MINISTER FOR FORESTS AND ENVIRONMENT be pleased to state:

(a) whether it is a fact that a Coastal Zone Regulatory Management Plan has been prepared by the State Government;

(b) if so, the salient features thereon; and

(c) the steps being taken to implement the plan?

Minister for Environment and Forests (Dr. N.Janardhan Reddy):- (a) Yes, Sir, and it is awaiting the approval of the Govt. of India.

(b) A detailed note is placed on the table of the House.

(c) The instructions of Govt. of India on constitution of Coastal Zone Management Authority for implementing the Notification are awaited. Meanwhile, the District Collectors (Competent Authorities) at District level are implementing the Notification as per the plans and coordinated by Shore Area Development Authority at State level.

COASTAL REGULATION ZONE SALIENT FEATURES

Coastal Regulation Zone consists of the coastal stretches of seas, bays, estuaries, creeks, rivers and back waters which are influenced by tidal action upto 500 meters from High Tide Line (HTL) and the land between Hi Tide Line and Low Tide Line (LTL).

CLASSIFICATION OF COASTAL REGULATION ZONE:- The ontire Coastal Regulation Zone in this country is divided into four zones. Out of four zones, three zones are relevent in the case of Andhra Pradesh.

C.R.Z-I:- Areas that are ecologically sensitive, such as national parks, marine parks, sancuaries, reserve forests, wild life habitats, mangroves, coral/coral reefs, areas close to breeding and spawning, grounds of fish and other marine life, areas of outstanding natural beauty/ historical heritage areas, areas rich in genetic diversity, areas likely to be inundated due to rise in sea level consequent upon global warming areas between Low Tide Line and High Tide Line and such other areas as declared by Central and State Governments.

C.R.Z-II:- The areas falling within the municipal limits or in other legally designated urban areas which is already substantially built up and which have been provided with draingae and approach roads and other infrastructual facilities, such as water supply sewage mains.

C.R.Z-III:- Areas that are reletively undisturbed and those which donot belong to either category I or II area included under this category. The areas upto 200 meters from the High Tide Line (HTL) is to be earmarke as ""No Development Zone" within this catergory.

PREPARATION OF COASTAL ZONE MANAGEMENT PLANS:- The above plans are prepare dist-wise in consultation with the District Collectors concerned, the Coastal Zone Management Plans are prepared duly marking the 500 meters line on village maps of 4" = 1 mile or 8" = 1 mile which are available with survey and Land Records department in the Districts. The original 500 meters line was marked on (1:25,000) scale, toposheets by obtaining High water line from IRS, LISS-II and Spot-MLA data. The data on different CRZ categories, survey number-wise and their extents were prepare village-wise and consolidated for Mandal and District level information.

The District-wise CRZ categories for the State of Andhra Pradesh is submitted in the following table.

Sl. No.	Name of the District	Length of the coast line (in KMs)	Area under CRZ-I (in Sq. KMs)	Area under CRZ-II (in Sq. (KMs)	Area under CRZ-III (in Sq. KMs)	Area under No Dev. zone in CRZ III(in Sq. Kms)	Total area under CRZ (in Sq Kms)
1	2	3	4	5	6	7	8
1.	Srikakulam	300	9.40	-	139.51	32.51	148.91
2.	Vizianagaram	29	2.35	-	10.29	3.66	12.64
3.	Visakhapatnam	136	47.86	6.77	102.54	50.35	157.17
4.	East Godavari	161	122.95	4.71	181.47	15.67	309.13
5.	West Godavari	20	231.77	14.21	220.31	142.94	466.29
6.	Krishna	111	236.89	1.73	-	685.72	1010.42

7.	Guntur	43	100.15	-	404.73	311.08	504.88
8.	Prakasham	105	17.08	-	234.94	145.51	252.02
9.	Nellore	169	353.21	-	457.63	215.49	810.84
TOTAL		**974**	**1121.66**	**27.42**	**2525.66**	**1602.94**	**3674.73**

The plans thus prepared were presented before the Task Force Committee constituted by Govt. of India on 19-6-1996. The Task Force Committee has recommanded the Coastal Zone Management Plans of Andhra Pradesh to Govt. of India for approval with conditions such as:-

i. It was decided that rural areas which are not part of decignated municipal/ urban area need to categorised as CRZ-III.

ii. It was decided that CRZ-II classification cannot be done for new proposed urban areas.

iii. All un-inhabite Islands will be classified as CRZ-I category.

iv. It was decided that the sand dunes will be demarcated as CRZ-I area.

v. As regards, Bhimunipatnam all the heritages areas would be classified as C.R.Z.I.

vi. The reserve forsts areas would be classified as CRZ-I.

vii. For rivers, creeks and backwaters, the CRZ will be of 500 meters on either sides from H.S.L.

viii. Any new spitn or Islands that may be formed will be classified as CRZ-I category.

As a result of this, the area under CRZ-II will be further reduced with consequental increase in CRZ-III which will be communicated at the time of approval by the Govt. of India probably by the end of september, 1996.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- అధ్యక్షా, మనకుండే ఈ ప్రాంతం ఇంచుమించు 1000 కిలోమీటర్ల తీరప్రాంతం చాలా డెలికేట్‌గా వుంది. ఇక్కడ వున్న యుకోలాజికల్ బాలెన్స్‌ను కాపాడటానికి 1991లో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. 1994లో నేను పర్యావరణ శాఖను నిర్వహించినప్పుడు జిల్లా కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌ను పెట్టి 3 నెలలలోపు దీనిని కేంద్రానికి పంపమని చెప్పడం జరిగింది. 1994 జూన్‌లో ఈ విషయం జరిగింది. అయితే ఇప్పుడు మంత్రిగారు తమ సమాధానంలో ఇది కేంద్ర ప్రభుత్వానికి జూన్, 1996లో పంపించినట్లుగా చెప్పారు. అంటే ఈ విషయంలో

చాలా జాప్యం జరిగిన మాట వాస్తవం. ఇందులో 3 కేటగిరీలు వున్నాయని మంత్రి గారు చెప్పారు. కోస్తా రెగ్యులేషన్ జూన్ 1, 2, 3. ఆ వివరాలన్నీ ఇక్కడ నోట్‌లో వున్నాయి. దానిని సెంట్రల్‌కు పంపించి అప్రూవల్ కోసం చూస్తున్నా మన్నారు. రూరల్ ఏరియాలలో Which are not part of the designated coastal and urban areas are to categorised under Category-3. దీంట్లో హైటైడ్ లైన్ 200 మీటర్ల వరకు వున్న ప్రాంతాలను ఈ జోనులో అభివృద్ధి జరుగని ప్రాంతాలుగా గుర్తించి డెవలప్‌మెంట్ చేయాలని ప్రత్యేకించి ప్రతిపాదించారు. మరి యిది ఏవిధంగా సాధ్యపడుతుంది? ఇప్పటికంటె గతంలో తుపానులు వచ్చిన ప్రాంతాలు, హైటైడ్ లైన్ నుంచి 500 మీటర్ల వరకు వెనుకకు ప్రవహించే జలాలు, హైటైడ్ లైన్‌కు లోటైడ్ లైన్‌కు మధ్య వున్న భూమి మున్నగునటువంటి ప్రాంతాలు చేరి వుంటాయి. వాటిని ఎలా డెవలప్ చేస్తారు? ఇది సాధ్యం అవుతుందా? It is decided that CRZ-II classification cannot be done for new proposed urban areas. What are these new proposed urban areas? మీరు సి.ఆర్.జోనును రెండు కేటగిరీలు చేయలేకపోయే పరిస్థితి వుంది. I think it will defeat the very purpose of this Plan. దీనికి కూడా మంత్రిగారు వివరణ యివ్వాలి. అంతే గాకుండా, భీమునిపట్నానికి All the heritage areas will be classified as CRZ-I. ఆవిధంగా అక్కడ నుంచి ఇసుక తీసుకు పోతున్నారు. మరి అలా ఇసుకను తీసుకుపోకుండా ఏవిధమైన కంట్రోలింగు చర్యలు తీసుకుంటారని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. అలాగే షోర్ ఏరియాను, ఈ ప్లాను ఇంప్లిమెంటు చేయడానికి They are awaiting the approval for constitution of Coastal Zone Management Authority. నేను అడిగేదేమంటే మనకు యిప్పుడు వున్న షోర్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి పనిలేదు. బడ్జెటులో కేటాయింపులు లేవు. దాని ఆఫీసు అద్దె కట్టడానికి కూడా డబ్బు లేని పరిస్థితి వుంది. మరి ''సాడా'' కాకుండా మళ్లీ ప్రత్యేకంగా యింకొక కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీని నెలకొల్పడంలో మీ ఉద్దేశ్యం ఏమిటని తమ ద్వారా మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సూచించిన ప్రకారం ఈ కోస్టల్ మేనేజ్‌మెంట్ అథారిటీ అన్నదానిని ఏర్పరచాము. ఇంతకు ముందు షోర్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ వున్నది. దీనికి ఒక పూర్తి స్వరూపం యివ్వడం కోసం మేము ప్రయత్నం చేస్తున్నాము. తరువాత సి.ఆర్.జడ్. నుంచి లో టైడల్ లెవల్ నుంచి మధ్య వున్న స్లేస్‌లో కాకుండా హిస్టారికల్ స్లేసెస్, రిజర్వుడు ఫారెస్టు గానీ, నేషనల్ పార్కులుగానీ, మరేన్ పార్కులుగానీ ఈ సి.ఆర్.జడ్.లో వున్నాయి. భీమునిపట్నంలో ఇసుక తీసుకుంటున్నారు అన్నారు. అలా తరలించడం జరగడంలేదు. తరలించకుండా తగు చర్యలు తీసుకుంటాము. అలాగే నో డెవలప్‌మెంట్ జోన్ క్రింద 200 మీటర్ల from the high tide level వుంది. ,దాని గురించి ఏమి చర్యలు తీసుకుంటారని అడిగారు. ఇప్పుడు ఈ ఏరియాలలో సర్వే నంబర్‌వైడ్‌గా టోటల్ ఇన్వర్మేషన్ వుంది. ఈ మ్యాటర్ కోర్టులో వుంది. దీనికి సుప్రీంకోర్టు జడ్జిమెంటు యిచ్చిన తరువాత చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- దీనిని మీరు కంటిన్యూ చేస్తారా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:- అధ్యక్షా, దీనికి సెంట్రల్ నోటిఫికేషను వుంది. దాని ప్రకారం ఈ ''సాడా'' ను కోస్టల్ మేనేజ్‌మెంట్ అథారిటీని మర్జ్ చేసి ఒక యూనిట్‌గా తీసుకొని రెగ్యులేట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాము.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, కోస్తా ఆంధ్రలో ప్రాన్ కల్చర్‌మీద సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కొన్ని నిషేధాలు వున్నాయి. మరి సుప్రీంకోర్టు ద్వారా మీకు యింతలోపు ప్రాంతాలలో యివి పెట్టకూడదనే ఆర్డర్స్ వచ్చాయా? సముద్ర తీర ప్రాంతంలో 500 మీటర్ల లోపు ఈ ఇండస్ట్రీలు ఎస్టాబ్లిష్ చేసినట్లయితే పాల్యూషన్ చుట్టుప్రక్కల ప్రాంతాలకు ఏర్పడడానికి కారణం అవుతుంది. మరి ఈ విషయంలో తమరు దీని మీద ఏవిధమైన యాక్షను తీసుకుంటున్నారు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఈ విషయంలో ఇంటిరిం డైరెక్షను సుప్రీంకోర్టు యిచ్చింది. రిట్ పిటిషన్ నెంబర్ 561/94 The State Governments and Union Territories are further directed not to give any fresh licences or permissions for setting up establishments of any aqua farms in their respective States till further orders. సుప్రీంకోర్టు క్లియర్‌గా డైరెక్షను యిచ్చింది. జడ్జిమెంటు వచ్చిన తరువాత ఈవిధంగా పాల్యూషన్ ఏర్పడేట్లుగా ఏవైనా ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయబడినట్లయితే వాటిపైన తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

రామచంద్రాపురంలో గ్రంథాలయ భవనం

212-

*2627- సర్వశ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనవర్తి), జి. వీరశివారెడ్డి (కమలాపురం) పంచాయతీ రాజ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రామచంద్రాపురంలో రూ. 3,50,000/- ల అంచనా ఖర్చుతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించడం కోసం మెదక్ జిల్లా గ్రంథాలయ సంఘం వారు 1991-92లో రూ. 1,55,000/- ల మొత్తాన్ని మంజూరుచేసి, విడుదల చేశారా;

(ఆ) కోహిర్ వద్ద కూడా రూ. 3,50,000/- ల అంచనా ఖర్చుతో గ్రంథాలయ భవనాన్ని నిర్మించడం కోసం పైన పేర్కొన్న మెదక్ జిల్లా గ్రంథాలయాల సంఘంవారు 2 లక్షల రూపాయల మొత్తాన్ని మంజూరుచేసి, విడుదల చేశారా;

(ఇ) నిధుల కొరత వల్ల ఆ రెండు భవనాలు ఈనాటికీ అసంపూర్తిగానున్నవా;

(ఈ) అయినచో, ఆ గ్రంథాలయ భవనాలను పూర్తిచేయుటకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందా?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):- (అ) అవునండి. రూ. 3.50 లక్షల అంచనా వ్యయంతో రామచంద్రాపురం వద్ద గ్రంథాలయ భవన నిర్మాణాన్ని చేపట్టడానికి 31.3.1993 తేదీన నెం.509350 చెక్ ద్వారా రూ. 1.5

లక్షల మొత్తాన్ని గ్రంథాలయ సంఘం కార్యదర్శి విడుదల చేశారు.

(ఆ) అవునండి. రూ. 3.50 లక్షల అంచనా వ్యయంతో కోహిర్ వద్ద గ్రంథాలయ భవన నిర్మాణాన్ని చేపట్టడానికి 19.3.1993 తేదీన నెం.695413 చెక్ ద్వారా రూ. 2.00 లక్షల మొత్తాన్ని గ్రంథాలయ సంఘం కార్యదర్శి విడుదల చేశారు.

(ఇ) అవునండి. నిధుల కొరత వల్ల సదరు గ్రంథాలయ భవనాలు రెండు ఇప్పటివరకు పూర్తికాలేదు.

(ఈ) ఈ రెండు గ్రంథాలయ భవనములు జిల్లా గ్రంథాలయ సంస్థ, మెదక్ వారికి సంబంధించినది. ప్రభుత్వమునకు సంబంధము లేదు. ఈ రెండు భవనములు, వనరుల అనుకూలతను బట్టి పూర్తిచేయబడును.

8.40 ఉ.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, మనందరికి తెలుసు గతంలో గ్రంథాలయ ఉద్యమాలు నడిచాయి. ఇవాళ వీటి వల్ల నిరాశక్తత కనిపిస్తా వున్నది. ఒక 5 సంవత్సరాల కాలంలో 1.50 వేల రూపాయలు, 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి భవనాలు నిర్మిస్తున్నారు. సరిపడ నిధులు లేకపోవడం వల్ల భవనాలు మధ్యలో ఆగిపోయినాయి. ఈ సంవత్సరం అయినా ఆ భవనాలను పూర్తిచేసేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటుంది?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ గ్రంథాలయ సంస్థలు అనేవి అటానమస్ బాడీస్. పంచాయతీరాజ్ డిపార్టుమెంటు ఎగ్జిక్యూటివ్ అథారిటీ వాళ్లు డబ్బు ఇస్తేనే మేము ఖర్చుపెడతాము. బిల్డింగులు పూర్తి అయిపోయినాయి. ప్లాస్టింగ్ మరియు షెట్టర్సు బిగించాలి. We will pursue the matter with the Grandalays Samstha and see that the required amount is released and the building is completed.

శ్రీ జి. వీరశివారెడ్డి:- అధ్యక్షా, గ్రంథాలయ భవనాలకు కొంత డబ్బు ఖర్చుపెడుతున్నాము. కొంత డబ్బు మిగిలిపోతావున్నది. గ్రంథాలయ సంస్థలు పుస్తకాల కొనుగోలుకే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నాయి. ఈ భవనాలు ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? గ్రంథాలయ సంస్థలకు ఏదైనా నిధులు కొరత వుంటే ప్రభుత్వం నుంచి భర్తీ చేసి ఏమైనా చేస్తారా?

Mr. Speaker:- It has been answered.

రిక్షా కార్మికులకు భీమా పథకం

213-

*2798- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), కె. రామకృష్ణ (అనంతపురం), కె. భిక్షం (బూర్గంపాడ్), జి. మల్లేష్ (ఆసిఫాబాద్), ఎం. ఆంజనేయులు (పెందుర్తి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), పి. రామస్వామి (మహారాజ్‌గంజ్), సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) రాష్ట్రంలో డ్రైవర్లు, రిక్షా కార్మికులకు ఏదైనా ప్రత్యేక భీమా పథకాన్ని ప్రవేశ పెడుతున్నారా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. శ్రీహరి):- (అ) ఈ పథకం రిక్షా కార్మికులకు లేదండి. అయితే, ఆటో రిక్షా డ్రైవర్లకు, ప్రయివేటు రంగంలోని రవాణా వాహనాల డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుంది.

(ఆ) (I) రిక్షా కార్మికుల విషయంలో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(II) రాష్ట్రంలోని ఆటో రిక్షా డ్రైవర్లందరికి 1-4-1994 తేదీ నుంచి ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

(III) ప్రయివేటు రంగంలోని రవాణా వాహనాల డ్రైవర్లకు 1996 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఇన్సూరెన్సు పథకాన్ని ప్రవేశపెట్టింది.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, సమాజంలో అత్యంత పేదలుగా వుండి కష్టజీవులుగా పేర్కొంటున్న రిక్షా కార్మికుల విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించిందా? ప్రభుత్వం దగ్గర రిక్షా కార్మికుల సమగ్రమైన సమాచారం ఉందా? మన రాష్ట్రంలో ఎంతమంది రిక్షా కార్మికులు వున్నారు? రిక్షా కార్మికులు బ్యాంక్స్ ద్వారా కాని, సహకార సంఘాల ద్వారా కాని అద్దెకు తీసుకొని రిక్షాలు నడుపు తున్నారు. వీళ్లకి రిక్షాలు ప్రొవైడ్ చేయడానికి ఏమైనా పథకం ప్రవేశపెడుతున్నారా? రిక్షా స్టాండు కాని, షెడ్సు కాని లేవు. కనీసం మునిసిపాలిటీస్‌లో కాని, కార్పొరేషన్సులో కాని రిక్షా కార్మికులకు స్టాండ్సు, షెడ్సు ఏర్పాటు చేస్తారా? రిక్షా కార్మికులకు ప్రత్యేకంగా ఇళ్ళ కాలనీలు నిర్మించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటున్నదా?

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వున్న రిక్షా కార్మికుల సమగ్రమైన సమాచారం ప్రభుత్వం దగ్గర వున్నది. లక్షా 50 వేల మంది ఈ వృత్తిపైన ఆధారపడి జీవిస్తున్నారు. 1994-95లో దీనిపైన సమగ్రమైన సర్వే చేయడం జరిగింది. ఆ సర్వే ప్రకారం ఒక లక్షా 51 వేల మంది రిక్షా కార్మికులు వున్నారు. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీతో కలిసి భీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. 1990-94 సంవత్సరాల మధ్య రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 21 లక్షల 68 వేల రూపాయలు తన వాటా క్రింద ప్రీమియం చెల్లించడం జరిగింది. కాని 4 సంవత్సరాల కాలంలో వీటి క్లెయిమ్ మొత్తం 87 వేల రూపాయలు అని రికార్డ్సు ద్వారా తెలిసింది. కాబట్టి ఈ పథకం ద్వారా రిక్షా కార్మికులు లాభం పొందే బదులు ఇన్సూరెన్సు కంపెనీలే లాభం పొందుతున్నాయని భావించి 1994 సంవత్సరంలో ఈ పథకాన్ని రద్దుచేసి ఎక్స్‌గ్రేషియాను ప్రవేశపెట్టడం జరిగింది. రిక్షా కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వాళ్ళకి 20 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని 1994 సంవత్సరంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెటులో ఎక్స్‌గ్రేషియా పేమెంటు గురించి 8 లక్షల రూపాయలు ప్రొవైడ్ చేయడం జరిగింది. రిక్షా కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే ఎక్స్‌గ్రేషియా పేమెంటు 20 వేల రూపాయలు చెల్లిస్తామని

మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, రిక్షా కార్మికులకు గతంలో నిక్కరు, షర్టు ఇచ్చేవారు. మళ్లీ ఆ పథకం పునఃప్రవేశ పెడతారా? రిక్షా కార్మికులకు ప్రత్యేకంగా పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించిన విధంగా తప్పనిసరిగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, గతంలో బట్టలు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- ఇవ్వడంలేదని చెప్పారు. మంత్రిగారు పరిశీలిస్తున్నామని చెప్పారు.

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, గతంలో 2 సంవత్సరాలు మాత్రమే దుస్తులు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. ఈ సంవత్సరం కూడా దుస్తులు ఇచ్చే ఉద్దేశంతో బడ్జెటులో 50 లక్షల రూపాయలు ప్రొవిజన్ పెట్టాము, ఈ సంవత్సరం దుస్తులు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, రిక్షా కార్మికులు ఎంతమంది చనిపోయినట్లు మీ దగ్గర అప్లికేషన్లు అందాయి. రిక్షా కార్మికులు చనిపోతే డెత్ సర్టిఫికెటు తీసుకురావాలంటే కొద్దిగా తిరగడానికి కష్టం అవుతుంది. అది లేకుండా చేయాలి. ఇప్పటిదాకా చనిపోయిన వాళ్లు ఎంతమంది తెలియచేశారు. అర్గనైజ్డ్ సెక్టారులోని వర్కర్సుకు ఇ.ఎస్.ఐ. హాస్టటల్సు వున్నాయి. అదేవిధంగా అన్ అర్గనైజ్డ్ సెక్టార్సులో వనిచేస్తున్న రిక్షా కార్మికులకు వైద్య సౌకర్యాలు కల్పించడానికి ఏదైనా స్కీమ్సు పెట్టినారా? రిక్షా కార్మికులు 45, 50 సంవత్సరాలు వస్తే రిక్షా తొక్కలేని పరిస్థితులలో వుంటారు, కాబట్టి వారికి ఏదైనా పెన్షన్ ఏర్పాటు చేస్తారా? ప్రయివేటు వెహికల్సు నడిపే డ్రైవర్సు యాక్సిడెంటులో చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇస్తారా? దానికి ఎంత డబ్బు కేటాయిస్తారు? ఆటో డ్రైవర్సు చనిపోతే వారికి ఎంత డబ్బు కేటాయిస్తారు?

8.50 ఉ. **Sri K.Srihari:-** Sir, the latter part of the question of Hon. Member Sri P.Janardhan Reddy has to be answered by the Transport Department. రిక్షా పుల్లర్స్‌కు సంబంధించి నేను సమాధానం చెబుతాను. ఎక్స్‌గ్రేషియా పేమెంట్ అంటే అందుకు ఎం.ఆర్.ఓ. డెత్ సర్టిఫికేట్ ఇవ్వాలి, సాంక్షనింగ్ అథారిటీ కలెక్టర్. ఇక అనారోగ్యానికి గురయితే ఏమి ఇస్తున్నారని అడిగారు. అనారోగ్యానికి గురైనప్పుడుగానీ, ఇతరత్రా కాలుగానీ, చెయ్యిగానీ పోయినప్పుడు 10 వేలు ఇవ్వడానికి దీనిలో ప్రొవిజన్ పెట్టామని మనవి చేస్తున్నాను. ఇక రిక్షా కార్మికుల అప్లికేషన్స్ ఎన్ని పెండింగులో వున్నాయని ఇంకో ప్రశ్న అడిగారు. ఇదివరకు ఎక్స్‌గ్రేషియా పేమెంటుకు ఉత్తర్వులు జారీచేయలేదు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో 8 లక్షల రూపాయలు పెట్టాం. బడ్జెట్ ఆమోదింపబడిన తరువాత ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుంది. అప్పటినుంచి ఇది అమలులోకి వస్తుందని తెలియ జేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- గతంలో చనిపోయిన వారికి ఇస్తారా? అప్లికేషన్స్ ఎన్ని పెండింగులో వున్నాయి?

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ ఆమోదింపబడిన తరువాత పేమెంట్ చేస్తామంటున్నారు.

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, ఇప్పటివరకు ఈ పథకం అమలులో లేదు కాబట్టి అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేయలేదు. బడ్జెట్ పాసైన తరువాత ఉత్తర్వులు జారీచేసి అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేస్తాం. ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తాం...

మిస్టర్ స్పీకర్:- ఇంతకు ముందు చనిపోయిన వారికి కూడానా?...

శ్రీ కె. శ్రీహరి:- ఇంతకు ముందు చనిపోయిన వారికి కాదు, ఇది ప్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో మాత్రమే అమలులోకి వస్తుంది...

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీకి 21 లక్షలు కట్టారు...

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, 1990 నుంచి 1994 వరకు 21 లక్షల 62 వేల రూపాయల మేరకు ప్రీమియం కడితే 13 క్లెయిమ్స్ మాత్రమే వచ్చాయి. వారికి 82 వేల రూపాయలు మాత్రమే పేమెంట్ చేయడం జరిగింది. ఆ పీరియడ్‌కు సంబంధించిన అప్లికేషన్స్ పెండింగులో లేవు. ఇప్పుడు బడ్జెట్ పాసైన తరువాత మాత్రమే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుంది. ఆ తరువాత వచ్చిన కేసులలో మాత్రం ఎక్స్‌గ్రేషియా పేమెంట్ చెల్లించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- ఇది రిక్షా కార్మికులకు సంబంధించిన విషయం. గతంలో ఆటో రిక్షా డ్రైవర్లకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. కాబట్టి రిక్షా కార్మికులకు కూడా బీమా పథకాన్ని ప్రవేశపెట్టమని మేము కోరుతున్నాం. యాక్సిడెంట్లు అవుతుంటాయి కాబట్టి ఈ పథకాన్ని ప్రవేశపెట్టండి.

మిస్టర్ స్పీకర్:- ప్రవేశపెట్టారు.

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, 1990 నుంచి 1994 వరకూ రిక్షా కార్మికులకు భీమా పథకం అమలులో వుండేది. ఆ నాలుగు సంవత్సరాల కాలంలో ఇన్స్యూరెన్స్ ప్రీమియం కొరకు స్టేట్ గవర్నమెంట్ షేర్ క్రింద 21 లక్షల 62 వేల రూపాయలు చెల్లించడం జరిగింది. అయితే ఆ నాలుగు సంవత్సరాల కాలంలో 13 క్లెయిమ్స్ మాత్రమే వచ్చాయి. వాటికి 82 వేలు మాత్రమే చెల్లించడం జరిగింది. ఈరకంగా రిక్షా కార్మికుల కంటే ఎక్కువగా ఇన్స్యూరెన్స్ కంపెనీలకే బాగా వుపయోగం కలిగిందన్న ఆలోచనతో ప్రభుత్వం ఇన్స్యూరెన్స్ పథకాన్ని రద్దుచేసి ఎక్స్‌గ్రేషియా పేమెంట్ చేయాలని నిర్ణయించింది. అందుకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో 8 లక్షలు కేటాయించాం. ఒకవేళరిక్షా కార్మికుడు ప్రమాదంలో చనిపోతే వెంటనే 20 వేల రూపాయలు పేచేసే విధంగా ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా ప్రమాదంలో ఫిజికల్‌గా ఇన్‌కేవెబుల్ అయినా లేక రోగాలు వచ్చినా 10 వేల రూపాయలు చెల్లించే విధంగా పథకాన్ని రూపొందించడం జరిగింది. బడ్జెట్ పాస్ కాగానే ప్రభుత్వం

ఉత్తర్వులు జారీచేసి రిక్షా కార్మికులను ఆదుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఇలాంటి స్కీమును ప్రవేశపెట్టడం అభినందనీయమే. అయితే రిక్షా పుల్లర్లకు చాలా మందికి గుర్తింపులేదు. అందువల్ల వారికి ఐడెంటిటీ కార్డ్స్ ఇస్తే బాగుంటుంది. ఇక రెండవది రామారావుగారు వుండగా ''త్రొక్కేవాడికే రిక్షా'' అన్న పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. రిక్షా త్రొక్కేవారంతా దళితులు, బలహీన వర్గాలవారు కాబట్టి ప్రభుత్వం ఈ స్కీమును ప్రవేశపెట్టి రిక్షా కార్మికులకు సహాయం చేస్తుందా?

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, 1993-94లో రాష్ట్ర వ్యాపితంగా రిక్షా కార్మికులను గుర్తించడం జరిగింది. టోటల్‌గా స్టాటిస్టిక్స్ తీశాం, పట్టణాలలో రిక్షా కార్మికులకు ఐడెంటిటీ కార్డ్స్ ఇచ్చాం...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అందరికీ ఇవ్వలేదు, కొందరికే ఇచ్చారు...

శ్రీ కె. శ్రీహరి:- రిక్షా కార్మికులందరికీ ఐడెంటిటీ కార్డ్స్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం. ఈ స్కీమును అంటే ''త్రొక్కేవాడికే రిక్షా'' స్కీమును గతంలో ప్రవేశపెట్టిన మాట వాస్తవమే. ఇప్పుడు దీనిని అమలు చేయడం లేదు అన్నారు. దీని గురించి కూడా పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- రిక్షా కార్మికులు ప్రమాదంలో చనిపోతే 20 వేలు ఇస్తామని చెప్పారు. కాని యాక్సిడెంట్ అయి అతను జీవిత కాలం రిక్షా త్రొక్కడానికి పనికిరాకుండా పోతే 20 వేల రూపాయలు ఇస్తారా? ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు 1990 నుంచి భీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. అయితే ఇన్స్యూరెన్స్ ప్రీమియంను వాహనాల యజమానులతో కట్టిస్తారా లేదా ప్రభుత్వమే చెల్లిస్తుందా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రిక్షా త్రొక్కేవారు తరచుగా ఊపిరితిత్తుల వ్యాధులకు, టి.బి.కి గురయ్యే ప్రమాదం వుంది. అందువల్ల అలాంటి వారికి ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తారా? వారిని ఇ.ఎస్.ఐ. హాస్పిటల్‌కు పంపుతున్నారు, కాని అక్కడ సరిగా చూడడంలేదు. అందువల్ల వైద్య భీమా పథకాన్ని కూడా ప్రవేశ పెడతారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- 1994లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రిక్షా పుల్లర్స్‌ను ఐడెంటిఫై చేయాలన్న ఉద్దేశంతో ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ఐడెంటిఫై చేయడం జరిగింది. తదుపరి ఇన్స్యూరెన్స్ స్కీము కొరకు 21 లక్షల రూపాయలు యునైటెడ్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో జమ చేయడం జరిగింది. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయిపోయింది. అయినా రిక్షా పుల్లర్స్‌కు నయాపైసా ఇవ్వని పరిస్థితి వుంది. 1994లో వారికి టెర్రికాట్ యూనిఫాం సప్లయి చేయడం జరిగింది. అందువల్ల ఇప్పుడు కూడా టెర్రికాట్ యూనిఫాం సప్లయి చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదన వుందా? ఇక మెడికల్ ఇన్స్యూరెన్స్ గురించి చెప్పలేదు, అది కూడా ప్రవేశపెడతారా? ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో కాకుండా వేరే హాస్పిటల్స్‌లో కూడా ట్రీట్‌మెంట్ ఇప్పిస్తారా? ఇక ఇప్పటివరకూ ఎన్ని అప్లికేషన్స్ పెండింగులో వున్నాయంటే బడ్జెట్ ఇంకా పాస్ కాలేదన్నారు. వారికి వెంటనే సహాయాన్ని అందజేయాలి.

9.00 ఉ.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- అధ్యక్షా, మంత్రిగారు భీమా పథకానికి బదులుగా చనిపోయిన రిక్షా కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామంటున్నారు. గఫూర్ గారు చెప్పినట్లుగా ఈ రిక్షా కార్మికులు అంతా చాలావరకూ దళితులే. రిక్షా నడిపే సమయంలో వారు చనిపోయినప్పుడే ఈ పథకం వర్తిస్తుంది. అదే భీమా పథకం అయితే నేచురల్ డెత్ అయినా, వారి ఫ్యామిలీకి బెనిఫిట్ అవుతుంది. అంతేకాక కాయకష్టం చెయ్యలేని పరిస్థితిలో, వృద్ధాప్యంలో కూడా భీమా పథకం వర్తిస్తుంది. కనుక ఎక్స్‌గ్రేషియా కాకుండా భీమా పథకాన్ని వర్తింపచేసి, బలహీన వర్గాలకు జీవితాంతం ఉపయోగపడే విధంగా అవకాశం ఇవ్వాలి. 1985లో ఎన్.టి. రామారావుగారు ప్రవేశపెట్టారు. దాన్ని ఈరోజు కాదని కేవలం ఎక్స్‌గ్రేషియా ఇస్తామనడం సమంజసం కాదు. వారి కుటుంబాలకు జీవితాంతం పనికివచ్చేట్లు చెయ్యాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. శ్రీహరి:- ఈ సంవత్సరం దుస్తులకు గాను రూ. 50 లక్షలు బడ్జెటులో పెట్టాము. ఎక్స్‌గ్రేషియా కోసం కేటాయించడం జరిగింది. బడ్జెట్ పాస్ అయిన తరువాత...

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఇవన్నీ చెప్పడమే, చేసేదేం లేదు. రెండు సంవత్సరాలు అయింది ఈ ప్రభుత్వం వచ్చి.

శ్రీ కె. శ్రీహరి:- ఎక్స్‌గ్రేషియా, దుస్తులకు కేటాయించాము. మెడికల్ కేర్ గురించి, ఇతర విషయాల గురించి చెప్పారు. వాటినన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, చాలా మంది దళితులు, చిన్న వర్గాల వారు కనుక సాంఘిక సంక్షేమం నుంచి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మెడికల్ గురించి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:- చెప్పారు. నెక్స్ట్, క్వశ్చన్.

యు.ఎల్.సి. అమలు నుండి భూమిని మరుగుపరచుట

214-

*3011- (కె) – సర్వశ్రీ బి.వెంకటేశ్వరరావు (మధిర), ఎన్.నరసింహారెడ్డి (నల్లగొండ), ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), పి. రామయ్య, కె. రాములు (ఇబ్రహీంపట్నం), ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) హైదరాబాదు అర్బన్ ఎగ్లోమరేషన్ క్రింద పట్టణ భూగరిష్ఠ పరిమితి చట్టం వర్తించకుండా శ్రీ పి.నరసింహారెడ్డి, శ్రీ ప్రతాపరెడ్డిలు వందలాది ఎకరాల భూమిని మరుగుపరచి వుంచిన విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు భూమి విషయంలో శ్రీ బి.వెంకటేశ్వరరావు, ఇతర

శాసనసభ్యులు 1995, 1996లలో (ఇటీవల 9-2-1996 నాడు) ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, మరుగువరచి వుంచిన పట్టణ ప్రాంత భూమిని స్వాధీనం చేసుకొనుటకు, దోషులను శిక్షించుటకు తీసుకున్న చర్యలేమి?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ బి. దేవేందర్‌గౌడ్):- (అ) అవునండి. శ్రీ పి. నరసింహారెడ్డి, ఆయన కుమారులు కలిగివున్న ఇతర పట్టా భూములకు అదనంగా జి.పి.ఎ. హోదాలో కూకట్‌పల్లి గ్రామంలో ఆయన మొత్తం 132.35 ఎకరాల విస్తీర్ణం గల భూమిని కలిగివున్నారు. శ్రీ ప్రతాపరెడ్డి కూడా కూకట్‌పల్లిలో ఆయన భార్య కలిగివున్న 3.06 ఎకరాల భూమికి అదనంగా 90.16 ఎకరాల భూమిని కలిగి వున్నారు. కానీ, వారు హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్థ అధికారవర్గం ముందు, 1976, పట్టణ భూమి (సి.ఆర్.చట్టంలోని 6 (1)వ విభాగం క్రింద స్టేట్‌మెంట్లను దాఖలు చేయలేదు.

(ఆ) అవునండి. శ్రీ పద్మారావు అనే ఒక వ్యక్తి 1995, 1996 సంవత్సరాలలో విన్నపాలు చేశారు. శ్రీ బి.వెంకటేశ్వరరావు, తదితర శాసనసభ్యులు కూడా 9-2-1996న విన్నపాలు చేశారు.

(ఇ) సవివరమైన నివేదికను ప్రభుత్వానికి పంపవలసిందిగా కోరుతూ, 1995లో అందిన విన్నపాన్ని 20-11-1995 తేదీన 9-2-1996 తేదీన అందిన విన్నపాన్ని 24-5-1996 తేదీన హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్థ అధికార వర్గానికి పంపడం జరిగింది. డిక్లరేషన్లు దాఖలు చేయనందుకు హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్థ అధికారవర్గం భూమి యజమానిపై చర్యను ప్రారంభించారు. చట్టంలోని 6(1)వ విభాగం క్రింద స్టేట్‌మెంట్‌ను దాఖలు చేయాలని చట్టంలోని 6(2) విభాగం క్రింద నోటీసులు జారీచేయడం జరిగింది. గృహ నిర్మాణ సహకార సంఘాల పేరుతో అమ్మకాలు చేస్తున్న భూముల విషయంలో లేఅవుటును అనుమతించవద్దని హైదరాబాదులోని పట్టణాభివృద్ధి సంస్థ వైస్-ఛైర్మన్‌కు కూడా ఒక లేఖ వ్రాయడం జరిగింది. పై భూములకు ఎలాంటి రిజిస్ట్రేషను చేయవద్దని రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రారు / జాయింటు సబ్ – రిజిస్ట్రారుకు కూడా లేఖ వ్రాయడం జరిగింది.

చట్టంలోని నిబంధనలను పురస్కరించుకొని సమాధానాలు, అతియ మహ్మదీ బేగం వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కేసులు సుప్రీంకోర్టు రూలింగును పరిశీలించిన తరువాత, హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్థ అధికార వర్గం, ఆ భూములను పట్టణ భూగరిష్ట పరిమితి చట్టంలో నిబంధనలు వర్తించని భూములుగా పరిగణించి, చట్టంలోని (1) విభాగానికి గల IIవ వివరణ ప్రకారం, ఎప్పుడైనా భూములు ఖాళీ భూములుగా అయినప్పుడు చట్టంలోని 15వ విభాగం క్రింద భూ యజమానులు తప్పనిసరిగా స్టేట్‌మెంటును సమర్పించాలని పేర్కొంటూ, తదుపరి చర్యను విరమించారు. అయితే, హైదరాబాదులోని భూ సంస్కరణలు, పట్టణ భూగరిష్ట పరిమితి శాఖ కమిషనరు 7-6-96 తేదీ గల తమ లేఖలో, హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితికి చెందిన మాజీ ప్రత్యేక

అధికారి, సమర్థ అధికారవర్గం తీసుకున్న నిర్ణయాన్ని పరిశీలించి, తమ నివేదికను పంపవలసిందిగా హైదరాబాదులోని వట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్థ అధికారవర్గాన్ని ఆదేశించారు. ఈ విషయం పరిశీలనలో వున్నది.

9.10 ఉ.

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కొన్ని వాస్తవాలు బయటకు రావలసిన అవసరం వుంది. ఇది నేను, నా సహచర సభ్యులు 1995-96లో మొత్తం మూడు లెటర్స్ రాశాము. దానికంటే ముందు 1987లో అర్బన్ సీలింగ్ యాక్ట్‌ని ఉల్లంఘించి, వందలాది ఎకరాల భూములు ఈ ప్రతాపరెడ్డి, నరసింహారెడ్డి కలిగి వున్నారు అని 'ఈనాడు' పత్రికలో వచ్చింది. దాని తరువాత వరుసగా వార్తలు వచ్చాయి. పత్రికలలో వచ్చిన వార్తలు అవాస్తవం కావడంలేదు. ప్రభుత్వం మీద విమర్శ వస్తేనే స్పందించే ప్రభుత్వం, ఈ భూబకాసురులు ఈవిధంగా చట్టాన్ని ఉల్లంఘిస్తే స్పందన లేదు. 1995లో ఒక లెటర్ వ్రాశాము. 1996లో రెండు లెటర్స్ వ్రాశాము. దాదాపుగా వీరిద్దరూ 300 ఎకరాలకు పైగా భూమిని కలిగి వున్నారు. కూకట్‌పల్లిలో 5 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు. అన్ని సందర్భాలలో హైదరాబాద్ చట్టం వర్తించదు అంటున్నారు. ప్రభుత్వం చెప్పిన విషయాలలో అక్కడి రిజిస్ట్రార్‌కి కూడా రిజిస్ట్రేషన్ చెయ్యవద్దని లెటర్ పంపామని అన్నారు. ఇవన్నీ అక్రమ రిజిస్ట్రేషన్లే. వాటి ఫోటోస్టాట్ కాపీలు, స్టాంపులతో సహా ఇస్తాను. 5 రూపాయల స్టాంప్ పేపర్ మీద కోట్లాది రూపాయల విలువగల ప్రాపర్టీని వ్రాశారు. దాన్ని రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేశారు, ఆ రిజిస్ట్రార్ మీద కూడా చాలా ఆరోపణలున్నాయి. ఇన్ని ఇందులో వున్నాయి. ప్రభుత్వం చెప్పిన తరువాత కూడా ఈవిధంగా జరిగింది. ఈరకమైన తాత్సారంలో ఎవరి ప్రమేయం వుంది? ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? ఎందుకు ఈ అక్రమ రిజిస్ట్రేషన్స్ జరిగాయి? 1987 నుంచి ఇప్పటివరకు డిక్లరేషన్ దాఖలు చెయ్యకుండా, ఈ భూములు అమ్ముకుంటున్నారని కంప్లయింట్స్ పత్రికలలో వచ్చాయి. అన్నీ వచ్చినా, ప్రభుత్వం వినకుండా వుందంటే ఏరకంగా ఇది సమర్థనీయం? రోజా విఠల్‌రెడ్డిగారు కానీ మిగతా ప్రతిపక్షాల వారు కానీ కంప్లయింట్స్ ఇస్తున్నారు. కొన్ని వందల ఎకరాల కుంభకోణం మీద వార్తలు వస్తున్నాయి. ఇందుకు బాధ్యులయిన అధికారుల మీద చర్య తీసుకోవడమే కాకుండా చట్టాన్ని ఉల్లంఘించిన వారి మీద క్రిమినల్ కేసులు పెట్టవలసిన అవసరం వుంది. అమ్మకాలను రద్దుచెయ్యవలసిన అవసరం వుంది. రద్దు చేస్తారా? దాంతోపాటు ప్రభుత్వం ఆదేశించినా, రిజిస్ట్రేషన్ చేసిన అధికారి మీద ఏరకంగా చర్య తీసుకుంటారు? కోట్లాది రూపాయల విలువగల ఆస్థి. రోజుకో కుంభకోణం. ఎంతో విలువయిన ఆస్థులను భూబకాసురులు కాజేస్తున్నారు. దీనిని కూడా ఇదివరకు గల కమిటీకి అప్పగించి, సమగ్ర పరిశీలన చేసి, చర్య తీసుకోవాలి. రిజిస్ట్రార్ ఆఫీసులో కుమ్మక్కయి, చట్టాన్ని పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ చేసిన అధికారుల మీద కూడా చర్య తీసుకునే విధంగా ఈ కమిటీకి అధికారం ఇచ్చి, చర్యలు తీసుకుంటారా? ఎందుకు ఈవిధంగా తాత్సారం చేశారు, ఎందుకు ఈ విధంగా రిజిస్ట్రేషన్ చేశారు?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- గౌరవ సభ్యులు పెద్దలు బి.వెంకటేశ్వరరావుగారు చెప్పారు. ఈ వ్యవహారం మొత్తం మీద ఒకవైపున అధికారులు, ఇంకోవైపున సంబంధిత

పార్టీలు ఇన్ని రోజులుగా ఏం చేస్తున్నారని అడిగారు. వారి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. చాలా వరకు నేను నిన్న ఫైల్స్ చూశాను. 443 ఎకరాలకు సంబంధించిన వ్యవహారం ఇది. 443 ఎకరాలలో 352 ఎకరాలను ఆల్‌రెడీ అమ్మేశారు. 213 ఎకరాలలో ఇళ్ళు కట్టడం, 5 ఎకరాలలో షాప్స్ కట్టడం జరిగింది. 76 ఎకరాలు హవుస్ సైట్స్ క్రింద అమ్మారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్, అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ తెచ్చాము. 443 ఎకరాలు గల వ్యక్తి 400 గజాలు కూడా సరెండర్ చెయ్యకుండా, భూములు అమ్ముకున్న విధానం వుంది. 1976 నుంచి ఇప్పటి వరకూ ఈ విధంగా చేస్తూ వచ్చారు. రికార్డ్స్ ద్వారా మనకు తెలుస్తోంది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్, అగ్రికల్చర్ ల్యాండ్ యాక్ట్‌లో కానీ ఎక్కడా వారు దొరకకుండా, బయట పడుతూ, ల్యాండ్ ట్రాన్సాక్షన్స్ చేస్తూ, ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్న విషయం వుందని రికార్డ్స్ చెబుతున్నాయి. చాలా డీటెయిల్స్ వున్నాయి. కావాలంటే ఇస్తాను. గౌరవ సభ్యులు ఏవిధంగా సూచనలు ఇచ్చినా స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఇంకా ఏవయినా వివరాలు వుంటే ఇవ్వాలి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- ఆధ్యక్షా, మేము ఏం చర్య తీసుకోమంటే ఆ చర్య తీసుకుంటామన్నారు. మేము చెప్పిన తరువాత తీసుకోవడం కాదు. చట్ట ప్రకారం ఇప్పటికే మీ దృష్టికి వచ్చి 3 సంవత్సరాలయింది. మేము రెండు, మూడుసార్లు రెవెన్యూ సెక్రెటరీ గారి దృష్టికి తెచ్చాము. నిమ్మకు నీరెత్తినట్లు వున్నారు. ఇటువంటి భూముల విషయాలు బయటకు వస్తే, ప్రభుత్వం రెస్పాండ్ అయి తగు చర్యలు తీసుకుంటే, కుంభకోణాలు జరగకుండా వుంటాయి. వదే వదే చెప్పినా చర్య లేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో అతను ఇవ్వలేదు అన్నారు. దాని మీద క్రిమినల్ కేసు, ల్యాండ్ గ్రాబింగ్ కేసు పెట్టే అవకాశం వుంది. దానికి చర్యలు తీసుకుంటారా? దుండిగల్ ల్యాండ్స్ హవుస్ కమిటీకి జతవరుస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది. దాని ప్రకారం మళ్ళీ ఆయనకు ఇవ్వడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఏమిటి? అంతకు ముందు డిక్లరేషన్ ఇవ్వని మిగులు భూమిని అమ్ముకోవడం ఏమిటి? సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇళ్లు కట్టారు కనుక ఇవ్వాలా? అది ప్రభుత్వానికి రావలసిన భూమి. వారి నుంచి కానీ వారి నుంచి కొన్న వారి దగ్గర నుంచి కానీ ప్రభుత్వం డబ్బయినా వసూలు చేస్తుందా? ఏం చేస్తారో చెప్పండి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- ఆధ్యక్షా, పాల నరసింహారెడ్డి అనే వ్యక్తి భాగ్యనగర్‌లో 15 ఎకరాల భూమికి సంబంధించిన పేపర్స్ ట్యాంపరింగ్ చేసిన విషయం చెబుతారా?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- ఆధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ''నోటీసులు జారీ చెయ్యడం జరిగింది. గృహ నిర్మాణ సహకార సంఘాల పేరుతో అమ్మకాలు చేస్తున్న భూముల విషయంలో లేఅవుట్‌ను అనుమతించ వద్దని హైదరాబాద్‌లో వట్టణాభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్‌కు కూడా ఒక లేఖ వ్రాయడం జరిగింది. పై భూములకు ఎలాంటి రిజిస్ట్రేషను చెయ్యవద్దని రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్/జాయింట్ సబ్ రిజిస్ట్రారుకు కూడా లేఖ వ్రాయడం జరిగింది. చట్టంలోని నిబంధనలను పురస్కరించుకొని సమాధానాలు, అతియ మహ్మదీ బేగం వర్సెస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కేసులు సుప్రీంకోర్టు రూలింగ్‌ను పరిశీలించిన తరువాత,

హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితి ప్రత్యేక అధికారి, సమర్థ అధికార వర్గం ఆ భూములను పట్టణ భూగరిష్ట పరిమితి చట్టంలోని నిబంధనలు వర్తించని భూములుగా పరిగణించి, చట్టంలోని (1) విభాగానికి గల రెండవ వివరణ ప్రకారం ఎప్పుడయినా భూములు ఖాళీ భూములుగా అయినప్పుడు చట్టంలోని 15వ విభాగం క్రింద భూ యజమానులు తప్పనిసరిగా స్టేట్‌మెంట్ సమర్పించాలని పేర్కొంటూ తదువరి చర్యను విరమించారు. అయితే హైదరాబాదులోని భూ సంస్కరణలు, పట్టణ భూగరిష్ట పరిమితికి చెందిన మాజీ ప్రత్యేక అధికారి, సమర్థ అధికార వర్గం తీసుకున్న నిర్ణయాన్ని పరిశీలించి, తమ నివేదికను వంపవలసిందిగా ఆదేశించారు'' అని వివరించారు. లీగల్ పాయింట్ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వెలుతురులోకి వచ్చిన తరువాత నిర్ణయంతీసుకోవడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వెలుతురులో ఒక నిర్దిష్టమైన కేసులో ప్రాథమిక జడ్జిమెంట్ వచ్చిన దృష్ట్యా, మీ ఎంక్వయిరీ దృష్ట్యా కూడా డ్రాప్ చేశామన్నారు. ఆ స్థలం వేకెంట్ అయితే అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకారం ఫైల్ చెయ్యాలి తప్ప ఇప్పుడు సంబంధం లేదు అంటున్నారు. అసలు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఏమిటి? దానికి సంబంధం వుందా, లేదా? మనకు అది వర్తిస్తుందా, లేదా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సుప్రీంకోర్టు నిర్ణయం గురించి రాజేశ్వరరావు గారు చెప్పారు. సుప్రీంకోర్టు డెసిషన్‌ని అడ్వాన్‌టేజ్‌గా తీసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఎట్లా వుంటుంది? సెకెండ్ యాస్‌పెక్ట్ ఏమంటే ల్యాండ్స్ వేకెంట్‌గా వుంటేనే తీసుకోవచ్చని అన్నారు. వేకెంట్ లేకపోతే చర్య తీసుకునే అవకాశం లేదనే పాయింట్ చెప్పారు. ఎప్పుడయినా భూములు ఖాళీ భూములుగా అయినప్పుడు అంటే ఎప్పుడు ఖాళీ అవుతాయి? మళ్లీ వారన్నారు. హైదరాబాదులోని పట్టణ భూగరిష్ట పరిమితికి చెందిన మాజీ ప్రత్యేక అధికారికి అథారిటీ ఇచ్చామన్నారు. వారి నిర్ణయం పరిశీలనలో వుందన్నారు. సుప్రీంకోర్టు వారు ఏ సందర్భంగా చెప్పారో అనేది ఆలోచించాలి. దీని విషయంలో 15వ సెక్షన్ క్రింద ఎప్పుడయితే ల్యాండ్స్ వేకెంట్ అవుతాయో, అప్పుడు యాక్షన్ తీసుకోవాలని పెట్టారు. పాత కాంపిటెంట్ అథారిటీ ఆర్డర్ పాస్ చేశారని, దానిని ఎగ్జామిన్ చేశామన్నారు. ఇదంతా సమస్యని నీరుకార్చడానికి అనేట్లుంది. వారిని రక్షించడానికి ఈ కార్యక్రమం వచ్చింది కానీ మరొకటి కాదు. మొన్న ''నార్నే'' కేసు వచ్చింది. నిన్న 307 ఎకరాలది వచ్చింది. ఈరోజు ఇది. రాష్ట్రం మొత్తంమీద అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ క్రింద ఎవరయితే దానిని వ్యతిరేకించి, దాన్ని అధిగమించి ప్రజలను దోపిడీ చేస్తున్నారో వారి విషయంలో సమగ్ర విచారణ చెయ్యాలి. హైదరాబాదు పట్టణంలో ఎవరెవరికి ఎట్లా వున్నాయి అనేది స్పష్టంగా ఇవ్వాలని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు (గజ్వేల్):- అధ్యక్షా, పట్టణ భూ పరిమితి చట్టం 1976లో వచ్చింది. ఈ చట్టం వచ్చిన తరువాత కూడా దాదాపు 20 సంవత్సరాల కాలంలో వందలాది ఎకరాల భూమిని ప్రతాపరెడ్డి, నరసింహారెడ్డి ఆక్రమంగా తమ వద్దే పెట్టుకున్నారు. అయితే అర్బన్ ల్యాండ్ సీలింగ్ అధికారులు కూడా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గల ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌లో వున్నటువంటి లొసుగుల ఆధారం చేసుకుని, ఈ భూమిని అదనపు భూమిగా గుర్తించలేదు అని

ఆ భూమిని ఆక్రమించిన భూస్వాములను, భూ బకాసురులను రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారు. హవుస్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేస్తే తప్ప పూర్తి వివరాలు బయటకు రావు. కనుక హవుస్ కమిటీ వేసి ఎంక్వయిరీ చెయ్యాల్సిన అవసరం వుంది.

డా. ఎ.చంద్రశేఖర్ (వికారాబాద్):- అధ్యక్షా, సుమారు రూ. 100 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి కబ్జా చేసుకున్నారు. ఇదే సెషన్‌లో రెండుసార్లు క్వశ్చన్ వచ్చి, చర్చించడం జరిగింది. రికార్డ్స్ ఇవ్వడం లేదని వచ్చింది కనుక దీనిపై ప్రత్యేక్యంగా హవుస్ కమిటీని వేసి చర్చించాలి.

శ్రీ జి.దేవేందర్‌గౌడ్:- రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఏమిటని అడిగారు. అది ఇక్కడ అప్లయ్ అవుతుందా? ఎం.ఎన్.రావు సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌ని కోట్ చేస్తూ రాంగ్ ఇంటర్‌ప్రిటేషన్ చేస్తున్నారు. ఎవరికి వీలుగా వారు ఇంటర్‌ప్రిట్ చేస్తున్నట్లు వుంది. సుప్రీంకోర్టు యు.ఎల్.సి. యాక్ట్ రాకముందు అగ్రికల్చర్ ల్యాండ్ అయితే ఇది వర్తించదు అని చెప్పారు. ఆ ఎక్స్‌టెంట్‌లో మాత్రమే వారు చెప్పారు. ఇక్కడ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వస్తుందా, లేదా అనేది వుంది. నేను వచ్చిన తరువాత నాకు శాసనసభ్యులు రిప్రజంటేషన్స్ ఇచ్చారు. మేము వెంటనే రిపోర్టు పంపమని డిపార్ట్‌మెంట్‌కి పంపాము. నార్మల్‌గా చాలా వస్తాయి. ఇది కూడా అట్లాగే పంపాము. మూడు నెలలకి మా వాళ్లు అడిగారు. దీని మీద ఏం యాక్షన్ తీసుకుంటున్నారు, జడ్జిమెంట్ అప్లయ్ అవుతుందా, కాదా అనేది అడిగారు. 1972 నుంచి అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ రాకముందు నుంచే కూడా సీలింగ్ యాక్ట్ వచ్చింది. తప్పించుకున్నారు. గోకుల్ మిల్క్ సొసైటీని పెట్టారు. 1980లో మిల్క్ సొసైటీ ఎక్కడకు పోయిందో తెలియదు. తరువాత నరసింహారెడ్డి పేరుతో మారింది. రెవెన్యూ రికార్డ్స్‌లో ఎట్లా వచ్చిందో అనుమానాస్పదంగా వుంది. చాలా ఖరీదయిన భూమికి సంబంధించిన వ్యవహారం. కనుక గౌరవ సభ్యులు అడిగినట్లు నేను మీ ద్వారా కోరేది సెపరేట్ హవుస్ కమిటీని వేద్దాము. ఈ హవుస్ కమిటీ కూడా వెంటనే మీట్ అయి తొందరగా, మూడు నెలలలోగా చెయ్యాలి. సంవత్సరం, రెండు సంవత్సరాలు అంటూ టైమ్ తీసుకోకుండా వెంటనే రిపోర్టు ఇవ్వాలి. పరిస్థితి ఎట్లా వుందంటే, గవర్నమెంటులో ఫైలు నడుస్తోంది. ఈలోగానే ల్యాండ్స్ అమ్మేశారు. రిజిస్ట్రేషన్ ఆఫీసర్స్, రెవెన్యూ అధికారులు, అర్బన్ ల్యాండ్ సీలింగ్ అధికారులు ఇంత మందిలో జరిగిన వ్యవహారం. ఈవిధంగా బహిరంగంగా చేస్తున్నారు. రికార్డ్స్‌ను పరిశీలిస్తున్నారు. ఈలోగానే ల్యాండ్ అయిపోయింది. సంబంధిత అధికారులు ఎవరు కారకులో అనేది వుంది. మీ ద్వారా గౌరవ సభ్యులను కోరేది, హవుస్ కమిటీ ద్వారా పరిశీలన చేసి, ఏ అధికారులు తప్పు చేశారో వారిని కూడా పాయింట్ అవుట్ చేయండి. వారి మీద కఠినంగా చర్య తీసుకోవాలి. మిగతా ల్యాండ్ ఏవిధంగా టేకోవర్ చెయ్యాలి, ఏవిధంగా నిర్ణయం చెయ్యాలి అనే వాటిపై రికమెంటేషన్స్ ఇవ్వండి. లేకపోతే మేము వెంటనే రేపే, సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారితో ఎంక్వయిరీ వేస్తాము. దానికయినా సిద్ధంగా వున్నాము. హవుస్ కమిటీ టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని కంప్లీట్ రిపోర్టు ఇవ్వడానికి సిద్ధమయితే, ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు నిర్ణయించాలి.

9.20 ఉ.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పినట్లు 1995వ సంవత్సరం తరువాత వారు మంత్రిగా వచ్చిన తరువాతనే కదిలిన మాట వాస్తవమే. అందులో ఏమీ మినహాయింపు లేదు. కానీ మన ప్రభుత్వ యంత్రాంగం ఎంత చురుగ్గా వున్నదో చెప్పడానికి ఉదాహరణ చెబుతున్నాను. అతియ మహమ్మదీ బేగం వర్సెస్ ఉత్తరప్రదేశ్ కేసులో వున్న దానిని పరిశీలించడానికి అవకాశం దొరికింది తప్ప మన అధికార వర్గానికి 1995వ సంవత్సరంలో అందిన విన్నపాన్ని పరిశీలించడానికి సమయం చిక్కలేదు. 1976వ సంవత్సరంలోనే భూ గరిష్ట పరిమితి క్రింద డిక్లరేషన్ యివ్వడానికి ఫెయిల్ అయ్యారు. మరి అది ఎందుకు ప్రభుత్వం దృష్టికి రాలేదు? దీనికి బాధ్యులయిన వారు ఎవ్వరు? నగర కో-ఆపరేటివ్ సొసైటీ పేరుతో సర్వే నెం. 169, 171 కూకట్‌పల్లి విలేజ్‌లో 15 ఎకరాల భూమిని కాజేయడానికి రికార్డులు టాంపర్ చేశారు. మరి వాళ్లపైన ఏమి చర్య తీసుకొంటారు? మంత్రిగారు లేఖ వ్రాసిన తరువాత కూడా రిజిస్ట్రేషన్ జరిగింది. ఆ రిజిస్ట్రార్‌పైన ఏమి చర్య తీసుకొంటారు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరంగా చెబుతూ హౌస్ కమిటీకి ఒప్పుకున్నందున వారిని నేను అభినందిస్తున్నాను. ఈ అర్బన్ సీలింగ్ యాక్ట్ గురించి ఎన్నో సందర్భాలలో, శాసనసభలో కూడా సూచన చేయడం జరిగింది. ఇప్పుడున్న అర్బన్ సీలింగ్ చట్టం ఈ విధంగానే వుంటే మంత్రిగారు ఏమీ చేయలేరనేది స్పష్టం అయింది. ఇదివరకే క్రొత్త చట్టాన్ని తీసుకురావడానికి చర్యలు తీసుకొని వుండవలసింది. రెండవది శాసనసభ్యులు ప్రశ్న వేసిన తరువాతనే ఇలాంటి కుంభకోణాలు ప్రభుత్వం దృష్టికి రావడం జరుగుతుంది. అందుచేత ప్రభుత్వం స్పందించి కమిటీలను వేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు వాళ్లకు వాళ్లే ఆలోచించే పరిస్థితిలో లేరు. కాబట్టి భవిష్యత్తులో ఇలాంటి ప్రశ్న ఏది వచ్చినా శాసనసభావతిగా తమరే ప్రభుత్వాన్ని డైరెక్ట్ చేసి హౌస్ కమిటీని వేయించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, పాల నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డిల విషయమే గాకుండా, ఈ విధంగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ అతిక్రమించారు, భూ కబ్జా చేశారనేది ప్రతి రోజూ ప్రశ్నలు వస్తున్నాయి. వందల, కోట్ల రూపాయలకు సంబంధించినది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని అతిక్రమించి సొసైటీల పేరు చెప్పి, ఇతరుల పేర్లు చెప్పి అమ్ముకొంటున్నారు. కూకట్‌పల్లికి సంబంధించిన ఇష్యూ ఖైరతాబాద్ నియోజకవర్గం క్రిందకు వస్తుంది. ఇంత సీరియస్ విషయం అయినా జనార్దనరెడ్డిగారు ఏమీ మాట్లాడడంలేదు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ వున్నా చట్టాన్ని అతిక్రమిస్తున్నారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ వున్నా కానీ దీనిని ప్లాట్లుగా చేసి అమ్ముతున్నందున కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. మరి అధికారులు ఎందుకు చర్య తీసుకోవడంలేదు? ఖచ్చితంగా ఈ పాల నరసింహారెడ్డి మీద చర్య తీసుకోవాలి. ఈరోజు సిటీ అవుట్‌స్కర్ట్స్‌లో వందలాది ఎకరాల భూములు వున్నాయి. జనార్ధనరెడ్డి గారు ఎందుకు మాట్లాడడంలేదు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, నేను ఏమీ మాట్లాడడం లేదని గౌరవ సభ్యులు

కృష్ణయాదవ్ గారు చెప్పారు. నేను మనవిచేసేది ఏమిటంటే పాల నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి వీరిద్దరు వారి భార్యల పేరుమీద భూమి వున్నా, అది అర్బన్ ల్యాండ్ సీలింగ్ క్రింద వున్నా ప్రభుత్వానికి అప్పజెప్పలేదని చెప్పడం జరుగుతున్నది. కూకట్‌పల్లి నా నియోజకవర్గం క్రిందకు వస్తుంది. కూకట్‌పల్లిలో ఇంకా ఎంతమంది భూ ఆక్రమణదారులు వున్నారు? కూకట్‌పల్లిలోనే కాదు, రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల ఆల్వాల్ దగ్గర, ఇంకా ఇతర ప్రాంతాలలో కానీ ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వాళ్లు ఎంత మంది వున్నారు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సవరేట్ క్వశ్చన్ వేయండి. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- దీనిలో చాలా మందికి సంబంధాలు వున్నాయి. ముఖ్యమంత్రి గారికి కూడా సంబంధం వున్నది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన కొలువురు గౌరవ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

గుట్టల బేగంపేట, మాధాపూర్, రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల తొమ్మిది మునిసిపాలిటీలు వున్నాయి. ఈ తొమ్మిది మునిసిపాలిటీలకు సంబంధించిన భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ కన్నా ఎక్కువ వున్నప్పటికి కూడా వాళ్లు అమ్ముకోవడం జరుగుతున్నది. ఇలాంటి విషయాలలో ప్రతాపరెడ్డి అనే కాదు, ఎవ్వరు వున్నా కూడా చర్య తీసుకోవాలి. విజయవాడ, విశాఖపట్టణాలలో కూడా ఇలాంటి కేసులు వున్నాయి. ఇప్పుడు కొన్నిటి విషయాలలో ప్రశ్న వేయగానే హౌస్ కమిటీ అంటున్నారు. విద్యాసాగరరావు చెప్పినట్లు క్వశ్చన్ వేయని వాటికి కూడా కమిటీలు యిస్తున్నారు. ఈ భూకబ్జాదారుల లిస్ట్ ఇస్తాము. హౌస్ కమిటీ వేయండి. కూకట్‌పల్లిలో వంద ఎకరాలే కాదు, ఇంకా ఎక్కువ ఎకరాలు కబ్జా క్రింద వున్నాయి. వాటిని ఏమి చేయబోతున్నారు? కూకట్‌పల్లే కాదు, ఎల్.బి. నగర్ స్టేడియం, శేర్‌లింగంపల్లి, ఆల్వాల్ ఇలా చాలా చోట్ల కబ్జా భూమి వున్నది. ప్రతాపరెడ్డి, నరసింహారెడ్డి వీరిద్దరిది నేను ఏమీ దాచిపెట్టడం లేదు.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్నకే పరిమితం కండి. ఇంకా వివరాలు కావాలంటే వేరే క్వశ్చన్ వేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నా నియోజకవర్గం విషయం చెప్పమన్నారు, అందుకే చెబుతున్నాను. నా పేరు చెప్పినందువలన మాట్లాడుతున్నాను. జనార్ధనరెడ్డిగారు ఏమీ అనడంలేదని అన్నందుకు మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఆయన ఏమీ అనలేదు. జనార్ధనరెడ్డిగారు మాట్లాడకుండా కూర్చున్నారు ఏమిటి అన్నారు. క్వశ్చన్ ఏమిటో చూడండి. వేరే క్వశ్చన్ వేయండి. నేను కన్సిడర్ చేస్తాను. సీనియర్ మెంబర్ అయి వుండి కూడా క్వశ్చన్ ఏమిటి అనేది చూడకుండా మాట్లాడుతున్నారు. దయచేసి కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వాళ్లు ఇంకా పేర్లు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. పూర్తి సమాచారం వుంటే హౌస్ కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుంది.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- అధ్యక్షా, ఈ సీలింగ్ భూమిని కొన్న వాళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా వున్నారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన వల్లువురు సభ్యులు వారి, వారి స్థానాలలో నిలబడి తీవ్ర అభ్యంతారాలు తెలిపిరి)

ఎక్స్ ఎం.ఎల్.ఎ. గోపాలరెడ్డి దగ్గర నుంచి ల్యాండ్ సీలింగ్‌లోకి వచ్చే భూమిని ముఖ్యమంత్రిగారు కొన్నారు. అన్నిటికి సంబంధించి హౌస్ కమిటీని వేయండి. మేము ప్రూవ్ చేస్తాము.

(అంతరాయం)

9.30 ఉ. లింగంపల్లి మునిసిపాలిటి, ఆల్వాల్ మునిసిపాలిటి, హైదరాబాద్ మునిసివల్ కార్పోరేషన్‌లో వున్న భూమి – అంతే కాకుండా, మొత్తం 9 మునిసిపాలిటీలలో ఎవరెవరికి ఆ స్థలాలు వున్నాయో వాటిపై కూడా కమిటి వేయండి?

(తెలుగుదేశం సభ్యులు మరియు కాంగ్రెస్ సభ్యులు వారి వారి స్థానాల నుంచి మాట్లాడడానికి ప్రయత్నం చేసిరి)

మిస్టర్ స్పీకర్:- స్లీజ్ టేక్ యువర్ సీట్స్...

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- వన్ పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్...

శ్రీ డి. నాగేందర్:- మా నాయకుని పేరు ఎందుకు తీశారు?

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- స్లీజ్ టేక్ యువర్ సీట్స్... There is no point in shouting like that.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- మా పేరు మెన్షన్ చేశారు కదా, మేము చెప్పాలి కదా? మీ ఏరియాలో కూడా వున్నాయి.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- మీరు ఏ క్వశ్చన్ అయితే రెయిజ్ చేశారో దానిని గూర్చి నోటీసు యివ్వండి? ఎలా చేస్తాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి:- నాకు అవసరం అయి చేయి లేపితే మీరు పర్మిషన్ ఇస్తారు... కాని అయన నా పేరు ఎత్తారు...

(ఇంటరప్షన్)

హైదరాబాదు నియోజకవర్గంలో వున్నాయి. మీరు చేసిన వ్యాపారం చెపుతున్నాను. రోజూ ముఖ్యమంత్రిగారు వస్తూ పోతూ వుంటారు. బేగంపేటలో 15 ఎకరాలు కొన్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ సి. కృష్ణయాదవ్:- నిన్న పేపర్లో వచ్చింది; మాజీ ముఖ్యమంత్రి, మాజీ

మంత్రిపైన...

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- గవర్నమెంటు మీది వున్నది. ఏక్షన్ తీసుకోండి. ప్రజలే చెపుతారు...

Mr. Speaker:- This question was raised with regard to certain area. If you want to discuss other things come in a different form. Put a separate question.

Sri Ch. Rajeswara Rao:- Sir, a point of submission.

(ఇంటరప్షన్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మీరు ఆన్సర్ చేసినదాన్ని అమలు చేయండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- చాలా దురదృష్టం– ఈప్రశ్నోత్తరాల సమయంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అనడానికి వీలులేదు. అందుకు సబ్‌మిషన్ కొరకు అనుమతి తీసుకుంటున్నాను. ఒక ముఖ్యమైన ప్రశ్న వచ్చినపుడు ఆర్బన్ ల్యాండు సీలింగు ఏక్టును ధిక్కరించి, భూఆక్రమణ చేసినప్పుడు ప్రభుత్వం సమాధానం యిచ్చింది. దీని నిర్ణయం ఆయ్యే సందర్భంలో హౌసు కమిటీ ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారు అంగీకరించారు. తీరా, హైదరాబాదు చుట్టుప్రక్కల ఎన్నో ప్రాంతాలు, ఎంతమంది, ఎక్కడెక్కడ ఆక్రమించారని ప్రశ్న వేయడం వున్నదో అని యీ చర్చను ప్రక్కదారి పట్టించడం తప్ప వేరు కాదు. నేను ఎవరిని విమర్శించడం కాదు. గౌరవసభ్యులు ఎవరు అయినప్పటికీ కూడా ఒక నిర్దిష్టమైన ప్రశ్న వున్నప్పుడు దానికి సంబంధించిన వివరాలు, వారికి తెలిసినవి, నాకు తెలిసినవి అడగవచ్చు. నేను సుప్రీంకోర్టు గురించి అడిగాను. చెప్పారు; అంతటితో పూర్తి కావాలి. కాని యిలాంటి భూమి ఎక్కడెక్కడ ఆక్రమించుకున్నారు? ఏ ప్రభుత్వానికి అప్పచెప్పాలి? ఎన్ని కమిటీలు వేయాలి? జనరలైజ్ చేయకూడదు. మన ప్రశ్నలు పరిమ్కరించడానికి తోడ్పడదు. ప్రక్కదారి పట్టించే ప్రమాదం వున్నది. ఆధ్యక్ష స్థానంలో నుంచి మీరు రూలింగు యివ్వాలి. యీ చర్చ పూర్తి అవుతుంది.

Mr. Speaker:- Please let us confine to the subject.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- శ్రీ రాజేశ్వరరావు గారు ఒక మాట చెప్పారు. యీ ప్రశ్నకు సంబంధించినంతవరకు పరిమితం కావాలనే అభిప్రాయం చెప్పారు. మా లీడరుగారు ఏమి సజెస్టు చేస్తున్నారంటె, మేము వ్యతిరేకించడం లేదు. భూ ఆక్రమణ అక్రమంగా, అన్యాయంగా చేసి ఎవరు అయితే డబ్బు సంపాదించారో, వారి మీద చర్య తీసుకోవాలి. దానిలో భేదాభిప్రాయం లేదు. Our policy is very clear in this. Whoever it may be...

ప్రభుత్వం వారి చేతిలో వున్నది. ఏ కంప్లయింటు వచ్చినా, ఏమి వచ్చినా, ఏ దురాగతము జరిగినా, ఏ తప్పుడు పనులు జరిగినా, పరిపూర్ణమైన సహాయం చేస్తాము; సపోర్టు చేస్తాము; ప్రభుత్వము మీ చేతిలో వున్నది. మీరు అడిగినదానిని ఆడగడంలేదు, మాట్లాడడంలేదు. ఒక పార్టీ నిర్ణయంగా అడిగాము. యిటువంటి ఆక్రమణలు చేస్తుంటె – హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో చాలా ఎక్కువగా

వున్నాయి. ఒక ఆఫీసరును వేసి ఎంక్వయిరీ చేసి రిపోర్టు హౌసు ముందు పెట్టమనండి. తప్పు ఏమి వుంది? This is the suggestion made by our party. We are suggesting to institute an inquiry in all illegal transactions pertaining to land grabbing, encroachments etc., around Hyderabad city, అది ఒకటే కాదు, A large number of such societies are there. ఒక స్పెషల్ ఆఫీసర్ చేతగాని, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను గాని వేసి ఎంక్వయిరీ చేయించండి? ముఖ్యమంత్రి కావచ్చు, జనార్దనరెడ్డి కావచ్చు, నేను కావచ్చు, విద్యాసాగరరావు కావచ్చు; దీని మీద సమగ్రమైన విచారణ జరిపించండి. మా ఒపీనియన్ మేము చాలా క్లియర్‌గా చెప్పాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హౌస్ కమిటికి ఒప్పుకొన్న తరువాత యీ చర్చ సమాప్తం అయింది. దానిలో ఇంటర్‌ఫియర్ కాలేదు. శ్రీ పి.జనార్దనరెడ్డి గారు సజెషన్స్ చేసిన తరువాత రికార్డులోకి పోయింది. మీరు ఆ సూచనను తీసుకుని, డైరెక్టుగా మిమ్మల్ని వారు ఉద్దేశించి చెప్పారు కాబట్టి యీ జంట నగరాలలో కొంతమంది నాయకులు కొంత భూమిని ఆక్రమించుకున్నారు. ఆ భూమి మీద ఎన్నో రోజుల నుంచి చర్చ నడుస్తున్నది. మీ దృష్టికి వచ్చింది. చాలా స్పష్టంగా మంత్రిగారు ప్రతిపాదించినప్పుడు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు అడిగారు. మేము ప్రశ్న వేస్తే మీరు అడుగుతున్నారంటున్నారు. ఆ ప్రశ్నకు సంబంధించి హౌసు కమిటి వేశారు. ప్రశ్న వేసినంతవరకు దానికి సంబంధించి చర్చించే పరిస్థితి లేదు. ఎందుకంటె, హౌసు కమిటి వేశారు. మీరు 8 రోజులు సమయం యిచ్చి ఏ నాయకులు అయితే భూములను ఆక్రమిస్తున్నారో, భూ కుంభకోణాలకు పాలువడుతున్నారో, యిటువారైనా, అటువారైనా తమకు వాటి వివరాలతో పిటిషన్స్ యిస్తే సంబంధిత అధికారులకు యిస్తే యీ సమస్య పరిష్కారం అవుతుంది. గౌరవ శాసనసభ్యులను ప్రజలు చూస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మీ సంగతి ఏమిటి?...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మా సంగతి కూడా 24 గంటల్లో యివ్వండి. లేకుంటె, మిమ్మల్ని తప్పు పట్టాల్సి వస్తుంది. ఎవరు అధికారంలో వున్నా, కోట్లాది రూపాయలు కుంభకోణానికి పాల్పడుతున్నారు. అన్నితీసుకుని – అన్ని వివరాలు బయట పెట్టాలి. స్పీకరుగారు యీ అవకాశాన్ని తీసుకోవాలి. మీరు రాష్ట్రానికి సంబంధించి కోట్లాది రూపాయలు రక్షించాలంటె యిది చేయాలి. సజెషన్స్ చేశారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ హౌసు కమిటికి మంత్రిగారు ఒప్పుకున్నట్లే కదా? శ్రీ నరసింహారెడ్డిగారు, కూకట్‌పల్లిలో 15 ఎకరాలు భూమిని రికార్డును తారుమారు చేసి ఆక్రమించడం జరిగింది. హౌసు కమిటి యింతవరకు పరిమితం. మిగతా భూమి సమస్య వచ్చినపుడు అన్నిటికి కలిపి ఒక కమిటి వేయండి. యిది విచారణ అయిన తరువాత కావాలంటె వేయండి. దీన్ని దానికి కలిపి జాప్యం చేయవద్దు. రెండు సంవత్సరాల నుంచి మొదలుపెడితే యిప్పటికి తేలలేదు. ఎన్నోసార్లు ప్రాసి మొత్తుకున్నాం. ఇంకేదో కొత్త కథ చెప్పి దీన్ని నాశనం చేయడం జరుగుతుంది. పిల్లి కాలు బర్రె తొక్కితే... అన్నట్లుగా వుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- హౌసు కమిటీకి మేము వ్యతిరేకం కాదు. దీనిని ప్రక్కదోవ పట్టించాలని లేదు. దానిని హౌసు కమిటి విచారించాల్సిందే. దీనికోసం ఏక్షన్ తీసుకోవాల్సిందే... రెండవది, అడుగుతున్నాము- The Government can suo-moto conduct an enquiry on all these illegal transactions. దీనికి దానికి సంబంధం లేదు; అది వేరు, యిది వేరు. We are for House Committee.

(Interruptions)

Mr. Speaker:- There is no meaning, if you announce yourselves.

శ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి):- ఈరోజు నాయకులు మాట్లాడుతూ, చెప్పారు. స్పెషల్‌గా చెపుతున్నారు. 100 ఎలుకలను తిన్న పిల్లి మాదిరిగా. వారు చెప్పేది వేరు, ఇది వేరు. ప్రతిరోజూ టైమ్ తీసుకోవడం, హైదరాబాదు చుట్టుప్రక్కల ప్రభుత్వ భూములను వేరే వేరే బినామీల పేర్ల వున్నాయో బయటకు వస్తాయి. సమగ్రమైన విచారణ చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి.జనార్దనరెడ్డి:- సర్,. యీ క్వశ్చన్ వచ్చినప్పుడు హౌసు కమిటిని డిమాండు చేశారు. మా తరపున, మా పార్టీ తరపున వెంకటరెడ్డి గారు కూడా మాట్లాడారు. హౌసు కమిటిని వేయాలని అన్నారు. అంతలో కృష్ణయాదవ్ గారు లేచి కూకట్‌పల్లి జనార్దనరెడ్డిగారి కాన్‌స్టిట్యూయెన్సి, ఆయన ఏమి మాట్లాడడం లేదు అన్నారు. శ్రీ ప్రతాపరెడ్డిగారు, శ్రీ నరసింహారెడ్డిగార్ల మీద హౌసు కమిటిని వేయాలని కోరారు. వేయండి.కాని ఇంకా కూకట్‌పల్లిలో ఆటువంటి భూములు వున్నాయి. అది కాకుండా రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల మరియు హైదరాబాదు ప్రాంతంలో కొన్ని వున్నాయి. ఎంక్వయిరీ చేయండి. '100 ఎలుకలను తిన్న పిల్లి' అని సామెత చెప్పారు. అది బయట పడుతుంది.

9.40 ఉ.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- మీ ద్వారా గౌరవ సభ్యులను కోరేది ఒకటి; ఇక్కడ ఎలాంటి పాలిటికల్ మోటీవ్స్ లేవు. ఒక విషయం తెలియవేయాలి అనుకుంటున్నాను. మనకు ల్యాండు సీలింగ్ ఏక్ట్, అర్బన్ ల్యాండు సీలింగు ఏక్టులు వున్నాయి. గరిష్ట పరిమితి చట్టం కూడా వుంది. ఒక వ్యక్తి 443 ఎకరాలు వివిధ ట్రాన్స్‌సాక్షన్స్ చేసి, నాలుగు గజాలు కూడా గవర్నమెంటుకు సరెండరు చేయకుండా యీ విధమైన ట్రాన్సాక్షన్స్ చేసిన వ్యవహారంపై చర్య తీసుకుంటాము. యీ రాష్ట్రంలో మనయొక్క చట్టాలను ఇంప్లిమెంటు చేసే ఏజన్సీలను యీ వ్యవహారం వెక్కిరిస్తున్నది. యీ అంశాన్ని మొత్తం ప్రజలు చూస్తున్నారు. ఈవాడుల్యాండు సీలింగు చట్టం చేసినపుడు, అర్బన్ ల్యాండు సీలింగు చట్టం చేసినపుడు ప్రజలు చాలా ఎక్స్‌పెక్టు చేశారు. పేద ప్రజలు ఆ మిగులు భూములను పంచుతారని మాకు వస్తుందని ఆశించారు. చట్టం చేసిన తరువాత చిత్తశుద్ధిని నిలదీస్తున్నారు. చట్టాన్ని అమలుచేస్తే బాగుంటుంది. అందుకు పర్యవేక్షించే వ్యవస్థలన్నింటిని యీలాంటి వ్యవహారాలు వెక్కిరిస్తున్నాయి. శాసనసభ్యులను ఎవరిని కూడా దూషించడం లేదు; ఇంకోవిధంగా మాట్లాడడం లేదు. ఆ అవసరం కూడా

లేదు. అలాంటి వ్యవహారం ఒకటి స్పెసిఫిక్‌గా వచ్చింది. దింట్లో గౌరవసభ్యులు అంతా పాయింట్ అవుట్ చేశారు. 1987లో రిజిస్ట్రారుకు యిటువంటి భూములను రిజిస్టరు చేయవద్దని ఆర్డర్స్ ఇచ్చారు. కాలనీలు వచ్చాయి, ప్రజలు వుండిపోయారు, వందలాది మంది గృహాలు కట్టుకున్నారు. యీవిధంగా ట్రాన్‌సాక్షు అవుతూ వున్నది. 1972 నుంచి అంటే 25 సంవత్సరాలు నుంచి జరుగుతూ వున్నది. యీ వ్యవహారంపై మీరు స్పెసిఫిక్‌గా చాలా రోజులు తీసుకోండి, రెండు, మూడు నెలలు తీసుకోండి, రిపోర్టు చేయండి? తరువాత దాన్ని బట్టి చర్య తీసుకుంటాము. లొసుగులుంటే ప్రభుత్వ యంత్రాంగం తప్పిదాలు వుంటే, ఏవిధంగా చేయాలో మీరు రెకమండ్ చేయండి. చాలా విషయాలు బయటకు వస్తాయి. ఒక కేసు కాదు, ఎన్ని కేసులు అయినా డిఫెక్ట్సు వుంటె చట్టాన్ని ఏవిధంగా సరిచేసుకోవాలనే ఎన్నో విషయాలు బయటకు వస్తాయి. దానికోసం ఒప్పుకున్నాను అని యీ సందర్భంగా తెలియ చేస్తున్నాను. రెండవది – గౌరవసభ్యులు చాలా కేసులు వున్నాయని, ఆల్వాల్‌లో వున్నాయని, నరౌండింగ్సులో వున్నాయని, రంగారెడ్డి జిల్లాలో, హైదరాబాదు నగరంలో యిలాంటివి వున్నాయని చెపుతున్నారు. అధికార యంత్రాంగం వున్నది, నిస్సంకోచంగా మీరు ఏ ప్రశ్నలు అడిగినా వారు చెపుతారు. హౌసు కమిటిని వేస్తున్నారు. మీరు వెయ్యలేదు మేము అడిగాము అని కాకుండా, గవర్నమెంటులో కొన్ని వందల, వేల కేసులు వున్నాయి, అన్ని కేసుల్లో కూడా యీ విధంగా చేశారు అని అనడం లేదు. చాలా కేసులను వారు పరిశీలన చేస్తున్నారు, ఇంతకంటె ప్రాధాన్యమైనది వున్నదని నేను కూడా అనడంలేదు. ప్రధానమైన అంశం భూమి. భూపరిమితి చట్టం, ల్యాండు సీలింగు ఏవిధంగా అతిక్రమించబడింది? అన్ని విషయాలు బయటకు వస్తాయి. ప్రజలందరు చూస్తున్నారు. మనమందరం, ప్రజా ప్రతినిధులం పట్టించుకుని చట్టంలో వున్న లొసుగులను తొలగించి, అమలు పరచడానికి సూచనలు చేయండి. యిటువంటివి అన్ని బయటకు వస్తాయి.

9.50 ఉ. మీరు మిగతా వివరాలు కూడా తెలియచేసినట్లయితే, వాటి మీద విచారణ జరపడానికి మేము వెనకాడబోము. కాబట్టి ఇంకా ఇటువంటి విషయాలుంటే మా దృష్టికి తీసుకొనిరండి, ఎంత పెద్దవాళ్లు అయినా వారి మీద విచారణ ఖచ్చితంగా చేయిస్తాం. దాని ఫలితాలు ఏమిటో కూడా సభ ముందు పెట్టడానికి నేను ఏమాత్రం వెనుకాడబోనని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇది ఒక ఇండివిడ్యుయల్ వ్యవహారం కాదు. మొత్తం వ్యవస్థనే క్వశ్చన్ చేస్తున్నాయి ఇటువంటి కేసులు. కాబట్టి వీటిపైన మనం సీరియస్‌గా వుంటే, దీనికి సంబంధించిన పరిష్కార మార్గాన్ని కనుగొనవలసిన నైతిక బాధ్యత మన అందరిపైన కూడా వుందని నేను మీ ద్వారా అందరికీ తెలియచేసుకొంటున్నాను. హౌస్ కమిటీ వేద్దాం. మిగతా అంశాలు కూడా వున్నట్లయితే మీరు తీసుకొనిరండి. అన్ని పార్టీల లీడర్స్ మీటింగ్ పెట్టి, మనమందరం కూర్చొని, అధికారులను కూడా కూర్చోబెడదాం. ఎవరెవరు ఏయే ఇష్యూలను తీసుకొనివస్తారో వాటన్నింటిపైన తప్పకుండా విచారణ జరిపిద్దాం. ఈ విషయాలన్నింటిపై ఒక గంటలో చర్చించాలంటే సాధ్యం కాదు. స్పీకర్‌గారు అనుమతిస్తే, ఒక రోజు పూర్తిగా ఈ అంశాలపైనే చర్చ జరపవచ్చు. లెట్ అజ్ డిస్‌కస్ ఇన్ ది అసెంబ్లీ. అన్నీ డిస్‌కస్ చేయడానికి మాకేమి

అభ్యంతరం లేదు. కాబట్టి ఒక రోజు ఈవిషయాల మీద డిస్‌కస్ చేయడానికి మీటింగ్ పెట్టుకొందాం.

Mr. Speaker:- A House Committee is appointed with regard to Question No.3011.

శ్రీ జి.దేవేందర్‌గౌడ్:- గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ, భాగ్యనగర్ సొసైటీ గురించి చెప్పారు. ఇందులో అతనే ఇన్‌వాల్వ్ అయ్యాడు కాబట్టి ఆ అంశాన్ని కూడా మీరు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో చేర్చవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker:- The terms of reference will be finalised by me later.

శ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు:- ఓన్లీ ఓన్ సబ్మిషన్. ఈ ప్రశ్నకు సంబంధించినది కాదు. మంత్రిగారు సమాధానం చెబుతూ, చాలా మౌలికమైన విషయం చెప్పారు. A subject arising out of the reply of the Minister. ఆ అంశాన్ని చెప్పడానికే, మీ దృష్టికి తీసుకొని రావడానికే మిమ్మల్ని ఆకర్షిస్తున్నాను. ఆ ప్రశ్న సుఖాంతం అయిపోయింది. సంతోషం. అయితే ఇప్పుడు వారు చెప్పింది ఏమిటంటే, అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ఇంప్లిమెంటేషన్‌లో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని గౌరవ ప్రతిపక్ష సభ్యులు కూడా ఈ విషయాలు గురించి చెప్పారు. యు.ఎల్.సి. యాక్ట్‌లో వున్న లూప్‌హోల్స్‌ను ప్లగ్ చేయడానికి గాను చట్టానికి అమెండ్‌మెంట్ తేవాలని ఢిల్లీలోని సెంట్రల్ గవర్నమెంట్ కూడా ఆలోచిస్తున్నది. కాబట్టి ఈ మంత్రిగారు కూడా యు.ఎల్.సి. యాక్ట్‌కు ఎక్కడెక్కడ రంధ్రాలున్నాయో, వాటన్నింటిని పూడ్చడానికి ఏమేరకు చర్యలు తీసుకొంటారో సభకు స్పష్టంగా తెలుపవలసిందిగా కోరుతూ, అందుకు అవసరమైన సవరణలు ఖచ్చితంగా తీసుకొని వచ్చి అమలు చేయాలని కోరుతున్నాను.

పర్యాటక కేంద్రంగా రాణిమహల్ అభివృద్ధి

215-

*2924- శ్రీ ఎన్.రఘురాం (జగ్గయ్యపేట), శ్రీమతి ఎర్నేని సీతాదేవి (ముదినేపల్లి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లాలో చంద్రగిరి అడవుల మధ్య, తిరుపతి – మద్రాసు రహదారిపై వున్న కార్వేటి నగరంలోని పురాతన రాణిమహల్‌ను, కళ్యాణ మండపాన్ని, టంకశాలను, స్కంద పుష్కరిణిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు ఏదైనా ప్రతిపాదన వున్నదా;

(ఆ) అయినచో, అందుకోసం యోచించిన పథకములెవ్వి?

ముఖ్యమంత్రి తరపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె.శ్రీహరి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎన్. రఘురాం:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, ప్రతిపాదన లేదని, ఉత్పన్నం కాదని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాంతాలు పర్యాటక కేంద్రాలుగా గుర్తించవలసినవి అనేకం వున్నాయి. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా, మన రాష్ట్రంలో చారిత్రాత్మక ప్రాధాన్యం గల స్థలాలు కానివ్వండి, ప్రకృతి సౌందర్యం ఉట్టిపడగల స్థలాలు కానివ్వండి పర్యాటక కేంద్రాలుగా వాటిని తీర్చిదిద్దడంలో చాలా వెనుకబడి వున్నాం. కాబట్టి ఇటువంటి ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం దగ్గర బృహత్ ప్రణాళిక ఏదైనా వుందా? అదేవిధంగా కృష్ణా జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం కూడా బౌద్ధ మత ప్రాధాన్యం గల ప్రాంతం. అక్కడ బౌద్ధ క్షేత్రం, స్థూపం వున్నాయి. కాబట్టి ఆ ప్రాంతాన్ని కూడా వర్యాటకులు ఆకర్షించడానికి, అభివృద్ధి వరచడానికి ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రతిపాదన వున్నదా? మరొక విషయం, కార్వేటి నగరం (చిత్తూరు జిల్లా) ప్రకృతి శోభ గల ప్రాంతం. అక్కడ ఏనుగుల బావి అనే చారిత్రాత్మకమైన బావి వుంది. దానిని ప్రయివేట్ వ్యక్తులు కబ్జా చేసి ఇతరులకు అమ్ముకొంటున్నారు. అటువంటి ప్రాంతాన్ని పరిరక్షించడానికి, వర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం దగ్గర ఏదైనా ప్రతిపాదన వుందా అని మీ ద్వారా ప్రభుత్వాని అడుగుతున్నాను.

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, కార్వేటి నగరంలో రాణిమహల్, కళ్యాణ మండవం, స్కంధ పుష్కరిణి, ప్రింటింగ్ హాల్ అనే చారిత్రాత్మక ప్రాధాన్యం గల ప్రాంతాలున్నాయి. అక్కడే వేణుగోపాలస్వామి ఆలయం కూడా వుంది. ఇక్కడకు వేలాది మంది భక్తులు వస్తుంటారు. 1989లో ఈ వేణుగోపాలస్వామి గుడి నిర్వహణ బాధ్యతలను తిరుమల తిరుపతి దేవస్థానానికి అప్పజెప్పడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా టూరిజంను అభివృద్ధి చేయడానికి, అదేవిధంగా ప్రకృతి సౌందర్యం కలిగిన ప్రాంతాల్ని, చారిత్రాత్మక ప్రాశస్త్యం గల ప్రాంతాల్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఏడు సెంటర్స్‌ను ఐడెంటిపై చేశాం. వీటిని వర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలనే ఆలోచన వుంది. అందుకు ట్రస్ట్ ఏరియాలను గుర్తించడం జరిగింది. ఇందులో తిరువతి తదితర ప్రాంతాల్ని కూడా చేర్చడడం జరిగింది. సభ్యులు సూచించిన విధంగా కార్వేటి నగరంతోబాటు, చంద్రగిరి తదితర ప్రాంతాల్ని కూడా గుర్తించబడిన ట్రస్ట్ ఏరియాల్లో పొందువరచడం జరిగింది. ప్రయివేట్ పార్టీస్‌ను ఇన్‌వైట్ చేస్తున్నాం. వారు ముందుకు వస్తే, ఆ ప్రాంతాల్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

గిరిజనులకు విత్తనాల సరఫరా

216-

*3111- సర్వశ్రీ ఎన్. జయరాజు (నాగూరు), జి. విజయ రామారావు (గజ్వేల్), వై. శ్రీనివాసులురెడ్డి (రాపూరు):- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఐ.టి.డి.ఎ. వారు ఉట్నూరు ఐ.టి.డి.ఎ. కార్యాలయం ద్వారా ప్రస్తుత 1996 ఖరీఫ్ పంటకాలంలో ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులకు చేయవలసి వున్న రూ. 22 లక్షల ఖరీదుచేసే నల్సిడీ విత్తనాల సరఫరా, విత్తనాల కొరత వల్ల, ముఖ్యంగా ఇచోడా సెక్టారులో దెబ్బతిన్నదా;

(అ) ముందుగానే, అవసరాలను సవ్యంగా అంచనా వేయడం జరగలేదా;

(ఇ) అయినచో, ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన కర్షకులందరికీ విత్తనాలను సరఫరా చేయుటకు తీసుకున్న చర్య ఏమి?

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జి.నగేష్):- (అ) లేదండి.

(అ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్.జయరాజు:- అధ్యక్షా, ఉట్నూరులోని ఐ.టి.డి.ఎ. కార్యాలయం ద్వారా 1996 ఖరీఫ్ పంట కాలంలో విత్తనాల సరఫరా గురించి తమరి ద్వారా నేను ప్రశ్న వేస్తే, మంత్రిగారు సమాధానం చెబుతూ మొదటి ప్రశ్నకు ''లేదండి'' అని చెప్పారు. అట్లాగే అవసరాలను ముందుగానే సరిగా అంచనా వేయని మాట నిజమేనా అని అడిగితే ''లేదండీ'' అన్నారు. అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో ముఖ్యంగా బాగా వెనుకబడిన ప్రాంతాల్లో గిరిజనులు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తూ వుంటారు. వారి గురించి ఐ.టి.డి.ఎ.ను ఏర్పాటు చేయడం జరిగింది. ఐ.టి.డి.ఎ.లో ఒక అగ్రికల్చర్ వింగ్ వుంది. అసలు అటువంటి వింగ్ ఉన్నదా లేదా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఒకవేళ వుంటే, ఏయే విత్తనాలు ఎంతెంత సరఫరా చేశారు? ఇచ్చోడలోని అగ్రికల్చర్ వింగ్ అమలు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఏమిటి?

శ్రీ జి.నగేష్:- అధ్యక్షా, ఐ.టి.డి.ఎ.లో అగ్రికల్చర్ వింగ్ వుంది. అయితే క్వశ్చన్‌కు సంబంధించి ట్రైబల్ సబ్-ప్లాన్ క్రింద విత్తనాలు సరఫరా చేయడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలో 200 క్వింటాల్స్ ప్యాడీ, 265 క్వింటాల్స్ జవర్, 164 క్వింటాల్స్ పల్‌సెస్, 633 క్వింటాల్స్ సోయాబీన్, 62 క్వింటాల్స్ కాటన్, ఒక క్వింటాల్ మిగతా వస్తువులను సరఫరా చేయడం జరిగింది. ఇచ్చోడ సెంటర్‌లో అనుకొన్న దానికంటె అంటే 203 క్వింటాల్స్ సరఫరా చేయవలసింది, 253 క్వింటాల్స్ సరఫరా చేయడం జరిగింది. ఇచ్చోడ సెంటర్‌లో దాదాపు 4 ల క్షల 96 వేల రూపాయలు ఇందుకోసం ఖర్చుపెట్టడం జరిగింది.

అలగనూర్ బ్యాలన్సింగ్ రిజర్వాయర్

217-

2260- శ్రీ ఇ.ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అలగనూర్ బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను ఎప్పుడు మొదలుపెట్టారు;

ప్రస్తుతం అది ఏ దశలో వున్నది;

(ఆ) అది ఎప్పటికి పూర్తి అవుతుంది?

పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (డాక్టర్ కె.శివప్రసాదరావు):-

(అ) అలగనూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు పని 1991 డిసెంబరులో ప్రారంభమయింది. రెండు రీచిలలో అంటే 0.16 కిలోమీటరు నుంచి 1.00 కిలోమీటరు వరకు, 1.00 కిలోమీటరు నుంచి 2.00 కిలోమీటరు వరకు మట్టికట్ట నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. డిజైనులను ఖరారు చేసిన తరువాత మిగతా పనులను చేపట్టడమవుతుంది.

(ఆ) అలగనూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయరు పని కె.సి. కాలువ ప్రాజెక్టు ఆధునీకీకరణ పనిలో చేరివుంది. ఈ పనులకు జపాన్‌లోని ఓవర్‌సీస్ ఎకనామిక్ కో-ఆపరేషన్ ఫండు నుంచి ఋణ సహాయాన్ని కోరడం జరిగింది. 26-3-1996 నుంచి ఇది కార్యరూపం దాల్చడమయింది. ఓవర్‌సీస్ ఎకనామిక్ కో-ఆపరేషన్ ఫండ్‌కు సమర్పించిన అమలు షెడ్యూలు ప్రకారం, అలగనూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయరును 1997 జనవరి నుండి చేపట్టవలసి వుంది. 2 సంవత్సరాల కాలంలో పూర్తిచేయడానికి కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

10.00 ఉ.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా యింపార్టెంటు విషయం. ఈ అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు అప్పట్లో ఎన్.టి.రామారావు గారు ఫౌండేషను స్టోను వేశారు. 94 వేల ఎకరాలకు ఆళ్లగడ్డ, కడప కె.సి. కెనాల్ ద్వారా 3 టి.ఎం.సి.ల నీరు స్టోరేజి చేసి అందించడానికి అవకాశం వున్నటువంటి ఈ ప్రాజెక్టుకు రూ. 50 కోట్లు ఎస్టిమేటు వేయడం జరిగింది. ఈరోజు వరకూ ఎంత ఖర్చుపెట్టారు? రివైజ్డ్ ఎస్టిమేటు ఏదైనా వుందా? 1996-97 బడ్జెట్‌లో దీనికోసం ఎంత కేటాయించారు? జపాను ఎయిడ్ లేకపోతే నాబార్డు సహకారంతో దీనిని కంప్లీట్ చేయడానికి అవకాశం వుందా? ఎందుకింత జాప్యం జరుగుతోంది? టెండర్లలో కూడా గోల్‌మాల్ జరిగిందని తెలిసింది. ల్యాండు ఎంత ఎక్వయిర్ చేశారు? ఎంత పేమెంట్ చేశారు?

డాక్టర్ కె. శివప్రసాదరావు:- అధ్యక్షా, ఈ అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు రూ. 50 కోట్లతో మొదట అంచనా వేసినా, రివైజ్డ్ ఎస్టిమేటు ప్రకారం రూ. 60 కోట్లు దాకా అంచనా వేయడం జరిగింది. దానిలో 4.45 కోట్లు ఖర్చుచేయబడింది. 1996-97లో రూ. 2.25 కోట్లు బడ్జెటులో కేటాయించబడింది. జనవరి 1997 నుంచి ఓవర్‌సీస్ ఎకనామిక్ కో-ఆపరేషన్ ఫండు ఋణం తీసుకుని, 2 సంవత్సరాల కాలంలో దీనిని పూర్తిచేస్తామని, ల్యాండు ఎక్విజిషను కూడా పూర్తయిందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- ఎప్పుడు పూర్తిచేస్తారు సార్?

మిస్టర్ స్పీకర్:- చెప్పారు కదా రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని.

ఖనిజ సెస్ నిధి విడుదల

218-

*3205- సర్వశ్రీ సిహెచ్.విద్యాసాగరరావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), పి. రామస్వామి (మహరాజ్‌గంజ్):- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జిల్లా పరిషత్తులు పనులను చేపట్టుటకు అవసరమైన అనేక కోట్ల రూపాయల ఖనిజ సెస్ నిధిని రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేయని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, జిల్లా పరిషత్తులు సమర్థవంతంగా పనిచేయుటకుగాను నిధుల విడుదలకై క్లియరెన్సు ఇచ్చుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె.విద్యాధరరావు):- (అ) కాదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా మినరల్సు పేరిట ఏదైనా డబ్బు వసూలైందా? వసూలైతే దీనిని ఏ పద్ధతి ప్రకారం సంబంధిత జిల్లాలలో ఖర్చుపెడుతున్నారు? మినరల్ సెస్ ద్వారా సేకరించిన ఈ మొత్తాన్ని ఏ ప్రాంతాలలో సేకరించబడిందో, ఆయా ప్రాంతాలలో ఖర్చుపెట్టడానికి నిబంధనలున్నాయా?

శ్రీ కె.విద్యాధరరావు:- అధ్యక్షా, యిందాకనే చెప్పాను మినరల్ సెస్సు వసూలు చేయడం లేదని. 6-12-91న సుప్రీంకోర్టులో రెవ్యూ పిటిషన్ ప్రభుత్వం వేసినపుడు, ఇండియా సిమెంట్సు కంపెనీ పెడితే వారు స్టాక్‌డౌన్ చేశారు. సుప్రీంకోర్టు జడ్జిమెంటు ద్వారా, We are prevented from collecting any mineral cess.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- కలెక్టు చేయబోతున్నారా అని కాదు, ఇంతవరకూ కోట్లాది రూపాయలు కలెక్టు అయింది. My question is not answered.

Sri K.Vidhyadhara Rao:- Already, on 6-12-91, the Supreme Court gave a judgement preventing the Government from collectiong any mineral cess. Right form 4-4-91 onwards we have been prevented. Upto 4-4-91 whatever cess was collected, was adjusted to the particular Zilla Parishad and Local Bodies.

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- 1991 వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని కోట్ల రూపాయలు మినరల్ సెస్సుగా వసూలు చేశారు?? ఏఏ జిల్లాలలో ఎంత ఖర్చు పెట్టారు. ఆ జిల్లాలలోనే ఖర్చు చేయాలని నిబంధనలున్నాయి. దీనికి భిన్నంగా ఎక్కడ వసూలు చేశారో ఆ జిల్లాలలో ఖర్చు చేయకుండా భిన్నంగా ఖర్చు చేశారని అభియోగం వుంది.

శ్రీ కె.విద్యాధరరావు:- 1991కి ముందు కలెక్టు అయింది. తర్వాత యిది లేనే లేదు. 5 సంవత్సరాల క్రితం వివరాలివి. కావాలంటే మీకు పంపిస్తాను.

చల్లపాడు గ్రామం వద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు

219-

*2589- సర్వశ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి), సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), జి. వీరశివారెడ్డి (కమలాపురం):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(ఆ) 750 ఎకరాలకు నీటిపారుదల కోసం రూ. 23.34 లక్షల ఖర్చుతో మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూర్ మండలంలో కృష్ణానది ఒడ్డున చల్లపాడు గ్రామం వద్ద 1991 జూలై 28న చేపట్టిన రాష్ట్ర నీటిపారుదల సంస్థవారి ఎత్తిపోతల ప్రాజెక్టు మూడు సంవత్సరాలలోపుగానే పనిచేయకుండా పోయినదా;

(ఆ) ప్రధాన కాలువకు లైనింగ్ చేయబడని విషయం, నీటి పారుదల కాలువలకు స్లూయిస్‌లు లేని విషయం, నీరులోవలకు వచ్చే కాలువ పూడుకుపోయిన విషయం, జాక్‌వాల్‌లోను, పైపులలోను ఇసుక చేరిన విషయం తత్ఫలితంగా ఇప్పుడు 30 ఎకరాల కంటె మించి నీరు పారుదల కాని విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, శ్రీశైలం ప్రాజెక్టు క్రింద భూములు కోల్పోయి కాలూరు, చల్లపాడు, అయ్యవారిపల్లెలలో పునరావాసం కల్పించబడిన గ్రామస్థులకు చెందిన 750 ఎకరాలకు నీరు అందించుటకై దానిని పునరుద్ధరించుటకు తీసుకున్న చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున మద్య నిషేధ శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (ఆ) చల్లపాడు ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని 1991, ఖరీఫ్‌లో ప్రారంభించడమయింది. దీనిక్రింద 480 ఎకరాల ఆయకట్టు వుంది. మొదటి దశలో, 480 ఎకరాలు, రెండవ దశలో 270 ఎకరాల ఆయకట్టు వుంది. మొదటి సంవత్సరంలో అంటే 1991, ఖరీఫ్‌లో 91.475 ఎకరాల ఆయకట్టును అభివృద్ధి పరచడమయింది. 1992, ఖరీఫ్‌లో 94.825 ఎకరాలు, 1993, ఖరీఫ్‌లో 283.14 ఎకరాలు, 1994, ఖరీఫ్‌లో 264.45 ఎకరాలు, 1995, ఖరీఫ్‌లో 11.40 ఎకరాల ఆయకట్టుమ అభివృద్ధి పరచడమయింది. శ్రీశైలం రిజర్వాయరు ఆలస్యంగా నిండడం వల్ల, 1995, ఖరీఫ్‌లో తప్ప మిగిలిన ప్రతి సంవత్సరం సంవత్సరానికి ఆయకట్టు పెరిగుతూనే వుంది.

(ఆ) ప్రధాన కాలువ లైనింగు పని పూర్తి అయింది. ప్రధాన కాలువలన్నిటిలోను 1991-92లో అవుట్‌లెట్ తూములను నిర్మించడమయింది. 1994-95లో ఇన్‌టేక్ కాలువలలోకి ఒండ్రు పేరుకుపోయి, జాక్‌వెల్‌లోకి, పైపులైనులోకి ఇసుక చేరింది. కనీస పెట్టుబడితో, దీనిని తొలగించి, చక్కదిద్దవచ్చు. లబ్ధిదార్ల కమిటీయే ఈ పథకం నిర్వహణను చేపట్టవలసి వున్నందున, దాని నిర్వహణను చేపట్టవలసిందిగా లబ్ధిదార్లను కోరడమవుతున్నది.

(ఇ) జిల్లా కలెక్టరు, 30-5-1996వ తేదీన ఈ ప్రాజెక్టును సందర్శించారు. లబ్ధిదార్ల నుంచి శ్రమదానం రూపంలో 50 శాతం విరాళాన్ని తగురీతిగా పొందుతూ నిర్వహణ పనులను చేపట్టడానికి అయ్యే అంచనాను సమర్పించవలసిందిగా అయనను

ఆదేశించడమయింది. తదనుసారంగా, రూ. 30,000/- లకు అంచనాను తయారుచేసి, సమర్పించారు. ఈ పైకానికి మంజూరు లభించిన తర్వాత, ఈ పనులను చేపట్టడమవుతుంది.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- అధ్యక్షా, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో మహబూబునగరు ప్రాంతంలో 56 గ్రామాలు మునకకు గురి అయితే రైతులకు ఈ లిఫ్టు యిరిగేషను పెట్టడం జరిగింది. చల్లపాడు లిఫ్టు ఇరిగేషను స్కీము వల్ల 6 గ్రామాలకు వుపయోగపడుతుంది. అయితే అది ప్రస్తుతం నిరుపయోగంగా వుంది. ప్రస్తుతం దాని పరిస్థితి ఎట్లా వుందంటే, నీళ్లు ముందు కనిపిస్తున్నాయి, కాని వాటిని వాడుకోలేక రైతు కళ్లల్లో నీళ్లు కనిపిస్తున్నాయి. రూ. 30 లక్షలు యివ్వటికే ఖర్చు పెట్టారు. రూ. 30 వేల కోసం, శ్రమదానం అని, మే 30వ తేదీన కలెక్టరు గారు దానిని అంగీకరించారు. కాలువ లైనింగు పూర్తి అయిందంటున్నారు. మావద్ద సమాచారం వుంది. అది అసంపూర్తిగా వుంది. కాబట్టి, మరొకసారి అధికారులను పంపించి, మరొకసారి పరిశీలించి లైనింగు త్వరగా కంప్లీట్ చేయించాలని కోరుతున్నాను. నీరు వుపయోగంలోకి రానందున రైతాంగం రకరాల అనర్థాలను ఎదుర్కొంటున్నది. ఈ స్కీములను ఎక్స్పెడైట్ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, దానికి కావలసిన మొత్తం ఎమౌంటు శాంక్షను చేయడం జరిగింది. అతి త్వరలో దానిని పూర్తిచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అశ్లీల పోస్టర్ల ప్రదర్శన

220-

*2498- సర్వశ్రీ జి.ఎన్.ఎస్.శివాజి (సోంపేట), సిహెచ్.విద్యాసాగరరావు:- హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జంట నగరాలలోని ప్రభుత్వ కార్యాలయాల నామఫలకాలపై కూడా వివిధ అశ్లీల పోస్టర్లు అంటించబడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆయినచో, దానిని నిరోధించుటకు తీసుకుంటున్న చర్యలేమి?

హోం శాఖ మంత్రి (శ్రీ ఎ.మాధవరెడ్డి):- (అ) ప్రభుత్వ కార్యాలయాల పేర్లు వ్రాసిన బోర్డులపై అశ్లీల పోస్టర్లు అతికిస్తున్న సంఘటనలు ఏవీ అధికారుల దృష్టికి రాలేదు. బహిరంగ స్థలాలలో గోడలపై అశ్లీల పోస్టర్లు అతికించినందుకు రెండు కేసులను, గోడలపై అతికించడానికి సిద్ధంచేసిన అశ్లీల పోస్టర్లు కలిగివున్నందుకు మూడు కేసులను హైదరాబాదు నగర పోలీసులు పట్టుకున్నారు.

(ఆ) అశ్లీల పోస్టర్లు ప్రదర్శిస్తున్న సంఘటనలపై నిఘా వుంచి, అట్టి కేసులు ఏవైనా తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే వారిపై తగిన చర్య తీసుకోవలసిందిగా జంటనగరాలలోని అన్ని స్టేషను హౌసు అధికార్లకు, పోలీసు ఆసిస్టెంటు కమిషనర్లకు పోలీసు కమిషనరు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు.

శ్రీ జి.ఎన్.ఎస్.శివాజి:- అధ్యక్షా, రెండు భాగాల ప్రశ్నకు ఒక భాగం చేసి

10.10 ఉ. సమాధానం ఇవ్వడం జరిగింది. మొదటి ప్రశ్న ప్రభుత్వ కార్యాలయాల పేర్ల వివరాలు తెలియకుండా వివిధ వ్యాపార సంస్థలు అడ్వర్టైజ్‌మెంట్ల పోస్టర్లు అంటించడం వలన ఆ కార్యాలయాలు వివరాలు, సందర్శకులకు, ఆఫీసుకు వెళ్లాలని అనుకొన్నవారికి తెలియకుండా పోతోంది. దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకొంటోంది. అశ్లీల పోస్టర్లకు సంబంధించి కేసులు బుక్ చేశాం అన్నారు. ఎప్పటినుంచి ఎప్పటివరకు బుక్ చేశారు? ఏ గోడలమీద చూసినా అశ్లీల పోస్టర్లే కనిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో జంట నగరాలలో మహిళా మండలులు ఒక థియేటర్‌పై దాడిచేసిన సందర్భం ఈ శాసనసభ ప్రారంభం అయిన తరువాత జరిగింది. ఇప్పుడు కూడా జరుగుతుంటే పోలీసులు వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు? తీసుకొన్న చర్య సమంజసంగా లేదు. ఏదో చర్య తీసుకొన్నాము అని చెప్పడానికి మాత్రమే ఇవి పనికివస్తాయి కానీ, వీటిపై ఇంకా అధికంగా చర్య తీసుకోవాలి. వీటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి కఠినంగా శిక్షించే చర్య తీసుకొంటారా? లేదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, కేసుల విషయానికి వస్తే 1991లో హైదరాబాద్‌లో 12 కేసులు బుక్ చేశారు. 1992లో 7, 93లో 15, 94లో 18 కేసులు, 95లో జూలై నెలవరకు 15 కేసులు బుక్ చేశాము. వాటి వివరాలు కావాలంటే గౌరవ సభ్యులకు అందజేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్ నేను అడిగిన ప్రశ్నను కూడా ఇందులోక్లబ్ చేయడం జరిగింది. దానికి సమాధానం ఇప్పుడు కాకపోయినా తరువాతయినా ఇప్పించండి.

స్వల్ప వ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

S.N.Q. No. 3599 (H) - **Sri Mohd. Amanullah Khan (Chandrayanagutta):-** Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that yearly grant is not being released to the Haj Committee on par with the grants being given to Haj Committees in Karnataka and Maharashtra States for the functioning of the Committee; and

(b) whether the gract will be released in time and if not the reasons therefor?

Minister for Higher Education on behalf of Chief Minister (Sri Basheeruddin Babukhan):-

(a) No Sir.

State Government is giving yearly grant to Haj Committee. This year an amount of Rs. 25.00 lakhs is proposed in budget for Haj Committee.

(b) Does not arise.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- సార్ మంత్రిగారి సమాధానం విచిత్రంగా వుంది. సంవత్సర గ్రాంటు ఎంత అంటే 'నో' అన్నారు. సంవత్సరం గ్రాంటు ఎస్టిమేట్ చేస్తున్నారా అంటే 25 లక్షలు ప్రపోజ్ చేశాము ఈ హజ్ కమిటీకి ఇవ్వడానికి అన్నారు. పోయిన 5 సంవత్సరాలనుండి సంవత్సరం వారీగా ఈ హజ్ కమిటీకి ఎంత గ్రాంటు ఇచ్చారు? ఈ హజ్ కమిటీ ద్వారా యాత్రికులు మహారాష్ట్రలోని బాంబే నుంచి వెళుతున్నారు. ఈ సంవత్సరం వాతావరణం బాగాలేనందున వీలులేదు అని అన్నారు. ఇప్పుడు బెంగుళూరు నుంచి వెళుతున్నారు. మరి ఆంధ్రప్రదేశ్ నుంచి నేరుగా హజ్ యాత్రికులను తీసుకొని వెళ్లే ప్రపోజల్ వుందా? హజ్ కమిటీ వారు యాత్రికుల నుండి రూ. 100 వసూలు చేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడు ప్రభుత్వాలు ఈ హజ్ కమిటీకి సంవత్సరానికి 50 లక్షలు కేటాయిస్తున్నారు. మీరు కూడా వారి ఆఫీసుకు స్థలం మంజూరుచేసి, ఈ ఫండ్‌ను 50 లక్షలకు పెంచి యాత్రికులకు సహాయం చేస్తారా?

شری نشیر الدین بابو خان :۔ امان اللہ خان صاحب نے کہا کہ اسمیں جواب نہیں دیا گیا ہے ۔ میں اسلئے نہیں کہا کہ کیا کرناٹک اور مہاراشٹرا میں حج کمیٹی کو وہاں کی وہاں سالانہ ۵ لاکھ روپئے گرانٹ دیتی ہیں ۔ لیکن یہاں پر گرانٹ نہیں دے رہی ہے ۔ البتہ ہر سال خادم الحجاج کی حیثیت سے دو لوگوں کو گورنمنٹ کی طرف سے بھیجا جاتا ہے ۔ اسکے لئے ۱۹۹۴ء میں ۴ لاکھ ۷۶۵ روپئے گرانٹ دی گئی اسی گرانٹ سے دو خادم الحجاج کو بھیجا گیا ۔ ۱۹۹۵-۹۶ء کیلئے ۱ لاکھ ۱۴۸۱ روپئے گرانٹ دی گئی تھی ہر سال دو خادم الحجاج کو بھیجا جاتا تھا اس سال تین خادم الحجاج کو بھیجنا پڑا کیونکہ اس سال حاجیوں کی تعداد زیادہ تھی ۔ اسلئے ایک خادم الحجاج کا اضافہ کرنا پڑا اسکے لئے حکومت نے منظوری بھی دی تھی ۔ یہاں کی حج کمیٹی کے ذریعہ شہر حیدرآباد کے ایرپورٹ سے حاجیوں کو جدہ روانہ کرنیکے لئے میں نے دہلی جاکر متعلقہ منسٹر صاحب سے ملاقات کرکے نمائندگی کیا تھا کہ اس سال حاجیوں کو شہر حیدرآباد کے ایرپورٹ سے روانہ کیا جائے لیکن متعلقہ منسٹر صاحب نے مجھ سے کہا کہ شہر حیدرآباد کا جو ایرپورٹ ہے بہت چھوٹا ہے وہاں سے جمبو جٹ طیارہ پرواز نہیں کرسکتا ۔ اسلئے اس سال حاجیوں کو بنگلور ایرپورٹ سے روانہ کیا گیا بنگلور کی حج کمیٹی سارے انتظامات کرلی تھی ۔ اور وہاں کی حکومت نے بھی انتظامات کیلئے ۵ لاکھ روپئے امداد دی تھی ۔ یہاں پر بھی حج کمیٹی کو رقم کی ضرورت پڑی تو میں یقیناً ہمارے

چیف منسٹر صاحب سے نمائندگی کرونگا کہ حج کمیٹی کو گرانٹ دی جائے تکہ اس پیسے حاجیوں کی خدمت کیلئے حج ھاؤز کی تعمیر کیلئے حج کمیٹی کو ۲۵ لاکھ روپئے دیئے گئے ہیں۔ اسکا ذکرہ بجٹ میں بھی کیا گیا ہے۔ یہ بجٹ پاس ہوتے ہی اس رقم کو حج کمیٹی کے حوالہ کیجائیگی۔ حج ہاؤز کے لئے ۳۰۰۰ مربع گز زمین وقف بورڈ سے حاصل کئے ہیں۔ ۱۲۰۰۰ گز زمین تکیہ جان اللہ شاہ ادارہ کے تحت ہے جو مسجد سے متصل ہے اس میں سے صرف ۳۰۰۰ گز زمین حج ھاؤز کیلئے لیئے ہیں۔ اسمیں کوئی قبرستان نہیں ہے۔ حج ھاؤز تعمیر ہونے سے یہاں کی وقف کی جائیداد کا تحفظ بھی ہوگا۔ یہ زمین نیک کام کیلئے حاصل کئے ہیں۔ اس زمین پر ہائیکورٹ کا حکم التواء ہے۔ اس اسٹے آرڈر کو ہٹانے کیلئے وقف بورڈ، حکومت اور حج کمیٹی ملکر کوشش کر رہے ہیں۔ اس سال حکومت مائنارٹیز ڈپارٹمنٹ کو ۲۵ لاکھ روپئے کا فنڈ دیئے ہیں۔ اس سے صرف حج ھاؤز تعمیر کیا جائے۔

شری اسدالدین اویسی :۔ میں منسٹر صاحب سے صرف دو سوال کرنا چاہتا ہوں۔ اسکا جواب دیں۔ پہلا سوال حج ھاؤز کی تعمیر کیلئے اقلیتی بہبود ڈپارٹمنٹ کو ۲۵ لاکھ روپئے دیئے جارہے ہیں۔ میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ نامپلی سرائے جو ہے یہ وقف کی جائیداد ہے۔ حج ھاؤز کیلئے یہ جائیداد کو کیوں استعمال نہیں کیا جا رہا جو نامپلی میں واقع ہے۔ یہاں پر حاجیوں کیلئے ساری سہولیتیں حاصل ہونگی کیونکہ یہاں پر قریب میں ریلوے اسٹیشن بھی ہے بسوں کی سہولیتیں بھی حاصل ہیں۔ اضلاعوں سے لوگ آکر یہاں پر ٹھیر سکتے ہیں۔ ساری سہولیتیں حاصل ہیں۔ حکومت حج ھاؤز کیلئے جو ۲۵ لاکھ روپئے دے رہی ہے اسکو یہیں پر استعمال کرکے اس سرائے کو ڈیولپ کیا جاسکتا ہے۔ دوسرا سوال گذشتہ سال آندھرا پردیش کے حاجیوں کو بنگلور سے جانا پڑا۔ یہاں سے بنگلور جانے کیلئے کئی مشکلات کا سامنا کرنا پڑا۔ میں بنگلور حج کمیٹی کا خیر مقدم کرتا ہوں۔ انھوں نے ہمارے حاجیوں کیلئے بہترین انتظامات کئے تھے۔ وہ کافی سہولیتیں مہیا کئے تھے۔ حاجیوں کو جانے کیلئے یہاں سے انتظام کرنے کیلئے حکومت کیا سوچ رہی ہے۔ حج ھاؤز کا سنگ بنیاد مت کیجئے۔ نامپلی سرائے کو استعمال کیجئے کیونکہ یہ وقف کی جائیداد ہے۔

జహాం పర్సనల్ బేసిస్ పర్ రఖ్నే వాలే హైం వహాం పర్ హైకోర్ట్ కా హుక్మ్ నాఫిజ్ హై. ఇస్ బేసిస్ కో మద్ నజర్ రఖ్తే హుయే కామ్ పెండింగ్ హో జాయేగా.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– జనాబ్ స్పీకర్ సాహబ్, హమారే మినిస్టర్ సాహబ్ అభీ జో జవాబ్ దియా హై కి 25 లాఖ్ రుపయే గ్రాంట్ దేనే కే తాల్లుక్ సే. అభీ మిస్టర్ ఎం.ఎ. గఫూర్ సాహబ్ నే కహా కి యే 25 లాఖ్ రుపయా గ్రాంట్ సాలానా హజ్ కమిటీ కే చేయర్మన్ కో దే రహే హై క్యా? యా హజ్ హౌజ్ తామీర్ కేలియే దే రహే హైం. ఆప్ హర్ హాజీ సే ఎక్సో రుపయే జమ్ కర్ రహే హైం. అభీ తక్ 3 లాఖ్ రుపయే జమ్ కియే హైం. ఇస్ పైసే కా క్యా ఇస్తేమాల్ హై. ఫిర్ గవర్నమెంట్ హజ్ హౌజ్ కీ తామీర్ కేలియే క్యా కర్ రహీ హై. యహాం పర్ హజ్ హౌజ్ నహీం హోనేకీ వజహ్ సే జో లోగ్ ఇదారే, తాల్లుకాత్ ఔర్ గావోం సే ఆతే హైం ఉన్ లోగోం కో ఠహ్రానే కేలియే కోయీ ఆఫీస్ నహీం హై. హజ్ కమిటీ కా చేయర్మన్ నహీం హై. హజ్ కమిటీ కా సెక్రెటరీ కమిషనర్ పోలీస్ హై. హాజీ లోగ్ పోలీస్ కమిషనర్ సే మిలనే కేలియే యా ఉన్ సే బాత్ కరనే కేలియే ఘబ్రాతే హైం.

తమరు మా ఛాంబర్ కొచ్చి కలవాలి. అయన ఉర్దూ లో మాట్లాడుతుంటే నేను కూడా ఉర్దూ లో మాట్లాడుతున్నాను. మీకు కూడా అర్థం కావాలి. కదా.

(అంతరాయం)

గడ్‌శ్‌తా సాల్ హాజీయోం కో మహారాష్ట్రా సే నహీం భేజా గయా క్యోంకి వహాం పర్ శివ్ సేనా కే సద్ర్ బాల్ ఠాక్రే నే ధమ్కాయా థా కి బంబయీ కే ఎయిర్‌పోర్ట్ సే కోయీ హజ్ కేలియే హాజీ నహీం జాయేగా. ఇస్‌లియే వహాం సే గడ్‌శ్‌తా సాల్ హాజీయోం కో నహీం భేజా గయా.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మీరు ఈరకంగా మాట్లాడడం బాగోలేదు. బి.జె.పి. నాయకుడే అనలు అవకాశం కల్పించారు.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఉన్న మాటే ఇది. త్రూ బౌట్ ది ఆంధ్రలో ఈజ్ అండ్ ఎవ్రిరిబడి చూశారు. ఈ సమయంలో మహారాష్ట్ర, బెంగుళూరు నుంచి వెళ్ళారు.

10.20 ఏ.

శ్రీ ఎం.ఎ.గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా, మినిస్టర్‌గారు చెప్పిన దాంట్లో అన్సర్ క్లియర్‌గా రావడంలేదు. 1994-95కు రూ. 1.00 లక్ష ఇచ్చాము, ఇంకా అవసరం వుంటే ఇస్తామంటున్నారు. అన్సర్‌లో ఏమన్నారంటే, మన రాష్ట్రంలోనే 'హజ్ కమిటీ' వార్షిక గ్రాంటును రూ. 25.00 లక్షల మొత్తాన్ని ప్రతిపాదించడమైంది అని అన్నారు. వార్షిక గ్రాంటు అన్నపుడు సంవత్సర సంవత్సరానికి రూ. 25.00 లక్షలు ఇస్తారా? ఎందుకంటే యాత్రికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పవిత్రంగా యాత్ర చేసుకోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- వార్షిక గ్రాంటు అంటే ప్రతి సంవత్సరం రూ. 25.00 లక్షలు ఇస్తారు.

శ్రీ కె.సుబ్బరాజు (విజయవాడ-పశ్చిమ):- అధ్యక్షా, ఈ 'హజ్ కమిటీ' తరపున వెళ్లే యాత్రికులు, అక్కడ మక్కాలో కావచ్చు, లేక ఎయిర్‌పోర్టులో కావచ్చు, అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయం మీద ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా? వస్తే వాటిని నివారించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? యాత్రికులను ఏవిధంగా ఎంపిక చేస్తారు? వారి సంఖ్య పెంచడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? ఎందుకంటే, పంపిన వారినే మరల పంపుతున్నారనే ఆరోపణ వుంది. దాని మీద ఏమైనా చర్య తీసుకుంటారా?

شری محمد امان اللہ خان:۔ آپ بھی سنٹرل گورنمنٹ کے ایک حصہ دار ہیں۔ وزیر اعظم سے کہہ کر سنٹرل گورنمنٹ کو وزیر شہری ہوابازی سے بات کریں۔ شہر حیدرآباد کے ایرپورٹ سے جمبو جٹ طیارہ پرواز کرنے کے تعلق سے کوئی انتظام کریں۔ حکیم پیٹ میں جو پرانا سیویلین ایرپورٹ تھا وہ فوجیوں کے پاس سے واپس حاصل کریں اور انہیں کوئی متبادل جگہ دے دیں۔

شری بشیر الدین بابو خان:۔ میں آپ کو یہ بتانا چاہتا ہوں کہ سنٹرل منسٹر

مسٹر سی کے۔ ابراہیم ریاست کے دورہ پر آئے تھے وہ چیف منسٹر صاحب سے ملاقات کئے تھے اسوقت چیف منسٹر صاحب نے بھی ان سے خواہش کی تھی کہ شہر حیدرآباد کو جلد سے جلد انٹرنیشنل ایرپورٹ بنایا جائے تاکہ یہاں سے حاجی حج کے لئے سیدھا پرواز کرسکیں۔ بیگم پیٹھ سیولین جو ایرپورٹ تھا جواب ملٹری کا ایرپورٹ ہے اسکو پھر سے واپس لینا چاہتے ہیں اس تعلق سے سنٹرل گورنمنٹ سے بات کئے ہیں سنٹرل گورنمنٹ نے اسے قبول بھی کیا ہے۔ ملٹری کے ایرپورٹ کیلئے کوئی دوسری جگہ فراہم کرنیوالے ہیں۔ ملٹری ایرپورٹ کیلئے ۱۰ ہزار ایکڑ زمین ریاستی حکومت دینے والی ہے حج کمیٹی آفس پولیس کمشنر آفس میں برسوں سے برسوں سے قائم ہے۔ پولیس کمشنر اس حج کمیٹی کا سکریٹری ہوتا ہے۔ ہم نے مائنارٹیز ڈپارٹمنٹ کو ہدایت بھی دیئے ہیں کہ حج ھاؤز تعمیر ہوتے ہی حج کمیٹی کے آفس کو حج ھاؤز میں آجائیگا۔ حج ھاؤز تعمیر ہوتے ہی حاجیوں کیلئے بہت ساری سہولتیں بھی حاصل ہوجائینگی۔ ۲۵ لاکھ روپئے جو حج کمیٹی کو دیئے ہیں یہ سالانہ گرانٹ نہیں ہے بلکہ یہ صرف حج ھاؤز تعمیر کرنے کیلئے حج کمیٹی کو دیا گیا ہے۔ اگر اسکی تعمیر میں اور بھی پیسے کی ضرورت ہو تو عوام سے بھی تعاون لینگے۔ اور حکومت بھی مزید روپئے دیگی۔ اویسی صاحب نے اپنے بیان میں کہا ہے کہ نامپلی سرائے کو حج ھاؤز کیلئے استعمال کیوں نہیں کررہے ہیں۔ یہ وقف کی جائیداد نہیں ہے اسکا وقف بورڈ کے پاس کوئی ثبوت نہیں ہے۔ یہ جائیداد میونسپل کارپوریشن کے حوالہ ہے۔ حج ھاؤز اب جو تعمیر کرنیوالے ہیں وہ ایک سنٹرل جگہ ہے۔ اور زمین بھی وقف بورڈ سے حاصل کئے ہیں۔ جو پرانا شہر اور نیا شہر کے بالکل درمیان میں ہے۔ وہاں سے گولی گوڑہ بس اسٹانڈ بھی بہت ہی قریب ہے۔ جب یہ تعمیر ہوجائیگا اس میں ساری سہولتیں حاصل ہوجائینگی۔ حاجیوں کیلئے کسی قسم کی کوئی تکلیف نہیں ہوگی۔ حیدرآباد ایرپورٹ سے حاجی نہیں جاسکیں گے کیونکہ اس ایرپورٹ پر جمبو جیٹ طیارہ یہاں سے پرواز نہیں کرسکتا۔ بیگم پیٹھ ایرپورٹ میں اسکی گنجائش نہیں ہے۔ حکیم پیٹھ فوجی ایرپورٹ کو حکومت واپس لینا چاہتی ہے۔ ملٹری کیلئے متبادل جگہ فراہم

కరెక్టు కాదు. జ్యుడీషియల్ కమిటీ కోసం ఆలోచన చేస్తున్నాం. ఇప్పటికే ఒక కమిటీ ఉంది. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఇంప్లిమెంట్ చేస్తున్నాం. ఇంకా ఏమైనా ఉంటే ఆ కమిటీ ముందు పెట్టండి

Sri P. Ashoka Gajapathi Raju (Minister for Finance and Legislative Affairs):- Speaker Sir, we have made note of what the Hon'ble Member said just now and I will bring it to the notice of the concerned Minister for further action.

శ్రీ కుంజా భిక్షం (బూర్గంపహాడ్):- అధ్యక్షా, ఇది హోం శాఖామాత్యులకు సంబంధించినది. ఆదిలాబాద్ జిల్లాలో భైంసాలో మతకలహాలు చెలరేగి ఒక వ్యక్తి చనిపోవడం జరిగింది. ఇది ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ప్రభుత్వం కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ పాత్తూరు మండలం, పెంజర్ల గ్రామ సర్పంచ్ ఆ గ్రామంలో మసీదుకు వెళ్లే దారిలో ఒక బిల్డింగ్ కడుతున్నారు. దాని మీద ప్రభుత్వం చర్య తీసుకోవాలి...

శ్రీ బి.వెంకటేశ్వరరావు:- జీరో అవర్‌లో నేను మెన్షన్ చేసే విషయం ఇచ్చాను. గణేశ్ నిమజ్జనం రాత్రి వ్యాప్తంగా జరుగుతోంది. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని సహించనివారు సంఘ వ్యతిరేక శక్తులు కొన్ని అవాంఛనీయ పరిస్థితులను, ఉద్రిక్త పరిస్థితులను కల్పించి మతం అనే దానిని ముందుకు పెట్టి వారు లబ్ధం గడువుకోవాలని అనుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో నిన్న ఉదయం ఒక ఘర్షణ ప్రారంభమయ్యింది. దానిని చిలవలుపలువలు చేసి సాయంత్రానికి కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు గందరగోళం సృష్టిస్తూ కాల్పుల వరకూ పోయి ఉదయం ఒకరు కత్తిపోటుకు గురయి మరణించారు. సాయంకాలం కాల్పులకు గాయపడి ప్రస్తుతం హైదరాబాద్‌లో ట్రీట్‌మెంట్ పొందుతున్న వారు వున్నారు. నిజామాబాద్ జిల్లాని రెడ్ అలెర్ట్ ప్రకటించినట్లుగా వస్తోంది. ప్రశాంతంగా వున్న వాతావరణాన్ని చెడగొట్టడం కోసం ఈ విధంగా చేసేవారు ఎంత గొప్పవారయినా మతాన్ని ముందుకు తీసుకువచ్చే వారిమీద ముందు జాగ్రత్త చర్యలు ఖచ్చితంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వదంతులు వ్యాపింపచేసేవారిని కూడా కస్టడీలోకి తీసుకోవాలి. రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడడంకోసం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- భైంసా విషయంలో చెప్పమంటే చెబుతాను...

شری اسد الدین اویسی :۔ جناب اسپیکر صاحب کل ۵ بجے شام محلہ پنجہ
خانہ میں لوگ نماز عصر مسجد میں پڑھ رہے تھے۔ وہاں پر پولیس کے اعلیٰ حکام ایس پی
موجود تھے انھوں نے عوام کو یقین دلایا تھا کہ ۲ بجے سے پہلے گنیش جلوس مسجد کے
علاقہ سے گذر جائیگا۔ تقریباً ۱۰ مورتیاں گذر چکی تھیں صرف چند مورتیاں گذرنا باقی
تھا۔ اس جلوس کے آخری میں خود وہاں کے تعلقہ رکن اسمبلی مسٹر نارائن راؤ پٹیل
موجود تھے۔ پولیس عصر کی نماز پڑھنے والوں پر مسجد کے اندر گھس کر نمازیوں پر

لاٹھی چارج کیا اور خود پولیس جلوس پر بھی لاٹھی چارج کیا۔ اسوقت متعلقہ ایم ایل اے موجود تھے۔ کئی نمازی زخمی ہوگئے ہیں۔ متعلقہ ایم ایل اے نے وہاں کے لوگوں کو اکسا کر پتھرے مارنے لگوایا ہے۔ مسجد کے اندر کئی پتھرے آئے۔ پولیس کو مسجد کے اندر گھس کر مسلمانوں کو مارنے کی کیا ضرورت تھی۔ آپ کی پولیس مسلمانوں کو مارنے میں مہارت رکھتی ہے۔ مسجد میں گھس کر پولیس نماز پڑھنے والے مصلیوں پر لاٹھیوں سے مارتی ہے۔ انھیں زخمی کرتی ہے۔ تقریباً ۲۵ تا ۳۰ مسلمان زخمی ہوئے۔ خود وہاں کا متعلقہ ایم ایل اے ٹھیر کر مسلمانوں کی دوکانات اور ٹھیلہ بنڈیوں کو لوٹ لینے لگواتا ہے پھر اس ایم ایل اے کو کیوں حکومت گرفتار نہیں کرتی ہے انکے خلاف کیوں کیس بک نہیں کرتی ہے۔ پچھلے سال گنیش کے وقت جب گڑبڑی ہوئی تھی اس وقت آپ نے میرے خلاف حکومت ہند سے بغاوت کرنیکا مقدمہ بک کیا گیا تھا۔ آپ اس اسمبلی کے رکن کے خلاف کیس کیوں بک کررہے ہیں۔ آپ کی پولیس کیا کررہی ہے۔ یہ آپ کی کھلی دشمنی ہے مسلمانوں کے ساتھ۔ آپ نے کتنے لوگوں کے خلاف کیسس بک کئے ہیں کتنے لوگوں کو گرفتار کئے ہیں وہ واحد شخص ہے جو گڑبڑی کروانے کا ذمہ دار ہے۔ جب یہ خبریں نظام آباد میں پہنچ گئی وہاں پر بھی پولیس ہوائی فائرنگ کرتی ہے۔ پولیس مسجد کے اندر گھس جاتی ہے۔

They went into the mosque and beaten-up the people. Why did they go to the mosque and beat the people? So far no single person has been arrested in this regard.

اس کے سنگین نتائج برآمد ہونگے ۔ میں حکومت کو واضح کرنا چاہتا ہوں کہ ہماری عبادت گاہوں کی حفاظت کی جائے اگر آپ حفاظت نہیں کرینگے تو اسکے سنگین نتائج ہونگے ۔ ہم ہماری مساجد کے اندر پولیس کے گھسنے کو برداشت نہیں کرینگے ۔ پولیس مسجد کے اندر لاٹھی چارج کرتی ہے کیوں ان لوگوں کو گرفتار نہیں کرتی ہے ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ خاطیوں کو گرفتار کیا جائے ۔ اس فساد کے اندر ۳ آدمیوں کا قتل ہوا ۔ ہزاروں کی تعداد کے ساتھ رکن اسمبلی نے ٹھیر کر مسلمانوں کے گھروں اور دوکانات کو لٹوایا ہے اور گڑبڑی کرواتا ہے ۔ جس سے مسلمانوں کا تقریباً ۴۰ لاکھ روپیوں کا نقصان ہوا ۔ فوری متعلقہ رکن اسمبلی کو گرفتار کیا جائے ۔

شری محمد امان اللہ خان :۔ بھینسہ کے اندر گذشتہ سال بھی گڑبڑی ہوئی اس سال بھی پولیس کی موجودگی میں گڑبڑی ہوئی ۔ پولیس کو معلوم ہے کہ یہ علاقہ سنسیٹیو ہے ۔ ہمارے منسٹر مسٹر دیویندر گوڑ صاحب نے کہا کہ اب متعلقہ ایم ایل اے اسمبلی میں نہیں ہیں لہٰذا ان کے خلاف کوئی بات نہیں کرنا چاہیئے ۔ لیکن ہمکو اخبارات کے ذریعہ ٹیلیفون کے ذریعہ معلوم ہوا کہ متعلقہ ایم ایل اے اس واقع کے وقت موجود تھے ۔ چاہے وہ ایم ایل اے رہو، وزیر آعظم رہو، چاہے چیف منسٹر رہے اس بات کو کنڈم کرنا چاہیئے اسمیں کسی بھی پارٹی کا بھید بھاؤ نہیں ہونا چاہیئے ۔ وہاں کے متعلقہ ایم ایل اے اس جلوس کے ساتھ تھے ۔ ۲۵ مورتیاں گذر چکی تھیں تقریباً ۲۰ مورتیاں گذرنا باقی تھے ۔ اتنے میں یہ افواہ پھیلائی گئی کہ پتھرے آرہے ہیں ۔ یہ بات آزادی کے بعد سے آج تک بھی کہا جاتا رہا ۔ گنیش جلوس کے اتنے بڑے مجمع کے اندر کون پتھر ماریگا ۔ کیا مارنے والے بیوقوف ہیں ۔ کیا وہ دیوانے ہیں ۔ پتھر پھینک کر اپنی دوکانوں کو جلانے کیلئے اپنے ٹھیلہ بنڈیوں کو لٹوا دینے کیلئے ۔ یہ غریب لوگ پتھر کیسے مار سکتے ہیں ۔ اگر ایسا ہوا تو پھر کیوں دونوں طبقوں کے دوکانات اور ٹھیلوں کو نقصانات ہوتا ۔ اس فساد میں تین آدمی مرگئے ہیں ۔ ۱۲ مسلمانوں کے دوکانات کو جلادیا گیا ہے ۔ ایک متعلقہ علاقہ کا ایم ایل اے اس جلوس کے ساتھ تھا ۔ اس جلوس میں اطراف کے گاؤں کے اور قصبوں سے آئے ہوئے لوگ اور پولیس کی نگرانی میں مسلمانوں کی دوکانات کو لوٹا گیا ۔ پولیس کسی بھی خاطی کو گرفتار نہیں کی ۔ اس

ఫసాదీలో దో తీన్ ఆదమీ మర్ భీ గయే హైం. దక్కన్ క్రానికల్, ఈ నాడూ ఔర్ దూసరే అఖ్బారాత్ మేం ఆయా హై కి మత్లబ్ దక్కన్ అసెంబ్లీ మిస్టర్ నారాయణ్ రావ్ పటేల్ నే యే గడ్‌బడీ కరవాయీ హై. పోలీస్ కో చాహియే థా కి పహలే హీ సే సఖ్త్ నిగరానీ కరతీ క్యోంకి పహలే హీ సే యే ఇలాకా సెన్సిటివ్ థా. మైనారిటీస్ ఆప్ కే సాథ్ హైం. ఆప్‌కో ఇఖ్లీయత్ లోగ్ వోట్ దేతే హైం. అబ్ మైనారిటీస్ కే వోటోం కీ జరూరత్ హై. నయీ ఎలక్షన్ ఆరహా హై. క్యోంకి బహుత్ కే ఖరీబ్ హీ నర్మల్ మేం ఎలక్షన్ హోనే వాలా హై. ఇఖ్లీయత్ లోగ్ ఘబ్‌రా కర్ తెలుగుదేశం కో వోట్ దేం. ఇత్నీ బడీ గడ్‌బడీ హోనే కే బావ్‌జూద్ భీ మత్లబ్ ఐం ఐల్ ఏ కో గిరఫ్తార్ నహీం కియా గయా.

శ్రీ దేవేందర్ గౌడ్: — మేరే కహనే కా మతలబ్ యహ్ హై కి మత్లబ్ ఐం ఐల్ ఏ అబ్ హౌజ్ మేం నహీం హై. హమేం అఖ్బార్ కే జరియే మాలూమ్ హువా కి నారాయణ్ రావ్ పటేల్ దోనోం తబ్‌కా కే లోగోం సే బాత్ చీత్ కర్ రహే హైం. ఇస్ టెన్షన్ కో ఖత్మ్ కర్‌నే కీ కోషిష్ కర్ రహే హైం. హోం మినిస్టర్ సాహబ్ ఆప్ లోగోం కే సవాలాత్ కా జవాబ్ దేం గే.

శ్రీ సలావుద్దీన్ ఒవైసీ: — ముస్లిమోం కీ దుకానాత్ కో జలా దియా గయా హై.

శ్రీ ఏ. మాధవ రెడ్డి: — బీ జే పీ పార్టీ భీ బాత్ కర్ రహీ హై. ఉన్‌హేం బాత్ కర్‌నే దో ఇస్ కే బాద్ మేం జవాబ్ దేనా.

10.40 ఉ.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రెవిన్యూ మంత్రి గారు పేపర్‌లో వచ్చిన ప్రకటనకే ప్రాధాన్యత ఇస్తున్నారు. రాష్ట్ర శాసనసభ నడుస్తున్నపుడు ఉదయమే భైంసాలో జరిగిన సంఘటన యొక్క పూర్తి వివరాలు శాసనసభ్యుల టేబుల్స్ పైన పెట్టవలసి వుండేది. కాని పెట్టలేదు. ఇందులో హిందువులు కాని, ముస్లింలు కానీ ఎవరైనా మతసామరస్యాన్ని భంగపరిస్తే వారిపైన మీరు చర్యలు తీసుకోండి. అరెస్ట్ చేయండి. అందులో కాంగ్రెస్ పార్టీ వారు వున్నా, తెలుగుదేశం పార్టీ వారు వున్నా ఏ రాజకీయ పార్టీల వారున్నా వారిని వదిలిపెట్టకండి. పేపర్లలో ఒక వర్గం వారు, మరొక వర్గం వారని వస్తోంది. ఈ వర్గాన్ని దాచిపెట్టడం ఎందుకు? ప్రొసెషన్ వస్తుంటే ఏ వర్గం వారు దాడిచేశారు? దాని తరువాత ఏ సంఘటన జరిగింది? ఏ వర్గం వారు చనిపోయారు? ఏ వర్గం వారు దారుణంగా చంపబడ్డారు? దాని తరువాత సంఘటనలు ఏమిటన్నవి ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. భైంసాలో ప్రొసెషన్ వెళుతూ వుంటే రాష్ట్ర పోలీసులు ఏమి చేస్తున్నారు? విగ్రహాలను తీసుకువెళుతున్న వ్యక్తి దారుణంగా హత్యకు గురైనారు. దీని గురించి అసలు ప్రస్తావన రాలేదు. దాని తరువాత చోటుచేసుకొన్న సంఘటనలకు ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితి

వుంటే ఈ ప్రభుత్వంలో రక్షణ ఎవరికి వుంది. మైనారిటీలకు వుందా? అల్పసంఖ్యాక వర్గానికి వుందా? లేక అధిక సంఖ్యాకులకు వుందా? అర్థం కావడంలేదు. భైంసా అన్నది చాలా సెన్‌సిటీవ్ ఏరియా. గతంలో అక్కడ హత్యలు జరిగాయి. 144 సెక్షన్ పెట్టారు. కర్ఫ్యూ కూడా పెట్టారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం అక్కడ ఘోరంగా విఫలమైంది. ఎన్నికల కోసం మీరు కేవలం ఒక వర్గాన్ని ఆప్పీజ్ చేయడం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. మంత్రిగారు స్పష్టమైన సమాధానాన్ని శాసనసభ్యుల ముందుంచాలి. సంఘటనకు బాధ్యులైన అందర్ని అరెస్ట్ చేయండి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి.

శ్రీ కె.బాపిరాజు:- భైంసాలో జరిగిన సంఘటన చాలా తీవ్రమైనది. గతంలో కూడా ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఈ సమస్యను ఐరన్ హ్యాండ్‌తో డీల్ చేయాలి. ప్రత్యేక బాధ్యత వహించి హోం శాఖ మంత్రిగారు చర్యలు తీసుకోవాలి. ఈ సమస్య రాష్ట్రం మొత్తం పాకకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- భైంసాలో నిన్న జరిగిన సంఘటన వివరాలు నేను స్పష్టంగా చెపుతాను. తేది 22.9.1996న సామూహిక గణేశ్ నిమజ్జనం ఊరేగింపు దాదాపు 45 గణేశ్ విగ్రహములతో గట్టువల్లి నుంచి బయలుదేరి భైంసా నగరంలో చేరవలసి వుండేది. అందులో 10 ఊరేగింపులు బాసరకు వెళ్లి అక్కడ నిమజ్జనం చేయవలసి వుండెను. నిమజ్జనమునకు పోలీసు వారు గట్టి బందోబస్తు ఏర్పాట్లు, కాలినడక వారితో, సంచార వాహనములతో ఏర్పాటు చేశారు. సాయంత్రం గం.4.50 ని.ల వరకు తొమ్మిది విగ్రహములు మినహా ఊరేగింపు వారు 'పంజాశ మసీదు' మీదుగా వెళ్లిపోయారు. అదే సమయములో సాయంత్రం 5 గంటలకు ప్రార్థన కొరకు వచ్చిన ముస్లిం యువకులు అక్కడ వున్న రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, భైంసాను, అక్కడ వున్న గణేష్ విగ్రహములను తొలగించవలసినదిగా కోరగా, ఆయన వెంటనే ఆ విగ్రహములు తొలగించే ఏర్పాట్లు చేస్తానని ఆ ముస్లిం యువకులకు చెప్పారు. మరల ఆ ముస్లిం యువకులు అక్కడే బందోబస్తులో వున్నటువంటి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారితో చెప్పగా ఆయన కూడా తక్షణమే గణేశ్ విగ్రహములను తొలగిస్తామని చెప్పినారు. అంతలోనే ముస్లిం యువకులు హఠాత్తుగా మసీదు గేటు వద్ద వున్న ఇటుకలను తీసుకొని గణేశ్ విగ్రహముల పైకి విసిరి మసీదులోకి పారిపోయి గేటు మూసివేశారు. అంతట ఊరేగింపులో పాల్గొన్న యువకులు దాదాపు 50 మంది కూడా మరల త్రిప్పి రాళ్లను ముస్లిం యువకులపై వేసిరినారు. ఊరేగింపులో వున్న యువకులు మసీదులోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా పోలీసు వారు ముందుగా లాఠీచార్జీ చేయగా అది నిరుపయోగము అయినందువల్ల కాల్పులు జరిపారు. ఊరేగింపులోని ప్రజలు పారిపోతూ పారిపోతూ రోడ్డు ప్రక్కనే వున్న చిన్న దుకాణములను తగులపెట్టినారు. అందు 9 ముస్లింలవి, 5 దుకాణములు హిందువులకు చెందినవి. ఆ తరువాత ఆ ఊరేగింపులో వున్న ప్రజలు గణేశ్ విగ్రహములను అక్కడనే విడిచిపెట్టి పారిపోయినారు. అందులో కొంత మంది పోలీసు స్టేషన్‌లో దాగినారు. ఈ విషయము పట్టణములో వున్న ఇతర ముస్లింలకు తెలిసి

వారు వెంటనే కత్తులను తీసుకొని అనేక ప్రాంతాలలో రోడ్డు మీదకు వచ్చి హిందువులను గాయపర్చడం జరిగింది. అందులో పోస్టెట్టి తండ్రి చిన్నన్న, మున్నూరు కాపును నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తము తరలిస్తుండగా ఆయన దారి మధ్యలోనే చనిపోయినాడు. మందా గంగారాం అనే 60 సంవత్సరాల వృద్ధుడు నిజామాబాదు ప్రభుత్వ ఆస్పత్రిలో గాయములతో చేర్పించడం జరిగింది. ఆయన పరిస్థితి ప్రమాదకరంగా వుంది. అదేవిధంగా ఇంకొక 7గురు హిందువులు ఎవరైతే రాళ్ల దెబ్బలతో గాయపడినారో వారిని కూడా భైంసా ఆస్పత్రిలో చేర్పించడం జరిగింది. ముస్లిం యువకులు తమను తరులుకొస్తున్న పోలీసులపై కూడా రాళ్లు విసరగా గోపాల్ అనే రిజర్వు పోలీసు కానిస్టేబుల్ మెడమీద గాయము తగిలింది. పోలీసు కాల్పులలో ఎవరూ గాయపడలేదు. ఈ సందర్భంగా మూడు కేసులు నమోదు చేయబడినవి. (1) కేసు నెం. 101/96 (2) 102/96 (3) 103/96 ఈ మూడు కేసులను భైంసా పోలీసులు నమోదు చేశారు. ఇప్పటికి సుమారు 62 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. రోడ్డు మీద వదలి పెట్టిన గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనం కొరకు తీసుకుపోవలసిందిగా ఊరేగింపులో పాల్గొన్నవారిని కోరడం జరుగుతుంది. సెక్షన్ 144 సి.ఆర్.పి.సి.ని ఖచ్చితంగా అమలు జరుపుతున్నాం. పరిస్థితి ఆందోళనకరంగా వున్నా అదుపులో వుంది. డి.ఐ.జి. కరీంనగర్, ఎస్.పి. ఆదిలాబాద్, కలెక్టరు ఆదిలాబాద్, ఇద్దరు పోలీసు అధికారులు అందరూ అక్కడ బసచేశారు. అలాగే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఇది తెలియగానే నిన్న వెంటనే మిగతా జిల్లాలలో కూడా ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి, ఈ విషయం పునరావృతం గాకుండా చూడవలసిందిగా చెప్పాము. అలాగే ఈ సంఘటనకు పాల్పడిన వాళ్లు ఎవరైనా సరే క్షమించే ప్రశక్తి లేదు. తగు చర్యలు తప్పకుండా తీసుకుంటాము. గౌరవ సభ్యులు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు సుమారు ఐదున్నర గంటలకు పోలీసు స్టేషన్‌లో కూర్చుని నాకు ఇన్‌ఫార్మ్ చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు రాత్రి వరకు అక్కడి అధికారులు, మిగతా వాళ్లు ఈ విషయాలను గూర్చి చెప్పారు. ఆ సంఘటనను అదుపుచేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. వారన్నట్లు అక్కడ శాసనసభ్యులు ఏదో చేశారు అన్నారు. అటువంటిది ఏదీ మా దృష్టికి రాలేదు. ఏదిఏమైనా ఇందులో ప్రజా ప్రతినిధులు ఎవరు వున్నప్పటికీ, ఏ మతం వారు అయినప్పటికీ ఎవరినీ వదలము. ఖచ్చితంగా తగుచర్యలు తీసుకుంటామని, తమద్వారా ఈసందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

10.50 ఉ.

(అంతరాయం)

Mr. Speaker:- If you want to discuss, you come in another form.

(గౌరవ సభ్యులు శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు, శ్రీ అమానుల్లాఖాన్, శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, శ్రీ బాల్‌రెడ్డి, శ్రీ పి.రామస్వామి తదితర సభ్యులు లేచి నిలబడి సభకు అంతరాయం కల్పించారు)

As a special mention, I have permitted you to ask. Government has replied. If you want to discuss further, you come in a different form.

Sri Asaduddin Owaisi:- How could these people enter into the mosque.

Mr. Speaker:- It is a very sensitive issue. Please take your seat. You have mantioned it and the Government have answered to some extent. If you want to discuss it, come in another form.

(interruptions)

Sri Baddam Bal Reddy:- Mr. Speaker Sir...

(interruptions)

Mr. Speaker:- Let them not preeipitate the matter. I request you to take your seat.

Sri Asaduddin Owaisi:- They are throwing stones.

Mr. Speaker:- Government will take precaution.

Sri Ch. Vidyasagara Rao:- This is inefficiency of the Police.

(interruptions)

Sri Asaduddin Owaisi:- For the people who suffered let them pay ex-gratia.

(interruptions)

Mr. Speaker:- If you want to discuss, I will call him to my chambers. You also come there and we will sort it out. But this is not good.

(interruptions)

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- పోలీసుల లాఠీఛార్జి, ఫైరింగు అయిన తరువాత అక్కడి ఎం.ఎల్.ఏ.గారు పోలీసు స్టేషనులో వున్నారు అంటున్నారు. మరి అది జరుగుతూ వుండగా ఎలా వూరుకున్నారు? దీనికి బాధ్యులు ఎవరు?

Mr. Speaker:- I am not allowing.

Sri Ch. Vidyasagara Rao:- Who is responsible for that?

Mr. Speaker:- If you want to discuss, you give notice.

(interruptions)

I will see that the Government will sort out the problem. Please take your seat.

Sri P. Ramaswamy:- They should take measures in advance.

Mr. Speaker:- I request you to come to my chamber.

Sri Asaduddin Owaisi:- They have gone inside the mosque. They are beating the people.

Mr. Speaker:- During the tea-break I will hold a meeting with the Home Minister. We will solve the problem.

Sri Ch. Vidyasagara Rao:- Let the Minister assure that he will maintain law and order.

Mr. Speaker:- Please come to my chambers and I will make him sit before you.

శ్రీ పి. రామస్వామి:- అధ్యక్షా, ఇది ఇమ్లీబన్ బస్‌స్టేషన్‌వద్ద సైకిలు, స్కూటర్ స్టాండుకు సంబంధించిన విషయం. ప్రతి సంవత్సరం అక్కడ ఈ స్కూటర్ స్టాండు నిమిత్తం టెండర్స్ పిలుస్తారు. ప్రకాశం అనే అబ్బాయి హైబిడ్డర్‌గా ఈ కాంట్రాక్టును తీసుకోవడం జరిగింది. అయితే అతను అక్కడ వున్న పరిస్థితులను గూర్చి తరువాత ఆర్.టి.సి. అధికారులకు చెప్పడం జరిగింది. అయితే ఆ అధికారులెవరూ అందుకు సరైన విధంగా స్పందించలేదు. 17.4.1995న టెండర్స్ పిలిచారు. 2.5.95న టెండర్ ఎలాట్‌మెంట్ చేశారు. తరువాత అతను 2 లక్షల 50 వేల ఇ.ఎఫ్.డి. కూడా కట్టాడు. టెండర్ అలాట్ అయిన తరువాత ఏడు లక్షల 77 వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ కట్టాడు. తరువాత అతనికి ఆ స్కూటర్ స్టాండును 30.6.1995న హ్యాండోవర్ చేయడం జరిగింది. అందులో 17.9.1995 వరకు అగ్రిమెంటు యిచ్చారు. అంటే ఏప్రిల్‌లో టెండర్స్ వేస్తే 17.9.95 వరకు అగ్రిమెంటు కంప్లీట్ చేయలేదు. అయితే ఈ ప్రకాశ్ 5.6.1996న ఒక అప్లికేషను యిస్తూ అక్కడ ఇల్లీగల్ స్టాండ్స్ కొందరు నిర్వహిస్తున్నారనీ, అందుమూలంగా తను నష్టపోతున్నాననీ, తాను నష్టాలను భరించలేక పోతున్నాను కనుక ఇల్లీగల్‌గా పెట్టబడిన స్కూటర్ స్టాండ్స్‌ను క్యాన్సిల్ చేయమని రాయడం జరిగింది. ఆ విషయాన్ని అక్కడి ఆఫీసర్లు పట్టించుకోలేదు. వాళ్లు 4.7.1996న యింకో కంట్రాక్టరు వచ్చేవరకు అతనినే కంటిన్యూ చేయమని చెప్పారు. కానీ సెప్టెంబరు గడిచినా ఎవరూ రాలేదు. సడన్‌గా 13.9.1996న అతనికి చెప్పాచేయకుండా పాషా అనే అతనికి... ఇది చాలా ముఖ్యమైన విషయమండీ, ఇది ముఖ్యమంత్రి గారికి సంబంధించిన పోర్టుఫోలియో, మరి ఎవరు నోట్ చేసుకుంటున్నారో? డెప్యూటీ సి.టి.ఎం., పాషా అనే అతనికి యిచ్చినట్లుగా చెప్పారు. ఈ ప్రకాశ్ అనే అతనికి డబ్బులు యివ్వాల్సి వుండగా వాటిని అతనికి తరువాత సెటిల్‌మెంట్ చేస్తామని చెప్పారు. ఒకతను వుండగా అతనికి సెటిల్‌మెంట్ చేయకుండా యింకో అతనిని తీసుకోవడం వంటి అవకతవకలు చూసి ఈ ప్రకాశ్ హైకోర్టులో పిటిషను పెట్టుకున్నాడు. కేసు కోర్టులో పెండింగులో వుంది. ఆ విషయం కోర్టు వారు ఆర్.టి.సి. ఆఫీసర్స్‌కు ఇంటిమేట్ చేశారు. అయితే 13.9.1996న ఇంకో అతనికి కంట్రాక్టు యిచ్చారు. అక్కడి అధికారులు కేసు కోర్టులో పెండింగులో వున్నప్పటికీ తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు. మరి ఆ కంట్రాక్టరు ఎలా బ్రతకాలి?

11.00 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- రామస్వామిగారూ మీ వద్ద వున్న ఇన్ఫర్మేషను మాకు పంపించండి.

శ్రీ పి. రామస్వామి:- ఈ కంట్రాక్టరు నానా ఇబ్బందులు పెడుతున్నారు. కంట్రాక్టులు సరైన పద్ధతిలో హోల్డ్ చేయరు. ఇది కోర్టులో పెండింగ్‌లో వుంది. మొన్న 11వ తేదీ గుండాలను తెచ్చి ఇష్టారాజ్యంగా కొట్టి వెకేట్ చేయించారు.

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్. కేవలం మెన్షన్ చేయాలండీ.

శ్రీ పి. రామస్వామి:- ఇటువంటి అబద్ధాల ఆఫీసర్స్‌ను ఎంతవరకు రక్షిద్దాము? అధ్యక్షా అక్కడ డిప్యూటీ సి.టి.ఎం.గా వున్న షేక్ బాషా, జూనియర్ అసిస్టెంట్ ఇంకా స్టాఫ్‌ను తీసుకొని రౌడీలతో ఎటాక్‌చేసి మనుషులను వెళ్లనీయకుండా ఆక్యుపై చేశారు. వారి మీద కేసు కోర్టులో పెండింగ్‌లో వుంది. కోర్టులో కేసు పెండింగ్ వున్నప్పుడు మరి యాక్షన్ ఏవిధంగా తీసుకొంటారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. టెండర్‌లో కండిషన్స్ ఏమున్నాయి, ఎగ్రిమెంట్ కండిషన్స్ ఏమిటి అనేది లీగల్‌గా, టెక్నికల్‌గా చూడవలసిన అవసరం వుంది. అధికారుల పొరబాటు వున్నా, ఆయన పొరబాటు వున్నా చూద్దాము. ఆ డిటెయిల్స్ ఇవ్వండి.

శ్రీ పి. రామస్వామి:- ఆయనను ఆఫీసర్స్ కంటిన్యూ చేయమని అన్నారు. ఈవిధంగా రౌడీ మూకలతో కొట్టించడం అంటే అర్థం ఏమిటి? ఆఫీసర్స్ తప్పు చేసినప్పుడు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా సస్పెండ్ చేయకుండా వెనుకాడుతుంటే ప్రయోజనం ఏముంది సార్?

మిస్టర్ స్పీకర్:- ఆ మ్యాటర్ మీరు వదిలేయండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- అధ్యక్షా, మీ ద్వారా హోం మంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే, నంద్యాలలో బై ఎలక్షన్ డిక్లేర్ అయింది. నామినేషన్ అయింది. నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గంలో వెలుగోడు అనే మండలం వుంది. అక్కడ 13.10.95న గొడవ జరిగినప్పుడు సెన్సిటివ్ సిట్యుయేషన్ వస్తే పోలీసువారు అక్కడ లా అండ్ ఆర్డర్‌ను కాపాడాలనే ఉద్దేశ్యంతో రంజాన్, బక్రీద్, మొహర్రం వంటి పండుగలకు, హిందువుల పండుగలకు కూడా 114 సెక్షన్ ఇంపోజ్ చేస్తున్నారు. అక్కడ గణేష్ నిమజ్జనానికి సంబంధించి కొండారెడ్డి అనే అసిస్టెంట్ ఇంజనీర్ కోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకొన్నారు. అయితే కోర్టు ఆర్డరు ప్రకారం 21వ తేదీ నిమజ్జనం చేయవలసిన గణేష్‌ను ఇంతవరకు చేయలేదు. అక్కడ ఆరోజు పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. నిమజ్జనం చేయనందున పోలీసువారు వెళ్లిపోయారు. అక్కడ ఎక్కువగా మైనారిటీలు వుండి తెలుగుదేశం ప్రభుత్వానికి సపోర్ట్ చేస్తున్నారు. అందువలన ఇతర పార్టీలకు కోపం వుండి వారిని బెదిరిస్తున్నారు. దాని గురించి ఎప్పుడు నిమజ్జనం చేస్తారో ఒకరోజు ఫిక్స్ చేసుకొంటే మంచిది. అక్కడ మైనారిటీలకు రక్షణ లేని పరిస్థితి వుంది కాబట్టి దానికి ఒకరోజు నిర్ణయించి ఈరోజు లేక రేపు అనే తేదీ నిర్ణయించి నిమజ్జనం చేసి, వెలుగోడులో శాంతి భద్రతలు కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- అమానుల్లా ఖాన్‌గారు విశదంగా చెప్పారు. దీని విషయంలో తగు చర్యలు తీసుకొంటాము. అక్కడి అధికారులతో మాట్లాడి తప్పకుండా చర్య తీసుకొంటాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- మేము మీ ప్రభుత్వం వెంటనే వున్నాము. అక్కడ నిషేధం ఎప్పుడు ఎత్తివేస్తారు?

శ్రీ ఎ.మాధవరెడ్డి:- మా వెంట వున్నారు కాబట్టి మేము కూడా న్యాయం చేస్తాము.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- అమలుచేసి చెప్పండి. అక్కడి మైనారిటీస్ మీకు వోటు చేశారు. నిమజ్జనానికి డేట్ ఫిక్స్‌చేసి చెప్పండి.

శ్రీ ఎ.మాధవరెడ్డి:- గౌరవసభ్యులు చెప్పిన దానిపై అక్కడి ఎస్.పి.తో మాట్లాడి బందోబస్తు విషయంలో తప్పకుండా తగు చర్యలు తీసుకొంటానని తెలియ జేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- The matter is conceming to the journalists of Telangana and the discrimination and stepmotherly treatment meted out by the State Government. The first and foremost grievance is that people are denied housing facility. In February 1974 a memo was issued by the Government to the Collector, Ranga Reddy to allot lands to the journalists of Telangana. But that memo has not been followed by the Collector, R.R. District. Soon after the formation of Andhra Pradesh, the journalists of Andhra Pradesh were given land at Jubilee Hills. The journalists from Telangana have represented and a memo was issued in February 94. So for the Collector has not taken any action. I would like the Government to come out with statistics and figures as to how many plots have been allotted to journalists of Telangana. as a whole. The ex-Information Minister Mr. Venugopalachari had conducted a meeting with the Telangana Journalists Association. Wherein the Commissioner, Public Relations was there and they raised several points. He said those points will be followed. These people are not included in the Press Academy. Various representations have been made. An award was given to outstanding journalists. One name was included for the Press. Sir, another issue is

11.10 ఉ. distribution of revenue on Government advertisements to the small and medium Newspapers. There is a policy regarding advertisements given by the Information Department. There is national journalists policy which provides 20% of advertisement revenue for small and medium Newspapers. This

criterion is not followed in respect of Telangana Journalists. Through you, I request the Government that in order to follow that policy, let them have a meeting with Telangana Journalists and find out what are their problems. They have gone on record that they will take out a procession in protest against the non-implementation of the assurance given.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Hon'ble Member has talked about discrimination of certain journalists with regard to plots of land allotted and discrimination in Government advertisements. The matter will be looked into and if it is not found correct, it will be rectifid.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, ఈ విషయం గౌరవ ముఖ్యమంత్రి గారికి సంబంధించింది. 16, 17 నెలల క్రితం కల్వకుర్తి నియోజకవర్గంలోని జకినాలపల్లిలో 33/11 కె.వి. సబ్ స్టేషను, కొత్తపల్లిలో 33/11 కె.వి. సబ్ స్టేషను ప్రారంభించడం జరిగింది. కల్వకుర్తి నుంచి కొత్తపల్లి సబ్ స్టేషను వరకు వయా మిడ్జిల్ మీదుగా ఇంటర్‌లింక్ పని కొనసాగుతున్నది. జకినాలపల్లి నుంచి ఊరుకొండపేట వరకు 11 కె.వి. ఇంటర్‌లింక్ పని కొనసాగుతున్నది. అట్లాగే సిరిసెనగండ్ల సబ్ స్టేషన్ నుంచి గిరికొత్తపల్లి, అందుగుల, అంతంపేట వరకు 11 కె.వి. లైన్ పని కొనసాగుతున్నది. ఈ పనులు చాలా వరకు జరిగాయి. మిగతా పనులు కూడా పూర్తిచేయవలసి వున్నది. తొందరగా ఈ పనులను పూర్తిచేయాలని బోర్డువారికి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించడం జరిగింది. చివరకు గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తేవడం జరిగింది. ఆ లైన్స్ పనిని పూర్తిచేసినట్లయితే వేలాది మంది రైతులకు తగిన ఓల్టేజ్‌తో కరెంటు సరఫరా చేసే అవకాశం వుంటుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారిని కూడా కలవడం జరిగింది. ఆ పనులు పూర్తి అయినట్లయితే ఖరీఫ్ సీజన్‌లో ఆ సబ్ స్టేషన్ల క్రింద వున్న గ్రామాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని మేము ఆశించాం. కాని ఆలస్యం జరిగింది. కనీసం రబీ సీజన్‌లోగానైనా వాటిని పూర్తిచేసినట్లయితే వేలాది మంది రైతులు పంటలు పండించుకొనేందుకు ఎంతో వుపయోగకరంగా వుంటుంది కాబట్టి త్వరలో ఆ పనులను పూర్తిచేసి రైతు సోదరులను ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, కిష్టారెడ్డిగారు చెప్పిన సబ్ స్టేషన్ల పనులకు ప్రయారిటి ఇచ్చి త్వరలో పూర్తిచేయడానికి చర్యలు తీసుకొంటాం.

డాక్టర్ జి. విజయ రామారావు:- అధ్యక్షా, గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలంలో గల అహమ్మదీపూర్ గ్రామంలో 21.9.96 నాడు 2.00 గంటల ప్రాంతంలో ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా పవర్ సప్లయి సరిగా రావడంలేదని స్థానికంగా వున్న ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించిన సిబ్బంది అందుబాటులో లేకపోతే ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేర్ చేయాలని అక్కడి రైతులు కొందరు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు

వెళ్లడం జరిగింది. స్విచ్‌లో లోపం వుందని ఫ్యూజ్‌ను వేస్తే ట్రాన్స్‌ఫార్మర్ బ్లాస్ట్ కావడం జరిగింది. ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్‌లో బాయిల్ అవుతున్న ఆయిల్ 10 మంది రైతులపై పడడంతో తీవ్ర గాయాలకు లోనై గాంధీ హాస్పిటల్‌లో చేరి వైద్యం చేయించుకొంటున్నారు. వారి శరీరం 50 పర్సెంట్ కాలిపోయింది. కాబట్టి వారికి చికిత్స నిమిత్తం ప్రభుత్వం కొంత డబ్బు సమకూర్చి, వైద్యం చేయించి వారిని ఆదుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అట్లాగే గజ్వేల్ నియోజకవర్గంలో ట్రాన్స్‌ఫార్మర్స్ సరిగా లేవు. రోలింగ్ స్టాక్, దానికి సంబంధించిన యాన్సిలరీ మెటీరియల్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డు సరిగా సప్లయి చేయడంలేదు. కాబట్టి ట్రాన్స్‌ఫార్మర్స్‌కు కావలసిన మెటీరియల్‌ను సప్లయి చేయాలనీ, అట్లాగే హైదరాబాదులో ట్రీట్‌మెంట్ తీసుకొంటున్న రైతులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున డబ్బు సాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, అహమ్మదీపూర్‌లో జరిగిన సంఘటనలో గాయపడిన బాధితులను గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించి రావడం జరిగింది. వారి వైద్యం నిమిత్తం ఎంత ఖర్చు అయినా సరే వైద్యం చేయించాలని ఎలక్ట్రిసిటీ బోర్డు వారిని ఆదేశించడం జరిగింది. నేను, రెవెన్యూ మంత్రిగారు, ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్ హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించాం. అలాగే రాత్రికి రాత్రే ఎమౌంట్ ఇవ్వడం కూడా జరిగింది. అట్లాగే కాలిపోయి హాస్పిటల్‌లో వున్న బాధితులకు ఒక్కొక్కరికి 25 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది, అందువల్ల ప్రభుత్వపరంగా అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతోందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

అర్జీల సమర్పణ

శ్రీ ఎస్. వెంకటు వీరయ్య (పాలేరు):- అధ్యక్షా, గత సంవత్సరం ఇంటర్మీడియట్ బోర్డువారు నిర్వహించిన వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి అనేక మంది పరీక్షలు వ్రాయడం జరిగింది. అయితే ఇంగ్లీష్ సబ్జక్టులో కొత్త పుస్తకాలు చదవమని చెప్పి పాత పుస్తకాల నుంచే ప్రశ్నలు ఇవ్వడం వల్ల ఒక్క ఇంగ్లీషు సబ్జక్టులోనే 15 కళాశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగింది. ఫలితంగా ఒక విద్యా సంవత్సరం పోయింది. కాబట్టి వెంటనే ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలి అని కోరుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

Sri K. Ramakrishna (Ananthapur):- Sir, this Petition is submitted by Affiliated College Teachers Association. The Petition pertains to payment of salaries regularly by way of budgetary control and pension etc...

Mr. Speaker:- You send the Petition.

(గౌరవ సభ్యులకి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ డి.చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, కె.జ్ఞానేశ్వర్, తండ్రి గంగోజీ, అనే గణిత శాస్త్ర లెక్చరర్ అనంతపురం జిల్లాలోని గుంతకల్లులో గల ఎస్.కె. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్నారు. ఆయన అక్కడ కె.శైలజ అనే అమ్మాయిని వివాహం చేసుకొన్నారు. 2.6.95న ఆ అమ్మాయిని వివాహం చేసుకొన్న సందర్భంలో అతనికి 1 లక్ష 35 వేల రూపాయల నగదు ఇచ్చారు, 60 తులాల వెండి, 18 వేల రూపాయలు బట్టలకు, 35 వేల రూపాయలు స్కూటర్ కోసం ఇచ్చారు...

మిస్టర్ స్పీకర్:- పిటిషన్ పంపండి...

(గౌరవ సభావతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, దాదాపు వెయ్యి మంది గిరిజన, దళిత కుటుంబాల వారు తమ రక్తంతో వేలి ముద్రలు వేసి పంపించిన పిటిషన్ ఇది. కృష్ణా జిల్లాలోని మైలవరం సమీపంలో వున్న కరిమెళ్ల, పర్వతాపురం మొదలైన ప్రాంతాలలోని నిరుపేదలైన గిరిజనులు 1974 నుంచి భూములిని సాగు చేసుకొంటుంటే ఫారెస్ట్ అధికారులు వారిపై 305 తదితర సెక్షన్ల క్రింద రకరకాలైన కేసులు పెట్టి ఇబ్బందులపాలు చేస్తున్నారు, ఆ కేసుల్ని ఎత్తివేయమని వారు రక్తంతో సంతకాలు పెట్టి, వేలిముద్రలు వేసి పంపిన పిటిషన్‌ను కమిటీకి పంపి వారికి న్యాయం చేయవలసిందిగా మిమ్ములిని కోరుతున్నాను.

(గౌరవ సభావతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురం మండలంలోని భీమడోలు గ్రామంలో 1976లో 385 ఎకరాల భూమిని సరెండర్ చేయడం జరిగింది. అయితే భూస్వామి కొలుదార్ల పేరుతో ఆ భూమిని రిటెయిన్ చేసుకొని పేదవాళ్లకు దక్కకుండా అమ్మివేస్తుంటే రెవెన్యూ డిపార్ట్‌మెంట్ దృష్టికి తీసుకువచ్చాం, వారు ఎంక్వయిరీ చేశారు, అది ప్రూవ్ అయింది. ఆ భూస్వామి దగ్గర నుంచి భూమిని తీసుకోవడంలో చాలా తాత్సారం జరగడం వల్ల పేదవాళ్లకు దక్కని పరిస్థితి వుంది. ఆ భూమిని పేదలకు ఒక కుటుంబానికి ఎకరా చొప్పున ఇచ్చినట్లయితే 385 కుటుంబాలు బాగుపడతాయి. అందువల్ల ఈ పిటిషన్‌పై వెంటనే విచారణ జరిపి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(గౌరవ సభావతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, తిప్పన్న అనే వ్యక్తి మహబూబ్‌నగర్‌లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సయిజ్ ఎస్.ఐ.గా పనిచేస్తున్నారు. అతను ట్రిబ్యునల్‌కు వెడితే ట్రిబ్యునల్ అతనికి ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ ఇవ్వమని డైరెక్షన్ ఇచ్చింది. అయితే దీనిని దృష్టిలో పెట్టుకొని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సయిజ్ అతని సర్వీస్ రిజిస్టరును మాయం చేశారు. సర్వీస్ రిజిస్టరును మాయం చేయడమే కాకుండా అతనిని రిటైర్ చేయడం కూడా జరిగింది. అతను 1970లో ఉద్యోగంలో చేరారు, అతను 26 సంవత్సరాల సర్వీస్ చేస్తే ఇల్లా తొలగించడం అన్యాయం. కాబట్టి అతని సర్వీస్ రిజిస్టరును వెతికి తీసి ఇన్‌స్పెక్టర్‌గా నియమించి సర్వీసులో కొనసాగించాలని కోరుతూ తమకు పిటిషన్‌ను సమర్పిస్తున్నాను.

(గౌరవ సభావతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ-తూర్పు):- అధ్యక్షా, ఈ అంశం హోం మినిస్టరుగారికి సంబంధించింది. జీవనోపాధి కోసం వెస్ట్ బెంగాల్ నుంచి వలస వచ్చి విజయవాడలోని మధురానగర్‌లో నివాసముంటున్న 15 సంవత్సరాల మైనర్ బాలికను మూడు రోజుల క్రితం ఒక రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధి అనుచరుడు అయిన ఎ.మహీపాల్‌రెడ్డి అనే అతను దారుణంగా రేప్ చేయడం జరిగింది. ఇప్పటికి మూడు రోజులైన వారు కనీసం కంప్లెయింట్ ఇవ్వడానికి గానీ, హాస్పిటల్‌కు వెళ్లడానికి గానీ వీలులేని పరిస్థితి వుంది. నేను బాధితురాలు చెప్పినది చదువుతాను. తన బ్రతుకును నాశనం చేసిన వారిని పోలీసులకు పట్టివ్వాలని వుంది. మగదిక్కులేని ఆడపిల్లలం. దుర్మార్గుల నుంచి మాకు రక్షణ లేదు. మాకు రక్షణ ఎక్కడ నుంచి లభిస్తుంది. వారంతా పెద్దవారు. ఏమయినా చేస్తారని బాధితురాలు మొరపెట్టుకున్నారని మీ ద్వారా హోం మినిస్టర్ గారికి అలాగే ముఖ్యమంత్రి గారికి దీనిని విన్నవించుకుంటున్నాను. ఎందుకంటే కనీసం వారికి హాస్పిటల్‌లో మందులు కొనుక్కోవడానికికూడా డబ్బులేని పరిస్థితి. ఆ బాధితురాలు గవర్నమెంట్ హాస్పిటల్‌లో జాయిన్ అయి వుంది. ఏదయినా చెప్పాలంటే, ఎవరయినా బెదిరిస్తారు, ఏమయినా చేస్తారనే భయంతో ఏమీ చెప్పలేకపోతున్నారు. కాబట్టి ఇమీడియట్‌గా ఆ బాలికకు తగు రక్షణ కల్పిస్తారా? అంతే కాకుండా ఎక్స్‌గ్రేషియా, వారికి తినడానికి తిండి లేని పరిస్థితిలో వున్నారు కాబట్టి, ప్రకటించాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పమనండి. మందులు కొనుక్కోవడానికి డబ్బులేదు.

11.20 ఉ.

మిస్టర్ స్పీకర్:- ఎనీథింగ్ ఫ్రం ది గవర్నమెంట్?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రత్నకుమారి గారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. నిందితులెవరున్నారో వారిపై వెంటనే తగినయాక్షన్ తీసుకుంటాము. రక్షణ కల్పిస్తాము. తగు ట్రీట్‌మెంట్, మెడిసిన్స్ ఇవ్వడానికి హాస్పిటల్ వారికి డైరెక్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాము.

శ్రీ కె.సుబ్బరాజు:- నిందితుడు ఎం.ఎల్.ఎ. క్వార్టర్సులో వున్నాడంటున్నారు. యాక్షన్ తీసుకోమనండి సర్. బాధితురాలికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించమనండి.

మిస్టర్ స్పీకర్:- పిటిషన్స్ స్లీజ్. టేక్ యువర్ సీట్స్. పిటిషన్స్ టైంలో మీరు అలా లేవకూడదు.

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా.

శ్రీమతి పి.భారతి: వెంటనే దర్యాప్తు చేయించండి. ప్రతి దానికి విచారిస్తా వుంటే ఎలా సర్? ఆ సభ్యురాలి ఆవేదన అర్థం చేసుకోండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- స్లీజ్ టేక్ యువర్ సీట్స్

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):- అధ్యక్షా, విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి మండలంలో వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గత 12 సంవత్సరాల నుంచి ఇద్దరు, ముగ్గురు హెల్త్ వర్కర్స్, నర్సులు అక్కడే

పనిచేస్తూ చాలా అక్రమాలకు, అవినీతికి అలవాటుపడి వచ్చిన డాక్టర్లను బ్లాక్‌మెయిల్ చేసి వారంతట వారు శెలవు పెట్టేట్లుగా ప్రవర్తిస్తున్నారు. దయచేసి మంత్రిగారికి మనవి చేసేది 5 సంవత్సరాలు దాటిన వారిని అక్కడ నుంచి ట్రాన్స్‌ఫర్ చేసి విచారించాలని కోరుతున్నాను.

(గౌరవ సభావతికి పిటిషన్‌ను సమర్పించారు)

సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ సర్. ఈ రాష్ట్రంలో వర్షాలు బాగా పడి నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులాంటి ఎన్నో ప్రాజెక్టులు నీళ్లతో నిండి వున్నాయి. నీటి పారుదల శాఖామాత్యులకు సంబంధించిన విషయం. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు పావం వారు కృత్రిమ వర్షాల కోసం లక్షల రూపాయలు ఖర్చుపెట్టినా, కప్పతల్లి ఆటలాడినా వర్షం పడలేదు. ముఖ్యమంత్రి గారి అదృష్టమో, రాష్ట్ర ప్రజల అదృష్టమో, వర్షాలు బాగా పడ్డాయి. అన్ని సాగరాలు పొంగుతున్నాయి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సంబంధిత మంత్రులు వెళ్లి పూజలు చేస్తున్నారు. వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా రెస్పాన్స్ ఇచ్చారు. కాని శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు క్రింద వున్న నందిగామ, అదేవిధంగా టెక్కలి మండలాల్లో దాదాపు 40 గ్రామాలకు టెయిలెండ్ ప్రాంతంలో కాలువ చివరి భూములకు నీళ్లను వంపింగ్ చేయడం లేదు. శ్రీకాకుళం జిల్లాలో వున్న ఇరిగేషన్ అథారిటీస్ టోటల్‌గా ఫెయిల్ అయ్యారు. దాదాపు 90 శాతం ట్రాన్స్‌ప్లాంటేషన్ అయిన తరువాత సరిగా నీళ్లు వంపింగ్ కాకపోవడం వల్ల 40 గ్రామాలలో 90 శాతం వంటలు ఎండిపోయే ప్రమాదం వుంది. రాష్ట్ర వ్యాప్తంగా బ్రహ్మాండంగా నీళ్లు వున్నాయనుకున్నా ఈనాడు శ్రీకాకుళం జిల్లాలో రెండు మండలాల్లో వున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. మీ ద్వారా మంత్రి గారికి మనవి చేసేది వెంటనే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు జారీచేసి ఈ 40 గ్రామాలల్లోని టెయిలెండ్ ప్రాంతాలకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(సమాధానం లేదు)

సమాధానం లేదు సర్. ఇంత నిశ్శబ్దంగా వుంది.

మిస్టర్ స్పీకర్:- యాక్షన్‌లో చూపిస్తారు.

శ్రీ జి. భద్రయ్య:- ఆ గ్రామాల పేర్లు చెప్పమనండి.

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా...

(అంతరాయం)

Mr. Speaker:- You oberve silence.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- విద్యాసాగరరావు గారు సమాధానం చెప్పమంటున్నారు. నేను ఆనుకోవడం మొదటి పార్ట్‌కా? రెండవ పార్ట్‌కా? నాకు

అర్థం కాలేదు. మొదటిది – వర్షాలు బాగా పడ్డాయి. ఎక్కడ చూసినా నీళ్లు వున్నాయి. అన్ని చెరువులు నిండి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కూడా సుభిక్షంగా వున్నాయి. ఈసారి పవర్ జనరేషన్ కూడా బాగుంటుంది. కాబట్టి ఆ విధంగా రైతులకు కాని, రాష్ట్రానికి కాని మంచి రోజులున్నాయని మీకు తెలియజేస్తున్నాను. మీరయితే కష్టపడి రామాలయాలు కడతామంటున్నారు. అయినా కూడా వానలు పడలేదు. కాని ఈనాడు రామాలయాలు కట్టకపోయినా మనం అందరమూ...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారికి ఎప్పుడూ ఢిల్లీ ఆలోచనే వుంది సార్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఢిల్లీ ఆలోచన ఏమీ లేదు. అయినా కూడా వానలు బాగా పడ్డాయి. ఇంతకు ముందు వున్న గవర్నమెంటు పూజలు చేసింది. కృత్రిమ వానల కోసం. అయినా కూడా పాపం వానలు పడలేదు. కాని ఈ సంవత్సరం మనం అందరం శాసనసభ్యులుగా వున్నాము. మనం అందరం ఎన్నికైన విశేషమో, మన అదృష్టమో, రాష్ట్ర ప్రజల అదృష్టమో, ఇప్పటికయితే సుభిక్షంగా వానలు పడ్డాయి. బ్రహ్మాండంగా వుంది. మీరు చెప్పిన సమస్య నోట్ చేసుకున్నాను. దానికి యాక్షన్ తీసుకుందాము. నేను ఎం.ఎల్.ఎ.లను కోరేది నీళ్లు ఇవ్వడానికి ఎక్కడా అభ్యంతరం లేదు. కాలువలు తవ్వడానికి డబ్బు లేదు. ఆ పరిస్థితిలో వున్నాము. మీరందరూ వారి వారి నియోజకవర్గాలలో ఎక్కడయితే మేజర్ ఇరిగేషన్‌లో రైతులను ఇన్వాల్వ్ చేసి పనులు చేయిస్తే నీళ్లు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము.

మిస్టర్ స్పీకర్:- స్టేట్‌మెంట్ బై మునిసివల్ మినిస్టర్:

పురపాలక శాఖ మంత్రి ప్రకటన:

ఇళ్ళ నిర్మాణములను క్రమబద్ధీకరణ చేయు విషయం గురించి

శ్రీ జి. సీతారాం:- అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో మనం పట్టణాలను అభివృద్ధి చేసుకోవడానికి నిర్మాణాలను క్రమబద్ధీకరణ చేసుకోవడానికి సుందరమైన పట్టణాలుగా తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వ ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకుంది. దానిని అత్యంత కీలకమైన వీదయితే ఎఫ్.ఎస్.ఐ., ఎఫ్.ఎ.ఆర్. అంటారని ఈ నిర్మాణాల వల్ల రోజురోజుకు ఒక స్లాన్, ఒక సిస్టం, క్రమబద్ధీకరణ నిర్మాణంలో లేకపోవడం వల్ల పట్టణ కంటిన్జెన్సీ పెరిగింది. జనాభా పెరిగింది. మోటారు వాహనాల వాడకం పెరిగింది. దీని మూలంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నాము. యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. అలాగే చాలా వాతావరణ కాలుష్యానికి గురవుతున్నాము. వీటినన్నిటిని డైల్యూట్ చేసి జన సాంద్రతను దృష్టిలో పెట్టుకుని

11.30 ఉ.

దీనిని ఈ విధానం ద్వారా ఒక క్రమబద్ధీకరణ చేసి పట్టణాలను ప్లాన్డ్‌గా నిర్మించడం, ప్లాన్డ్ సైజబుల్ టౌన్స్‌గా పట్టణాలను తీర్చిదిద్దడం కోసం ఈరోజు ఈ విధానం రూపొందించాము. అయితే ఈ ఎఫ్.ఎస్.ఐ.కి సంబంధించి చాలా ఆపోహలున్నాయి. బయట వున్నాము. ప్రజలలో కాని అధికార యంత్రాంగంలో కాని, ప్రజా ప్రతినిధులలో కాని ప్రతి చిన్న విషయం భూత అద్దంలో

చూసే పరిస్థితి ఈనాడు డిపార్టుమెంటులో ఆవహించి వుంది. కాబట్టి ఈ అనుమానాలను, అపోహలను పటాపంచలు చేసి ఒక సిస్టమ్‌ను, పాలసీని మనం ఇవాల్వ్ చేసుకోకపోతే అనుమానాలు, అపోహలు తొలగించాలని పట్టణాలను క్రమబద్ధీకరణ కలిగిన సుందరమైన నగరాలుగా తీర్చిదిద్దడం కోసం మనం ఒక విధానం ఏర్పాటు చేసుకుంటూ వెళ్లుతున్నాము. ఎఫ్.ఎస్.ఐ.ను కార్పొరేషన్ పట్టణ లిమిట్స్‌లో ఔట్‌స్కర్ట్స్ ఆఫ్ ది సిటీస్ అలాగే టౌన్స్ ఏవిధంగా నిర్మాణం చేయాలన్న దానిమీద ఈ ఎఫ్.ఎస్.ఐ. రిలాక్సేషన్స్ ఇవ్వాలన్న దానికి మనం ఒక విధానం ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాము. కాబట్టి ఇక్కడ గౌరవ సభ్యులకు ఇప్పుడు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. వారు ఈ విధానం మీద క్షుణ్ణంగా పరిశీలన చేసి, స్టడీ చేసి దీని మీద చర్చ జరిపి వారికి వున్న అభిప్రాయాలను డిపార్టుమెంటుకి...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సెలక్టుకమిటీకి పంపితే డిస్కషన్ చేయవచ్చు.

శ్రీ టి. సీతారాం:- సభలో పెట్టాము. మీరు డిస్కస్ చేయండి. తమకున్న అనుమానాలు, లేదా పాలసీలో లోపభూయిష్టమైన విధానం వుందని మీరు ఫీల్ అయినప్పుడు డిమాండ్స్‌లో కాని లేదా డిస్కషన్ జరిపి ప్రభుత్వానికి సలహా ఇవ్వండి. తప్పనిసరిగా ఈ విధానాల మీద చర్చ జరగవలసిన అవసరం వుంది. గౌరవ సభ్యులకు మనవి చేసేది చాలా అనుమానాలు, అపోహలు – ఇక్కడ ఏదో అవినీతి జరుగుతోంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికి తెర దించవలసిన అవసరం వుంది. అప్పుడెప్పుడో 5 లక్షల జనాభాతో వున్న నగరంలో ఉదాహరణకు హైదరాబాదు నగరమే వుంది. విశాఖపట్నం. విజయవాడ వీటి అన్నిటికి కూడా ఆలాగే స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీస్ వున్నాయి. పట్టణాలున్నాయి. అలాగే ఎ–గ్రేడ్ మునిసిపాలిటీస్ వున్నాయి. వాటిని అన్నిటినీ క్రమబద్ధీకరణ చేయాలన్న ఆలోచనతో. The Policy, itself, will accept the Plan or reject the Plan. అంతేకాని ప్రభుత్వం దగ్గర మినహాయింపు అన్నటువంటిది, ప్రభుత్వానికి ఎగ్జంప్షన్ అన్నది వుంచుకోవడం ఇవ్వాళ ఈ అనుమానాలకు, అపోహలకు దారితీస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వానికి ఎగ్జంప్షన్ అన్నది లేకుండా పాలసీలోనే స్పష్టంగా ఆ ప్లాన్ ఎలా వుండాలి, ప్లాన్ ఎలా సబ్మిట్ చేయాలని, ఆ ప్లాన్ ఎలా యక్సెప్ట్ చేయాలి, ఎలా రిజెక్ట్ చేయాలి. The Policy, itself, will give the lead. స్టేట్‌మెంట్ పెట్టడం జరిగింది. దానిమీద గౌరవ సభ్యులు వారి తాలూకా అభిప్రాయాలు తెలియజేయవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- నాట్ నౌ. ముందు అది చూడండి. పెద్ద స్టేట్‌మెంట్. అప్పుడే ఎక్కడ చూశారు? చూడండి. చూసిన తరువాత చెప్పండి. చూడకుండానే డిస్కషన్ ఏమిటి?

శ్రీ కె. బాపిరాజు:- ఒక్క నిముషం సర్.

మిస్టర్ స్పీకర్:- చూడకుండానే డిస్కషన్ ఎందుకు?

శ్రీ కె. బాపిరాజు:- ఈ విషయంలో ఒక్క మాట చెబుతాను. We know the Hon'ble Minister is an orator and naturally, there is guidance for

him from the Hon'ble Chief Minister. మిగతా డిస్కషన్, డీటెయిల్స్ మొత్తం పేజీలు చూస్తాము. ఇది ఇన్‌ప్రాక్టికల్‌గా వుంది. 4000 స్క్వేర్ మీటర్ల స్థలంలో బిల్డింగ్ కట్టాలంటే ల్యాండ్ సీలింగ్, 1000 స్క్వేర్ మీటర్ల ఎబౌ అయితే అర్బన్ ల్యాండ్ సీలింగ్ పర్మిషన్ కావాలి. బిల్డింగ్ వుండి, కాంపౌండ్ వుంటే 2000 స్క్వేర్ మీటర్లు అవసరం అవుతుంది. హౌ ప్రాక్టికల్ దే ఆర్? ఈరకంగా కట్టుకోవాలంటే ల్యాండ్ వాల్యూ పెరిగిపోయింది. రబ్బర్‌లా సాగేది కాదు. మోస్ట్ ఇన్‌ప్రాక్టికల్. దయచేసి ఈ పాయింట్ మీద డిస్కషన్ కాదు. డిమాండ్స్ దాకా వద్దు. సెలెక్ట్ కమిటీకి పంపి అవసరమయితే ముఖ్యమంత్రి గారి దగ్గర ఫ్లోర్ లీడర్స్‌ని అర్బన్ సీలింగ్‌లో అనుభవం వున్నవారిని తీసుకుని మీటింగ్ పెడితే మంచిది. Let the Hon'ble Chief Minister call for the Floor leaders and discuss with them and decide about the policy. ఇది ఇమీడియట్‌గా డిస్కషన్ పెట్టవలసిన అవసరం కూడా లేదు.

శ్రీ టి.సీతారాం:- ఆధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- నో డిస్కషన్ ప్లీజ్.

శ్రీ టి.సీతారాం:- డిస్కషన్ కాదు. ఇక్కడ ఏదయితే మనం ఎఫ్.ఎస్.ఐ. పాలసీ చేసుకునేటప్పుడు స్యూమోటోగా ఎవరికి వారు చేసుకునేది కాదు. దీనిలో నేషనల్ బిల్డింగ్ కోడ్ వుంది. కమిషన్ వుంది. వారు మనకు సజెస్ట్ చేసిన గైడ్‌లైన్స్ వున్నాయి. ఆ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా పెడుతున్నాము. ఇవ్వాళ కూడా మనం అన్ని సిటీలకన్నా ఎక్కువ రిలాక్సేషన్స్ ఇస్తున్నాము. ఉదాహరణకు ఢిల్లీలో 0.832 నుంచి 1.33 వుంది 1200 పి.పి.హెచ్. వుంది. బొంబాయిలో 0.50 టు 1.33 వుంది. 100 పర్మన్ పర్ హెక్టార్. మద్రాసు 1.25 టు 1.75 - 800 పి.పి.హెచ్. వుంది. బెంగుళూరు 0.75 టు 1.75 - 600 పి.పి.హెచ్. వుంది. అలాగే హైదరాబాదు 1.00 నుంచి 2.00 1500 పి.పి.హెచ్. వుంది. ప్రాముఖ్యత గల పెద్ద పెద్ద పట్టణాలలో అన్నిటికన్నా ఇవ్వాళ మన తాలూకా ఎఫ్.ఎస్.ఐ. ఎక్కువ ఇస్తున్నాము. దాని మూలంగా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ పెరుగుతున్నాయి. ఇక్కడ మనం నేషనల్ బిల్డింగ్ కార్పొరేషన్ దాని ప్రకారంగా చేసుకుంటూ వెళుతున్నాము. దీని మూలంగా రేపు డిమాండ్స్‌లో డిస్కస్ చేయవచ్చు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్:- మునిసివల్ డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఈరోజు ఏదయితేమనం ఎఫ్.ఎస్.ఐ. పెట్టామో ఈ డీటెయిల్స్ అన్నీ ఇవ్వడం జరిగింది. ఇది ఓన్లీ రఫ్ డ్రాఫ్ట్. నా ఉద్దేశ్యం ఈ బడ్జెటులో డిస్కషన్ చేసి కంక్లూజ్ చేయాలని కూడా లేదు. దీని మీద థరో డిస్కషన్ జరిగాలి. బయట కూడా డిస్కస్ చేయాలి. బిల్డర్స్ డిస్కస్ చేయాలి. పబ్లిక్‌కు కూడా తెలియాలి. ఎక్స్‌పర్ట్స్‌తో కూడా మాట్లాడతాము. ఇంతకు ముందు మాట్లాడినట్లు మనకు హైదరాబాదు ఒక ఎగ్జాంపుల్. హైదరాబాదు ఎప్పుడో నిజాం పీరియడ్‌లో 6 లక్షల మందికి డ్రైనేజీ, సివరేజీ, డ్రింకింగ్ వాటర్ కడితే

ఇప్పటికి కూడా దానితోనే రన్ చేసున్నాము. అందుకని మొన్న వానలు పడినప్పుడు ఒక్కరోజులోనే ఎక్కడ చూసినా వివరీతంగా రోడ్లన్ని బ్లాక్ అయిపోయాయి. ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి వచ్చింది. ఇంతకు ముందు కూడా మనం సెంబ్రల్ స్టేసెసేలో కన్సెషన్స్ కాని రిలాక్సేషన్స్ కాని ఇచ్చుకుంటూ పోతే చాలా నష్టం వచ్చే అవకాశం వుంది. రిలాక్సేషన్స్ చాలా వున్నాయి. చాలా సందర్భాలలో నేను చెప్పాను. గవర్నమెంట్ కూడా రిలాక్సేషన్స్ తగ్గించుకోవాలి. ఎవరయినా ఇల్లీగల్‌గా కట్టితే చాలా నిర్మొహమాటంగా మీరందరూ కూడా ఎండార్స్ చేసి - సరే ఇప్పుడు కట్టేసరికి ఏ గవర్నమెంటో ఒక గవర్నమెంట్ మాకు పర్మిషన్ ఇవ్వకుండా పోతుందా, మేము మేనేజ్ చేసుకుంటామన్న ఉద్దేశ్యంతో వివరీతంగా వారి ఇష్టానికారంగా కట్టారు. కోర్టుల నుంచి స్టే తెస్తున్నారు. ప్రాబ్లమ్స్ వున్నాయి. అందుకని నిర్దుష్టంగా కార్యక్రమం చేసి దీని తరువాత ఎవరు కట్టినా సరే నిర్మొహమాటంగా యాక్షన్ తీసుకోవాలని, ఆ పరిస్థితి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఇది పెడుతున్నాము. సెలక్టు కమిటీ కావాలంటే నాకు అబ్జెక్షన్ లేదు. మీరు థరోగా డిస్కస్ చేయండి. అయితే టైం బౌండ్ కార్యక్రమంగా మాత్రం మీరు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. మీరు సజెషన్ ఇచ్చిన తరువాత ఆల్ పార్టీస్‌తో మాట్లాడతాను, ప్రజలతో డిస్కస్ చేయాలి. బిల్డర్స్‌ను పిలిపించి మాట్లాడాలి. మళ్ల అసెంబ్లీలో తెమ్మంటే తెస్తాము. అసలు మీరు ఒకసారి చూడండి. సైనల్‌గా ఒక డెసిషన్ తీసుకుని తరువాత స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయడం కోసం ఇది తెస్తున్నాను. నేను ఇంతకు ముందు ఒక మాట చెప్పాను. పరిపాలనలో చాలా అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ తేవాలని. ఈరోజు ప్రభుత్వంలో చూస్తే మనం చేసే లెజిస్లేషన్‌లో, మనం చేసే కొన్నిటిలో లూప్‌హోల్స్ పెట్టుకున్నాము. కొంతమందికి రిలాక్సేషన్ పవర్స్ పెట్టుకున్నాము. అవి పెట్టుకుని లేనిపోని అనుమానాలు, కర్షన్ ఛార్జెస్ వస్తున్నాయి. ఇదే కాకుండా పబ్లిక్ వర్క్స్ టెండర్స్ విషయంలో కూడా ఒక పాలసీ డాక్యుమెంట్‌ని కూడా పెడతాము. అన్నిటిని స్ట్రీమ్‌లైన్ చేయబోతున్నాము. ఇంకా ఎక్కడయినా మీ నోటీస్‌కు వస్తే అది కూడా చెప్పండి. దాని మీద కూడా యాక్షన్ తీసుకుంటాము. దీనిని మాత్రం సెలక్ట్ కమిటీకి పంపడానికి మాకు అభ్యంతరం లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- సర్.

Mr. Speaker:- It is not a Bill to be referred to Select Committee. You discuss about it in the Municipal Administration Demand. Now, 304.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం

తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో లోపాలను గూర్చి పెన్న, అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరుకు నీటిని కేటాయించవలసిన ఆవశ్యకతను గూర్చి

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ):- అధ్యక్షా, రాయలసీమ రతనాల సీమగా పేరు పొంది అలనాడు కృష్ణదేవరాలయ కాలంలో కర్ణాటక ప్రాంతంతో బాటు రాయలసీమ ప్రాంతాన్ని కూడా సస్యశ్యామలం చేస్తూ తుంగభద్రా, పెన్నా, హంద్రీ వంటి నదులు ప్రవహించాయి. మరి ఈనాడు ఇదే రాయలసీమ రాళ్ల సీమగా పేరు పొందింది అంటే కారణం పక్క రాష్ట్ర ప్రభుత్వ పరిపాలకుల విచక్షణా రాహిత్యంతో, స్వార్థ బుద్ధితో పక్షపాత ధోరణితో వారు తీసుకున్నటువంటి నిర్ణయం ఒక కారణం.

(ఉపసభావతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

11.40 ఉ. మన రాష్ట్రంలో వున్నటువంటి ప్రభుత్వాలు ఈ కరవు ప్రాంతాన్ని చిన్న చూపు చూస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రవహించడానికి ఏర్పాటు చేసినటువంటి నీటి కాల్వల నిర్వహణలోని లోపాలను గత మూడు దశాబ్దాలుగా ఏమాత్రం సరిచేయలేక పోయారు. ఈ రెండింటి విషయంలో, రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో ఏవిధంగా నడుచుకోవాలనే అంశం, మనం మన కాలువలను ఏవిధంగా అభివృద్ధి చేసుకోవాలనే అంశం, ఈ రెండు అంశాలపైన మాట్లాడవలసిన అవసరం వుంది. రాయలసీమ ప్రాంతానికి, ముఖ్యంగా అనంతపురం జిల్లా ప్రజలకు, రైతులకు జీవనాధారంగా నిలిచింది. హెచ్.యల్.సి. తుంగభద్ర ఎగువ కాల్వ. తుంగభద్రా నదిపై కర్ణాటక లోని హోస్పేట వద్ద రెండు రాష్ట్రాలవారు కలిసి హెచ్.యల్.సి. నిర్మించుకున్నారు. ఈ ఆనకట్ట రెండు రాష్ట్రాలలోని ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అవసరాల కోసం నిర్మించబడింది. దీని నిర్వహణకై 1953 సెప్టెంబర్‌లో భారత రాష్ట్రపతిచే బోర్డు ఏర్పాటు చేయబడింది. 1955 మార్చిలో రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు బోర్డుకు ఎన్నో అధికారాలను సంక్రమింపజేశారు. తుంగభద్రా నదిలో మొత్తం వున్న 230 శతకోటి ఘనపుటడుగుల తుంగభద్రా జలాలను కర్ణాటకకు 150 టి.ఎం.సి., ఆంధ్రకు 78.3 టి.యం.సి. కేటాయించడం జరిగింది. ఈ జలాలను బచావత్ అవార్డు ద్వారా కేటాయించడం జరిగింది. ఆంధ్రకు కేటాయించిన 78.3 టి.యం.సి. నీటిలో ఆవిరి నష్టాలు 5.5 టి.యం.సి. కాగా, మిగిలిన జలాల్లో హెచ్.యల్.సి.కి 32.3 టి.యం.సి., యల్.యల్.సి.కి 24 టి.యం.సి., కె.సి. కెనాల్‌కు 10 టి.యం.సి., ఆర్.డి.యస్.కు 6.5 టి.యం.సి. నీటిని కేటాయించడం జరిగింది. తుంగభద్రా నదీ జలాల విషయంలో నిర్వాహక బాధ్యతను నిర్వహించడానికి ఏర్పాటు చేసిన బోర్డ్‌ను కర్ణాటక ప్రభుత్వం హస్తగతం చేసుకొని, ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేస్తోంది. బచావత్ అవార్డ్ ప్రకారం చేసిన కేటాయింపులను కర్ణాటక ప్రభుత్వం ఏనాడూ ఖాతరు చేయలేదు. వీరు నీటి మళ్లింపు లెక్కలను తారుమారు చేయడం, అరకొరగా విడుదల చేయడం, విడుదలైన నీటిని కూడా మధ్యలో కాజేయడానికి

ప్రోత్సహించడం కర్ణాటక ప్రభుత్వానికి వరిపాటి అయింది. ఈ కారణంగా కరవు సీమలోని కాల్వలు కన్నీటి కాల్వలుగా మారినట్లు అనేక పత్రికలు తెలియజేయడం జరిగింది. కాల్వలకు గండికొట్టే విధానాన్ని కర్ణాటక ప్రభుత్వం ప్రోత్సహించి, తద్వారా ఆంధ్రప్రదేశ్ రైతులను తీరని నష్టానికి గురిచేస్తున్నది. యావరేజెస్ మనకు తెలిసిన చరిత్రను తీసుకుంటే 50 సార్లు ఈవిధంగా గండ్లు ఏర్పడి రైతులకు తీరని నష్టం, అన్యాయం జరిగింది. అంతే కాకుండా చట్టబద్ధంగా, వారు చేసే అక్రమాలను కప్పిపుచ్చుకోవడం కోసం అనేక కారణాలను చూపడం జరుగుతోంది. వలు కారణాలను చూపి నీటి వంపిణీలో కోత చూపుతున్నారు. తుంగభద్రా డ్యాంలో వూడిక పెరిగిందని చెప్పి హెచ్.యల్.సి.లో 6 టి.యం.సి. కోటా నుంచి తగ్గించారు. 32 టి.యం.సి. నీరు రావలసిన వరిస్థితిలో 26 టి.యం.సి. నీటితో సరిపెట్టుకోవలసి వస్తున్నది. వూడిక ఎంతవరకు వున్నదనే విషయంపై జరిపిన సర్వే చూస్తే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రజలు విశ్వసించడంలేదు. మరలా సమర్థవంతంగా ఒక సర్వే నిర్వహించి వూడిక ఎంత వున్నదనే విషయం అంచనా వేయవలసిన అవసరం వున్నది. దీని విషయంలో ప్రశ్నిస్తే వూడిక తీసివేయడం ఖర్చుతో కూడుకున్న పని అని శాసనసభలో తెలియజేయడం జరిగింది. వూడికను తొలగించడం కోసం ఈ డ్యాం నిర్మాణంలో డ్యాం ఆడుగుభాగంలో ప్రత్యేకంగా గేట్స్ డిజైన్ చేయబడిన ఏర్పాట్లు చేసినట్లు నివుణులు తెలియజేస్తున్నారు. ఇది అధునాత డ్యాములకు తీసిపోని విధంగా చేసిన డిజైన్స్‌తో ఏర్పాటు చేసిన డ్యాం. ఎందువల్ల డ్యాంకి క్రింద ఏర్పాటు చేసిన గేట్లను వుపయోగించి వూడిక బయటకుపోయే విధంగా ఏర్పాట్లు చేయకలేపోతున్నామో తెలియజేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. సాంకేతికంగా ఏవయినా యిబ్బందులు వుంటే అభివృద్ధి చెందిన దేశాల నుంచి కూడా సాంకేతికవరమైన సలహాలు తీసుకుంటున్న ఈ సమయంలో, ఆటువంటి సాంకేతిక సలహాలను తీసుకోవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా ఈ వూడికను తొలగించడానికి జపాన్ ప్రభుత్వం తమ సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు వలుసార్లు ప్రభుత్వం ద్వారా తెలియవచ్చింది. ఈ వూడికలో ఎన్నో ఖనిజ నిక్షేపాలున్నాయని, ఈ వూడిక విలువైనదనే వుద్దేశంతో ఆనాడు రెండు రాష్ట్రాల వారు వూడికను తొలగించే కార్యక్రమానికి ఒప్పుకోలేదని తెలిసింది. వూడికలో విలువైన ఖనిజ నిక్షేపాలున్నాయనే కారణంతో, వూడికను తొలగించకుండా రైతులను బాధపెట్టడం ఎంతవరకు సమంజసం? కర్ణాటక ప్రభుత్వం ముందుకు వస్తే వూడికను తొలగించడానికి మన ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తంచేసి రైతులను కాపాడాలని కోరుతున్నాను. ముఖ్యంగా ఈనాడు అల్‌మట్టి విషయంలో ఏవిధంగా వివాదం సృష్టిస్తున్నదో, ఈ విషయంలో కూడా కర్ణాటక అదేమాదిరిగా వ్యవహరిస్తున్నది. సవ్యంగా జరుగుతున్న తుంగభద్ర బోర్డ్ నిర్వహణకు ముప్పు ఏర్పడే వరిస్థితిని కర్ణాటక ప్రభుత్వం మొదలుపెట్టింది. తుంగభద్ర బోర్డును రద్దుచేయాలని రైతులకు ప్రోత్సహించి, ఉద్యమాలను నడిపించడం జరుగుతోంది. వారు చేసే అక్రమాలన్నింటికీ బోర్డు అడ్డు వుంటుంది

కమిక ఆ బోర్డును అడ్డు తొలగించుకుంటే తిరుగు వుండదనే వుద్దేశంతో కర్ణాటక ప్రభుత్వం యిటువంటి వాతావరణాన్ని సృష్టించడం జరుగుతోంది. ఈనాడు తుంగభద్రా డ్యాం పూర్తిగా బోర్డు కంట్రోల్‌లో లేకుండా పోయింది. దాదాపు 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన బోర్డు యిది. ఈనాడు దాదాపు 20 గేట్లు కర్ణాటక ప్రభుత్వ కంట్రోల్‌లో వున్నాయి. వారు అక్రమంగా నీరు వాడుకునే అవకాశం ఎర్పడింది. అదికారం బోర్డు చేతిలో వుందని మనం అంటున్నామంటే మనలను మనం మోసం చేసుకోవడంతో పాటు మన మీద ఆధారపడిన రైతులను కూడా మోసం చేసినట్లు అవుతుంది. ఇప్పటికైనా కర్ణాటక ప్రభుత్వం నుంచి ఖచ్చితంగా, వారి కంట్రోల్‌లో వున్న షట్టర్స్, స్లూయిసెస్ మొత్తం తుంగభద్ర బోర్డ్ కంట్రోల్‌లోకి తీసుకురావలసిన అవసరం వుంది. ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోనలసిందిగా కోరుతున్నాము. ఇది చాలా ముఖ్యవిషయం. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు సంబంధించిన విషయం. ఈనాడు కర్ణాటక వారు తుంగభద్ర నీటిని ఎంతో అక్రమంగా వాడుతున్నారు. రాయచూర్ పారిశ్రామిక అవసరాలకు నీటిని అక్రమంగా వాడుతున్నారు. మల్లాపురం, శివపురం సమీపంలో జలవిద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని 350 క్యూసెక్కుల నీరు వాడుతున్నారు. రాయచూర్ కాల్వ క్రింద కేటాయించబడిన లక్షా 36 వేల ఎకరాల సాగుబడి కాకుండా, పంటల మార్పిడి పేరుతో 2 లక్షల ఎకరాలకు ఆయకట్టును పెంచడం జరుగుతోంది. దీనికి అనధికారికంగా నీటిని వుపయోగించుకుంటున్నారు. నీరు తీసుకురావడానికి వీలు కానిపక్షంలో తరోసి చెరువు వద్ద గండి కొట్టి నీటిని వుపయోగిస్తున్నారు. ఆ చెరువుకు గండి కొట్టినప్పుడు మరమ్మతులు ఆలస్యంగా జరుగుతున్నాయంటే వారు నీటిని వాడుతున్న తీరు తెలుస్తుంది. బళ్లారికి త్రాగు జలాల కోటా మాత్రమే వుంటే, అదనపు జలాలను కూడా వుపయోగించుకుంటున్నారు. ముఖ్యంగా విజయనగర స్టీల్ ప్లాంట్ కోసం 4 టి.యం.సి. నీటి కేటాయింపు జరిగింది. ఇక్కడ లక్షలాది మంది ప్రజలకు పంట చేతికి వచ్చే సమయంలో ఒక్క టి.యం.సి. ఇవ్వండంటే యివ్వకుండా వ్యతిరేకించిన కర్ణాటక ప్రభుత్వం వారికి లేని హక్కును సృష్టించుకొని 4 టి.యం.సి. నీటిని ఒక్క విజయనగర స్టీల్ ప్లాంటుకు కేటాయించడం జరిగిందంటే, ఏవిధంగా అక్రమంగా నీటిని వాడుకుంటున్నారో ఆలోచించవలసిన అవసరం వుంది. బళ్లారి జిల్లా అవసరాలకు 8 టి.యం.సి., పంట మార్పిడికి 7 టి.యం.సి. అక్రమంగా వాడుతున్నారు. అదేవిధంగా కర్ణాటకలోని గినిగిడ, కొప్పాల ప్రాంతాలకు, గదక్ మునిసిపాలిటీలోని యిండస్ట్రియల్ ఏరియాకు ఎప్పటినుంచో 4 టి.యం.సి. నీటిని అక్రమంగా వాడుతున్నారు. 4 టి.యం.సి., 7 టి.యం.సి., 8 టి.యం.సి. అంటే అక్కడ ఎంతయితే కేటాయించారో దానికి రెట్టింపు నీటిని వారు వుపయోగించుకోవడం జరుగుతోంది. ఆటువంటి పరిస్థితుల్లో, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు రాబోయే భవిష్యత్తు అంధకారంగా కనబడుతున్న పరిస్థితి వుంది. ఇదే తుంగభద్ర క్రింద ఏర్పాటు చేసిన ఆర్.డి.యస్.లో 80 వేల ఎకరాలకు

నీరు అందించవలసిన అవసరం వుండగా 30 వేల ఎకరాలకు కూడా సక్రమంగా నీరు అందించలేదని పరిస్థితిలో వున్నామంటే, యిక్కడ మన ప్రభుత్వం వారి అసమర్థతా లేదా కర్ణాటక ప్రభుత్వం వారి చాతుర్యమా అనేది ఆలోచించవలసిన సమయం వచ్చింది. ఈనాడు ముఖ్యంగా రాజకీయాలను పక్కకుపెట్టి, రైతు సమస్యలను పరిష్కరించడం కోసం ప్రభుత్వం నడుం బిగించాలని నేను తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇంతే కాకుండా ఈ నీటిని కర్ణాటక వారు ఎక్కువగా వినియోగించుకోవడం కోసం మరొక క్రొత్త వివాదాన్ని సృష్టించారు. ఏ సీజన్‌లోని నీటిని ఆ సీజన్‌లోనే వాడుకోవాలనేది ఆ వివాదం. అంటే ఖరీఫ్ సీజన్‌లోని నీటిని ఖరీఫ్ సీజన్‌లోనే. రబీ సీజన్‌లోని నీటిని రబీ సీజన్‌లోనే వాడుకోవాలి. ఈ విధానంలో ముఖ్యంగా నష్టపోయేది అనంతపురం జిల్లావారు. హై లెవల్ కెనాల్‌లో నీరు ఎక్కువగా వున్నప్పుడు వాడుకునే అవకాశం అనంతపురం జిల్లాకు వుంది. ఈ విధంగా ఏ సీజన్‌లోని నీరు ఆ సీజన్‌లోనే వాడుకోవాలంటే అనంతపురం జిల్లా వారు దాదాపుగా ఈ నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. మూడు నెలలు నీటిని యిచ్చి తరువాత యివ్వలేని పరిస్థితి వుంటే యివ్వనట్లే లెక్క. అధ్యక్షా, మనం బాగా పరిశీలించి చూస్తే హెచ్.యల్.సి. క్రింద వున్న 15 టి.యం.సి. నీటితో కర్ణాటక ప్రభుత్వం ఒక లక్షా 36 వేల ఎకరాలు సాగు చేస్తున్నారు. మనం 32 టి.ఎం.సి. నీటితో ఒకటిన్నర లక్షల ఎకరాల భూమిని సాగుచేయడానికి ఎన్నో కష్టనష్టాలను అనుభవించవలసి వస్తోంది. వారు ఎంత అక్రమంగా నీటిని వాడుతున్నారో, ఏవిధంగా మనకు న్యాయంగా రావలసిన నీటిని వారు తమ రైతుల కోసం దుర్వినియోగం చేస్తున్నారో ఆ విధంగా ప్రోత్సహిస్తున్నారో, వీటినన్నింటినీ మనం కట్టుదిట్టంగా నిలిపివేయడానికి తగు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ప్రతి సంవత్సరం

11.50 ఉ.

వేలాది మంది రైతులు లక్షలాది ఎకరాలలో పంటను వేసుకోవడం సకాలంలో నీరు రాకపోవడం, పంట చేతికి వచ్చే సమయంలో నీరు సరిగా అందకపోవడం వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. రాయలసీమ ప్రాంత రైతులు అంతా అప్పులు తెచ్చి పంటలు పెట్టడానికి వుపయోగిస్తున్నారు. యీ రైతాంగం మొత్తం కూడా తీవ్రమైన నష్టానికి గురిఅవుతున్నది. వీటన్నిటికి కూడా నీటిని ఏర్పాటు చేసే బోర్డును ఆమూలాగ్రంగా మార్పుచేసి సమర్థవంతంగా నిర్వహిస్తే తప్ప అనంతపూర్ జిల్లాలోని రైతులకు ప్రయోజనం కలగదు. ప్రతి సంవత్సరం కర్ణాటక వారిని దేబురించే పరిస్థితి వున్నది. యీలాంటి పరిస్థితుల్లో ఆనాడు ఎన్.టి.రామారావు గారు ఆనాటి కేంద్ర మంత్రితో కూడా సంప్రదించి, రెండు టి.యం.సి.ల నీటిని అదనంగా తీసుకువచ్చి అందించడం జరిగింది. ఈనాడు ప్రధానమంత్రిగా వున్న శ్రీ దేవెగౌడ ఆనాడు కర్ణాటక ముఖ్యమంత్రిగా వున్నారు. నాకు తెలియకుండా మీరు నీటిని తీసుకుంటున్నారని అభ్యంతరం ప్రకటించారు కూడా. గత డిసెంబరులో నీటి వివాదం వచ్చినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు బెంగుళూరు వెళ్లి అత్యున్నతాధికారులతో

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం: తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో లోపాలను గూర్చి చెప్ప, అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరుకు నీటిని కేటాయించవలసిన అవశ్యకతను గూర్చి

సమావేశాన్ని ఏర్పాటుచేసి కర్ణాటక ముఖ్యమంత్రి గారితో చర్చించి నీరును అందించి, చేతికి వచ్చిన పంటలను కాపాడడం జరిగింది. ప్రతిసారీ అడిగే పరిస్థితుల్లో కాకుండా చట్టపరంగా రావలసిన హక్కులను సాధించుకోవడానికి ప్రయత్నం చేయాలి. ప్రజా ప్రతినిధుల వెనకాల రైతాంగం వున్నది. యావత్ రాయలసీమ వుంది. కాబటి, ధైర్యంగా ఒక నిర్ణయం తీసుకోండి. ప్రజలు సిద్ధంగా వున్నారు. యీ విషయాన్ని సమర్థవంతంగా, శాశ్వతంగా పరిష్కారం చేయాలని కోరుచున్నాను. గత కాంగ్రెస్ ప్రభుత్వం చీఫ్ ఇంజనీరును కన్వీనర్‌గా వేయడం జరిగింది. శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి గారు మరియు ఆనాటి ఎం.ఎల్.ఎ. శ్రీ నారాయణరెడ్డి గారు సభ్యులుగా ఒక కమిటిని నియమించారు. ఆది ఎంతవరకు వచ్చిందో ఏమి చేశారో తెలియదు. యీ విషయాన్ని పరిశీలన జరిపేందుకు, ముఖ్యమంత్రి గారి సలహాదారుడైన శ్రీ రామకృష్ణయ్య గారిని నియమించింది. ఆ నివేదిక ఎక్కడ వుంది? ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? తెలియచేస్తారా? ముఖ్యంగా కర్ణాటక చేస్తున్న అన్యాయానికి, మన ప్రభుత్వాల వైఫల్యాల వల్ల మనకు ఎంతో నష్టం వాటిల్లుతున్నది. మన ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపవలసిన అవసరం వున్నదని తెలియచేస్తున్నాను. మన ప్రభుత్వంలో వున్న యంత్రాంగం వీటిని సక్రమంగా అందించడానికి సవ్యంగా కృషి చేయడం లేదు. సరైన యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయలేకపోతున్నది. టిబిహెచ్ఎల్‌సి కింద ఎస్.ఇ. పోస్టు వుండగా అది ఇప్పటికీ ఖాళీగానే వుంది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పోస్టులు 8 వుంటే కేవలం ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వున్నారు. ఆయనే నడపడం జరుగుతూ వున్నది. ఆ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గారు అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రి పాలు అయితే మొత్తం నీరు రాదు. అధికారులు లేని పరిస్థితి వున్నది. ఒక వ్యక్తి మీద మొత్తం సిస్టం ఆధారపడి వుంది. 35 డి.ఇ.ఇ. పోస్టులు వుంటే, కేవలం 24 మందిని ఏర్పాటు చేయలేకపోయారు; 149 మంది అసిస్టెంటు ఇంజనీర్సు వుండాల్సి వుంటే, 100 మందిని కూడా యివ్వలేకపోతున్నారు. డివ్యూటీ ఎకౌంటెంట్లను ముగ్గురిని కూడా యివ్వలేకపోతున్నారు. యీ పరిస్థితిని అధిగమించడానికి నిపుణులు, ప్రజలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. యీరోజు మనకు అన్యాయం జరగడానికి కారణం బోర్డులో కర్ణాటక ప్రభుత్వ అధికారులే సెక్రటరీ స్థాయికి చెందిన వారు వున్నారు. మనకు ఏమో కేవలం ఇంజనీరు ఇన్ చీఫ్ వుండడం వల్ల పై అధికారి మాటకు ఎదురు తిరగలేక రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయలేని పరిస్థితి వున్నది. కాబట్టి, మన ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని బోర్డును పునర్నిర్మించి మనం కూడా సెక్రటరీ స్థాయి అధికారిని నియామకం చేయవలసిన అవసరం వున్నది. ఆది చేస్తే తప్ప న్యాయం జరగదు. మొత్తం భారతదేశంలోనే అత్యున్నత స్థాయి అధికారాలతో ఉండి, సిడబ్ల్యుసికి మెంబర్‌గా వున్నవారు తుంగభద్ర బోర్డుకు చైర్మన్‌గా వున్నారు. మనము కేవలం ఎస్.ఇ. స్థాయి వారిని ఉపయోగించడం జరుగుతూ వున్నది. వంతెన కార్యక్రమాలు పలాకిలో వుండడం వలన కర్ణాటక ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రవర్తించడం జరుగుతూ వున్నది.

ఈరోజు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి అధికారుల స్థాయిని పెంచవలసిన అవసరం వున్నది. అది చేయకపోతే రాయలసీమ రైతాంగానికి న్యాయం జరగదని మీకు తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా మన బోర్డు ఏర్పాటు చేసుకుని కాపాడాలి. 26 టిఎంసిలు అని ప్రతిసారి చెపుతున్నారు. చూస్తు 22 టిఎంసిలు, 24 టిఎంసిలు కూడా రావడం లేదు: దానితో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నది. గతంలో ఏర్పాటు చేసిన గేజ్ రాడ్ వున్నది. సర్వే చేసి, దానిని ఎలక్ట్రానిక్ గేజ్‌గా మార్పు చేయాలి. లేనిచో మన వాటాను సమర్థవంతంగా డ్రా చేసుకోలేము. 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల నుంచి తుంగభద్ర నీరు సరిగా లభించడం లేదు. జూలై 5వ తేదీన నీరు విడుదల చేయాలని బోర్డు ఒక తీర్మానాన్ని పాను చేసింది. ఏరోజుకారోజు పనులు చేసుకోవడానికి యిబ్బంది పడుతున్నారు. ఖచ్చితంగా జూలై 5వ తారీఖున నీరు యివ్వాలని ముందుగా మీరు తెలియజేస్తూ, దానిని బోర్డు అమలు చేసేటట్లు చూడాలని కోరుచున్నాను. వర్కింగ్ టేబుల్ తయారుచేసే వర్ధతిలో కూడా చాలా అవకతవకలున్నాయి. పర్యవేక్షణ చేయవలసిన అవసరం వుంది. ప్యారలల్ కాలువ అవసరం లేకుండా వున్న కాలువను సమర్థవంతంగా వినియోగించుకుని అధికంగా నీరు పొందడానికి ప్రయత్నం చేయాలి.

(ఇంటరప్షన్)

నేను పాయింట్సు మాత్రమే చెపుతున్నాను. ప్రభుత్వం ఏమి చేస్తుంది? హెచ్ఎల్సిలో సబ్ సిస్టమ్స్. జిబిసి, ఎఎన్పి ఒక రిజర్వాయరు కూడా లేకపోవడం వల్ల నీరు మొత్తం వేస్టు అవుతున్నాయి. ఎక్కువ ఖర్చుతో కూడిన పని. ఒక రిజర్వాయరు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. యీ పథకాలు ప్రారంభించి 40 సంవత్సరాలు అయినా రైతులు భూములు యిచ్చినా, వారి పొలాల్లో కాలువలు త్రవ్వినా, ఫ్రీగా యిచ్చినా, ఒక్క చుక్క కూడా రాలేదంటే యీరోజు దానికి సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వున్నది. నాగసముద్రం, ఫిర్కా, చంద్రాయనకుంట దగ్గర రిజర్వాయరు గురించి సర్వే చేశారు. దాని నిర్మాణం చేపట్టవలసిన అవసరం వున్నది.ఇవన్నీ దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి లేదా నిపుణులను, పంపించి అమూలాగ్రంగా, సమగ్రంగా బోర్డును రీ ఆర్గనైజ్ చేసే వర్ధతిలో చేస్తూ, మన పరిస్థితులను, మన కాల్వలను కూడా యింప్రూవ్ చేసి రైతులకు నీరు అందించవలసిన పరిస్థితి వుంది. ఆధునికీకరణకు కావలసిన మొత్తాన్ని కేటాయించడానికి ప్రభుత్వం సుముఖతను వ్యక్తం చేసింది. దానిని శాసనసభ ద్వారా ప్రజలందరికీ తెలియజేసి రైతులు లబ్ధి పొందే విధంగా చేయాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.00 మ.

శ్రీ కె. రామకృష్ణ: – అధ్యక్షా, మిత్రులు కేశవ్‌గారు చాలా విషయాలు చెప్పారు. మా పార్టీ తరపున, ముఖ్యంగా తుంగభద్ర బోర్డ్ నుంచి కరువు పీడిత ప్రాంతాలైనటు

వంటి రాయలసీమ, అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించి రాజోలిబండ డైవర్షన్ స్కీముకు సక్రమంగా నీరు రావడం లేదనే విషయంపై ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వడం జరిగింది. తమరు దయతో 304 క్రింద చర్చకు అనుమతించారు. మంత్రిగారు యిచ్చిన వివరణలో తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరణ యివ్వలేదు. అంతకు ముందు యిచ్చిన 304ను దృష్టిలో వుంచుకొని ఈ వివరణ యిచ్చినట్లుగా కనబడుతోంది. అధ్యక్షా, ఇది అత్యంత తీవ్రమైన సమస్య ముఖ్యంగా మహబూబ్‌నగర్, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలలో 7 లక్షల 12 వేల ఎకరాలకు నీరు రావలసి వుండగా ఆ నీరు సక్రమంగా రానందున లక్షలాది మంది రైతులు అనేక యిబ్బందులు ప్రతి సంవత్సరం పడుతున్నారని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా బచావత్ అవార్డును ప్రకటించినప్పుడు తుంగభద్ర బోర్డు ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి ఏదయితే వాటర్ అందజేయవలసి వుందని చెబుతున్నారో, ఆ ప్రకారంగా అమలు చేస్తూ వున్నాము. కర్ణాటక ప్రభుత్వం మాత్రం ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అల్‌మట్టి డ్యాం నిర్మాణానికి సంబంధించి భవిష్యత్తులో ఆంధ్రకు నష్టం వస్తుందని మనమందరం ఆవేదన చెందుతూ, ఆందోళన చేస్తున్నాము. నేను అడుగుతున్నాను. అల్‌రెడీ మనకు ఏవయితే నికర జలాలు తుంగభద్ర డ్యాం నుండి రావలసి వున్నదో అవి సక్రమంగా అందడం లేదు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఈ విషయంలో తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. తుంగభద్ర డ్యాం ద్వారా లభ్యమయ్యే 230 టి.యం.సి. నీటిలో 151 టి యం.సి కర్ణాటకకు, 78.5 టి.యం.సి. ఆంధ్ర రాష్ట్రానికి ఎలాట్ చేయడం జరిగింది. ఆవిరి నష్టాలు 5.5 టి.యం సి. పోగా హెచ్.యల్.సి.కి 32.3 టి.యం.సి. యల్‌యల్‌సికి 24 టియంసి, కెసి కెనాల్‌కు 10 టియంసి, దీనితోబాటు ఆర్‌డియస్‌కు 6.5 టియంసి కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తున్నాను. హెచ్‌యల్‌సి, యల్‌యల్‌సి, కెసి కెనాల్, ఆర్‌డియస్, వీటికి ఏ ఒక్కసారి కూడా కేటాయించిన నీటిని మనం రియలైజ్ చేయడం లేదు. ప్రధానంగా అనేకసార్లు కాల్వలకు గండ్లు కొడుతున్నారు ఆక్కడి రైతులు. 1988 నుండి 1993 వరకు 5 సంవత్సరాల కాలంలో దిగువ కాల్వకు 20 సార్లు గండ్లు కొట్టారు. 27 సార్లు పైపింగ్ చేశారు. ప్రభుత్వం యిచ్చిన లెక్కలే చెబుతున్నాను. లెక్క లేకుండా యింకా అనేకం వున్నాయి. హెచ్‌యల్‌సికి 17 సార్లు పైపింగ్ చేయడం, రెండుసార్లు గండ్లు కొట్టడం జరిగింది. ఈసారి కూడా పైపింగ్ చేస్తున్నారని చెబుతున్నాము. ఈనాడు ఈ బోర్డు ద్వారా ఇప్పటివరకు జరుగుతున్న కొద్దిపాటి న్యాయం కూడా జరగకుండా బోర్డును రద్దు చేయాలని పేచీ పెడుతున్నారు. ఇందువల్ల రాబోయే కాలంలో మనం నష్టపోయే ప్రమాదం వుంది. మంత్రిగారి వివరణలో 4000 క్యూసెక్స్ తుంగభద్ర డ్యాంలో హెడ్ డిశ్చార్జ్ వున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కాల్వలో నీటి ప్రవాహ సామర్థ్యం 2,400 క్యూసెక్కులు రిలీజ్ చేయవలసి వున్నదని చెప్పారు.

4000 క్యూసెక్కులు అక్కడ వదులుతున్నారా? ఎపి బార్డర్ దగ్గర 2400 క్యూసెక్కులు రియలైజేషన్ రాలేదని చెబుతున్నారు. ఈనాడు హెచ్ఎల్సి క్రింద దాదాపు 2 లక్షల 90 వేల ఎకరాల భూమికి నీరు అందవలసి వుండగా ఏ ఒక్క సంవత్సరం కూడా ఆ విధంగా అందించడం లేదు. హెచ్ఎల్సి సిస్టం క్రింద వున్న పెన్నలోయిన్ఫ్లోస్ 7.8 టియంసి కూడా రావడం లేదు. ఈ ఏడాది బాగా వర్షాలు వచ్చాయి అన్న కాలంలో కూడా అనంతపురం చెరువుకు ఒక్క చుక్క నీరు రాలేదు. పెన్నా రివర్‌కు నీరు రాలేదు. ఇది అత్యంత కరువు పీడిత ప్రాంతం. వరదలు వచ్చి ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరుగుతున్న ఈ సందర్భంలో కూడా అనంతపురం పట్టణం నడిబొడ్డున వున్న చెరువుకు ఒక్క చుక్క నీరు రాలేదు. పెన్నా నదిలో 7.3 టియంసి యిన్ఫ్లోస్ వుంటాయని ఆయకట్టు పెడితే ఉపయోగం లేకుండా వుంది. ముఖ్యంగా 104వ కిలోమీటర్ నుండి 128వ కిలోమీటర్ వరకు 24 కిలోమీటర్ల దూరం ఎంబ్యాంక్‌మెంట్స్ వున్నాయి. వీటిని స్ట్రెంగ్తెన్ చేయకపోతే ఏమాత్రం ఉపయోగం వుండదు. అదేవిధంగా లైనింగ్ కూడా డ్యామేజ్ అయింది. రీడూయింగ్ చేయాలి. టన్నల్స్ కొన్ని చోట్ల పోయాయి. వీటితో బాటు డీప్ కట్స్ వున్న చోట్ల కూడా యింప్రూవ్ చేయాలి. ఈ చర్యలన్నింటినీ చేపట్టడం ద్వారా కొంతవరకు మేలు చేయడానికి అవకాశం వుంది. ఈనాడు కర్ణాటకలో 90 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించవలసిన హెచ్ఎల్సి క్రింద 2 లక్షల ఎకరాల భూమిని సాగు చేస్తున్నారు. అదే విధంగా యల్ఎల్సి విషయంలో ఆంధ్రకు 24 టియంసి నీరు ఎప్పుడూ రావడం లేదు. 18 టియంసిలకు మించడం లేదని అధికారులు చెబుతున్నారు. ఎడారిగా మారుతున్న కరువు పీడిత ప్రాంతాలైన అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలకు సంబంధించి ఆర్డీయస్ క్రింద 50 వేల ఎకరాల భూమిని మాత్రమే యివ్వటివరకు సాగు చేయడం జరుగుతోంది. మనకు వాటర్ సక్రమంగా రాకపోవడానికి ప్రధాన కారణం టిబి బోర్డులో మనకు అన్యాయం జరగడమే. మొత్తం 678 ఉద్యోగులు వుంటే ఎపి నుండి 102 మంది మాత్రమే ఉన్నట్లుగా చెబుతున్నారు. ఎంతమంది వున్నా అక్కడ మన అధికారులకు రక్షణ లేదు. అక్కడ వున్న మన ఇంజనీర్స్ అక్కడి రైతులు పైపింగ్ చేస్తున్నట్లుగా పోలీసు స్టేషనులో కంప్లయింట్ యిస్తే, ఆ కంప్లయింటు తీసుకొని పోలీసు ఆఫీసర్ 'మీరు కంప్లయింట్ యివ్వవద్దు. కంప్లయింట్ యిస్తే రైతులు మీ ఇళ్లమీద పడతారు. మీకు రక్షణ యివ్వలేము' అని చెబుతున్నారు. ఆ రకంగా బెదిరిస్తున్నారు. ప్రభుత్వం సపోర్టుతో కర్ణాటక రైతులు కర్ణాటకలకు గండ్లు కొడుతున్నారు. పైపింగ్ చేసి చెరువులను నింపుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా మన ప్రభుత్వం నుండి ఎందుకు స్పందన

12.10 మ. వుండడం లేదని అడుగుతున్నాను. అధ్యక్షా, తుంగభద్ర డ్యామ్ యొక్క నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతున్నది. 131 టి.ఎం.సి.ల నిలువ సామర్థ్యం ఉంటే, ఇప్పుడు 111 టి.ఎం.సి.లకు పడిపోయింది. అంటే 20 టి.ఎం.సి.ల నీటిని నిలువ చేసుకోలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే, ప్రతి ఏటా 0.7 టి.ఎం.సి.ల

నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతున్నది. దీని గురించి లోతుగా పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడే 20 టి.ఎం.సి.ల నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతే భవిష్యత్‌లో మరింత తగ్గిపోయే ప్రమాదం ఉంది. అందుకోసం శివరామకృష్ణయ్య గారు చెప్పిన కొన్ని సూచనల్ని మనం పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఏమి చెప్పారంటే, పరీవాహక ప్రాంతాలలో పంటలు రద్దు చేయాలని, సామాజిక అడవుల్ని పెంచాలి అని సమాంతర ఎగువ కాలువ నిర్మాణానికి తగిన చర్యలు చేపట్టాలని. కాని వాటిపైన ఇంతవరకు సరైన చర్యలు చేపట్టలేదు. అందుకోసం నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఎల్.ఎల్.సి., ఆర్.డి.ఎస్., హెచ్.ఎల్.సి. గాని వీటికి సక్రమంగా వాటర్ రిలీజ్ ఉండాలంటే, తుంగభద్ర డ్యామ్‌కు సంబంధించి మీరు ఏమి చేయాలో లోతుగా పరిశీలించాలి. ఎల్.ఎల్.సి., కె.సి. కెనాల్‌ను ఏ విధంగా మోడ్రనైజేషన్ చేస్తున్నారో, అదే పద్ధతిలో హెచ్.ఎల్.సి.ని కూడా మోడ్రనైజ్ చేసే అవకాశం ఉంది. దానిని కూడా వెంటనే చేపట్టాలి. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు విద్యాసాగరరావు గారికి సమాధానం చెబుతూ అన్నారు... వారు ఇక్కడ ఉండి ఉంటే బాగుండేది... నీళ్లు ఉన్నాయి కాని డబ్బులు లేవు అని అన్నారు. నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను– వి.ఎ.బి.ఆర్. డ్యామ్ నిర్మాణం పూర్తయితే, అక్కడ సుమారు అయిదున్నర టి.ఎం.సి.ల నీటిని నిలువ చేయడానికి అవకాశం ఉంది. ఇప్పటి వరకు లింక్ ఛానల్ నిర్మాణం పైన, పి.ఎ.బి.ఆర్. డ్యామ్ నిర్మాణంపైన 44 కోట్ల 39 లక్షల రూ.లు ఖర్చు చేశారు. అదే విధంగా రైట్ కెనాల్‌కు దాదాపు 49 కోట్ల 75 లక్షల రూ.లు ఖర్చు చేసి 58వ కిలోమీటర్ వరకు కాలువ నిర్మాణం పూర్తి చేశారు. అంటే దాదాపు 95 కోట్ల రూపాయలు పైగా ఖర్చు పెట్టి ఈవేళ ఒక్క టి.ఎం.సి. కాదు కదా ఒక్క చుక్క నీరు కూడా దానికి కేటాయించకుండా, మీరు ఆలస్యం చేస్తూ వస్తున్నారు. గతంలో ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హిందూపూర్ పర్యటన సందర్భంగా రెండు టి.ఎం.సి.ల నీటిని కేటాయిస్తామన్నారు. కాని ఇప్పటివరకు ఒక్క టి.ఎం.సి. నీటిని కూడా కేటాయించ లేదు. అందుకోసం నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఇవ్వాళ డబ్బులు లేవని చెప్పి ఒకవైపక్క చెబుతూ, మరోవైపక్క స్వయాన 100 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి కాలువ నిర్మాణం కూడా పూర్తి చేసి దానికి నీరు కేటాయించకుండా మనం జాప్యం చేయడం అన్నది నిజంగా అది నేషనల్ వేస్ట్. మన ప్రభుత్వం దానిపైన వెంటనే చర్యలు చేపట్టాలి. గతంలో అంజయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆల్ పార్టీస్ కమిటీలో దీనిపైన ఒక తీర్మానం కూడా చేశారు. 10 టి.ఎం.సి.ల నీరు కేటాయిస్తామన్నారు. ఇంజనీర్లు కూడా చెబుతున్నారు. అంతేకాకుండా మైలవరంకు కూడా గాలేరు–నగరి ప్రాజెక్టు నుండి నాలుగు టి.ఎం.సి.ల నీరు ఇవ్వడానికి అవకాశం ఉంది. కాబట్టి ఆ నాలుగు టి.ఎం.సి.ల నీరు అనంతపురంలో ఉపయోగించడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. వీటి గురించి కూడా ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, నేను ఎన్ని విషయాలు చెప్పినా సరే

ఒకటే చెప్పదలచుకొన్నాను. మీరుకొన్ని విషయాల్లో జాప్యం చేయకుండా, వెంటనే నిర్ణయాలు తీసుకోండి. కొన్ని మనం సులభంగా చేయడానికి అవకాశం ఉంది. ఈవేళ ముఖ్యంగా తుంగభద్రకు ఉన్న స్వయం ప్రతిపత్తి కాపాడాలని మనమందరం కోరుకుంటున్నాం. అదేవిధంగా సెంట్రల్ గవర్నమెంట్ కూడా ఈ విషయంలో వేరే వైఖరి అవలంబిస్తుందని నేను అనుకోవడం లేదు. కాని కర్ణాటక వారు మాత్రమే పేచీ పెడుతున్నారు. కాబట్టి తుంగభద్ర బోర్డులోని కర్ణాటక అధికారులు పెత్తనం చెలాయించకుండా, దానిని అడ్డుగొట్టాలని, దాని కోసం ప్రభుత్వం తగు నిర్ణయాలు చేయాలని మనవి చేస్తున్నాను.

ఇందాకే కేశవ్‌గారు చెప్పడం జరిగింది. తుంగభద్ర బోర్డులో మన ఇరిగేషన్ శాఖ సెక్రటరీని మన ప్రభుత్వం తరపున ఉంచాలని చెప్పడం జరిగింది. దానితోబాటు అధ్యక్షా, మీ ద్వారా మనవి చేస్తున్నాను నిజంగా ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి చాలామంది అనుకొంటున్నారు. కనీసం ఇంజనీర్లు ప్రపోజ్ చేసినట్లుగా ఎంబ్యాక్‌మెంట్స్‌ను బలోపేతం చేయడానికి, లైనింగ్ రీ–డూయింగ్ చేయడానికి, అండర్ టన్నెల్స్ ఇంప్రూవ్ చేయడానికి, డీప్–కట్స్ ఇంప్రూవ్ చేయడానికి 12 కోట్ల రూ.లు ఖర్చు చేశారు కాని ఏమి లాభం చేకూరలేదని. దీనితోబాటు, మోడ్రనైజేషన్ ఆఫ్ ఎం.పి. రైట్ కెనాల్, ఎం.పి. సౌత్ కెనాల్‌కు మొత్తం 24 కోట్ల రూ.లు ఖర్చు పెడితే, ప్రజలకు ఎంతో సహాయం చేసిన వారవుతారు. ఆంధ్రఅవదేశ్ బార్డర్ నుండి 105 కి.మీ. నుండి 189 కి.మీ. వరకు కాలువలను మెరుగువరిస్తే మీరు కరవు ప్రాంత రైతుల్ని ఆదుకొన్నవారవుతారు. దీనితో బాటు పిఎబిఆర్ డ్యామ్‌కు సంబంధించి... మేము ఏమి ఇప్పుడే చెప్పమని కోరడం లేదు. వచ్చే నెల 11వ తేదీన ఎన్నికలున్నాయి కాబట్టి, అప్పటి వరకు ప్రభుత్వం బిజీగా ఉంటుంది కాబట్టి కనీసం మీరు ఈ హౌస్‌లో కమిట్ అవండి. ఏమిటంటే, ఎన్నికలు అయిన తరువాత అయినా సరే అన్ని రాజకీయ పక్షాల ఫ్లోర్ లీడర్స్‌ను, నాయకుల్ని పిలిపించి, పి.ఎ.బి.ఆర్. ధర్మవరం కెనాల్, యాడికీ కెనాల్‌కు వాటర్ కేటాయింపు విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోమని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. అందుకు మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఆదే విధంగా తుంగభద్ర బోర్డుకు సంబంధించి ఏ ఎం.ఎల్.ఎ.లకు అయితే ఇంటరస్టు ఉందో, వాళ్లతోబాటు కొంతమంది ఇంజనీర్లను ఆ ప్రాంతానికి కనీసం ఒకటి, రెండు రోజులు పంపించినట్లయితే, అనేక విషయాలు బయటపడతాయి. ఆ రకంగా కూడా మనం ప్రజలకు మేలు చేయడానికి అవకాశం ఉంది.

మన మంత్రిగారు బడ్జెట్‌కు సంబంధించి సమాధానం చెపుతూ, సమాంతర ఎగువ కాలువకు సంబంధించి సర్వే చేయిస్తామన్నారు. కాని ప్రతి బడ్జెట్ రిప్లయ్‌లోనూ ఈ అంశం గురించి ఉంటుంది కాని, ఇంతవరకు సర్వే జరగలేదు. కాబట్టి మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, ఈసారి అయినా మీరు చిత్తశుద్ధితో

ప్రయత్నం చేయమని. అయితే కర్ణాటకలో కూడా వారి అవసరాలున్నాయి. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా వచ్చాయి. ఆ నీరంత క్రిందకు పోతున్నది తప్ప పైన ఉపయోగించలేని పరిస్థితి ఉంది. తుంగభద్ర సమాంతర కాలువ తీసుకొని రావడం ద్వారా అక్కడ కర్ణాటక ప్రాంతంలో ఉన్న కరవు ప్రాంత ప్రజలకు, మన రాష్ట్రంలో ఉన్న కరవు ప్రాంత ప్రజలకు మేలు జరగడానికి అవకాశం ఉంది. కాబట్టి మంత్రిగారు దీనిపై కూడా చర్య తీసుకోవాలి. ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, మేము మా పార్టీ తరపున కూడా 304 ఇచ్చాం. అయితే దురదృష్టవశాత్తు ముందుగానే ఒక స్టేట్‌మెంట్ తయారుచేసి, అది మాత్రమే ఇచ్చారు. అది హెచ్.ఎల్.సి.కి సంబంధించినది. దిగువ కాలువకు సంబంధించి ఒక్క విషయం కూడా ప్రస్తావించలేదు. తుంగభద్రకు సంబంధించిన ఒక 304 వచ్చినపుడు, దానికి సబ్‌సిక్వెంట్‌గా వచ్చిన 304లను కూడా తీసుకొని, వాటన్నింటిని కలిపి ఒకే సమగ్రమైన సమాధానం ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. ప్రభుత్వం ఆ విధంగా చేయకపోయినా, కనీసం మీరైనా ఆదేశించి, ప్రభుత్వంతో ఆరకంగా చేయించి ఉండి ఉంటే బాగుండేది. ఈ విధంగా అసమగ్రమైన సమాధానంతో ప్రభుత్వం సభ ముందుకు రావడం అన్యాయం. దానివల్ల సమగ్రమైన చర్చ జరిగే అవకాశం ఉండదు. ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

అధ్యక్షా, తుంగభద్ర ప్రాజెక్టులో వాటర్ అలొకేషన్‌కు సంబంధించి మాట్లాడుకోవడం ఈరోజు కొత్త కాదు. చాలా కాలం క్రిందటనే 1956లోనే మనం కట్టుకున్నాం. ఈ ప్రాజెక్టు నిర్మాణం వ్యయం కూడా మన రాష్ట్ర ప్రభుత్వం, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం చెరి సగం భరించడం జరిగింది. ఎవరెవరు ఎంతెంత నీరు వాడుకోవాలో కూడా అనుకొన్నాం. ఇంతకు ముందే ఇద్దరు గౌరవ సభ్యులు తమరి దృష్టికి తీసుకొని వచ్చారు. పైన కర్ణాటక ఉన్నందువల్ల వారి యొక్క కేటాయింపుకు మించి, ఇంకా మరో మాటలో చెప్పాలంటే, రెట్టింపు నీటిని వాడుకొంటున్నది. మన దగ్గరకు వచ్చేసరికి మనకు న్యాయంగా రావలసిన నీరు మన కాలువలకు రావడం లేదు. హెచ్.ఎల్.సి. పరిస్థితి అట్లాగే ఉంది. ఎగువ కాలువ కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా ప్రవహిస్తే, దిగువ కాలువ మొత్తం కర్నూలు జిల్లాలోనే ప్రవహిస్తుంది. అయితే ఈ దిగువ కాలువ క్రింద ఉన్న రైతులు ప్రతి సంవత్సరం ఎన్నో బాధలు అనుభవిస్తున్నారు. రైతులు పంటలు పండించుకోకపోవడమే కాక, వేసిన పంటలు చేతికి రాని పరిస్థితి కూడా ఉంది. మన రాష్ట్ర సరిహద్దు దాటి నీళ్లు రానందువల్ల పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోతున్నారు. మన రాష్ట్ర సరిహద్దుల్లోని ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, కర్నూలు ప్రాంతాల రైతులు పెట్టుబడి కూడా నష్టపోతున్నారు. ఇందాకే గౌరవ సభ్యులు మాట్లాడుతూ చెప్పారు 24 టి.ఎం.సి.లకు బదులు 18 టి.ఎం.సి.ల నీరు మాత్రమే మన రాష్ట్ర సరిహద్దులకు వస్తున్నదని.

ఇందుకోసం ప్రభుత్వం లెక్కలు తెప్పిస్తే, అన్ని విషయాలు తెలుస్తాయి. ఇప్పుడు 18 టి.ఎం.సి.ల నీరు కూడా రావడం లేదు. ఏమిటి కారణం? కేవలం సిల్ట్ కారణం అనుకొంటే, ఆ మేరకు ప్రో-రేటా తగ్గిస్తామని చెపుతున్నారు. ప్రో-రేటా, ఎవాపరేషన్ లాసెస్, సిల్ట్ లాసెస్ తీసేసి, మిగతా నీళ్లే ఇస్తామని చెబుతున్నారు. కాని కర్ణాటక వారు తమకు హక్కు ఉన్న నీటిని, న్యాయంగా రావలసిన నీటిని ఉపయోగించుకొని, సాగు చేస్తున్నారా అంటే లేదు. విపరీతంగా కర్ణాటకలో నాన్-ఆయకట్టు జరుగుతున్నది. అదే మన రాష్ట్ర అధికారులయితే, ఎక్కడైనా పేద రైతు నాన్-యకట్టు వేసుకొంటే వెంటనే ట్రాక్టర్లతో దున్నించేస్తున్నారు. అది కరెక్టే. కాని మనం ఆ విధంగా వ్యవహరిస్తున్నా, పైన ప్రక్క రాష్ట్రంలో ఆ విధంగా జరగడం లేదు. వాళ్లకు హక్కు లేదు. నీళ్ల కేటాయింపు లేదు. వాళ్లు పంపింగ్ చేస్తున్నారు. కాలువలకు గండ్లు పెడుతున్నారు. వారు తమ చెరువులకు నీళ్లు పెట్టుకుంటున్నారు. డైరక్టుగా లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకొంటున్నారు. సాగు చేసుకొంటున్నారు. కాబట్టి మన ప్రభుత్వం తరఫున మన రైతుల ప్రయోజనాల్ని, మన రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడటానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారని అడగదలచుకొన్నాను. ప్రభుత్వం ఏమి చెబుతున్నది అంటే, అక్కడ ఎన్.ఇ.ని పెట్టామని. ఎన్.ఇ. ఏమి చేస్తాడండి? నేను చాలా బాధతో చెప్తున్నాను– వాళ్లు బాధ్యతారాహిత్యంగా ఉంటున్నారు. మన రైతుల ప్రయోజనాల్ని, మన రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల్ని కాపాడకుండా, మన కరవు ప్రాంతాల ప్రజలు ఆకలితో మలమల మాడుతున్నా వారి ప్రయోజనాల్ని కాపాడకుండా, మన ప్రభుత్వం నియమించిన అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదు. ఈ సభలో నేను చాలా బాధతో మాట్లాడుతున్నాను. వారు ఎంతసేపు ఆ కర్ణాటక అధికారుల చుట్టూ తిరగడమే తప్ప పట్టించుకోవడం లేదు. ఎందుకంటే అక్కడ ఉన్న పై స్థాయి అధికారులు కర్ణాటకకు చెందిన వారు. మన వాళ్లను వాళ్లు లెక్కచేయరు. కాబట్టి వారితో మంచిగా ఉండామని చెప్పి, మన ప్రభుత్వానికి ఇన్‌ఫర్మేషన్ ఫీడ్ చేయడమే తప్ప, మన ప్రభుత్వం ద్వారా ప్రెజర్ తీసుకొని వచ్చి చర్యలు తీసుకోవడం లేదు.

అధ్యక్షా, అట్లాగే కె.సి.కెనాల్‌కు సంబంధించి తుంగభద్ర ప్రాజెక్టులో మనకు 10 టి.ఎం.సి.ల నీరు ఉంది. కాని ప్రతి సంవత్సరం రబీ కాలంలో కె.సి.కెనాల్ క్రింద ఉండేటటువంటి రైతులు ఎప్పుడు నీళ్లు వస్తాయా అని ఎదురుచూస్తూ ఉంటారు. వాళ్లు 10 టి.ఎం.సి.ల నీళ్లు ఇస్తే ఇవ్వవచ్చు లేకపోతే లేదు. ఇవ్వకపోయినా మనం ఏమి చేయలేకుండా ఉన్నాం. వాళ్లు ఏమి చెపుతారు అంటే, డ్యామ్‌లో నీళ్లు లేవని. కె.సి. కెనాల్ క్రింద ఎఫ్యార్డ్ వాటర్ యివ్వకపోవడం వల్ల ప్రతి సంవత్సరం రైతులు వంటలు మార్చుకోవడం జరుగుతోంది. వాళ్లు బాధపడుతున్నారు. కె.సి. కెనాల్‌కు సంబంధించి 10 టిఎంసి వాటరును గ్యారంటీ చేయాల్సిన అవసరం వుంది. దానికి చర్యలు తీసుకోవాలి. మరో వని ఏమిటంటే, కర్ణాటక వారు ఏమి చేస్తున్నారంటే కె.సి. కెనాల్ మోడర్నయిజు చేశాక, ఒక సీజను నీళ్లు మనం తీసుకోలేదు. కాబట్టి రైతులందరూ వంటలు వేయలేదు ఆ

12.20 మ.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం: తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో లోపాలను గూర్చి చెప్పి, అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరుకు నీటిని కేటాయించవలసిన ఆవశ్యకతను గూర్చి

సంవత్సరం. తరువాతి సీజనులో పంటలు వేసుకుందామంటే లేదు, లేదు, ఎలొకేట్ చేసిన నీళ్లు మీరు వాడుకోలేదు, ఆది మీ బాధ్యత, మాకు సంబంధం లేదని బచావత్ అవార్డులో లేని లెక్కలు చెబుతున్నారు. ఇది కొత్త వాదన. దీనికి ఆధారం ఏమిటి? ఎక్కడైనా బచావత్ అవార్డులో చెప్పారా? కర్ణాటక వాళ్లు మాదే పెత్తనం అన్నట్టు, నీళ్లు వదలము ఏమి చేసుకుంటారో చేసుకోమని అంటున్నారు. కె.సి.కెనాల్‌కు జపాన్ ఎయిడ్‌తో మళ్లీ మోడర్నయిజేషనుకు ప్రపోజల్ చేస్తున్నాము. కాబట్టి కర్ణాటక వారి సీజన్ అనే వాదనను దెబ్బకొట్టకపోతే, సంవత్సరం యొక్క వర్షపాతాన్ని బట్టి ఎలొకేట్ చేసిన నీళ్లు ఖచ్చితంగా సాధించుకోవాలి. అట్లాగే ఆర్‌డిఎస్ కెనాల్. మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేస్తున్నాను. రాజోలిబండ డైవర్షను స్కీములో కర్ణాటక వారు అదే పని చేస్తున్నారు. మహబూబ్‌నగర్‌కు వేరే వాటర్ సోర్సు లేదు. ఆర్‌డిఎస్ కెనాల్ మహబూబ్‌నగర్‌లో చాలా పాడవుగా పోతూవుంది కాని దానిద్వారా ఎఫ్ఫెక్టివ్ ఇరిగేషన్ లేదు. 40 వేల ఎకరాలకు మించి లేదని లెక్కలు చెబుతున్నాయి. 27 ఎకరాలకు మనం ఆథరైజు చేశాము. 40 వేల ఎకరాలకు మించి యివ్వలేకపోయాము. మన యింజనీర్లే చెబుతున్నారు. అనంతపురం, అట్లాగే కర్నూలు కరువు జిల్లాలు యిట్లానే అనుభవిస్తున్నాయి. కన్నీళ్లతో బ్రతకాల్సి వస్తోంది. వాటిని మనం ఖచ్చితంగా వాడుకోవాలి. సాధించుకోవాలి. దీనికవసరమైన చర్యలు తీసుకోవాలి. బోర్డును అటానమస్‌గా పని చేయించడానికి అవసరమైన చర్యలు తీసుకోండి. మనం కూడా కర్ణాటక స్థాయి అధికారులను బోర్డులో నియమించాలి. మన హక్కులను మనం సాధించుకోడానికి ప్రయత్నం చేయండి, తర్వాత, స్లిట్ పెరిగిపోతోందన్న పేరుతో ప్రోరేటా తగ్గిస్తున్నారు. అనంతపురం జిల్లా గాని, కర్నూలు జిల్లా గాని, మహబూబ్‌నగర్ జిల్లాలో కొన్ని ప్రదేశాలు గాని తుంగభద్ర నది తప్ప వారికి వేరే ఆధారం లేదు. క్రింద కృష్ణా నది కలిసేక ఏవో కొత్త ప్రాజెక్టులు ప్రపోజ్ చేస్తున్నాం. కాని పై ప్రాంతానికి నీళ్లు యివ్వాలంటే తుంగభద్ర నది ఒక్కటే ఆధారం. వరద ప్రవాహం పొంగి పారలుతోంది. రెండు గట్టులు ఒరుసుకుంటూ పోతున్నాయి నీళ్లు. కాని పంటలకు అందవు. నీళ్లు లేవు. అందుకని బచావత్ అవార్డు ప్రకారం ఎంత వుందో అంతా వినియోగించుకోవడం అవసరం. మనది దిగువ రాష్ట్రం. ఆ మిగులు నీళ్లతో ఈ 3 కరువు ప్రాంతాలను ఆదుకోడానికి ప్రభుత్వం ప్రత్యేక సర్వే చేయించి, అవసరమైన ప్రాజెక్టులు చేయాలి. మా జిల్లాలో వ్రత్తికొండ, ఆలూరు, ద్రోణాచలం నిత్యం కరువుప్రాంతాలు. అక్కడ వర్షాలుండవు, పంటలు పండవు. ఆ ప్రాంతాలకు తుంగభద్ర నది తప్ప వేరే ఆధారం లేదు. ప్యారలల్ కెనాల్ ఏ పద్ధతిలో ప్రపోజ్ చేస్తారో గాని, మా జిల్లాలో కరవు ప్రాంతాలకు యివ్వడానికి ప్రభుత్వం ప్లాను చేయాలి. ఇప్పుడు మోడర్నయిజేషను స్కీములో నిలిచిపోయింది. దీనిని పూర్తి చేసి గేజింగ్ పాయింటు మన రాష్ట్రంలో ప్రవేశించే చోట ఏర్పాటు చేసుకుని, రాకపోతే కర్ణాటకను జవాబుదారి చేయాలి. నష్ట పరిహారం రైతులకు వాళ్లు యివ్వాలి. వాళ్లు లక్ష ఎకరాలకు హక్కు వుంటే 2 లక్షలకు వాడుకుంటున్నారు. మనకు 2 లక్షల

ఎకరాలకు హక్కు వుంటే లక్ష ఎకరాలకు మాత్రమే వాడుకుంటున్నాం. కర్ణాటక ప్రభుత్వం మీద దావా వేసి అయినా వారి నుంచి నష్టపరిహారం ఇప్పించాలి. రైతుల ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహనరెడ్డి (ఎమ్మిగనూరు):- అధ్యక్షా, హెచ్ఎల్సి గాని, ఎల్ఎల్సి గాని రాయలసీమలో చాలా ప్రధానమైన కాలువలు. కరువు సీమగా వున్న ఆ జిల్లాలకు తుంగభద్ర నుంచి నీళ్లు రావడం జరుగుతోంది. అదే విధంగా మహబూబ్‌నగర్‌కు తుంగభద్ర చాలా వనికివచ్చే డ్యాం. కర్నూలుకు ప్రస్తుతం యిస్తున్నారు. ఎల్ఎల్సి క్రింద తుంగభద్ర డ్యాం క్రింద బచావత్ అవార్డు ప్రకారం 24 టిఎంసి రావాలి. కర్ణాటక ప్రభుత్వం సరైన కోఆపరేషన్ యివ్వకుండా 16, 17, 18 టిఎంసిలు ఎట్లా వడితే అట్లా యిస్తున్నారు. మనకు రబీ సీజన్‌లో లక్షా 50 వేలు, ఖరీఫ్ సీజన్‌లో లక్షా 50 వేలు ఎకరాల ఆయకట్టు వుంది. దానిలో 57 వేల ఎకరాలకు నీరు రావడం లేదు. ఖరీఫ్ సీజనులో నీరు రావడం లేదు. దీనిపై గట్టిగా చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. గతంలో నేను మునిసిపల్ శాఖ మంత్రిగా వున్నవుడు అప్పటి ప్రధాని గౌ. శ్రీ పి.వి.నరసింహారావు గారిని, పి.వి.రంగయ్య నాయుడు గారిని కలవడం జరిగింది. ఎన్నోసార్లు బోర్డుపై కంప్లయిట్స్ యివ్వడం జరిగింది. తుంగభద్ర బోర్డు ఆధీనంలో హెచ్ఎల్సి, ఎల్ఎల్సి వున్నాయి. అనంతపురం, మా జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లాల కంట్రోల్ ఆ బోర్డులో వుంది. అక్కడ ఇఎన్సి వున్నాడు కాని నామమాత్రంగా వున్నాడు. బోర్డును మొత్తం ప్రక్షాళన చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకోవాలి. బోర్డులో మన ప్రతివత్తి ఏమీ లేదు. ఇఎన్సి నామమాత్రమే. కంట్రోలంతా వాళ్ల చేతులలో పెట్టుకుని మనకు నీళ్లు రాకుండా చేస్తున్నారు. గఫూర్ గారు చెప్పారు, కర్నూలు జిల్లాలో చాలా యిబ్బంది పరిస్థితులున్నాయి అని. కోడుమూరు, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరులకు నీరురాకుండా చేస్తున్నారు. 700 క్యూసెక్కులు రావల్సి వుండగా దాదాపు 610 అని చెబుతున్నారు. వాస్తవంగా 550, 540 క్యూసెక్కుల నీరే వస్తోంది. ఎన్నోసార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. అప్పటి ప్రధానికి కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎన్.టి.రామారావు గారి నాయకత్వంలో ఎన్నోసార్లు చెప్పడం అయింది. ఆరోజు ఈ ముఖ్యమంత్రి గారు ఫైనాన్స్ మంత్రిగా వున్నారు. 1994-95లో దాదాపు 450 క్యూసెక్కులకు ఎల్ఎల్సి వాటర్ వడిపోయింది. ముఖ్యమంత్రిగారు రంగయ్య నాయుడి గారికి చెప్పి నీళ్లు యిప్పించడం జరిగింది. తుంగభద్రలో నీళ్లు తగినంత వున్నాయి. ఎల్ఎల్సిలో గాని, హెచ్ఎల్సిలో గాని మనకిచ్చే వాటర్‌లో అన్యాయం జరుగుతోంది. దీనికి తగు చర్యలు తీసుకోవాలి. వట్టి మాటల వల్ల ప్రయోజనం లేదు. అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు. వారి వాయిస్ బోర్డులో నొక్కి పెడుతున్నారు. ఎన్నో మీటింగ్‌లు పెట్టడం జరిగింది. దానిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం వుంది. తుంగభద్ర బోర్డు విషయంలో ముఖ్యమంత్రి గారు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడాలి. డిసెంబరు 1వ తేదీ నుంచి

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం: తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో లోపాలను గూర్చి పెన్న, అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరుకు నీటిని కేటాయించవలసిన అవశ్యకతను గూర్చి

మార్చి 30వ తేదీ వరకూ ఎల్ఎల్సీకి నీళ్లు వదులుతారు. ఫిబ్రవరి 15 నాటికి కర్ణాటక రైతాంగానికి అయిపోతుంది. ఈ ఫిబ్రవరి 15 నుంచి మార్చి వరకూ వారు అనాథరైజుడుగా వంపుసెట్లు పెట్టి, రీచ్ 45 కిలోమీటరు నుంచి 154 కి.మీ. వరకూ యిలా చేస్తున్నారు. చాలాసార్లు ఎంఎల్ఎలు, రైతులు ఆటు ఫోతూ చూస్తున్నాం. వాళ్లు యథేచ్ఛగా వంపు సెట్లతో నీళ్లు వాడుకుంటున్నారు. బళ్లారి కలెక్టరుకు, ఎస్పీకి, మినిస్టర్లకు, ఎంఎల్ఎలకు కంప్లయిటు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. వాళ్ల రైతులను యథేచ్ఛగా వాడుకోమని చెబుతారు. దీనిని గురించి ఆలోచించాలి. వారికి కర్ణాటక రైతుల సంక్షేమం తప్ప వేరేది ఆక్కరలేదు. మన అధికారాలను మనం వాడుకోవాలి. బోర్డును ప్రక్షాళన చేయాలి. ఐఎఎస్ అధికారులను ముగ్గురినో నలుగురినో వేసి, నాన్ ఆఫీషియల్స్‌ను టీమ్‌గా వేసి, వాళ్లను దబాయించాలి. వట్టి మాటల వల్ల కాదు. అధ్యక్షా, మీకు కూడా కర్నూలు పరిస్థితి తెలుసు. గతంలో ఎన్‌టిఆర్ గారున్నపుడు రాజోలిబండ రైట్ కెనాల్ క్రింది భాగం నుంచి ఒక కెనాల్‌ను త్రవ్వాలని ప్రపోజల్ వుంది. కర్నూలు ఎంఎల్ఎలను పిలిపించి, టీము తయారు చేయించి, అప్పట్లో రాజారావు గారు, శివరామకృష్ణయ్య గారు వున్నపుడు కమిటీ వేసి, రాఘవేంద్రస్వామి కెనాల్ అని పేరు కూడా ప్రకటించారు. అప్పుడు అగర్వాల్ గారు జిల్లా కలెక్టరు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో రిపోర్టు కూడా వుంది. రిపోర్టును చూడాలని కోరుతున్నాను. అది రావడం వలన కొంత బాగుంటుంది. పత్తికొండ, దెందులూరు, కోడుమూరు, ఆలూరు, వేమూరు నియోజకవర్గాలలో ఈ గురు రాఘవేంద్ర స్వామి కెనాల్ చాలాప్రధానమయింది. ఇది తక్కువ డబ్బుతో పూర్తి అవుతుంది. దీనివలన ఎవరికీ ఆటంకాలు వుండవు. తుంగభద్ర కెనాల్‌కు సంబంధించి కర్ణాటక వారు మంచి మాటలతో చెబితే వినే పరిస్థితిలో లేరని ముఖ్యమంత్రి గారికి మరీ మరీ చెబుతున్నాను. మేము ఎల్.ఎల్.సీకి ముందు వుంటాము కాబట్టి ఆలూరు నియోజకవర్గం, అనంతపూర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో పరిస్థితి దారుణంగా వుంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు దీనికి స్పెషల్ స్కీమ్ వేయాలి. ఇంజనీర్స్, నాన్ ఆఫీషియల్స్, ఎం.ఎల్.ఎ.లతో ఒక టీం వేసి క్షుణ్ణంగా పరిశీలించి చర్య తీసుకోవాలి. ఈ సంవత్సరం ముందే జాగ్రత్త తీసుకొని ఒక నిర్ణయం చేయాలి. దీని రిపేర్ వర్క్స్ కూడా ఆగిపోయాయి. దీనికి జపాన్ ఎయిడ్ అంటున్నారు. ఈ మధ్య అగర్వాల్ గారిని అడిగినప్పుడు తప్పకుండా చేస్తానని అన్నారు. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు కూడా గట్టిగా పనిచేసే వారు కాబట్టి అడుగుతున్నాను. దీనికి మీ శక్తంతా వినియోగించవలసి ఉంటుంది. కర్ణాటక వారు నీళ్లు ఇచ్చే పరిస్థితిలో లేరు. గురు రాఘవేంద్ర స్వామి కెనాల్‌కు కావలసిన చర్యలు తీసుకుని ఎడుమూరు, పత్తికొండ, కోడుమూరు, ఆదోని నియోజకవర్గాలను ఆదుకోవాలని కోరుతున్నాను.

12.30 మ.

శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):- అధ్యక్షా, కడప జిల్లాలో మైలవరం రిజర్వాయరు 7 టి.ఎం.సి.లకు నిర్మాణం చేయడం జరిగింది. ఈ

రిజర్వాయరు నిర్మాణం చేసేప్పుడు తుంగభద్ర రిజర్వాయరు నుండి 4 టి.ఎం.సి.ల ఎస్యూర్డ్ వాటర్‌ను దృష్టిలో పెట్టుకొని దీనిని కట్టడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎప్పుడూ కూడా 4 టి.ఎం.సి.ల నీరు రాలేదు. పైగా తుంగభద్ర రిజర్వాయరు సిల్ట్‌తో పూడిపోతున్నది. అందువలన రెండున్నర టి.ఎం.సి.ల వాటర్ ఇస్తున్నారని అంటున్నారు. కనీసం అర టి.ఎం.సి. అయినా తుంగభద్ర డ్యాం నుండి వచ్చే పరిస్థితి లేదు. మంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రావలసిన వాటర్ ఇప్పించే చర్యలు తీసుకోవాలి. లేకపోతే కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన రిజర్వాయరు వేస్ట్ అవుతోంది. రిజర్వాయర్ కేవలం వర్షాధారంతో నిండుతుంది 89లో అధిక వర్షపాతం వలన నిండింది. ఈ సంవత్సరం నిండింది. మిగిలిన సంవత్సరాలలో 75 వేల ఎకరాల ఆయకట్టు వుంటే 10 వేల ఎకరాల ఆయకట్టుకు మాత్రమేనీరు పారుతోంది. మంత్రిగారు దీనిని దృష్టిలో పెట్టుకొని ఖచ్చితంగా 4 టి.ఎం.సి.ల నీరు వచ్చే వధంగా గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. కె.సి. కెనాల్‌కు నీరు వదిలే సందర్భంలో సుంకేశుల వద్దకు 1500 క్యూసెక్కుల వాటర్ రావలసి వుండగా కేవలం 6,7 వందలు కూడా టి.ఎం.సి.లు రాని పరిస్థితి వుంది. తుంగభద్రకు ఆటువైపు, ఇటువైపు ఇల్లీగల్ ఆయకట్టు ఎక్కువ అయిపోయింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ జి.వెంకటనాయుడు (ధర్మవరం):- అధ్యక్షా, ఈ తుంభద్ర ఎగువ కాలువ పటిష్టంగ లేకపోవడం వలన చాలా నీళ్లు చాలా నష్టపోతున్నాము. చాలాసార్లు కర్ణాటక రాష్ట్రం వారు మన కాలువలను తెగగొట్టడం నీళ్లు వంపింగ్ చేయడం జరుగుతోంది. కర్ణాటకలో ఈ ఎగువ కాలువ 100 కిలోమీటర్ల దూరం ప్రవహించవలసి వస్తున్నది. మన రాష్ట్రంలో నీళ్లు వచ్చే కాలువలకు 2000 క్యూసెక్కులు వదలాలని కండిషన్ ఉంది. ఇప్పుడు 16, 17 వందలకు మించి రావడం లేదు. రోజుకు 300 క్యూసెక్కుల నీళ్లు మనం నష్టపోతున్నాము. ఈ కాలువను స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రభుత్వం ఏదయినా నిర్ణయం తీసుకుంటే తప్ప ఆనంపూర్ జిల్లా బాగుపడే అవకాశం లేదు. గౌరవ సభ్యులు వరదరాజులు రెడ్డిగారు చెప్పినట్టు 4 టి.ఎం.సి.ల నీరు మైలవరం, బనకచర్లకు రావాలి. ఆనంతపూర్ నుండి మైలవరంకు 4 టి.ఎం.సి. పెన్న ద్వారా వదులుతున్నారు. ఇది కనీసం ఎస్యూర్డ్ వాటర్‌లో సగం కూడా లేనందున అధికారులు కొంత శ్రద్ధ వహించవలసి వుంది. ఈ నీటిని పెన్న నది నుండి కాకుండా చిత్రావతి నదిలో వదిలి ధర్మవరం కెనాల్ తయారయింది కాబట్టి దానిలో నీళ్లు వదిలితే 40 కిలోమీటర్లు ప్రయాణం చేసి మైలవరం చేరుతుంది. 2 టి.ఎం.సి.ల నీరు వస్తుంది. కాబట్టి ప్రభుత్వం ఈ మార్పు చేయాలని కోరుతున్నాను. మా జిల్లాకు రావలసిన మువ్వయి రెండురన్నర టి.ఎం.సి.లకు బదులు ఇరవయ్యారున్నర టి.ఎం.సి.లు ఇస్తున్నారు. ఈ మధ్య సర్వే చేసి రెండున్నర టి.ఎం.సి.లు ఇవ్వాలని తుంగభద్ర బోర్డు నిర్ణయించింది అని పత్రికలలో వచ్చింది. ఇందులో ప్రభుత్వం జోక్యం చేసుకొని డ్యాంలో ఎంత వాటర్ తగ్గింది, మనకు

ఎంత కోటా తగ్గిందనేది పరిశీలించాలని కోరుతున్నాను. తుంగభద్ర ఎగువ ప్రాంతంలో ఈ మధ్య పర్యటించాను. అక్కడ కొన్ని వందల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు పెట్టారు. కనీసం 1 లక్ష 20 వేల ఎకరాలు అనఫీషియల్‌గా సాగు చేసుకొంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం సూచించాలి. ఈ కాలువను పట్టిష్టపరచి అనంతపూర్ జిల్లా రైతులను ఆదుకోవాలి. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంటే తప్ప ప్రయోజనం లేదనే సంగతి ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న (ఆలూరు):- గౌరవ అధ్యక్షా, హెచ్.ఎల్.సి, ఎల్.ఎల్.సి. నుండి వచ్చే నీరు మాకు త్రాగునీరు, సాగునీరుగా ఉపయోగపడుతోంది. బచావత్ అవార్డు ప్రకారం 60 శాతం రావలసిన నీళ్లు రావడం లేదు. ఇది వాస్తవం. ఈ విషయం 1979 నుండీ మేము మనవి చేస్తూనే వున్నాము. అక్కడి బోర్డు అధికారులు మనకు ఇచ్చే ఎలొకేషన్ సరిగా ఇవ్వడం లేదు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం బాగా పనిచేస్తోంది. వారు ఇంకా శ్రద్ధ వహించి 60 శాతం వచ్చే విధంగా చూస్తే రైతులు సాగుబడిలో నష్టపోకుండా వుంటారు. త్రాగునీటి సమస్య తీరుతుంది. ఎల్.ఎల్.సి. 135వ కిలోమీటరు నుండి పూర్తి అవుతుంది. జీరో పై

12.40 మ.

జీరో కిలోమీటరు నుండి ఆంధ్ర బోర్డరు ప్రారంభం అవుతుంది. అక్కడ నుండి కొన్ని కర్ణాటక గ్రామాలు ఉన్నా సైఫన్ ద్వారా చేసుకొంటారు. దరోజి ట్యాంకులో 7, 8 టి.ఎం.సి.ల నీటిని కాలువలు బంద్ అయ్యే టైమ్‌లో వారు స్టాకు చేసుకోవడం వల్ల మనకు ఆటు హెచ్.ఎల్.సి.కి కాని ఇటు ఎల్.ఎల్.సి.కి కాని నీరు రావడం లేదు. అంతేకాకుండా కర్ణాటక వారు మునీరాబాదులో లో లెవెల్ కెనాల్ ద్వారా రాయచూరు కెనాల్‌కు మొత్తం నీరు తీసుకుపోతున్నారు. దానిని అరికట్టిననాడే మనకు రాయలసీమ–కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు అందుతుంది కాని లేకపోతే రాదు.

ఇంక అలొకేషన్ విషయానికి సంబంధించి, కె.సి. కెనాల్ గురించి గవూర్ గారు చెప్పినట్లు 10 టి.ఎం.సి.ల నీరు కె.సి. కెనాల్‌కు రావలసింది రాదు. ఇన్ని లోపాలు ఉన్నాయి కనుక ప్రభుత్వం వారు గట్టి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. హెచ్.ఎల్.సి.కు కాని, ఎల్.ఎల్.సి.కి కాని గండ్లు పడుతున్నాయి. క్లోజర్ వర్క్స్ సరిగా జరగడం లేదు. దానిని కాంట్రాక్టుకు ఇచ్చినపుడు, మే నాటికి పనులన్నీ పూర్తి కావాలి. జూన్ 30వ తారీఖు నాటికి టెండర్లు పిలుస్తారు. దానిని కాస్త సరిచేయాలి. సైడ్ బెడ్డింగ్ అంతా రెక్టిఫై చేసి, సైఫన్ల ద్వారా నీరు తీసుకోవడాన్ని అరికట్టాలి. దయచేసి క్లోజర్ వర్క్ మే 30 నాటికి అయిపోతే, జూన్ 6 నుంచి నీరు ఇంతకుముందు విడిచే పద్ధతి ఉంది. ఆ పద్ధతి ప్రకారం నీరివ్వాలి. బచావత్ అవార్డును ఉల్లంఘించి కర్ణాటక ప్రభుత్వం నీటిని కొల్లగొడుతోంది. కమలాపురం ట్యాంకు, దరోజి ట్యాంకును వారు స్టాక్ చేసుకుంటున్నప్పటికీ, కర్ణాటక వారిని అడిగే నాధుడు లేడు. అక్కడ పోలీసు బందోబస్తు పెట్టినా సరిపోదు, సి.ఆర్.పి.ఎఫ్. వారిని నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ బి. హులికుంటప్ప (రాయదుర్గ్):- అధ్యక్షా, హెచ్.ఎల్.సి. అనేది నా నియోజకవర్గంలో 105వ కి.మీ. నుంచి స్టార్ట్ అవుతుంది. ప్రతి సంవత్సరం 32 టి.ఎం.సి.ల నీరు మనం డ్రా చేయవలసి ఉంటే, ఎప్పుడూ కూడా ఆంత నీరు డ్రా చేయలేదు. 28, 28 1/2 టి.ఎం.సి.లు డ్రా చేశారు. హెచ్.ఎల్.సి. ఏర్పడి 30 సంవత్సరాలైంది. అప్పటి నుంచి నేటి వరకు కాలువ మెయిన్‌టెనెన్స్ కాని మాడర్నైజేషను కాని చేయలేదు. అందువల్ల అక్కడక్కడ గండ్లు పడి 2 1/2 టి.ఎం.సి.ల నీరు వేస్టవుతోంది.

105వ కిలోమీటర్ దాటిన తరువాత గుంతకల్లు వట్టణంలో బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు కట్టినట్లయితే, ఆ వాటర్ స్టోర్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. 336 కి.మీ. వరకు బ్యాలన్సింగ్ రిజర్వాయర్ లేదు. దయచేసి దీనిని గుర్తించాలని తెలియజేస్తున్నాను. మొన్న 6వ తారీఖునాడు హెచ్.ఎల్.సి.లో గండి పడింది. దాని గురించి బోర్డు అధికారులకు తెలియజేసినప్పటికీ, గండిపడే ప్రమాదం ఉన్నదని అధికారులకు తెలియజేసినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల గండివడిన 5 రోజుల వరకు రైతాంగం నీరు లేక దెబ్బతిన్నారు. అందువల్ల ప్రతి సంవత్సరం గండివడి 2 టి.ఎం.సి.ల నుంచి 2 1/2ల నీరు వేస్ట్ అయి రివర్‌లోకి పోతోంది. దయచేసి గుంతకల్లులో బ్యాలన్సింగ్ రిజర్వాయర్ కడితేనే వాటర్ సేవ్ చేసుకుని స్టోర్ చేసుకోవచ్చు.

తరువాత ప్రతి సంవత్సరం మెయిన్‌టెనెన్స్ గ్రాంటు క్రింద నిధులను ఇవ్వాలి. బ్రీచ్ అయినపుడు కలెక్టరు గారిని అడిగితే డబ్బులు లేవని అంటున్నారు. ఇప్పుడు ఎమర్జన్సీ కాంట్రాక్టులకు రు. 10.00 లక్షల వరకు పే చేయవలసి వస్తుంది. మొన్న 6వ తారీఖు నాడు బ్రీచ్ అయి క్లోజ్ చేసినపుడు డబ్బులు లేవని అంటున్నారు. అందుచేత కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే పరిస్థితి లేదు. దయచేసి ప్రతి సంవత్సరం ఈ హెచ్.ఎల్.సి.కి గాను కొంత మొత్తాన్ని కలెక్టరుకు ఇచ్చి విడుదల చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, తుంగభద్ర ఎగువ కెనాల్‌కు 32.5 టి.ఎం.సి.లు, దిగువ కాలువకు 24 టి.ఎం.సి.లు, కె.సి.కెనాల్‌కు 10 టి.ఎం.సి.లు రాజోలిబండకు 6.6 టి.ఎం.సి.ల నీటిని కేటాయించారు. ఈ విధంగా మన కెనాల్స్‌కు నీరు రావలసి ఉంది. కర్నాటక రాష్ట్రం నుంచి మన రాష్ట్రానికి 105 కి.మీ. నుంచి నీరు రావాలి. వారు బళ్లారిలో గండ్లు కొట్టడం వల్ల మనకు రావలసిన నీరు రావడం లేదు. మీరు వస్తున్నాయని చెప్పారు కాని, వాస్తవంగా ఎగువ కెనాల్ నుంచి మనకు వచ్చే 32 టి.ఎం.సి.ల నీరు రావడం లేదు, వారు గండ్లు కొడుతున్నారు. అందువల్ల చివరి ప్రాంతాలు ఎండిపోతున్నాయి. వంటలకు నష్టం జరుగుతోంది. అంతేకాక ఆ కెనాల్‌లో మట్టి పేరుకుపోతోంది. కాబట్టి రావలసినంత

నీరు రావడం లేదు. ఇక్కడ ప్రధానంగా తీసుకోవలసిన చర్య, మట్టిని తొలగించి, బాగుచేసి, కెనాల్స్‌ను రిపేర్ చేయించాలి. 32.5 టి.ఎం.సి.ల నీరు వస్తున్నదా లేదా అనేది చూడవలసిన బాధ్యతను నీటి ఇంజనీర్లపైన మీరు పెట్టాలి. ఆ ఇంజనీర్లు కొంతమంది అసలు అక్కడ ఉండడం లేదు వారు సక్రమంగా వని చేయడం లేదు అందుకు సరియైన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. బళ్లారి విషయానికి వచ్చినపుడు ఎక్కడెక్కడ గండ్లు కొడుతున్నారు, ఎక్కడెక్కడ నీరు పోతోంది అనేది చూడడానికి కొలతబద్ధలుంటాయి. వాటిని తొలగించడం జరుగుతోంది. అందుకు చర్య తీసుకోవాలి.

అలాగే దిగువ కాలువకు కేటాయించిన 24 టి.ఎం.సి.ల నీటిని గురించి మీరు స్పష్టంగా చెప్పలేదు ఆ నీరు కేటాయించినదంతా సరిగా వస్తున్నదా లేదా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. అక్కడక్కడ మధ్యమధ్యలో గండ్లు కొడుతున్నారు. దానిని అవవలసిన బాధ్యత ఉంది. కె.సి. కెనాల్‌కు కేటాయించిన 10 టి.ఎం.సి.ల నీరు సక్రమంగా వస్తున్నదా లేదా అనేది కూడా చూడవలసిన బాధ్యత వుంది. రాజోలి బండకు కేటాయించిన 6.6 టి.ఎం.సి.ల నీరు కూడా సక్రమంగా వస్తున్నదా లేదా చూడవలసిన బాధ్యత ఉంది.

నేను మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. మీరు ఇంజనీర్లను పెట్టారు. కాని దానితో పాటు అనధికార సభ్యులను కూడా ఇన్‌వాల్వ్ చేసి, వారిని కూడా పిలిచి మనకు ఎంత నీరు రావలసి ఉన్నది, అది వస్తున్నదా లేదా అనేది పరిశీలించి నీరు సరిగా రానట్లయితే, వచ్చేందుకు చర్యలు తీసుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన ఉన్నది. ఎందుకంటే మనం చివరలో ఉన్నాము, వారు పైన ఉన్నారు. అందుకే అక్కడక్కడ గండ్లు కొట్టి నీరు ఎక్కువ వాడుతున్నారు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలు చాలా కరువు పీడిత ప్రాంతాలు. వారు కరువుకు గురవుతూ ఉంటారు. అనంతపురానికి మళ్లీ ఒక కాలువను త్రవ్వినట్లయితే, చెరువులను నింపుకునే అవకాశం ఉంటుంది. దాని గురించి మీరు చర్యలు తీసుకుంటే, వర్షాలు బాగా పడి నీరు ఎక్కువగా వచ్చినట్లయితే చెరువులు నింపుకునే అవకాశం ఉంటుంది. దానిని సర్వే చేయించాలి. చాలాకాలం నుంచి అనంతపురం ప్రజలే కాక మేము శాసనసభ్యులం కూడా అడుగుతున్నాం కాని దాని గురించి ఏమీ చర్యలు చేపట్టడం లేదు. ఎస్టిమేట్స్ కూడా చాలా తక్కువలో అవుతాయి. రు. 200.00 కోట్లతోనే కెనాల్స్ త్రవ్వుతారు. ప్రత్యేకంగా మేము అనంతపురంలో చాలా ప్రాంతాలకు పోయి చూశాము. మీకు తెలిసిన విషయమే. చెరువులు అనాడు కట్టినవే ఉన్నాయి. నున్నంతో కట్టిన చెరువులున్నాయి. అందులోకి నీరు వచ్చినట్లయితే 2,3 సంవత్సరాలకు సరిపడా నీరు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని నేను మీ ద్వారా మనవి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్యూరు)- సర్, తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించినంత వరకు బచావత్ ట్రిబ్యునల్‌లో దీనిని సెపరేట్‌గా డీల్ చేయడం

జరిగింది. హెడ్ క్వార్టర్స్ కర్నాటక రాష్ట్రంలో ఉండడంతో మనకు ట్రబుల్ వచ్చింది. 32 టి.ఎం.సి.ల నీరు మనం వాడుకోవాలంటే, హెడ్ క్వార్టర్స్ కర్ణాటక రాష్ట్రంలో ఉన్నందువల్ల, ఎక్కువ భాగం మనకు ఉన్నప్పటికీ, వారు ప్రాబ్లమ్ క్రియేట్ చేస్తున్నారు. వారి యాటిట్యూడ్ ఆల్‌మట్టి డ్యామ్ విషయంలో చూస్తున్నాము. ఇప్పుడే కాదు, వారు మొదట నుంచి ట్రబుల్ క్రియేట్ చేస్తున్నారు. వీటి విడుదలకు సంబంధించి వారు ట్రబుల్ క్రియేట్ చేస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకోవాలి.తుంగభద్ర హై లెవెల్ కెనాల్‌కి సంబంధించి నా చిన్న తనంలో ఆనాడు సంజీవరెడ్డి గారి సమయంలో ఆ రిజర్వాయరు కట్టారు. కాని కాలువ త్రవ్వలేదు. సబ్‌సీక్వెంట్‌గా ఐదారు సంవత్సరాలు ఇది వూడిపోయింది. రాయలసీమ ప్రాంతంలో అనంతపురం కరువు ప్రాంతం. తుంగభద్ర లో లెవెల్ కెనాల్ కర్నూలు ప్రాంతానికి సంబంధించినది. మాడ్రనైజేషన్ ఆఫ్ తుంగభద్ర క్రింద లో లెవెల్ కెనాల్‌కి డబ్బు కేటాయించాము. ఆ సమయంలో రెండు మూడు సంవత్సరాలు వర్క్ బేకప్ చేశారు. ఎన్ని టి.యం.సి.ల నీరు తుంగభద్ర రిజర్వాయరుకి ఆనేది స్పష్టంగా జవాబులో ఎక్కడా లేదు. అమ్యూర్డ్ వాటర్ సప్లయి ఎంత ఈ రిజర్వాయరులో వదిలేది చెప్పలేదు. పెన్నా రివర్ ట్రిబ్యుటరీ కాబట్టి ఆ వాటర్ సర్‌ప్లస్ వాటర్‌గా తీసుకుంటారా? అసలు స్పష్టంగా ఎంత నీరు రిజర్వాయరుకి వదిలిపెడతామనేది చెప్పాలి. 1975లో ప్రారంభమయిన కార్యక్రమం, దానికి ఇప్పటికి రు. 100 కోట్ల వరకు ఖర్చు పెట్టారు. దానిని ఈ సంవత్సరం ఏ విధంగా ఇంప్రూవ్ చేయబోతున్నారు? ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువ పడ్డాయి కాబట్టి నీరు వదిలారు. ఎంత టి.యం.సి. నీరు వాడుతున్నామనే మాట రావాలి. కాలువలు అభివృద్ధి చెందాలి. డబ్బు కేటాయింపు జరగలేదు. కరువు ప్రాంతమయిన అనంతపురం జిల్లాకు మంచినీటి వసతి, సాగునీటి వసతి కల్పించాలి. దీనికిగాను వెంటనే డబ్బు కేటాయించాలి. ఎంత నీరు అలాట్ చేస్తున్నాము అనే మాట జవాబులో చెప్పాలి. తుంగభద్ర బోర్డ్ హెడ్ క్వార్టర్స్ కర్ణాటకలో ఉంది. అంతర్గతంగా ముఖ్యమంత్రి గారు ఈ సమస్యను పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. దీనికి అలాట్‌మెంట్ ఆఫ్ వాటర్ జరగాలి. అలాట్‌మెంట్ ఆఫ్ మని కూడా జరగాలి. ఈ పనికి 20 సంవత్సరాల సమయం తీసుకుంటే ఎలా? ఇది అంతా అగమ్యగోచరంగా ఉంది. నెగ్లెక్ట్ చేస్తే బాగుండదు. ఈ విషయంలో తగు చర్యలు గైకొనాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

12.50 మ.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ఈనాడు 304 నిబంధన క్రింద తుంగభద్ర జలాల గురించి చర్చించుకుంటున్నాము. కేవలం ఎగువ కాలువ మీద నోటీస్ ఇచ్చినప్పటికీ 10 మంది గౌరవ సభ్యులు ఎగువ కాలువ, దిగువ కాలువ, కె.సి. కెనాల్ మీద సమస్యల గురించి ప్రస్తావించారు. వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తుంగా, భద్రా నదుల సంగమమే తుంగ భద్రానది. మొట్టమొదటి తుంగభద్ర డ్యాం 1956వ సంవత్సరంలో పూర్తయి 212 టి.యం.సి. నీటిని వాడుకునేందుకు వీలుగా ఆరోజు 133 టి.యం.సి.ల కెపాసిటీతో రిజర్వాయరు

మూలు – రాష్ట్ర ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణంలో లోపాలను గూర్చి చెప్పి, తుంగభద్ర బ్యాలెన్సింగు రిజర్వాయరును వీలైన కేటాయించవలసిన అవసరమును గూర్చి

నిర్మించుకోవటం జరిగింది. దీని ద్వారా ఈ ప్రాంతానికి సంబంధించి 3 కాలువలు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి రెండు కాలువలు ఉన్నాయి. మొండుగా హైలెవెల్ కెనాల్‌కి సంబంధించి కర్ణాటకకు కేటాయించిన 32.5 టి.యం.సి.ల నీరు కర్ణాటక ప్రాంతంలో 105 కి.మీ. వరకూ ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 194 కి.మీ. హైలెవెల్ మెయిన్ కెనాల్ మీదుగా ప్రవహిస్తూ తరువాత గుంతకల్ బ్రాంచ్ కెనాల్‌కి, అదేవిధంగా మిడ్ పెన్నార్‌కు సంబంధించిన కాలాలకు నీరు అందించడం అంటే, 2,90,000 ఎకరాలకు ఈ విధంగా నీరు లభిస్తోంది. పెన్నా ఆహోబిలం, యాడికి సిస్టం క్రింద అదనంగా ఒక లక్ష ఎకరాలకు మొత్తం 3,94,000 చిల్లర ఎకరాలకు నీరు అందించడానికి నిర్దేశించబడినప్పటికీ అనేక సమస్యలు వస్తున్నాయి. కాలగమనంలో డ్యాంలో ఒండ్రు పేరుకుపోవడం వల్ల కాలువ పాడవునా డీప్ కట్ ప్రాంతాల్లో అంచులన్ని పోయి కాలువ కొంతవరకూ పూడిపోవడం అవుతుంది. గౌరవ సభ్యులు చెప్పారు. భౌగోళికంగా కర్ణాటక ప్రాంతంలో వారికి గండ్లు పెట్టుకోవడం, అన్ అథరైజ్డ్ అయకట్టుకి నీరు తీసుకోవడం ఇటువంటివి అక్కడ అది వారి ప్రభుత్వ ప్రోత్సాహమో, లేదా ఉత్సాహమో! వారికి కేటాయించిన నీరుకన్నా ఎక్కువ నీరు తీసుకోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. ఈనాడు 32.5 టి.యం.సి. హైలెవెల్ కెనాల్ నుండి రావలసి ఉండగా, మనకు వచ్చేది కేవలం 26.5 టి.యం.సి.లు మాత్రమే. 1955లో తుంగభద్ర బోర్డ్ ఏర్పాటు అయ్యింది. ఈ బోర్డ్ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇటు ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి ఇంజనీర్-ఇన్-చీఫ్, అటు కర్ణాటక రాష్ట్రానికి సంబంధించి సెక్రటరీ, డిజిగ్నేషన్ మార్పు తప్పితే అంతా ఒకటే. వీరంతా మన ప్రయోజనాలను కాపాడడం కోసం నీరు సక్రమంగా రావడం కోసం ఈ బోర్డ్ ఏర్పాటు చేయబడింది. రెండు రాష్ట్రాలను కో-ఆర్డినేట్ చేసుకోడానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఫైనాన్స్ సెక్రటరీని ఛైర్మన్‌గా నియమించబడడం జరిగింది. సమస్యలు మాత్రం పూర్తిగా పరిష్కారం కాలేదు. కాలగమనంలో సమస్యలు తలెత్తుతున్నాయి. అటు నీరు అందని పరిస్థితి, ఇటు అనధికారికంగా నీరు తీసుకున్న పరిస్థితి వల్ల అనేకసార్లు ఇక్కడ నుండి అధికార యంత్రాంగం పెట్రోలింగ్‌కి వెళ్ళడం జరిగింది. కర్ణాటక ప్రభుత్వంలోని అధికారులు పెట్రోలింగ్‌కి వెళ్లినప్పుడు రైతాంగం దౌర్జన్యం చేసిన సంగతి అందరికి విదితమే. ఆ సమస్యని పరిష్కారం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతోంది. ముఖ్యమంత్రి కూడా ఇటీవల బెంగుళూరు వెళ్లినప్పుడు అక్కడ ఈ సమస్యని ప్రస్తావించడం జరిగింది. మా వాటా నీరు మాకు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగింది. దానితోబాటు మన కెనాల్ సిస్టమ్ ఆంటే ఎక్కడయితే పూడిపోయినవి ఉన్నాయో, బండ్స్ బలహీనపడ్డవి ఉన్నాయో అవన్నీ దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయించి ఈ సమస్యను అధిగమించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. హైలెవెల్ మెయిన్ కెనాల్‌కి నాబార్డ్ స్కీమ్-1 క్రింద రు. 5 కోట్లు, గుంతకల్ బ్రాంచ్ కెనాల్‌కి రు. 5 కోట్లు ప్రత్యేకంగా కేటాయించడం

జరిగింది. దానితో బాటు సాబార్డ్ స్కీమ్-II క్రింద ఆర్.బి.డి.ఎఫ్. II క్రింద రు. 27 కోట్లు కెనాల్ సిస్టం మాడ్రనైజ్ చేసుకునేందుకు చర్యలు తీసుకున్నామని మనవిచేస్తున్నాను. అదనంగా 50,000 ఎకరాలకు నీరు అందించడం కోసం పెన్నా అహోబిలం రిజర్వాయరు ఏర్పాటు చేసుకున్న సంగతి గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించి రు. 130 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రిజర్వాయరుకి, లింక్ ఛానల్‌కి, వివిధ పనులకు ఈ డబ్బు ఖర్చు పెట్టారు. 20 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేస్తున్నాము. 11 టి.యం.సి.లకు ప్రస్తుతం 2 టి.యం.సి.లు మాత్రమే నీరు ఉంది. మైలవరం రిజర్వాయరు గురించి గౌరవ సభ్యులు చెప్పారు. పెన్నా బలాంతో బాటు చిత్రావతి బలాను, అదేవిధంగా మైలవరం రిజర్వాయరుకి సెల్వీ క్యాచ్‌మెంట్ నుండి వచ్చే నీళ్లు మొత్తం కలిపి 10 టి.యం.సి.ల నీరు నిలువ చేసుకోవడానికి కావలసిన రిజర్వాయరు ఏర్పాటు చేసుకున్న సంగతి తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా గౌరవ సభ్యులు చెప్పారు.

1.00 మ.

సిల్ట్ రిమూవల్ డ్యాం నుంచి తీస్తే బాగుంటుందని. ప్రతి ప్రాజెక్టు నిర్మాణంలో, డ్యాంలో పేరుకుపోయిన సిల్ట్ తీయడానికి ఏర్పాట్లు చేసినప్పటికీ ఇంతవరకు ఏ ప్రాజెక్టులో కూడా ఆ ఏర్పాట్లను ఉపయోగించిన పరిస్థితులు లేవు. అది కష్టసాధ్యమైనది. రెండవది సిల్ట్ రిమూవ్ చేస్తే దాని క్రింద ఉన్న డ్యాంలలోకి వెళ్లి అక్కడ ఎక్కువగా పేరుకుపోయే ప్రమాదం ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఆదేవిధంగా గౌరవ సభ్యులు, అధికారులు ఆయా ప్రాంతాలలో పర్యటించి ఈ సమస్యని అధిగమించే చర్యల నిమిత్తమై రిపోర్ట్ సబ్మిట్ చేయడానికి ఏర్పాటు చేసినప్పటికీ ఆ రిపోర్ట్ ఇంతవరకు అందలేదని తెలియజేస్తున్నాను. అనుభవజ్ఞులైన రిటైర్డ్ ఇంజనీర్ శ్రీ రామకృష్ణయ్య రిపోర్టుని తీసుకోవడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈనాడు కెనాల్ మోడ్రనైజేషన్‌కి చర్యల ప్రక్రియను తీసుకోవడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. లక్షా 50 వేల ఎకరాలకు నీరు అందించడానికి ఏర్పాటు చేసిన ఈ లో లెవల్ కెనాల్‌లో సుమారు 25 వేల ఎకరాలకు నీరు అందక సమస్యగా ఉంది. అయితే 1993వ సంవత్సరంలో ఈ లో లెవల్ కెనాల్ ఆధునికీకరణ ప్రక్రియలో 97 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గత మూడు సంవత్సరాలుగా 36 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడమే కాకుండా, ఈ సంవత్సరం 5 కోట్ల రూపాయలు కేటాయించామని మనవి చేస్తున్నాను. రాబోయే సంవత్సరాలలో ఈ మొత్తాన్ని పూర్తిగా ఖర్చుపెట్టి లో లెవల్ కెనాల్ ఆధునికీకరణ చేస్తామని, ఆ సంబంధించిన కాలువ క్రింద ఉన్న ఆయకట్టుకి పూర్తిగా నీరు అందజేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రాయలసీమ, అనంతపూర్, కర్నూలు, కడపలలో నిత్యం కరువు కాటకాలతో బాధపడే రైతాంగానికి తుంగభద్ర జలాలు వరప్రసాదం. కానీ ఈ సమస్యలు మీరు ఏవైతే లేవనెత్తారో, దీనివల్ల టేల్ ఎండ్‌కి నీరు అందక బాధపడుతున్న పరిస్థితులను

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం: తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో లోపాలను గూర్చి పెన్న, అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరుకు నీటిని కేటాయించవలసిన ఆవశ్యకతను గూర్చి

అధిగమించడానికి మైలవరం కానీయండీ, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కానీయండి; ఎల్.ఎల్.సి., హెచ్.ఎల్.సి. ఆధునికీకరణ ఇవన్నీ చేపట్టడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రాబోయే కొన్ని సంవత్సరాలలోనే తగినన్ని నిధులు కేటాయించి ఈ కాలువలను రిజర్వాయర్‌ని మోడ్రనైజ్ చేస్తాము. ఈ సంవత్సరం లాగానే ఎప్పుడైనా నీరు ఎక్కువగా వస్తే పూర్తిగా మన అంచనాలకు మించి నిలువ చేయకూడదు. అయితే ఈ సంవత్సరం అధిగమించడానికి వీలు ఉంటుంది. కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర బోర్డులో కూడా అధికారులకు ఇటీవలే ప్రత్యేకంగా చెప్పి పంపించడం జరిగింది. బాధ్యతలు సక్రమంగా నెరవేర్చి మనకు రావలసిన నీటిని తీసుకోవడంలో ఏమాత్రం అశ్రద్ధ చేయవద్దని అధికారులకు చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ కేశవ్ గారు చెప్పారు. అధికారులు పూర్తి స్థాయిలో అక్కడ లేరని చెప్పారు. ఈ విషయమై మొన్న డిమాండ్స్‌పై వివరణ ఇస్తూ కూడా నేను చెప్పాను. కోర్టు లిటిగేషన్స్ వల్ల గానీ, ఇతరత్రా గానీ అక్కడ పూర్తి యంత్రాంగం లేదన్నమాట నిజం. ఒక్కొక్క అధికారికి రెండు, మూడు సర్కిల్స్ ఇన్‌ఛార్జ్‌గా పెట్టి పని చేయించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఈ సమస్యలను అధిగమించి పూర్తి స్థాయి అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ సమస్యలను ఈ ప్రభుత్వం కృత నిశ్చయంతో పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటుంది. ఈ తుంగభద్ర జలాలు, మనకు రావలసిన కోటా ప్రకారం పూర్తిగా పొందడానికై ప్రయత్నం చేస్తాము. తుంగభద్రా డ్యాంలో ఉన్న నీటి పరిమాణాన్ని, 212 టి.ఎం.సి.లు ఉపయోగించుకోవడానికి ఆరోజున నిబంధన పెట్టుకుంటే ఈ సిల్ట్ వల్ల కానీ ఇతరత్రా వల్ల కానీ ఈ డ్యాంలలో ఉపయోగించుకోడానికి అవకాశం ఉన్నది 178 టి.ఎం.సి.లకు తగ్గిపోయింది. ఆ దామాషా ప్రకారం మనకు వచ్చే కోటా తగ్గిపోయింది. కాబట్టి ఆ దామాషా ప్రకారం వచ్చే నీటిని పూర్తిగా వినియోగించుకుని ఈ రాయలసీమ వ్యవసాయ నిమిత్తమై నీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి.కేశవ్:- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ హెచ్.ఎల్.సి. మెయిన్ కెనాల్‌కి 5 కోట్ల రూపాయలు, జి.బి.సి.కి 5 కోట్ల రూపాయలు తక్షణమే సహాయం చేస్తున్నట్లు, మళ్లీ 27 కోట్ల రూపాయలు నాబార్డ్ క్రింద ప్రతిపాదనలు అందించామని అన్నారు. ఇది ఎంతో హర్షదాయకం. దీనికి మేమంతా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేవలం డబ్బుతోనే ఈ సమస్య తీరదు. మేము కొన్ని పాయింట్లు స్పెసిఫిక్‌గా అడిగాము కానీ సమాధానం రాలేదు. నీటిని, ప్రోరేవా క్రింద సిల్ట్ ఉంది కాబట్టి మనం తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నాము. అసలు రాయచోటి కెనాల్ ఏదైతే ఉందో దాని ద్వారా దాదాపు 10 లక్షల ఎకరాలు సాగౌతోంది. అది బోర్డు కంట్రోల్‌లో లేదు. మరి వారికి నీరు ఎంత పోతోందో తెలియని పరిస్థితులు ఉన్నాయి. కోటాకి మించి వారు ఆ కెనాల్‌లో వాడుతున్నారు. మిగిలిన స్పిల్‌లో మనం కటింగ్ చేసుకొంటూ నష్టపోతున్నాము. దీని విషయమై

ఏమి చర్యలు తీసుకుంటున్నాము? రాయచోటి కెనాల్‌ను బోర్డుకి హ్యాండోవర్ చేయాలని ఏదైతే రిజల్యూషన్ ఉందో దానిని యింప్లిమెంట్ చేయడానికి మన ప్రభుత్వం తీసుకొన్న, తీసుకోబోయే చర్యలు ఏమిటి?

కర్ణాటకలో ఇ.ఎస్.సి.యే సెక్రెటరీ కాబట్టి ఇక్కడ మనం ఇ.ఎస్.సి.ని పెట్టడంలో అభ్యంతరం లేదని అన్నారు. ఉదాహరణకు ఒక జిల్లా యంత్రాంగం తీసుకొంటే అడిషనల్ ఎస్.పి., ఎస్.పి.కూడా ఐ.పి.ఎస్. వారే ఉంటారు కానీ స్థాయీ విభేదాలు ఖచ్చితంగా స్థాయి విభేదాలే. మన ఇ.ఎస్.సి.సి.ని సెక్రెటరీగా ప్రమోట్ చేయడమా లేక ఒక సెక్రెటరీ స్థాయి అధికారిని పర్మనెంట్‌గా హెచ్.ఎల్.సి. కోసం కేటాయించి అక్కడే పెట్టడమా అనేది మన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో ఈ నాలుగు జిల్లాలే కాదు ఈ రాష్ట్రం కూడా ఎంతో నష్టపోతుంది. రైతాంగానికి తీరని అన్యాయం జరుగుతుంది. దీని విషయమై ఏ నిర్ణయం తీసుకుంటారో మాకు చెప్పాలి. పెన్నా నదీ మిగులు జలాలు పి.ఎ.బి.ఆర్.కి వస్తున్నాయి. అవన్ని కాలిక్యులేట్ చేసి 10 టి.ఎం.సి.లని చెప్పారు. అంకెలు బాగానే ఉన్నాయి. వర్షములు ఎక్కువగా పడినప్పటికీ ఈ కాలంలో పెన్నా నది నుంచి ఒక్క బొట్టు కూడా రాలేదు. ఎందుకంటే దీంట్లో కూడా కర్ణాటక ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించింది. ఏదైతే మనం 70 కి.మీ. బార్డర్‌లో మనవర్మిషన్ తీసుకొని కట్టాలో అది కట్టలేదు. ఒక చుక్క నీరైనా రాదు. దీని పైన 10 టి.ఎం.సి.ల అలకేషన్ ఏ విధంగా ఇస్తారు. ఎప్పటిలోపు ఇస్తారో కూడా తెలియజేయాల్సిన బాధ్యత ఉంది. సేక్యూరిటీ గురించి కర్ణాటక ప్రభుత్వంపైన డిపెండ్ అవుతామని అన్నారు. అది కాదు. కేంద్ర బలగాలైన సి.ఆర్.పి.ఎఫ్.ని పెట్టాలని కోరడం జరుగుతోంది. దీనిపైన మంత్రిగారు స్పందించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఇంతకు ముందు కేటాయింపులు లేని విజయనగరం స్టీల్ ప్లాంటుకి 4 టి.ఎం.సి.ల నీరు లిఫ్ట్ యిరిగేషన్‌కి నాలుగు టి.ఎం.సి.లు వాడుతున్నారు. దానికి మనం అభ్యంతరం ప్రకటించడానికి, కర్ణాటక ప్రభుత్వానికి నిరసన తెలియజేయడానికి మనం ఏమి చేశాము. భవిష్యత్తులో ఆ నీటిని వాడుకోకుండా ఉండడానికి మనం ఏమి చేయబోతున్నామని కూడా చెప్పాల్సిన అవసరం ఉంది. సిల్టిని కొనడానికి జపాన్ ప్రభుత్వం ముందుకు వచ్చిన మాట వాస్తవమా? ఈ సిల్ట్ పైన కూడా సమగ్రమైన సర్వే చేయించాలి. చేయిస్తారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- మనకు ఉన్న ఇరిగేషన్ యంత్రాంగంలో ఇంజనీర్ ఇన్ ఛీఫ్ యొక్క బాధ్యత గురించి అడిగారు. అక్కడ వారు సెక్రెటరీ డిజిగ్నేషన్ ఇచ్చారు. మనం ఇక్కడ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ అంటున్నాము. అటువంటి అత్యున్నతమైన అధికారిని ఈ బోర్డులో ప్రాతినిధ్యం వహించడానికి నియమించడం జరిగింది. మన ప్రయోజనాలు కాపాడడానికి వారు సరిపోతారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కర్ణాటక ప్రాంతంలో వారు నీరు తీసుకొంటున్నారని అన్నారు.

1.10 మ. ఆ విషయం ఇటీవల పేపర్స్‌లో కూడా వచ్చింది. నేనూ చూశాను. అలాగే అనేక అయిటమ్స్ వచ్చాయి. కర్ణాటక ప్రభుత్వంతో, తుంగభద్ర బోర్డుతో చర్చించి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవలసిందిగా మన అధికార యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగింది. అలాగే జపాను వారు తుంగభద్ర డ్యాం నుంచి సిల్ట్ తీసుకుని వెళ్ళే ప్రతిపాదన ఏమీ ప్రస్తుతానికి లేదు. అలాంటిది ఏదైనా వుంటే తప్పకుండా పరిశీలిస్తామని గౌర సభ్యులకు తెలుపుకుంటున్నాను. అదేవిధంగా పెన్నా, అహోబిలం రిజర్వాయరు గురించి చెప్పారు. రాష్ట్రం మొత్తం మూడు ప్రాంతాలలో కూడా సకాలంలో మంచి వర్షాలు పడినప్పటికీ, ఈ పెన్నా, అహోబిలం రిజర్వాయరు వద్ద అప్పర్ పెన్నా ప్రాంతంలో తక్కువ వర్షం పడడంతో పెన్నాలో నీరు రాలేదు.

శ్రీ పి.కేశవ్:- అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో సిల్ట్ విషయం పరిశీలిస్తామని అన్నారు. సంతృప్తి చెందాము. అయితే వారు పెన్నా నది అప్పర్ ఏరియాలో వర్షాలు పడలేదు, నీరు లేదు అనడం సత్యదూరం. అది ఖచ్చితంగా కర్ణాటక వారు మనను తప్పు త్రోవ పట్టించడమే. ఈ విషయం చెప్పి మంత్రిగారు సభను తప్పు త్రోవ పట్టించవద్దు. అక్కడ బ్రహ్మాండంగా వర్షాలు పడ్డాయి. కర్ణాటక వారు నియమాలను ఉల్లంఘించి ప్రతిచోటా చెక్ డ్యాంలు, రోడ్ డ్యాంలు పెట్టి, వారి సరిహద్దు దాటి మన ప్రాంతానికి రావలసిన నీటిని రానీయడం లేదు. మనం ఆ నీటి మీద ఆశలు వదలుకోవాలి. అందువల్ల ప్రత్యామ్నాయం కోసం ప్రయత్నించవలసిన అవసరం ఎంతైనా వుంది. వాస్తవాలను మనం మాట్లాడుకుందాము. దయచేసి రైతులను మభ్యపెట్టి ప్రక్కకు పోకుండా వాస్తవాలను సభకు తెలువవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.రామకృష్ణ:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి వివరణ కాపీలో యిది వుంది. పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయరుకు నీటిని కేటాయించినా, ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలనలో వున్నాయి. ఇది చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు 1978లో శంకుస్థాపన చేయబడిన ప్రాజెక్టు. తరువాత 65 కి.మీ. వరకు కాలువ కంప్లీట్ చేయబడింది. దాదాపు 130 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని మంత్రిగారు చెప్పారు. మేము చెప్పింది తక్కువ, ఆయన చెప్పింది ఎక్కువ. 130 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా ఈ పథకానికి నీరు కేటాయించలేదా? అప్పటి ఇంజనీరు శ్రీ రామకృష్ణయ్య గారు దీనికి రూపకల్పన చేశారు. తగిన పద్ధతిలో అందుకు కావలసిన ఏర్పాట్లు కూడా చేశారు. ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేశారు. అందులో శ్రీశైలం రైట్ కెనాల్ నుంచి కె.సి. కెనాల్‌కు యివ్వాలని దానికి ఇయర్ మార్క్ చేసి దానికి సపరేట్ జి.ఓ. యిస్తే అక్కడ వాడుకోవచ్చు. మైలవరం రిజర్వాయరుకు 4 టి.ఎం.సి.ల నీరు ఎం.పి.ఆర్. డ్యాం నుంచి యిస్తున్నారు. ఆ నాలుగు టి.ఎం.సి.లు గాలేరు, నగరి నుంచి యిస్తే అక్కడ ఉపయోగించుకోవచ్చు. ఇంతకు ముందు వరదరాజులు రెడ్డి గారు చెప్పినట్లు 4 టి.ఎం.సి.ల నీరు మనకు

రావడం లేదు. పెన్నా నుంచి 1 టి.ఎం.సి. నీరు మాత్రమే వస్తున్నది. 4 టి.ఎం.సి.లు యిస్తే, మనం ఉపయోగించుకునే విధంగా, యిక్కడ మనం వివాదాలకు అతీతంగా సామరస్య పూర్వకంగా ఆలోచించాల్సి వుంది. మీరు ఆల్‌పార్టీ లీడర్స్‌ను పిలిచి, అందరు కరువు ప్రాంత ప్రజలం ఏకాభిప్రాయంతో వున్నాం కనుక దానిని పరిష్కారం చేయండి. ఈ విషయంలో ఎవరెవరైతే ఇంట్రెస్టు కలిగి వున్నారో వారికి అన్యాయం జరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. సభా కమిటీని వేయమని మేము అడగడం లేదు. అక్కడికి వెళ్లి చూసి వస్తే బాగుంటుంది. హెచ్.ఎల్.సి.కి 27 కోట్ల రూపాయలు యిస్తాం అన్నారు. ఈ సందర్భంగా నేను రెండు సూచనలు చేస్తున్నాను. ఈ 27 కోట్ల రూపాయలకు టెండర్లు ఎక్కడ పిలుస్తారు? మా దగ్గర పిలిస్తే అంతే సంగతులు. ఎవరికో ఒకరికి సంబంధించిన వారు వచ్చి మొత్తం టెండర్లను ఎత్తుకుపోతారు. కనుక తగు జాగ్రత్తలు తీసుకోండి. 10 శాతం ఎక్సెస్ అనుమతించి కాపాడండి. అలాగే టైము బౌండు పెట్టుకోండి. ఎందుకంటే అది నాబార్డు రుణం అంటున్నారు. ఒకటో, రెండో సంవత్సరాలు టైము పెట్టండి. పని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ అబ్దుల్ గఫూర్ ఎం.:- డీ సిల్టేషన్ గురించి టెక్నికల్‌గా పాజిబిలిటీ లేదన్నారు. ప్రపోర్షనేట్‌గా మనకు దీనివల్ల 20 శాతం నీరు తగ్గిపోతుంది. మనకు అసలు అనుకున్నంత నీరు ఎలాటెడ్‌ది రావడం లేదు. కనుక మనం మనకు హక్కు వున్న నీటిని వాడుకునేందుకు గాను మన ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు గురించి ఆలోచిస్తున్నదా? దానికి తోడు మనం దిగువ ప్రాంతంలో వున్నాము. తుంగభద్రలోని వరద నీటిపై పార్టల్‌గా మనం ఆధారపడి వున్నాం కనుక. గురు రాఘవేంద్ర కెనాల్ గానీ, యింకోటి గానీ ప్లాన్ చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందా? ఎందుకంటే మనకు వేరే నీరు లేదు. అందుకోసం మీరు ప్రయత్నం చేస్తారా? సుంకేసుల బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్టాము. అయతే అక్కడ రిజర్వాయరు కెపాసిటీ తక్కువగా వుంది. పైగా లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టేసరికి మనకు పోలేదు. కాబట్టి అవకాశం వుంటే రిజర్వాయరు కెపాసిటీని పెంచి, జపాను వారు సిల్ట్ తీసే విధంగా ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి.వి.మోహన్‌రెడ్డి:- అధ్యక్షా గతంలో మంత్రి గారికి ఈ విషయంలో మనవి చేశాను. ఇక్కడ తుంగభద్ర డ్యాం నుంచి ఎల్.ఎల్.సి.కి నీరు 200 కి.మీ. దూరం రావాలి. కనుక స్పెసిఫిక్‌గా 45 రీచ్ నుండి 154 కి.మీ. దగ్గర సి.ఆర్.పి.సి. పెడితేగానీ లాభం లేదు. ఎన్నోసార్లు ఈ విషయంలో నేను చెప్పాను. నేను అక్కడికి పోయాను. ప్రాక్టికల్‌గా చూసి చెపుతున్నాను. ఆదోని ఎం.ఎల్.ఎ., నేను, మసాల ఈరన్న గారు, శిఖామణి అందరం ఆ ఏరియాకు వెళ్ళాము. అక్కడ పరిస్థితులను చూశాము. కర్నాటకకు చెందిన కలెక్టరు, ఎస్.పి. అక్కడ ఏమీ మాట్లాడరు. వాళ్ల అధికారులు అంతా కర్నాటక ప్రజలకు ఆంధ్రకు రావలసిన నీటిని కూడా యథేచ్ఛగా

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం: తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో లోపాలను గూర్చి పెన్న, అహోబిలం బ్యాలెన్సింగు రిజర్వాయరుకు నీటిని కేటాయించవలసిన ఆవశ్యకతను గూర్చి

వాడుకోండి అని చెబుతున్నారు. అక్కడి ఆఫీసర్లు ప్రజలకు సరెండర్ అయ్యారు. వాళ్లు ఏమీ పట్టించుకోరు. డిసెంబర్ 1 నుంచి మార్చి 31 వరకు మనకు ఎల్.ఎల్.సి.కి నీరు రావాలి.

మంత్రిగారు ఈ విషయాన్ని స్పెసిఫిక్‌గా నోట్ చేసుకోవాలి. 15 ఫిబ్రవరికే ఎల్.ఎల్.సి.లో రైతులకు కర్ణాటక వాటరు అయిపోతోంది. తరువాత నుంచి వచ్చే నీళ్లన్నీ మావి. అక్కడ వారు మాకు నీరు వదలకుండా యిష్టం వచ్చినట్లు వాడుతున్నారు. 24 టి.ఎం.సి.ల నీరు కేటాయించబడినా మనకు వచ్చేది 18 టి.ఎం.సి.లు మాత్రమే, 6 టి.ఎం.సి.లను సిల్ట్ అనీ, ఎవాపరేషన్ అనీ తగ్గిస్తున్నారు. ఈ విషయంలో ఏమి చేస్తారని మిత్రులు కరెక్టుగా అడిగారు. గురు రాఘవేంద్ర కెనాల్ క్రింద రైట్ కెనాల్ క్రింద వారికి యిబ్బంది లేదు. కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, పత్తికొండ, ఆలూరు ఏరియాలకు యిది ముఖ్యమైనది. ఎన్.టి.రామారావు గారి టైములో దీని గూర్చి రిపోర్టు తయారు అయింది. అప్పుడే అది చేయాలను కున్నారు. డబ్బులు లేవని చేయలేదు. కనుక వెంటనే ఆ రిపోర్టును తీసుకుని చేసినట్లయితే మీరు ఎల్.ఎల్.సి. రైతులకు మేలు చేసినట్లవుతుంది. అలాగే ఆర్.డి.ఎస్.కు రెగ్యులర్ ఎస్.ఇ. లేడు. కర్నూలు ఇరిగేషన్ సర్కిల్‌కు రెగ్యులర్ ఎస్.ఇ. లేడు. అలాగే హెచ్.ఎల్.ఎస్.కి కూడా రెగ్యులర్ ఎస్.ఇ. లేడు. మొన్ననే తుంగభద్ర డ్యాంకు ఇన్‌చార్జ్ ఎస్.ఇ.ని యిచ్చారు. దయచేసి, ఇన్‌ఛార్జ్‌ను తీసివేసి రెగ్యులర్ ఎస్.ఇ.ని ఒక నెలలోపు యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మూడింటిని అతను చూడాలంటే చాలా కష్టం. కనుక ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అప్పుడే కర్ణాటకను ఎదుర్కొనవచ్చు. మంచి మాటలతో పనులు కావు. తుంగభద్ర డ్యాంకు సంబంధించిన బోర్డులో ఖచ్చితంగా మన ఇరిగేషన్ మినిస్టరు గారు మెంబర్‌గా వుండాలి. ఆఫీసర్ల వల్ల పనులు కావు. వాళ్లను కర్ణాటక వారు లెక్కపెట్టరు. పోయినసారి ఈ విషయంలో మేము ప్రధానమంత్రి శ్రీ పి.వి.నరసింహారావుతో డీటేల్డ్‌గా మాట్లాడడం జరగింది. అప్పుడు ఏమీ జరగలేదు. ఈ విషయంలో చట్టం తేవాలి. కనుక ఈసారి అయినా ఇరిగేషన్ మినిస్టరు గారు బోర్డులో వుండి రేపు సీజనులో అయినా రబీకి నీళ్లు యిప్పించేందుకు చట్టవరంగా ప్రయత్నించాలని అలాగే గురు రాఘవేంద్ర కెనాల్‌ను కూడా త్వరగా ప్రారంభించాలని, ముఖ్యమంత్రి గారికి, మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మసాల ఈరన్న:– వాస్తవానికి మా రాయలసీమకు ఈ తుంగభద్ర బోర్డు కల్పవృక్షము. ఇది లేకపోతే మాకు త్రాగేందుకు నీరు వుండదు. ఆ విషయం అనంతపురం సభ్యులు కూడా చెప్పారు. ఇందులోని లోపాలను గూర్చి వివరించారు. దీనిని పత్రికల వాళ్లు కూడా పేపర్లలో రాశారు. ''ప్రభ'', ''ఈనాడు''లలో ఆర్టికల్స్ వచ్చాయి. మరి బోర్డు దీనిని పరిశీలించిందా? హోస్‌పేట వద్ద మన ఆఫీసు, మునీరాబాద్ వద్ద కర్ణాటక వారి ఆఫీసు వున్నాయి. మన గెస్టు హౌస్‌లో సమావేశమై నీటి విషయమై చెప్పినా మనకు నీరు రావడం లేదు. కానీ మునీరాబాద్ వద్ద నుంచి

రాయచూర్‌కు మొత్తం తుంగభద్ర నుంచి నీరు కర్ణాటక వారు తీసుకుపోతున్నారు. మనకు కంట్రోలు లేకుండా పోయింది. నీటిని పోకుండా అరికట్టేందుకు ప్రయత్నించినా అక్కడి వారు వినడం లేదు. హెచ్.ఎల్.సి., ఎల్.ఎల్.సి., కె.సి. కెనాల్స్ నుంచి మొత్తం మాకు వచ్చే ఒక శాతం నీరు రావాలి. ఆ విషయం మంత్రిగారు రిపోర్టులో చెప్పలేదు. ఈ విషయాన్ని గూర్చి మంత్రిగారు ఖరాఖండీగా చెప్పాలి. అలా చేసినట్లయితే త్రాగునీరు, సాగునీరు మాకు అందుతుంది. ముఖ్యంగా కొన్ని వేల ఎకరాలు నాన్ ఆయకట్టు సేద్యం చేస్తున్నారు. దీనిని ఆపితే కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. మనం మన గవర్నమెంట్‌లో కేసులు పెడతాము. ఇది నష్టం కాకుండా చూడడానికి తుంగభద్ర బోర్డు విషయంలో ఖచ్చితంగా వ్యవహరించి, త్రాగునీరు, సాగునీరు ఇవ్వాలని కోరుతున్నాను. ఆల్‌మట్టి వివాదం వలన ఆసలు కృష్ణానది నీరు మాకు రాని పరిస్థితి ఉంది. ఒకనాటి రత్నాలసీమ అయిన రాయలసీమ రాళ్లసీమగా మారుతోంది. కాబట్టి తుంగభద్రా బోర్డు విషయానికి సంబంధించి మునీరాబాదును కంట్రోల్ పాయింట్‌గా చేసుకోవాలని దానికి సి.ఆర్.పి. భద్రత కల్పించాలని కోరుతున్నాను.

1.20 మ.

డా. కోడెల శివప్రసాదరావు:- గౌరవ సభ్యులు చెబుతున్నారు. శాసన సభ్యులు, అధికారుల టీమ్ వెళ్లి చర్చించితే సమస్య పరిష్కారం అవుతుంది అని అంటున్నారు. దానికి తప్పకుండా అంగీకరిస్తున్నాను. ఫ్లోర్ లీడర్స్‌తో, ఆ ప్రాంత శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. మీరు ఆదేశిస్తే తప్పకుండా సమావేశం ఏర్పాటు చేస్తామని చెబుతున్నాను. హై లెవెల్ ప్యారలల్ కెనాల్ గురించి ఇంతకుముందే పరిశీలనలో ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రాయలసీమ శాసనసభ్యులతో మీటింగ్ పెట్టండి.

డా. కోడెల శివప్రసాదరావు:- హై లెవల్ ప్యారలల్ కెనాల్ ప్రపోజల్ గతంలో వుంది. దీనివలన సమస్య పరిష్కారం అవుతుంది అని తెలిపినా దానివలన కొన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంది కాబట్టి దానిని అబేయన్స్‌లో పెట్టాము. గురు రాఘవేంద్ర స్వామి కెనాల్ గురించి తప్పకుండా పరిశీలన చేస్తాము. మూడు జిల్లాల రాయలసీమ ప్రాంతానికి ఏ విధంగా ఉపయోగించితే పూర్తి అవకాశం ఉంటుంది పరిశీలించి రాష్ట్ర బడ్జెట్‌లో గ్రాంటు కేటాయించి తప్పకుండా కెనాల్ బాగు చేయడం జరుగుతుంది. కర్ణాటక రాష్ట్రంలో మన ప్రయోజనాలకు భంగం కలిగే విధంగా నాన్ ఆయకట్టు వాటర్ వాడేదానికి అరికట్టడానికి కృషి చేస్తానని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- ఈ ఇష్యూ వచ్చినప్పుడు పోయినసారి కూడా మంత్రిగారి దృష్టికి తెచ్చాము. అక్కడ 40 వేల ఎకరాలు ఇల్లీగల్‌గా ఇరిగేట్ చేస్తున్నారు. కేసులు బుక్ చేయరు. మనవాళ్లు వెళితే రాళ్లతో కొడుతున్నారు. దీనిని గురించి మంత్రిగారు పరిశీలిస్తామని చెబుతున్నారు. ఎటువంటి చర్య తీసుకొంటారో

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయం తుంగభద్ర ఎగువ కాలువ నిర్వహణలో లోపాలను గూర్చి పెన్న అహోబిలం ఆయకట్టు రిజర్వాయరులకు నీటి కోత గురించుటకు సంబంధించిన ప్రకటనమీద చర్చ

చెప్పడం లేదు అల్‌మట్టి ఎగ్యూ వచ్చిన తరువాత వాళ్లు ఎంత దారుణంగా ఆలోచిస్తున్నారు అంటే వారికి కూడా ఇవ్వడం లేదు. నీరు మాత్రం యధాతథం గా వాడుకొంటున్నారు. మీరు పరిశీలిస్తాము అంటే What action are you going to take in this regard and how are you going to stop? The Minister should reply to its.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్ష, మీరు సర్క్యులేట్ చేసిన నోట్‌లో ఉన్న ఫ్యాక్ట్స్ చెప్పారు. సిల్ట్ ఉందని అంటున్నాము. డ్యాం కెనాల్‌కు గేట్లు పెట్టలేదని అంటున్నాము. కాబట్టి రేపు మీటింగ్ పెట్టి ఖచ్చితంగా ఎంత వాటర్ ఇవ్వబోతున్నారు? ఎప్పుడు ఇస్తున్నారు? ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నారు అనే విషయాలు చెబితే మీటింగ్ పెట్టుకోవచ్చు. లేకపోతే అదే ఇష్యూ అక్కడ వుంటే మరల ఇదే పరిస్థితి వుంటుంది. కాబట్టి కాంక్రీట్ ప్రపోజల్స్‌తో మీటింగ్ పెడితే బాగుంటుంది.

డా. కోడెల శివప్రసాదరావు:- మన రాష్ట్రంలో వాడుకొనే ఆయకట్టు నీళ్లలో పైన వున్నవారు ఎక్కువ నీరు వాడుకొంటున్నారు. అనాధరైజ్డ్‌గా వాడుకొంటున్నారు. అక్కడ కాలువలో నీరు వెళుతుంటే వెడ్‌సైడ్ ఎక్కువ నీరు తీసుకొనే మాట వాస్తవం. దీనిపైన అక్కడి అధికారులపై వత్తిడి తేవాలి. తప్పదు. దీనికి ప్రత్యామ్నాయం చెప్పండి. ఆ విధంగా జరుగుతున్నది కొంతవరకు నిజం. ఇంతవరకు ప్రపోర్షన్ అనేది ఆలోచించలేదు. వారికి అధికార యంత్రాంగం ఒత్తాసు పలుకుతోంది. తుంగభద్ర బోర్డు గురించి అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న దేవెగౌడ గారికి చెప్పడం జరిగింది. అధికంగా వారు తీసుకొన్నందున రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలుగుతోంది అని చెబితే, తప్పకుండా చూస్తానని చెప్పారు. మీకు రావలసిన నీరు సకాలంలో ఇస్తానని కూడా చెప్పడం జరిగింది. దానిని ఎప్పటికప్పుడు చర్చించి అధికారుల మీద ఒత్తిడి తెచ్చి నీరు తీసుకోవాలని చెబుతున్నాను. ఇక జరగబోయే మీటింగ్‌లో మా ప్రభుత్వం ఎంత ఎక్కువ కేటాయింపు వీలయితే అంత కేటాయించి పనులు చేపట్టడమే కాకుండా ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇస్తాము, ఎప్పుడు ఇస్తాము అనేది స్పష్టంగా చెబుతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

Mr. Deputy Speaker:- Matter under Rule 304 and Calling Attention are postponed.

అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ నివేదిక సమర్పణ

Sri L.B.Dukku:- Sir, I beg to present:

"A copy of the Report of the Committee on Welfare of Scheduled Tribes (1995-96)"

Mr. Deputy Speaker:- Report presented.

హోం శాఖ మంత్రి గారి ప్రకటన

21.9.1995 నాటి వ్యవధి ప్రశ్న సం. 3597-ఎంకు సమాధానమిస్తూ, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని పురస్కరించుకొని ఇవ్వబడిన వివరణ:

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 21.9.1995 తేదీన సి.ఐ.డి. విభాగం వి.సి.ఆర్.సిల్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్, నేరం జరిగిన స్థలాన్ని సందర్శించి, స్థానిక నివాసులను సంప్రదించి, బాధితురాలయిన కుమారి నవరత్నమ్మకు చికిత్స చేసిన డాక్టర్లతో వైద్య సాక్ష్యం గురించి చర్చలు జరిపి, సంబంధించిన జిల్లా అధికారులతో ఈ కేసు ప్రగతి గురించి సమీక్షించారు.

అయన జరిపిన విచారణలో, 21.11.1995 తేదీన నారాయణపేటలోని పాతిభాన్‌పేట బస్తీలో జరుగు పొరుగు వారి మధ్య జరిగిన చిన్న కొట్లాట మూలంగా ఈ దురదృష్టకరమయిన సంఘటన ఉత్పన్నమయిందని, ఈ కొట్లాట వలన శ్రీమతి కాలమ్మ, కుమారి నవరత్నమ్మ, శ్రీమతి గొల్ల వెంకటమ్మ అనే ముగ్గురు మహిళలకు స్వల్పంగా గాయాలు కూడా అయ్యాయని వెల్లడయింది.

ఇరువర్గాలు నారాయణపేట పోలీసుస్టేషన్‌కు వెళ్ళారు. జి.డి. నమోదును చేసిన తరువాత సబ్-ఇన్‌స్పెక్టరు ఈ ముగ్గురు మహిళలను వైద్య పరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి, ఈ సంఘటన గురించి విచారణను చేపట్టారు.

23.11.1995 తేదీన, బుగ్గన్న, కావలిరాజు అనేవారు తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, తనను బలత్కారం చేసినట్లు ఆరోపిస్తూ, బాధితురాలయిన కుమారి నవరత్నమ్మ నారాయణపేటలోని ఎస్.డి.పి.ఓకు పిటీషనును సమర్పించారు. ఎస్.డి.పి.వో. ఈ పిటీషన్‌ను అవసరమయిన చర్య నిమిత్తం నారాయణపేట సబ్-ఇన్‌స్పెక్టరుకు ఎండార్స్ చేశారు. అయినప్పటికీ, ఈ పిటీషన్‌ను ఎస్.డి.పి.వో. కార్యాలయం నుండి డిస్పాచ్ చేయడంలో 5 రోజులు జాప్యం జరిగింది. 28.11.1995 తేదీన సదరు పిటీషనును అందుకొన్న సబ్-ఇన్‌స్పెక్టరు నేరం నెంబరు 109/95లో శాసనంలోని విభాగాన్ని ఐ.పి.సి.లోని 354, 448, 323లకు సత్వరమే మార్చలేకపోయారు. అయినప్పటికీ, నేరం 109/95లో శాసనంలోని విభాగాన్ని 4.12.95 తేదీన మార్చడం జరిగింది.

మహబూబ్‌నగర్ పోలీసు సూపరింటెండెంట్ కూడా ఈ కేసు ప్రగతిని సమీక్షించారు. ఫిర్యాదుదారులు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ తీసుకొన్న చర్యకు సంతృప్తి చెందనందున, ఈ కేసు దర్యాప్తును 11.12.95 తేదీ నుండి నారాయణపేట పోలీసు

1.30 మ.

సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు అప్పగించడమయింది. నారాయణపేట సర్కిల్ ఇన్‌స్పెక్టరు కొత్తగా ఈ కేసు దర్యాప్తును చేపట్టి, ఈ కేసుకు సంబంధించిన సామగ్రినంతటిని స్వాధీనం చేసుకొని, నిపుణుల అభిప్రాయం కోసం హైదరాబాదులోని ఎఫ్.ఎస్.ఎల్.కు పంపించారు. ఎఫ్.ఎస్.ఎల్. నిపుణుల నుండి నివేదిక అందవలసి వుండగా, నారాయణపేట సర్కిల్ ఇన్‌స్పెక్టరు 29-12-95 తేదీన 1. మాకి కయ్యవ్వ కుమారుడు బావనగారి బుగ్గన్న ఉరఫ్ దాద్వాయి బుగ్గన్న,

2. హనుమంతు కుమారుడు కావలిరాజు, 3. బుగ్గన్న భార్య బావనగారి నారాయణమ్మ, 4. రాజు భార్య కావలి కమలమ్మలను నారాయణపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు ముందు హాజరుపరచి, వారిని జ్యూడిషియల్ కస్టడీకి పంపడమయింది.

బాధితురాలి నుండి సేకరించిన వజినల్ స్మియర్‌లో స్పెర్మటోజా వున్నట్లు తెలియజేస్తూ 29.1.1996 తేదీన ఎఫ్.ఎస్.ఎల్. నివుణుడు నివేదికను సమర్పించారు. దీని ప్రకారంగా, సంభోగం జరిగినట్లు సాక్ష్యం వున్నదని పేర్కొంటూ వైద్య అధికారి తన అంతిమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

పైన తెలియజేసిన వైద్య అభిప్రాయం దృష్ట్యా, ఎ.పి.పి.తో సంప్రదించి ఎ1, బావనగారి బుగ్గన్న ఉరఫ్ దాద్వాయి బుగ్గన్న; ఎ.2, కావలి రాజులపై సెక్షన్ 376 (జి) క్రింద, ఎ3 బావనగారి నారాయణమ్మ, ఎ4-కావలి కాలమ్మలపై ఐ.పి.సి. 323 సెక్షను క్రింద 6-7-96 తేదీన ఛార్జిషీటును దాఖలు చేయడమే కాకుండా, నెం. 21/96 పి.ఆర్.సి. ద్వారా ఈ కేసు విచారణ పెండింగ్‌లో ఉంది.

నారాయణపేటలోని హోజీఖాన్‌పేట వద్ద బాధిత కుటుంబ సభ్యులెవరూ ప్రస్తుతం నివసించనప్పటికీ, బాధితురాలికి చెందిన ఆస్తులకు ఏటువంటి నష్టం జరగలేదని విచారణలో వెల్లడయింది. బాధితురాలు కుమారి నవరత్నమ్మ, ఆమె కుటుంబ సభ్యులకు అన్నివిధాలా పూర్తి రక్షణను కల్పించవలసిందిగా మహబూబ్‌నగర్ పోలీసు సూపరింటెండెంట్‌ను ఆదేశించడమయింది.

ఇది ఇలా వుండగా బాధితురాలు కుమారి నవరత్నమ్మకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చాలనీ, నిందితులపై కఠిన చర్య తీసుకోవాలనీ, తనకు, తన కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలనీ, ఎస్.డి.పి.ఓ., ఇతర పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతూ హైకోర్టులో రిట్ పిటిషన్ నెం. 17595/96ను దాఖలు చేసింది. ఈ రిట్ పిటీషన్‌పై విచారణ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.

మానభంగం నేరానికి నిందితులైన ఎ1 బుగ్గన్న, ఎ2 కావలి రాజుపై ఇదివరకే నమోదైన ఒక కేసు విచారణ పెండింగులో ఉంది. దర్యాప్తులో లోటుపాట్లు జరిపినందున, కేసుకు సంబంధించి చట్టంలోని సరియైన విభాగాన్ని తగురీతిగా అనుసరించనందున, పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరుపై చర్యను ప్రారంభించడమయింది. కుమారి నవరత్నమ్మ 23-11-95వ తేదీన సమర్పించిన పిటిషన్‌పై సముచితమైన చర్య తీసుకోవడంలో విఫలమైనందున ఎస్.డి.పి.ఓ.పై కూడా చర్య ప్రారంభించడమయింది.

Mr. Speaker- The House is adjourned to meet again at 4.30 P.M. today.

(The House then adjournmed at 1.33 P.M. to meet again at 4.30 P.M.)

(The House re-assebled t 4.30 P.M. with the Hon'ble Deputy Speaker in the Chair)

ప్రభుత్వ బిల్లులు

(1) 1996, తెలుగు విశ్వ విద్యాలయం (సవరణ) బిల్లు

(1996 సం.వ 5వ నెం. ఎఱ్.ని. బిల్లు)

Sri Basheeruddin Babu Khan:- Sir, I beg to move:

"That the Telugu University (Amendment) Bill, 1996 be taken into consideration".

Mr. Deputy Speaker:- Motion moved.

Sri Basheeruddin Babu Khan:- Sir, this Bill has been brought before the House to change the nomenclature of the Telugu University and rename it after late Sri Potti Sriramulu, a great freedom fighter and a person who whas sacrified his life for the formation of the Andhra State. He brought all the Telugu people under one State, which was otherwise having three separate entitties. Late Sri Potti Sriramulu undertook fast unto death and ultimately sacrified even his life for the sake of uniting the Telugu people. It is with this objective and to commemorate his sacrifice to the State of Andhra Pradesh, the Telugu University is being renamed as "Potti Sriramulu Telugu University". This University has State-wide application. It is dedicated to the development of language, culture and the, very ethos of the people of Andhra Pradesh. The University, since last so many years, has been rendering that service. I urge upon the Hon. Members to accept this amendment to have the name of Amarajeevi Potti Sriramulu linked to the Telugu University which is striving for the advancement of language, culture and the very ethos of the people of Andhra Pradesh.

శ్రీ కె.బాపిరాజు:- అధ్యక్షా, ఈ బిల్లును మేము సపోర్ట్ చేస్తున్నాము. తెలుగు రాష్ట్రం కోసం ఎంతో గొప్ప త్యాగం చేసిన వ్యక్తి శ్రీరాములు గారు. వారు ఎంతో గొప్పవారు. నిస్వార్థపరులు. "పొట్టివారు గట్టివారు" అనే పేరు ఆయన తరువాతే వచ్చింది. ఆ మహా నాయకుడు కార్యదీక్షతో, ఎంతో త్యాగం చేసి, తెలుగుకు గుర్తింపు తెచ్చిన మహావ్యక్తి. ఫార్మర్ ఎం.ఎల్.ఏ. మూర్తిరాజు గారు వంటి వారు ఈ ఉద్యమంలో పాల్గొన్న మనుషులే. వారు ఉద్యమం తలపెట్టినప్పుడు చాలా తక్కువగా అంచనా వేశారు. ఈ ఉద్యమం ఇంత పట్టుదలతో ఉంటుందని, ఇంత శాక్రిఫైస్ చెయ్యగలరనే ఆలోచన చాలా మందికి లేదు. అప్పటి ప్రధానమంత్రి గారు జవహర్‌లాల్ నెహ్రూకు ఒక భాష మీద దేశాన్ని సెపరేట్ చెయ్యాలనే ఆలోచన లేదు. సెక్యులర్ మైండ్ గల వ్యక్తి ఆయన. ఆ రకంగా చెయ్యడానికి అవకాశం లేనప్పుడు, ఆయన మనస్తత్వంలో

అటువంటి భావన లేనప్పుడు, సరైన సమాచారం తెలియక, ఇదేదో చేస్తారు, నాలుగు రోజులలో ముగుస్తుంది అని పట్టించుకోనవసరం లేదనే ఇన్ఫర్మేషన్ వచ్చిన తరువాత ఆయనలో గల పట్టుదల, నీతి నిజాయితీ పట్ల, కార్యక్రమం పట్ల ఆయనకి గల దీక్షను చూసి, రానురాను ఆయన చనిపోతారనేది వచ్చి, నోటిలో భూత పూసి, తినడానికి కూడా అవకాశం లేనట్లు, మరణానికి తప్ప, తాత్కాలికమయినటువంటి అవసరాలకు నిలబడిన వ్యక్తి, కార్యదీక్షతో నిలబడిన వ్యక్తి శ్రీరాములు గారు అని ఆశ్చర్యపడి, నెహ్రూ గారు గత్యంతరం లేక, ఆ మహనీయుడి త్యాగాన్ని దృష్టిలో పెట్టుకుని అంగీకరించడం జరిగింది. ఆ మహా వ్యక్తి త్యాగఫలితంగా మనకు తెలుగు అనే పదం, తెలుగు రాష్ట్రం వచ్చింది తప్ప లేకపోతే మెడ్రాస్ నుంచి విడదీసే అవకాశం వచ్చేది కాదు. ఆ రకంగా భాషా విధానంతో నడవాలనే ఆలోచన నెహ్రూకి వచ్చిన తరువాత గుజరాత్ వచ్చింది. లేకపోతే మహారాష్ట్ర క్రిందే ఉండేది. ప్రప్రథమంగా భారతదేశంలో నెహ్రూ గారి హృదయాన్ని, ఆలోచనలలో మార్పును తెచ్చిన మహా వ్యక్తి శ్రీరాములు గారు. ఆటువంటి మహనీయుడి పేరు తెలుగు విశ్వ విద్యాలయానికి పెట్టాలని నిర్ణయించినందుకు హృదయపూర్వకంగా సపోర్ట్ చేస్తూ, పేరుతో మాత్రమే కాకుండా అన్ని రంగాలలో యూనివర్సిటీలో ఆ మహానుభావుడి స్ఫూర్తితో ముందుకు నడవాలని, అడ్మినిస్ట్రేటివ్ కెపాసిటీలో వారి ఆశయాలకు దీటుగా ఉండాలని కోరుకుంటున్నాను. ఈ రకంగా ఇటువంటి మహనీయుల పేర్లు పెట్టడమంటే చాలా బాధ్యతతో కూడుకున్న పని.అంతేకాకుండా ఆయన పేరు పెట్టి బాధ్యత వదిలించుకోకుండా దానికి కేటాయింపులు కూడా చేసి దానికి ఏ రకంగా లోటు లేకుండా చేయాలి. ఎంతో శ్రద్ధ తీసుకుని చేస్తున్నారు. అసలు పేరు పెట్టకుండా ఉంటే అడిగేవారం కాదు. పేరు వచ్చిన తరువాత ఏ లోటుకు తావు లేకుండా చేయాలి. రూలింగ్ పార్టీ వారు ఈ పేరు పెట్టడానికి ప్రతిపాదించడం వారిని అభినందిస్తున్నాను. ప్రతివారు ముక్త కంఠంతో సహకరిస్తారన్న విశ్వాసంతో మరొకసారి ఈ బిల్లు పెట్టినందుకు అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

4.40 సా.

శ్రీ ఎం.ఆంజనేయులు (పెండుర్తి):- అధ్యక్షా, ఈ బిల్లును కమ్యూనిస్టు పార్టీ తరఫున హృదయపూర్వకంగా బరవరుస్తున్నాను. ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ పొట్టి శ్రీరాములుగారి ఆత్మ త్యాగంతో సమైక్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం కృషిచేశారో ఆ లక్ష్యాన్ని పరిరక్షించడంలో ఎలాంటి ఊగిసలాట లేకుండా పోరాటం చేసింది. అందుకని ఒక ఎమోషనల్ అటాచ్‌మెంట్–ఈ సమైక్య ఆంధ్ర రాష్ట్రం కాపాడడంలో అప్పుడు ప్రత్యేక తెలంగాణా, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాలు వచ్చినప్పుడు వీటికి వ్యతిరేకంగా పోరాడాము. అందుకోసం పొట్టి శ్రీరాములు గారు ఏ లక్ష్యం కోసం ప్రాణ త్యాగం చేశారో అలాంటి ఆంధ్రప్రదేశ్‌ను పరిరక్షించాలని కమ్యూనిస్టు పార్టీ పోట్లాడినందువల్ల వారి పేరు పెడుతున్నందుకు హృదయపూర్వకంగా హర్షిస్తున్నాము. అదే సమయంలో ఒక విషయం మీ ద్వారా విద్యాశాఖ మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. గౌరవ సభ్యులు బాపిరాజు గారు చెప్పినట్లు ఫైనాన్షియల్ డెఫిసిట్స్ లేకుండా, లోటుపాట్లు లేకుండా చూడమని వారన్నారు. నేను ఏకీభవిస్తున్నాను. అదే సమయంలో మన విశ్వ విద్యాలయాలలో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా

ఇప్పటికీ ఉన్నాయి. ఇక్కడ కూడా ఆ మహానుభావుని పేరు పెట్టినందుకు ఆ విశ్వ విద్యాలయంలో అరాచకమైన పనులు, దౌర్భాగ్యమైన పనులు జరుగుతుంటే కళంకంగా ఉంటుంది. అంత మంచి వారి పేరు పెట్టుకుని, త్యాగశీలుని పేరు పెట్టుకుని దౌర్జన్యాలు, అవినీతి చర్యలు ఉంటే చూడడానికి ఇబ్బందిగా ఉంటుంది. ఇప్పటివరకూ మనకున్న అనుభవాలు దృష్టిలో పెట్టుకుని విద్యా శాఖ మంత్రి గారు అక్కడ విశ్వ విద్యాలయాలలో జరిగేటువంటి కార్యక్రమాల పట్ల ఏమీ కదులుతున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికయినా మంచి వారి పేరు పెడుతున్నారు కాబట్టి భవిష్యత్తులో విశ్వ విద్యాలయాలు ఉన్నత విద్యా కేంద్రాలుగా విలసిల్లేలా చేస్తే శ్రీరాములుగారి పేరు పెట్టినందుకు న్యాయంచేకూర్చినట్లు అవుతుంది. అందుకోసం వారి పేరు పెట్టినందుకు మేము పూర్తిగా సమర్థిస్తున్నాము. అదే సమయంలో విద్యా శాఖ మంత్రి గారిని కోరేది విశ్వ విద్యాలయాలలో సరయిన పరిస్థితి నెలకొల్పేందుకు కృషి చేయవలసిందిగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):- అధ్యక్షా, ఇప్పటికైనా పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని గుర్తించి మన తెలుగు విశ్వ విద్యాలయానికి వారి పేరు పెడుతున్నందుకు మా పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాజకీయ వ్యవస్థలో పెడధోరణులు, విచ్ఛిన్నకర ఉద్యమాలు, ప్రాంతీయ తత్వాలు ఉన్నటువంటి ఈ దేశంలో ఇటువంటి త్యాగమూర్తి అనాడు ఆంధ్ర అనే తెలుగు పదం ఆంధ్ర రాష్ట్రం అన్న పదం రావడానికి పొట్టి శ్రీరాములు గారు ఆయన స్వార్థానికి కాకుండా వివిధ వర్గాల వారికి కోట్లాది ప్రజలకు చాలా దీక్షతో రాష్ట్రంలో ఉన్నటువంటి అనేక వివిధ వర్గతుల మీద అభిమానంతో కాని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని అనాడు పొట్టి శ్రీరాములు గారు త్యాగం చేసిన తరువాత అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఈనాడు పొట్టి శ్రీరాములు గారి త్యాగానికి మాలాంటి యువకులు ఈనాడు రాష్ట్రంలో అవినీతి రాజకీయం జరుగుతున్న దశలో దేశం ఈనాడు అనేక మతాల మీద, ప్రాంతీయతత్వాల మీద కొట్టుకుపోతున్న దశలో వారి త్యాగాన్ని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది.

అనాడు తెలంగాణా రాష్ట్రం కావాలని అనేక మంది కుటిల రాజకీయ నాయకులు ప్రయత్నం చేసినప్పుడు సి.పి.ఐ., సి.పి.ఎం., అనేక అభ్యుదయ సంఘాలు కృషిచేసి అందరం సమైక్యంగా ఉండాలని ఒకే రాష్ట్రంగా ఉండాలని ఉద్యమాలు చేశారు. ఈ విచ్ఛిన్నకర ఉద్యమాలకు వ్యతిరేకంగా నిలబడి నికరంగా చెప్పిన కమ్యూనిస్టు పార్టీ చరిత్ర మాకు తెలుసు. ఏది ఏమయినప్పటికీ ప్రభుత్వానికి పొట్టి శ్రీరాములు యొక్క త్యాగాన్ని మననం చేసుకునే అవకాశం వచ్చింది. విశ్వ విద్యాలయానికి పేరు పెట్టడమే కాదు తెలుగు పదానికి, తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి ప్రత్యేక ప్రమాణాల ప్రత్యేకత ఉంది. అటువంటి ప్రత్యేకతను పెంపొందించుకునే విధంగా విద్యా శాఖ మంత్రి గారు విశ్వ విద్యాలయాలలో ఉన్న తెలుగు సాహిత్యాన్ని, తెలుగు చరిత్రను, తెలుగు భాషను దాని ప్రమాణాలను కాపాడుకోవలసిన అవసరం ఉంది. అసెంబ్లీలో అనేకసార్లు రాఘవరెడ్డి తెలుగు భాష మాతృభాష అని చెబుతున్నప్పటికీ మనం చట్టాలు తెస్తున్నా తెలుగులో కాకుండా

ఇంగ్లీషులో తెస్తున్నాము. ఆ పేరు పెట్టుకుని ఏదో మురిసిపోకుండా పేరు పెట్టిన తరువాత ఆ ల్యాగ్‌మూర్తి కీర్తిని దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల వద్దతులలో అభివృద్ధి చేసి యూనివర్శిటీకి పేరు తీసుకురావాలని ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఆయన పేరు పెడుతున్నారు కాబట్టి స్ట్రిక్ట్‌గా అసెంబ్లీలో కానీ, బయట కానీ, ప్రభుత్వ కార్యాలయాల్లో, వరిపాలన మాతృభాషలో ఉండేలా అమలుచేయాలి. విద్యాబోధన తెలుగు భాషలో నిర్దుష్టంగా అమలు జరపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మా పార్టి తరపున విశ్వ విద్యాలయానికి ఈ పేరు పెడుతున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.వెంకటరెడ్డి (మార్కాపురం):- అధ్యక్షా, అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టే ప్రతిపాదన తెచ్చినందుకు మా డి.పి.ఎఫ్. తరపున ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం భాషాప్రయుక్త రాష్ట్రం అయినప్పటికీ తెలుగు భాష కావాలి, భాషలలో తెలుగు భాష లెస్స అని తెలుగు భాషను ముందుకు తీసుకుపోవడానికి, తెలుగు భాషను ముందుకు తీసుకుపోవడమే కాకుండా, అనాడు ప్రభుత్వాలు ధర్మం ప్రకారం చేయకపోయినా వారి యొక్క అమరణ నిరాహార దీక్ష ప్రకారం అనాడు ఆంధ్ర రాష్ట్రం రావడమే కాకుండా ఈనాడు వారి యొక్క బాటలో యువతరం నడిచి ఆంధ్రప్రదేశ్ పేరు ప్రతిష్టలు ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత వారిపైన ఉంది. వారి పేరు పెట్టినందుకు యూనివర్శిటీకి పేరు ప్రఖ్యాతులు తేవడానికి కృషి చేయాలి. ఎలాంటి అప్రతిష్టపాలు కాకుండా ఏ చెడు పేరు రాకుండా ముందుకు తీసుకుపోవడానికి ప్రభుత్వం మనం అందరమూ సహకరించి ముందుకు తీసుకుపోవాలని కోరుతూ ఈ బిల్లును ఆమోదిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, ఎందరో మహానుభావుల త్యాగఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వతంత్ర భారతదేశంలో తెలుగు మాట్లాడే ప్రాంతాలు కాని, ప్రజలకు కాని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఉండాలని ప్రాణాలను సయితం లెక్క చేయకుండా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు మీద ఈ తెలుగు యూనివర్శిటీకి నామకరణం చేయాలని 1985, తెలుగు యూనివర్శిటీ యాక్ట్‌కు ఎమెండ్‌మెంట్‌ను తీసుకువచ్చింది. ప్రత్యేకంగా మంత్రి గారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అనాడు ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత అంతా మంచిదేనని సమర్థించుకోవడంతో బాటు గురుతరమైన బాధ్యత కూడా మన పైన ఉంది. ఎప్పటికప్పుడు రాజకీయ పదవులు నిలబెట్టుకోవ డానికి అసహనం, అసమానతలు ఉన్నప్పుడు మరొకసారి, ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడం రకరకాల ఉద్యమాలు తీసుకురావడం అధికారం వస్తే మర్చిపోవడం ఇది ప్రజాస్వామ్యంలో సరయిన పద్ధతి కాదు. మన రాష్ట్రానికి వన్నె తెచ్చే విధంగా అందరం కూడా పని చేయవలసిన అవసరం ఉంది. అసమానతలుంటే కూర్చుని చర్చించుకోవచ్చు. ఈ విషయం రామారావు గారు రాజకీయాలలోకి రాక ముందు సినిమాలలో ఒక పాట ద్వారా చెప్పిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ''ఇంటిలోనే అరమరికలుంటే ఇంటిలోనే కూర్చుని తీర్చుకోవాలి.' కంటిలోన నలుసుంటే కనుగ్రుడ్డు పెరికివేయాలా'' అని రామారావు గారు రాజకీయాలలోకి

రాక ముందు చెప్పిన మాట. అలాంటి మహానుభావుల త్యాగఫలితంగా వచ్చిన రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచడంతో బాటు అందరమూ అకుంఠిత దీక్షతో పని చేయాలి. ఈ పేరు పెట్టిన తరువాత అంతటి స్థాయిలో యూనివర్శిటీని నడిపించమని ప్రభుత్వాన్ని కోరుకుంటూ మంచి ఎమెండ్‌మెంట్ ఈ బిల్లు ద్వారా వచ్చినందుకు మరొకసారి అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Telugu University (Amendment) Bill, 1996 be taken into consideration."

(pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSES

Mr. Deputy Speaker:- There are no amendments to clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title.

Now the question is:

"That clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(pause)

The motion was adopted and clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Basheeruddin Babu Khan:- Sir, I beg to move:

"That the Telugu University (Amendement) Bill, 1996 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. Now the question is:

"That the Telugu University (Amendment) Bill, 1996 be passed."

(pause)

The motion was adopted and the Bill was passed.

(2) 1995వ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ(సవరణ) బిల్లు

(1995 సం.పు 42వ నెం. ఎల్.ఎ. బిల్లు)

Sri S.V. Subba Reddy: Sir, I beg to move:

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

4.50 సా.

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్. ఇంతకుముందు ఎగ్రికల్చరల్ యూనివర్సిటీలో 16 మంది సభ్యులు వుండేవారు. అది బ్రాడ్ బేస్డ్‌గా వుండాలి. వ్యవసాయదారులకు ఎక్కువ ప్రాముఖ్యత వుండాలి. వ్యవసాయదారులే కాకుండా ఆగ్రో బేస్డ్ యిండస్ట్రియలిస్ట్స్ లేదా ఎవరయినా సెల్ఫ్ ఎంప్లాయ్డ్ గ్రాడ్యుయేట్స్ వుంటే వారికి కూడా ప్రాతినిధ్యం కల్పించాలనే వుద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. అందువల్ల సభ్యులందరూ దీన్ని ఎటువంటి అభ్యంతరం లేకుండా ఆమోదించవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

Sri K.R. Suresh Reddy (Balkonda):- The Minister has rightly pointed out. It is to increase the strength, the representation is broad-based and there is also a particular reference for giving represemation to the farming community. The primary function is to oversee that crores of rupees which the World Bank is giving for implementation of the agricultural human resourses development is properly spent. Keeping this in view the Govt. has come out with this amendment. While filling up the representations has stated in the Bill, let it be limited only to perosns who are from the agricultural filed. Basically the farming community or any agro-based industrialists. Let the Government not use its discretionary powers to take non-agricultural persons. While filling up the posts the most important thing is to see that regional imbalance are removed. See some good agriculturists from Telangana are taken in this Body. From the Congress side, I support this Bill.

శ్రీ కె.శిశం (బూర్గంపహాడ్):- అధ్యక్షా, ఈనాడు మన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తున్నాను. వ్యవసాయానికి ఖర్చు పెట్టే నిధులు చూసినట్లయితే చాలా తక్కువగా వున్నాయి. ప్రపంచ బ్యాంక్ యిచ్చే రు. 84 కోట్లతో వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని సక్రమంగా నిర్వరిస్తూ, అభివృద్ధి చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో వుండే వెనుకబడిన గిరిజనులకు నూతన వద్ధతులను నేర్పాలని వుద్దేశించడం జరిగింది. నూతన వద్ధతుల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి

ఎకరానికి ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా మన వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా కనిపెట్టి సహకరించడానికి ఈ విధానం తోడ్పడుతుంది. ఈ బిల్లును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా, ఈ ఎమెండ్‌మెంట్ బిల్లులో ప్రగతిశీల వ్యవసాయదారులు, పారిశ్రామికవేత్తలు అని పేర్కొన్నారు. ఇప్పటికే నూతన వ్యవసాయ విధానం పేరుతో వరల్డ్ బ్యాంక్ ఫండ్స్‌తో పెట్టుబడిదారులుగా వున్నవారే, మన సాంప్రదాయిక పంటలను పక్కకు పెట్టి, ఈనాడు రొయ్యల చెరువులు, చేపల చెరువులు పెంచడం, కమర్షియల్ క్రాప్స్ వేయడం చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా నూతన వ్యవసాయ రంగ విధానం పేరుతో ఈ రకంగా వేయడం జరుగుతోంది. మన రాష్ట్రంలో ఈనాడు వరి, మిగిలిన సాంప్రదాయిక పంటలు దెబ్బతినే విధంగా కేవలం వ్యాపార పంటల ద్వారా డబ్బు రావాలనే విధానంతో, పెట్టుబడిదారీ దేశాలు, పాశ్చాత్య దేశాల ఒరవడిలో మన ప్రభుత్వం కూడా వ్యవహరిస్తోంది. మేము దీన్ని వ్యతిరేకిస్తున్నాము. ఈ బిల్లులో ప్రగతిశీల రైతులు, పారిశ్రామికవేత్తలు అని పెట్టారు. పెద్ద రైతులు, ధనిక రైతులు, భూస్వాములు దీని క్రిందికి వస్తారు. చిన్న రైతులు కూడా వున్నారు. స్వయంకృషితో వ్యవసాయం చేసే రైతులు, పారిశ్రామికవేత్తలు వున్నారు. ఈ విధంగా పారిశ్రామికవేత్తలు అనే పేరుతో, ప్రగతిశీల రైతులు అనే పేరుతో, పెద్ద పెద్ద ధనిక రైతులను, భూస్వాములను తెచ్చి ఇందులో పెడితే, పెట్టుబడిదారీ రైతాంగాన్ని పెడితే, ఏదయితే మనమంతా వ్యతిరేకిస్తున్నామో, ఆ ప్రయోజనాలు దెబ్బతింటాయి. నూతన వ్యవసాయం పేరుతో సాంప్రదాయ పంటలు దెబ్బతింటాయి. ఈనాడు అనేక రకాల పంటలను వేయకుండా చేపలు, రొయ్యల చెరువులు, కమర్షియల్ క్రాప్స్‌కు ఎగబడుతున్నారు. దీనివల్ల ఆ ప్రమాదం యింకా ఎక్కువయ్యే అవకాశం వుంది. ఈ విధంగా ఎపాయింట్ చేసేటప్పుడు పారిశ్రామికవేత్తల బదులు చిన్న రైతులను, స్వయంకృషితో పనిచేసే రైతులను వేసి జాగ్రత్త తీసుకోవలసిన అవసరం వుంది. ప్రగతిశీల రైతులు, పారిశ్రామికవేత్తలు అనే పదాలకు సరియగు క్లారిఫికేషన్ లేనట్లయితే అందరూ వస్తారు. ధనిక వర్గాలు కూడా వస్తాయి. ఈ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఏజెంట్స్‌ను వేసుకొని తతంగం నడిపే ప్రమాదం వుంది. ఇప్పటికే చాలా యూనివర్శిటీస్‌లో మన పేటెంట్ రైట్ పోతూవుంది. నూతన వ్యవసాయరంగ విధానం పేరుతో అక్కడున్న వారే అమలు జరుపుతున్నారు. అప్పట్లో పి.వి.నరసింహారావు గారు పెట్టిన నూతన వ్యవసాయ విధానం ద్వారా కొన్ని కార్యకలాపాలు జరుగుతున్నాయి. వెస్ట్ గోదావరి జిల్లాలో చక్కటి వ్యవసాయ రీసెర్చి సెంటర్ వుంది. ఇటువంటి బెస్ట్ సెంటర్స్ ఈనాడు స్వంత అధికారాలు లేకుండా, పెట్టుబడిదారులు, సమర్థ దేశాల అదుపులో వుంటున్నాయి. ఇందువల్ల చాలా ప్రమాదం వాటిల్లుతుంది. నామినేట్ చేయబడే పారిశ్రామికవేత్తల బదులు ప్రగతిశీల రైతులు, అంటే చిన్న, మధ్య తరగతి రైతులు అని పెడితే బాగుంటుంది. స్వయంకృషితో ఎవరయితే వ్యవసాయంలో పెట్టుబడి పెట్టి స్వంతంగా వ్యవసాయం చేసుకుంటారో, అటువంటి

వారిని నామినేట్ చేయడం వల్ల మరింత పరిపుష్టి కలుగుతుంది. పెద్ద పెట్టుబడి దారులను, పారిశ్రామికవేత్తలను, భూస్వాములుగా వుండే రైతులను రానీయకుండా, సన్నకారు, చిన్నకారు రైతులను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు చాలా అవసరమైనది, ముఖ్యమైనది. హ్యూమన్ రిసోర్సెస్‌లో అగ్రికల్చర్‌ను కూడా డెవలప్ చేయాలనే పాలసీతో వరల్డ్ బ్యాంక్ పెట్టింది. అందువల్ల పెడుతున్నామని ప్రభుత్వం అంటోంది. ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీస్‌ను మనం డెవలప్ చేసుకోవలసిన అవసరం వుంది. ఈనాడు అనేక రకాల ప్రొడక్ట్స్‌ను ఆగ్రో బేస్డ్ యిండస్ట్రీస్‌లో ఉపయోగించుకోలేకపోతున్నామనేది మనకు తెలిసిందే. ఆల్‌రెడీ తోటలు వేస్తున్నారు. ఫైబర్ వుంది. We are not in a position to utilise అని యిండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ తేల్చి చెప్పింది. ఇటువంటి అనేక రకాలైన వేస్ట్‌పుల్ ఎగ్రికల్చరల్ ప్రొడక్ట్స్ ఉపయోగించుకోవాలన్నప్పుడు ఆగ్రో బేస్డ్ యిండస్ట్రీస్ డెవలప్ చేసుకోవలసిన అవసరం వుంది. ఇద్దరిని నామినేట్ చేస్తామనేది చాలా మంది మొదటి నుండీ చెబుతున్నారు. మనం ఈనాడు సైంటిఫిక్‌గా అనేక రకాల విషయాలు తెలుసుకుంటున్నాము. యూనివర్సిటీస్‌లో మనం చేస్తున్న పరిశోధనలు కామన్ మ్యాన్ దగ్గరకు తీసుకుపోలేకపోతున్నాము. అటువంటి పరిస్థితుల్లో ప్రోగ్రెసివ్ రైతులను యిద్దరి నుండి నలుగురి వరకు ఎపాయింట్ చేసినప్పుడు ఆటోమేటిక్‌గా రైతుల యిన్‌వాల్వ్‌మెంట్ యూనివర్సిటీస్‌లో వుంటుంది. అనేక విషయాలను అర్థం చేసుకునే అవకాశం, అవగాహన వుంటుంది. అదే సందర్భంలో మెట్ట ప్రాంతాలలో స్ప్రింక్‌లింగ్ యిరిగేషన్, డ్రిప్ యిరిగేషన్ ద్వారా హై ఈల్డ్ వస్తోంది. మనం శాస్త్రీయంగా యిప్పటికీ రైతులలోకి విజ్ఞానం తీసుకుపోలేక పోతున్నాము. ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ చక్కగా పని చేసి రైతులలో ఈ ఈ హ్యాబిట్‌ను యిన్‌కల్కేట్ చేసి, శాస్త్రీయ వ్యవసాయాన్ని పెంపొందించడం ద్వారా ప్రొడక్షన్ ఎక్కువ చేసేందుకు దోహదపడాలని కోరుతున్నాను. అందుకోసం యిప్పుడు తీసుకుంటున్న చర్య చక్కటి చర్య అని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

5.00 సా.

శ్రీ ఎ. జె. వి. ఖుచ్చిమహేశ్వరరావు (అల్లవరం):- డిప్యూటీ స్పీకర్ సార్, ఈరోజు మన వ్యవసాయ మంత్రిగారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ యూనివర్సిటీ ఏక్ట్, 1963ను ఎమెండు చేయడానికి పెట్టిన బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. ప్రస్తుతం వున్న యీ కమిటీ సభ్యుల్లో ఎక్స్‌టాగా యిద్దరు వ్యవసాయదారులను సభ్యులుగా తీసుకోవడం చాలా ఉత్తమమైన పని. వ్యవసాయదారుల పరిస్థితి వ్యవసాయదారులకే తెలుసు. కాబట్టి, ఇదివరలో వున్న ఇద్దరు మెంబర్లను కాకుండా ఇంకా ఇద్దరిని పెంచినందుకు సభాపూర్వకంగా మంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఏ ఉద్దేశ్యంతో వ్యవసాయదారులకు అవకాశం కల్పించామో దానిని చక్కగా అమలు పరిచేవిధంగా కృషి చేయాలి. ప్రపంచ బ్యాంకు నుంచి కోట్లాది రూపాయలు అప్పు తీసుకుని భారతదేశంలో వున్న ఎగ్రికల్చరును

డెవలప్‌మెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఎమెండు చేస్తున్నందుకు ధన్యవాదాలు. 34 కోట్ల రూపాయలు ఎగ్రికల్చరు యూనివర్సిటీకి వస్తున్నాయి; అలానే ఇద్దరు మెంబర్సును పెంచినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ముగ్గురు సభ్యుల కాలపరిమితి మూడు సంవత్సరాలలో పూర్తి అయ్యేవిధంగా నియమించబడ్డారు. వారియొక్క నియామకం తేదీ కాకుండా అప్పటికప్పుడు వారికి ఇష్టం వచ్చినట్లు సభ్యత్వం నుంచి రాజీనామా చేస్తున్నారు. కమిటీని కూడా గ్రామ స్థాయిలో నడపాలని ఉద్దేశ్యంతో వున్నది. ఒకే తేదీ నుంచి మూడు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు మొత్తం సభ్యులు విరమింపజేయడం చాలా మంచిది – యిబ్బంది ఉండదు అని మంత్రివర్యులు తెలుపడం జరిగింది. కాబట్టి ఏ తేదీన కమిటీని అప్పాయింటు చేస్తారో అప్పటినుంచి మూడు సంవత్సరాల తరువాత ఆ పదవి నుంచి తొలగించడం సరైన నిర్ణయం. ఆవిధంగా తీసుకున్న నిర్ణయానికి నా యొక్క మద్దతును తెలియజేస్తూ మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఉద్దేశ్యాలు చెపుతూ 16 మంది మేనేజింగు కమిటీలో వుంటారని అన్నారు. ఆ 16 మంది ఎవరు? 16 మందిలో ఇంతవరకు వ్యవసాయదారులకు అందులో ప్రాతినిధ్యం వుందా? ఇద్దరికి వున్నది. ఇందులో కొత్తగా యింకా ఇద్దరికి వ్యవసాయదారులకు యీ మేనేజింగు బోర్డులో అవకాశం కల్పించాలని యీ బిల్లు యొక్క ఉద్దేశ్యం. మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. సరె, ఏమైనా యిటువంటి బిల్లులు శాసనసభలో ప్రవేశపెట్టినప్పుడు మా అభిప్రాయాలు తీసుకోవడం అనవాయితి. అది కేవలం మా అభిప్రాయం చెప్పడం వరకే అవుతావున్నది. మేము ఏదైనా ప్రతిపాదన చేసినపుడు వాటిని ప్రభుత్వం పరిశీలన చేసి ఆలోచించాలి. పారిశ్రామికవేత్తలకు కూడా యిందులో అవకాశం కలిగించారు. మీ ఉద్దేశ్యాన్ని తప్పు పట్టడం లేదు. యిది వుండడం వల్ల ఎప్పుడైనా మరొక విధంగా ఉపయోగించుకునే అవకాశం వున్నది. ఇప్పటికైనా మీరు ఎగ్రికల్చరు యూనివర్సిటీలో అవసరం అయితే, మీకు ఆ ఉద్దేశ్యం వుంటే, ఆం.ప్ర. స్టేట్ ఎగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, వ్యవసాయానికి సంబంధించి సీడ్ కార్పొరేషన్ వున్నది. ఇటువంటి సంస్థల నుంచి ఎవరు అయితే ఎం.డి.లుగా వుంటారో వారిని ఆటోమేటిక్‌గా మేనేజింగ్ కమిటీలో వేస్తే ఏదైనా ఉపయోగకరంగా వుంటుంది కాని ఇక్కడ నా సందేహం ఏమిటంటే, శ్రీ సురేష్‌రెడ్డి గారు స్పష్టంగా చెప్పారు. వ్యవసాయ పారిశ్రామికవేత్తలను వేసుకోవాలి అని. యిద్దరు ప్రైవేటు ప్రతినిధులను కూడా చేర్చుకోవాలి. అవసరమైతే ఇద్దరు చిన్న, మధ్యరైతులకు అవకాశం యివ్వండి. ఎగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ నుంచి, సీడ్స్ కార్పొరేషన్ నుంచి అవకాశం యిస్తే బాగుంటుంది. భవిష్యత్తులో వ్యవసాయం గురించి ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేయదలచుకుంటె మేము చెప్పే సలహాలు ఉపయోగపడతాయని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి (వ్యవసాయ శాఖ మంత్రి):- అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు వాల్యుబుల్ సజెషన్స్ ఇచ్చినందుకు మీ ద్వారా వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ వున్నాను. తెలంగాణాకు ప్రాతినిధ్యం వహించాలన్నారు.

తెలంగాణాకే కాదు సన్నకారు, చిన్నకారు రైతులు ఎక్కువ మందికి ప్రాతినిధ్యం కల్పిస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అలాగే, శ్రీ భిక్షం, శ్రీ డి.రాజగోపాల్, కూడా నూతన వ్యవసాయ విధానం ద్వారా రైతులకు ఉపయోగపడేలా యీ వ్యవసాయ విధానాన్ని రూపొందించాలని చెప్పారు. నూతన వ్యవసాయ విధానం ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అలాగే, రాష్ట్రంలో పరిశ్రమలకు రైతులు ముడి పదార్థాలు యిస్తున్నారు. అలాంటి వారికి కూడా అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో నూతన వ్యవసాయ విధానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వారు చెప్పినట్లుగా సన్నకారు, చిన్నకారు రైతులకు ఎక్కువ మందికి ప్రాతినిధ్యం కల్పిస్తాము. శ్రీ జి.సూర్యనారాయణగారు చెప్పారు: సైంటిస్టులు రీసెర్చి కేవలం ల్యాబ్‌లకు పరిమితం అవుతున్నాయన్నారు. నిజమే, చాలా మీటింగుల్లో చెపుతున్నాం – రీసెర్చిని ల్యాబ్ టు ల్యాండ్ తీసుకొని పోండి అని చెపుతున్నాము. శ్రీ బుచ్చి మహేశ్వరరావు గారు మాట్లాడుతూ సభ్యులు ఒకేసారి విరమించడం మంచిదని చెప్పారు. అందుకే యీ ఎమెండ్‌మెంట్‌ను పెట్టడం జరిగింది. గతంలో ఒకసారి ఎవరినైనా ఖాళీ పదవిలో భర్తీ చేస్తే అప్పటి నుంచి మూడు సంవత్సరాలు వుండేది. అలా కాకుండా బోర్డులో వున్న సభ్యులు అంతా మూడు సంవత్సరాల తరువాత ఒకేసారి విరమించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. కోదండరెడ్డి గారు మాట్లాడారు. పారిశ్రామికవేత్తలకు యిందులో ఎక్కువ ప్రాతినిధ్యం కల్పిస్తే ఎగ్రికల్చరు యూనివర్శిటీలో ఇబ్బందులు ఎదురౌతాయి అని చెప్పారు. పారిశ్రామిక వేత్తలు కాకుండా, ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ లేకపోతే ఎగ్రికల్చర్ కమ్యూనిటీ నుంచి వచ్చేవారిని తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము. సెల్ఫ్ ఎంప్లాయిడ్ ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ చాలా మంది వున్నారు. వారిని తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా నేను మీ ద్వారా కోరుచున్నాను.

5.10 స్పా.

Mr. Deputy Speaker:- The question is:

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1996 be taken into consideration."

(Pause)

The motion was carried and the Bill was considered.

Clause 2

Mr. Deputy Speaker:- For clause 2 there is one non-official amendment given notice of by S/Sri B.Venkateswara Rao, P.Ramaiah, N.Raghava Reddy, Ch.Raji Reddy, J.Venkaiah and N.Narasimha Reddy and is before the House.

Sri B. Venkaateswara Rao:- Sir, with your permission, I beg to move:

"That in Clause 2(i)(b) for the words "four persons" substi-

tute the words "six persons" and add the following provision to clause 2(i)(b):

"Provided that at least three members shall be from recognised farmers' Organisations having State wide jurisdiction."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That in Clause 2(i)(b) for the words "four persons" substitute the words "six persons" and add the following provision to Clause 2(i)(b):

"Provided that at least three members shall be from recognised farmers organisations having State wide jurisdiction."

(Pasue)

The motion was negatived and the amendment was lost.

Mr. Deputy Speaker:- The question is:

"That clause 2 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and clause 2 was added to the Bill.

Clause 3

Mr. Deputy Speaker:- There are no amendments to clause-3, which is before the House. The question is:

"That clause 3-do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 3 was added to the Bill.

Clause 1

Mr. Deputy Speaker:- For Clause 1 there is one official amendment given notice of by Sr S.V.Subba Reddy, Minister for Agriculture, and is before the House.

Sri S.V. Subba Reddy:- Sir, with your permission, I beg to move:

"That in sub-clause(1) of Clause 1 for "1995" substitute "1996".

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That in sub-clause(1) of Clause 1 for "1995" substitute "1996".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is:

"That Clause 1, as amended, do stand part of the Bill".

(pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

Enacting Formula

Mr. Deputy Speaker:- For Enacting Formula there is one official amendment given notice of by Sri S.V.Subba Reddy, Minister for Agriculture and is before the House.

Sri S.V. Subba Reddy:- Sir, with your permission, I beg to move:

"That in the Enacting Formula for "Forty-sixth year" substitute "Forty-seventh year."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That in the Enacting Formula for "Forty-sixth year" substitute "Forty-seventh year".

(Pause)

The motion was adopted and the amendment carried.

Mr. Deputy Speaker:- The question is:

"That the Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

Long Title

Mr. Deputy Speaker:- There are no amendments to Long Title. The question is:

"That the Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

Mr. Deputy Speaker:- Now I request the Minister for Agriculture to move the motion for passing of the Bill.

Sri S.V. Subba Reddy:- Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1995 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Agricultural University (Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(3) 1995, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయ (రెండవ సవరణ) బిల్లు (1995 సం.పు 49వ నెం. ఎల్.ఎ. బిల్లు)

Sri S.V. Subba Reddy:- Sir with your permission, I beg to move.

"That the Andhra Pradesh Agrl. University (Second Amendment) Bill, 1995 be taken into consideration.

Mr. Deputy Speaker:- Motion moved. Discussion.

5.10 సా.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెద్దకూరపాడు):- అధ్యక్షా, వ్యవసాయ విశ్వ విద్యాలయానికి ''ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం'' అని పేరు మార్చే దానికి మా పార్టీ తరపున హృదయపూర్వకంగా సపోర్ట్ చేస్తున్నాము. నిజానికి భారతదేశంలో రైతుకు ఎవరన్నా సేవ చేశారంటే మొట్టమొదటగా ఆచార్య రంగా పేరు చెప్పుకోవచ్చు. రైతు కుటుంబంలో పుట్టి, ఉన్నత విద్యను అభ్యసించినా కూడా రైతు శ్రేయస్సును కానీ, రైతు హక్కులను కాపాడే విషయంలో కానీ వారి అభిప్రాయాలు చెప్పే విషయంలో ఎంతటి పెద్ద వారితో అయినా డిఫర్ అయి, గ్రామసీమలలో వుండే రైతు, తన భూమి మీద సర్వ హక్కులు రైతుకే వుండాలనే నినాదంతో కృషి చేసిన వ్యక్తి. రైతు అంటే ఒక వ్యవసాయదారుడే కాదు. రైతు, రైతు కూలీ ఇద్దరు కలసి రంగాను ''రైతు బాంధవుడు'', ''రైతు రంగా'' అని పిలిచేవారు. అతను స్వచ్ఛమైన రైతు కుటుంబంలో పుట్టి, చనిపోయే వరకు కూడా రైతుల ప్రయోజనాలు కాపాడే దానికి ఎలాంటి పరిస్థితులలో కూడా వెనకాడకుండా, రైతు హక్కుల కోసం పోరాడిన ఆచార్య ఎన్.జి. రంగా పేరును వ్యవసాయ విశ్వ విద్యాలయానికి పెట్టినందుకు

నేను అభినందిస్తున్నాను. ఓపెన్ యూనివర్శిటీకి పొట్టి శ్రీరాములు గారి పేరు పెట్టేప్పుడు కూడా కొంత మంది సభ్యులు చెప్పారు. ఈ యూనివర్శిటీని సక్రమంగా నడిపించాలని, యూనివర్శిటీలకు సంబంధించిన భూములు కూడా కబ్జా అవుతున్నాయని పేపర్లలో చదువుతున్నాము. వ్యవసాయ విశ్వ విద్యాలయానికి సంబంధించిన భూములు కూడా చాలా మంది కబ్జా చేస్తున్నట్టు పేపర్లలో వస్తున్నది. మరి ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందో లేదో నాకు తెలియదు కానీ, ఆ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి సంబంధించిన భూములను కాపాడడానికి మంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ బిల్లు సపోర్టు చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి.మల్లేష్ (ఆసిఫాబాద్):- అధ్యక్షా, వ్యవసాయ విశ్వ విద్యాలయానికి ఆచార్య ఎన్.జి.రంగా గారి పేరు పెట్టడం చాలా హర్షణీయమైన విషయం. దానిలో ఎవ్వరికీ సందేహం వుండవలసిన అవసరం లేదు. ఇదివరకే ఒక రకంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు శాసనసభలో చట్టం సవరణ తీసుకువచ్చి, ఆ పేరు పెట్టాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షించదగినదే. రంగాగారు రైతాంగానికి సంబంధించిన గొప్ప నాయకుడు. ఈ రాష్ట్రంలోనే గాకుండా, దేశంలో కూడా మంచి పేరున్న నాయకుడు. అనేక దఫాలుగా పార్లమెంట్‌కు ఎన్నికయి, పార్లమెంటేరియన్‌గా మంచి పాత్ర నిర్వహించిన నాయకుడు. దేశ రాజకీయాలలో, స్వాతంత్ర్య పోరాటంలో కూడా చాలా ప్రముఖమైన వ్యక్తిగా రాణించిన నాయకుడు. అలాంటి నాయకుని పేరు పెట్టే సందర్భంలో రాజకీయాలతో నిమిత్తం లేకుండా, రాజకీయాలలో భిన్నాభిప్రాయాలు కలిగిన వారు వున్నప్పటికీ, ఈ రంగాగారి పేరు పెట్టడం చాలా సంతోషకరమైన విషయమే. రైతాంగానికి సంబంధించిన త్రోవలో కమ్యూనిస్టు పార్టీలు బలీయమైన పోరాటం జరిపినప్పటికీ, దానిలో రంగా గారికి భిన్నాభిప్రాయాలు వుండి సాయుధ పోరాటాలు వద్దని అనుకొన్నప్పటికి, మిగతా విషయాలు ఎలా వున్నప్పటికి రంగాగారు ఒక గొప్ప విశిష్టత కలిగిన వ్యక్తి. రైతాంగానికి సంబంధించిన విశ్వ విద్యాలయానికి వారి పేరు పెట్టడం మంచిదనే అభిప్రాయంతో ఈ బిల్లు బలపరుస్తూ, ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నారు.

శ్రీ డి.రాజగోపాల్:- అధ్యక్షా, ఈ బిల్లును వ్యతిరేకించవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. దీనిని మా పార్టీ తరపున సపోర్ట్ చేస్తున్నాము. ఈ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి ఆచార్య రంగాగారి పేరు పెట్టడం చాలా మంచి అంశం. అంతేగాకుండా మన రాష్ట్రంలో, మన దేశంలో కూడా ఈయనకు ప్రత్యేకమైన స్థానం వున్నది. ఎన్.జి.రంగా గారు స్వాతంత్ర్య సమరయోధుడు గానే గాకుండా, మొట్టమొదట మన రాష్ట్రంలో కాని, మన దేశంలో కాని రైతుల సమస్యల మీద, ముఖ్యంగా మన రాష్ట్రంలోని రైతులు ఇబ్బంది పడుతున్న అనేక సమస్యల మీద రైతులకు అనుకూలంగా అనేక పోరాటాలు నిర్వహించడంతో బాటు, రైతు సంఘాలు పెట్టి పోరాడిన వ్యక్తి. భారతదేశంలోని కిసాన్ మూవ్‌మెంట్‌కు నాయకత్వం వహించి,

కిసాన్ సదస్సును ఏర్పాటు చేసి రైతాంగ సమస్యల మీదా ఆయన కృషి చేశారు. ఈనాడు వున్న అవినీతి రాజకీయాలతో పోల్చి చూసినట్లయితే ప్రొఫెసర్ ఎన్.జి.రంగా గారు పార్లమెంట్‌లో సభ్యులుగా వుండగా కానీ, అంతకు ముందు కానీ చాలా నీతి, నిజాయితీగా ఆయన అనుకొన్న సమస్యల మీద, వివిధ వర్గాల సమస్యల మీద అనేక రకాలైన సంఘాలను ఏర్పాటు చేసి కృషిచేశారు. రాష్ట్రంలోని రైతాంగం సమస్యల మీద, రైతు ఇబ్బందుల మీద, రైతాంగం ఉద్యమాల మీద, రైతుల గిట్టుబాటు ధరల సమస్య మీద చాలా కృషిచేసి మంచి పాత్ర గల వ్యక్తి అని పేరు తెచ్చుకోవడం జరిగింది. ప్రొఫెసర్ రంగాగారి పేరు వ్యవసాయ విశ్వ విద్యాలయానికి పెట్టినందుకు మా పార్టీ తరఫున సపోర్ట్ చేస్తూ వున్నాను. ఈ పేరు పెట్టి రైతుల సమస్యలు చాలా పెద్ద ఎత్తున తీర్చామని ప్రభుత్వం అనుకుంటే చాలదు. రైతులకు ఇచ్చే సబ్సిడీలను కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ కట్ చేస్తూ వున్న వాటిని కూడా పరిశీలించి వారి ఆశలు నెరవేర్చాలి. విశ్వ విద్యాలయానికి ఆయన పేరు పెడుతున్నాం కాబట్టి రైతుల గిట్టుబాటు ధరల విషయంలో కానీ, సబ్సిడీల విషయంలో కానీ, రైతులకు ఉపయోగపడే వివిధ అంశాల మీద కృషిచేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

5.20 సా.

శ్రీమతి వై. సీతాదేవి:- అధ్యక్షా: ఈ బిల్ తెచ్చినందుకు మంత్రివర్యులను అభినందిస్తున్నాను. చాలా సముచితమైన నిర్ణయం. ఆచార్య ఎన్.జి.రంగా గురించి తెలియని వారుండరు. స్వాతంత్ర్య సంగ్రామం నుండి రైతుల కొరకు ఉద్యమించిన కృషీవలుడు. రైతుల శ్రేయస్సు కొరకు కృషిచేసిన వ్యక్తి. అంతేకాకుండా రాజకీయాల్లో అత్యంత విలువల్ని కాపాడిన వ్యక్తి. తాను నమ్ముకొన్న విధానాలకు కట్టుబడి, ఆ విధానాల్ని అమలువరచడంలో వెనుకకు చూడకుండా పోరాడిన వ్యక్తి. ఆయన రైతు బాంధవుడు. ముఖ్యంగా మా కోస్తా జిల్లా రైతులతో ఆతనికి దగ్గర సంబంధాలున్నాయి. వ్యవసాయ విశ్వ విద్యాలయానికి అతని పేరు పెట్టేందుకు తెచ్చిన ఈ బిల్‌ను మేము హర్షిస్తున్నాం. బిల్‌ను సంపూర్ణంగా సమర్థిస్తున్నామని మీ ద్వారా తెలియచేసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:- The Question is:

"That the Andhra Pradesh Agricultural Unviersity (Second Amendment) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 to 4

Mr. Deputy Speaker:- I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 to 4 shich are before the House. The question is:

"That Clauses 2 to 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 4 were added to the Bill.

Clause 1

Mr. Deputy Speaker:- For Clause 1 there is one official amendment No. 2 given notice of by Sri S.V.Subba Reddy, Minister for Agriculture and the same is before the House.

Sri S.V. Subba Reddy:- Sir, I beg to move:

"That in sub-clause (1) of Clause 1 for "1995" substitute "1996".

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That in sub-cluase(1) of Clause 1 for "1995" substitute "1996."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is:

"That clause 1 as amended do stand of the Bill."

(Pause)

The motion was adopted and the Clause 1, as amended, was added to the Bill.

Enacting Formula

Mr. Deputy Speaker:- There is one official amendment for the Enacting Formula given notice of by Sri S.V.Subba Reddy, Minister for Agriculture, and the same is before the House.

Sri S.V. Subba Reddy:- Sir, with your permission, I beg to move:

"That in the Enacting Formula for "Forty-sixth year" substitute "Forty-seventh year."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That in the Enacting Formula for "Forty-Sixth year" substitute "Fourty-Seventh year."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is:

"That the Enacting Formula, amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Enacting Formula, as amended, was added to the Bill.

Long Title

Mr. Deputy Speaker:- There are no amendments to Long Title. The question is:

"That the Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Long Title was added to the Bill.

Mr. Deputy Speaker:- I shall now request the Minister for Agriculture to move the motion for passing the Bill.

శ్రీ ఎస్.వి.సుబ్బారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఆచార్య ఎన్.జి.రంగాకు ఘనంగా నివాళులు అర్పించినందుకు వారికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. దాదాపు 30 సంవత్సరాల పాటు పార్లమెంట్ మెంబర్‌గా ఉండి, రాజకీయాల్లోనే కాకుండా, రైతుల గురించి కూడా ఎంతో పాటుపడ్డారు. అందుకని...

Mr. Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Agricultural University (Second Amendment) Bill, 1995 be passed."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That the Andhra Pradesh Agricultural University (Second Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(4) 1995, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయ (మూడవ సవరణ) బిల్లు (1995 సం.పు 50వ నెం. ఎల్.ఎ. బిల్లు)

Sri S.V. Subba Reddy:- Speaker Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Agricultural University (Third Amendment) Bill, 11995 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved.

Sri K.R.Suresh Reddy:- What about objects and reasons, if any?

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, గతంలో అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ సమయంలో బయటి నుండి ఒకే ఒక ఎక్స్‌పర్ట్‌ను పిలిచేవారు. ఆ విధంగా కాకుండా రిక్రూట్‌మెంట్‌లో క్లారిటీ ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రొఫెసర్ పోస్టు రిక్రూట్‌మెంట్‌కు ముగ్గురు బయటి ఎక్స్‌పర్ట్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ అయితే ఇద్దరు బయటి ఎక్స్‌పర్ట్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టుకు అయితే ఒక బయటి ఎక్స్‌పర్ట్‌ను వేయాలని చెప్పి, ఆ విధంగా ఇంటర్వ్యూ కండక్టు చేయాలని నిర్ణయం తీసుకొనేందుకే ఈ బిల్‌కు అమెండ్‌మెంట్ తీసుకొని రావడం జరిగింది.

Sri K.R.Suresh Reddy:- Hon'ble Sir, we support this Bill as the primary intention of getting the amendment of the Bill is, at the time of Selection of Associate Professors and also the Professors, the criterion for selection of the persons is much more wider now. The Government is planning to bring in at least three outside experts. Are these three experts who come for selection, selected by us or will they come from the I.C.A.R. or from some other agency? Who are these outside experts?

Sri S.V. Subba Reddy:- They do not belong to Agricultural University. They come from some other outside organisation which is a selected organisation.

Sri K.R.Suresh Reddy:- I am sure very competent people will only come for this selection. So, we will support this Bill.

శ్రీ ఎం.ఆంజనేయులు: అధ్యక్షా, నేను ఈ బిల్‌ను బలపరుస్తున్నాను. చాలా ఘటనలు జరిగిన తరువాత, ఈ శాసనసభలోనే అనేకసార్లు ప్రొఫెసర్ల నియామకాలు, ప్రమోషన్ల విషయాల్లో అనేక ఆరోపణలు రావడం, చర్చలు జరగడం జరిగింది. ఇదివరకే ఐ.సి.ఎ.ఆర్. గైడ్‌లైన్స్ ఇచ్చింది. అయినప్పటికీ దురదృష్టవశాత్తు సకాలంలో సరైనటువంటి చర్యలు తీసుకోనందువల్ల ఆరోపణలు వచ్చాయి. అందుకని ఇప్పటికైనా,

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా, కొన్ని అనుభవాలు ఎదురైన తరువాత మన ప్రభుత్వం వారు ఇలాంటి బిల్ తీసుకొని వచ్చినందుకు సంతోషించవచ్చు.

అధ్యక్షా, ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను- ఇప్పుడు అధికార పక్షంలో కూర్చొన్నవారు గతంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం గురించి, అందులోని అపాయింట్‌మెంట్స్ గురించి ఆరోపణలు వచ్చినపుడు ఆప్పుడు ప్రతిపక్షంలో కూర్చొని అనేక విమర్శలు చేశారు. సలహాలిచ్చారు. కాబట్టి ఇప్పుడు వాటన్నింటిని గుర్తుకు తెచ్చుకొని, భవిష్యత్‌లో వ్యవసాయ విశ్వ విద్యాలయం బాగా పని చేసేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈరోజు ఈ విశ్వ విద్యాలయంలో మనం ట్రైనింగ్ ఇచ్చిన విద్యార్థులే రేపు భవిష్యత్తులో డిపార్టుమెంట్‌లో అధికారులుగా రాబోతారు. కాబట్టి విద్యార్థులుగా విశ్వ విద్యాలయంలో ఉన్నప్పుడే అవినీతికి అలవాటు పడి, బయటికి వస్తే, ఆ శాఖ (వ్యవసాయ శాఖ) మరింత అవినీతివరమవుతుంది. ఈమధ్య వస్తున్న వార్తల్ని మాత్రం చూస్తుంటే విశ్వ విద్యాలయం నిర్వహించబడుతున్న తీరు మాత్రం ప్రతిష్టాకరంగా లేదని, కాబట్టి ఈ విషయమై మంత్రిగారు మైండ్ అప్లయ్ చేయాలని కోరుతున్నాను. ఏదో కొంత ఫండ్ అలాట్ చేసేస్తున్నాం, ఇండివిడ్యుల్స్‌కు ఇచ్చేస్తున్నాం, ''తాంబూలాలు ఇచ్చేసాం, తన్నుకొని చావండి'' అన్నట్లు అక్కడ ఉండే వి.సి.కి లేదా కొంత మందిని అపాయింట్ చేసేసి, మన బాధ్యత తీరిపోయింది అనే పరిస్థితుల్లో కాకుండా, ఈ ప్రభుత్వమనే కాదు, ఏ ప్రభుత్వం ఆయినా సరే, ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం పార్టీ ఈ విశ్వ విద్యాలయం వ్యవస్థ గురించి విమర్శలు చేసిన వాటిని ఒకసారి గమనంలోకి తీసుకొని, భవిష్యత్‌లో విశ్వ విద్యాలయ నిర్వహణ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పుడు మేము సూచించిన సలహాలను పాటించాలని కోరుతూ, ఇప్పటికైనా ఈ బిల్‌ను తీసుకొని వచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, బిల్‌ను బలపరుస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:- అగ్రికల్చర్ యూనివర్సిటీలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం సమయంలో జరిపే ఇంటర్వ్యూలకు బయటి నుండి ఎక్స్‌పర్ట్స్‌ను పిలిపించేందుకు వీలుగా మీరు ఈ బిల్‌ను తీసుకొని వచ్చారు.

మన రాష్ట్రంలో చాలా విశ్వ విద్యాలయాలున్నాయి. ఇందులో లెక్చరర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, ప్రొఫెసర్స్ నియామకాల్లో అనేక రకాల అవకతవకలు జరిగిన ఘటనలు గతంలో మనం చూశాం. చాలా హైలీ క్వాలిఫైడ్ ఉన్న వాళ్లకు పోస్టులు ఇవ్వకుండా, క్వాలిఫికేషన్స్ లేని వాళ్లకు ఇచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అంతేకాకుండా ఈ నియామకాల్లో అనేక రకాలైన ప్రాంతీయతత్వ, కులతత్వం, బంధుప్రీతి, రాజకీయ ఇన్‌ఫ్లుయన్స్ మొదలైన అంశాలు కూడా చోటు చేసుకొని, క్వాలిఫైడ్ వర్సస్ సెలక్ట్ కాని ఘటనలున్నాయి. అయితే మా యొక్క విజ్ఞప్తి ఏమిటంటే, ఈ విశ్వ విద్యాలయంలో అధ్యాపకుల నియామకాల్లో అవుట్‌సైడ్ ఎక్స్‌పర్ట్స్‌ను పిలిచేందుకు ఈ బిల్‌ను తెచ్చారు. విశ్వ విద్యాలయ పోస్టుల నియామకంలో ఆవుడ్‌సైడ్ నుంచి ఎక్స్‌పర్టులంటున్నారు. నాకున్న అవగాహన ప్రకారం బోర్డు అంటే, యూనివర్సిటీ స్థాయిలో సిండికేటు అని

5.30 సా.

వుంటుంది. ఇది ఏ బోర్డు? మంత్రి గారు చెప్పాలి. బయట నుంచి ఎక్స్‌పర్టులను పిలిచేటప్పుడు గైడు లైన్సు వున్నాయా? ఈ గైడు లైన్సు, నిబంధనలు స్పెసిఫిక్‌గా వున్నాయా? తర్వాత, యూనివర్సిటీ స్థాయిలో వున్న స్టాండర్డ్సు మరింత మెరుగుపడే విధంగా ప్రమాణాలుండాలి. ప్రొఫెసర్లు, లెక్చరర్ల నియామకంలో హైలీ క్వాలిఫైడ్ వర్సన్స్‌ను ఎపాయింట్ చేస్తే యూనివర్సిటీ స్థాయి మెరుగుపడే అవకాశం వుంటుంది. నియామకాలలో అవకతవకలు, బంధుప్రీతి, అవినీతికి పోకుండా నియామకాలు సక్రమంగా చేయాలి. బయటి వారిని పిలవడానికి గైడు లైన్సు నిర్దిష్టంగా చెప్పాలి. బోర్డు అంటే ఏమిటి? అదేవిధంగా ముగ్గురు ఎక్స్‌పర్టుల అవసరం ఏమిటని, యిద్దరు సరిపోతారని మా పార్టీ తరఫున ఎమెండుమెంటు యిచ్చాం. మేము దీనికి వ్యతిరేకం కాదు. ఇద్దరైతే సరిపోతారని మా ఉద్దేశం. మంత్రిగారు ఆలోచించాలి.

డా. జి. విజయ రామారావు (గజ్వేల్):- స్పీకర్ సార్, ఈ బిల్లును పూర్తిగా బలపరుస్తూ, యిందులో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు నియామకాలకు ముగ్గురు ఎక్స్‌పర్టుల కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వి.సి. గారు, డీన్‌తో బాటు బయట నుంచి వారిని పిలుస్తున్నారు. బయట నుంచి ఈ విధంగా నామినేట్ చేయబడే వారికి క్వాలిఫికేషన్లు, వాళ్లకు సబ్జెక్టులో ఎక్స్‌పర్టయిజు, మొదలైనవి గైడులైన్సు చాకవుట్ చేయాలి. గౌరవ సభ్యులు చెప్పినట్లు, ప్రాంతాలు, కులాలు, మతాలు, బంధుత్వాలకు అతీతంగా సెలక్షను చేస్తే విద్యా ప్రమాణాలు పెరగడానికి అవకాశాలుంటాయి. బయటి వారిని పిలిచేటపుడు యూనివర్సిటీ వి.సి. గారు ఎవరిని పిలవాలో నిర్ణయిస్తారా? బయటి వారిని పిలిచేటప్పుడు వారి ఆర్హతల గురించి దీనిలో చూపించాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:- గౌరవ సభ్యులు యిచ్చిన సూచనలను పరిశీలించి రాబోయే రోజులలో ఈ సెలక్షనులో అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోడానికి ఈ బిల్లు మూవ్ చేయడం జరిగింది. అవుట్‌సైడ్ ఎక్స్‌పర్టు రాష్ట్రేతర ప్రాంతాల నుంచి, ఐ.సి.ఎ.ఆర్. మరియు ఇతర వ్యవసాయ విశ్వ విద్యాలయాల నుంచి ఎ.పి.ఎ.యు. బోర్డు అనుమతితో పిలవడం జరుగుతుంది. ఇందులో సెలక్టివ్ సభ్యులుంటారు. అవుట్ సైడ్ ఎక్స్‌పర్టును నామినేట్ చేసుకుంటారు. వారు నామినేట్ చేసుకోగానే సభ్యుల సెలక్షను జరుగుతుంది.

శ్రీ ఎం. ఆంజనేయులు:- మంత్రి గారు వివరించడానికి బదులు మరింత కన్‌ఫ్యూజన్ చేస్తున్నారు. సెలక్షను కమిటీలో వీరు ముగ్గురు లేక యిద్దరు వుంటారు. సెలక్షను కమిటీ ఈ ముగ్గురినీ నామినేట్ చేయడం అనే ప్రశ్న ఉత్పన్నం కాదు. వూర్వం వైస్ ఛాన్స్‌లర్ మరియు ఆ సబ్జెక్టుకు సంబంధించిన డీన్ మాత్రమే సెలక్షను కమిటీలో వుండేవారు. బయటివారు లేరు. మిస్చీఫ్ జరగకుండా ఉండడానికి బయటివారిని ముగ్గురిని నివుణులైన వారిని అందులో వుంచుతున్నారు. I do not think that selection committee will nominate those two people.

శ్రీ డి. రాజగోపాల్:- మాకున్న నాలెడ్జి ఏమిటంటే సెలక్షను కమిటీ ముగ్గురు ఎక్స్‌పర్టులను నామినేట్ చేయదు. ఇది ఎట్లా చెబుతున్నారు? యూనివర్సిటీ స్థాయిలో

డీన్, వి.సి. వుండేవారు. అవకతవకలు జరగకుండా ఎక్స్‌పర్టులను బయటి నుంచి పిలుస్తున్నారు. సెలక్షను కమిటీ-ఆ ముగ్గురునీ నియమించిందంటే అవకతవకలు జరుగుతాయి. వీటికి గైడులైన్సు ఏమిటి? సెలక్షను కమిటీ నామినేట్ చేసేటట్లయితే దానిని వ్యతిరేకిస్తాము.

Sri S.V. Subba Reddy:- The selection Committee consists of Vice-Chancellor, Dean of Agriculture and three outside Experts. గైడ్ లైన్సు విషయంలో ఆయా సబ్జెక్టుల నుంచి ఎక్స్‌పర్టులను సెలక్టు చేసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- ఎంపిక విషయంలో నిపుణులు ఫ్యాకల్టీలోని శాఖకు సంబంధించిన విషయమందు ప్రత్యేక పరిజ్ఞానము కలిగి విశ్వ విద్యాలయము వెలుపలి వారై వుండవలెను. వారిని బోర్డు నామ నిర్దేశము చేయవలెను అన్నారు.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:- బోర్డు అంటే వి.సి. మరియు డీన్ మరియు సబ్జెక్టులో ఎక్స్‌పర్టులు.

శ్రీ ఎం.ఎ.గఫూర్:- బోర్డు ఎవరు ఏర్పాటు చేయాలి? దానికి ఒక ప్రొసెస్ వుండాలి.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:- 21 మెంబర్సు బోర్డు ఒక సెలక్షను కమిటీని ఏర్పాటు చేస్తుంది. ఆ సెలక్షను కమిటీ నామినేట్ చేస్తుంది.

శ్రీ డి. రాజగోపాల్:- వారు చెప్పింది బిల్లులో లేదు. యూనివర్సిటీ స్థాయిలో పోస్టుల భర్తీకి ఒక కమిటీని వేసుకోవచ్చు. బిల్లులో దానిని పొందుపరచాలి. అది జరగలేదు.

శ్రీ ఎం.ఆంజనేయులు:- అధ్యక్షా, లేకపోతే దీనిని వాయిదా వేయడం మంచిదేమో ఆలోచించండి. మినిస్టరు గారు బోర్డు లేదా గవర్నింగ్ బోర్డు, which consists of Vice-Chancellor, Dean of Agriculture and some other 7 to 8 Members. If that Committee selects three outside experts that is good. కాని వారు చెప్పిదాని ప్రకారం అర్థం అయ్యేది, ఈ సెలక్షను కమిటీలో వి.సి. గారు, డీన్ గారు ఇంటర్నల్‌గా వుండబోతున్నారు. వీరిద్దరూ ఆ ముగ్గురినీ నియామకం చేస్తే, యిక ఆ కమిటీ నామమాత్రమే అవుతుంది. Whatever Vice-Chancellor wants, he can do that. గవర్నింగ్ బోర్డు అయితే, it should consists more than 7 to 8 Members. అందుకని వి.సి. డీన్‌లు సెలక్షను కమిటీలో వుంటే The Vice-Chancellor can appoint all the Professors and all the Associate Professors.

5.40 సా.

Sri K.R.Suresh Reddy:- Sir, to have an unbiased selection, the Minister says that we will have Two outside Experts, three to four Assistant Professors and two more Professors. But who are going to appoint these outside experts? Let the

Minister clarify.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి:- గౌరవ సభ్యులకు చెప్పేది ఏమిటంటే, 21 మంది ఎక్స్‌వర్స్‌ను బోర్డ్ సెలక్ట్ చేసుకొంటారు. వారు కాక వైస్ ఛాన్స్‌లర్, డీన్ ఇద్దరూ ఉంటారు.

Mr. Deputy Speaker:- The Question is:

"That the Andhra Pradesh Agricultural University (Third Amendment) Bill, be takne into consideration."

(Pause)

The Motion was carried and the Bill was Considered.

Mr. Deputy Speaker:- Now I will put the Clauses to vote.

CLAUSE - 2

There are no amendments to Clause-2 and is before the House.

The Question is:

That Clause-2 do stand part of the Bill.

(Pause)

The Motion was carried and Clause-2 was added to the Bill.

CLAUSE-3

Non-Official Amendment

Sri B. Venkateswara Rao:- Sir, with your permission, I beg to move:

"that substitute item (iii) of sub-clause (1) of Clause-3 with the following:

two experts in case of selection of Professors and one expert in the case of selection of Associate Professor and Assistant Professor, the experts being from outside and working, having special knowledge of the subject of the Department in the Faculty. The Experts are to be nominated by the Board."

Mr. Deputy Speaker:- Motion Moved.

The Question is:

"that substitute item (iii) of sub-clause (1) of Clause-3 with the following:

two experts in case of selection of Professors and one expert in the case of selection of Associate Professor and Assistant Professor, the experts being from outside and working, having special knowledge of the subject of the Department in the Faculty. The Experts are to be nominated by the Board."

(Pause)

The Motion was negatived and the amendment was lost.

Mr. Deputy Speaker:- Now, the question is:

"That clause 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause-3 was added to the Bill

ENACTING FORMULA

Official Amendment

SRI S.V.SUBBA REDDY: Sir, with your permission, I beg tc move:

"that for Forty-sixth Year substitute Forty-seventh year."

Mr. Deputy Speaker:- Motion Moved.

The Question is:

"that for Forty-sixth Year substitute Forty-seventh Year."

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- Now, the Question is:

"That Enacting Formula do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Enacting Formula, as amended, was added to the Bill.

CLAUSE - 1

Official Amendment

Sri S.V. Subba Reddy:- Sir, with your permission, I beg to move:

"that in sub-clause(1) of Clause-1 for "1995" substitute "1996".

Mr. Deputy Speaker:- Motion Moved.

The Question is:

"that in sub-clause (1) of Clause-1 for "1995" substitute "1996".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- Now, the Question is:

"That Clause-I do stand part of the Bill".

(Pause)

The Motion was adopted and Clause-I, as amended, was added to the Bill.

LONG TITLE

Mr. Deputy Speaker:- There are no amendments to Long Title and is before the House.

The question is:

"that Long Title do stand part of the Bill."

(Pause)

The motion was carried and Long Title was added to the Bill.

Sri S.V. Subba Reddy:- Sir, with your permission, I bet to move:

"That the Andhra Pradesh Agricultural University (Third Amendment) Bill, 1995, be passed."

Mr. Deputy Speaker:- Motion Moved.

The Question is:

"That the Andhra Pradesh Agricultural University (Third Amendment) Bill, 1995, be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

1996-97 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన:

అభ్యర్థన నెం. XXIV - సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. XXV - గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. XXVI - గిరిజన ఉప ప్రణాళిక

అభ్యర్థన నెం. XXVII - మహిళా, శిశు సంక్షేమం

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవ్వుడు సోషల్ వెల్ఫేర్ గ్రాంట్స్‌పై డిస్కషన్.

శ్రీ ఎన్.ఆంజనేయులు (ఎల్లారెడ్డి):- అధ్యక్షా, ఈనాడు సాంఘిక సంక్షేమం, గిరిజన, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్ల మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి చాలా ఏండ్లు గతించినా అధికారంలోకి బడుగు, బలహీన వర్గాలను వచ్చిన ప్రభుత్వాలు మభ్యపెట్టాయి తప్ప ఎటువంటి అభివృద్ధి చేయని పరిస్థితిలో తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేయాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టింది. గతంలో రెసిడెన్షియల్ స్కూల్స్ లేవు. ఈనాడు వాటిని స్థాపించినందున బడుగు, బలహీన వర్గాలలో గణనీయమయిన విద్యాభివృద్ధి వచ్చింది. తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత గతంలో వున్న రిజర్వేషన్ విధానాన్ని మార్చి ఎస్.సి.లకు 14 నుండి 15 శాతం, ఎస్.టి.లకు 7 శాతం, మహిళలకు స్థానిక ఎన్నికలలో 9 శాతం పెట్టినదానిని పెంచడం జరిగింది. ప్రప్రథమంగా మహిళా రిజర్వేషన్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. మా ప్రభుత్వం మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను చాలా తీవ్రంగా పరిగణించి వారికి పునరావాసం కల్పించడంలోనూ, ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంలోనూ దోహదపడుతున్నది. హరిజన, గిరిజన, బడుగు, బలహీన, వెనుకబడిన తరగతుల వారిపై అత్యాచారాలు జరగకుండా సమగ్రమయిన చట్టం తేవలసి ఉందని మనవి చేస్తున్నాను.

ఈ సంవత్సరం సోషల్ వెల్ఫేర్‌కు 350 కోట్ల రూ.లు కేటాయించారు. సంతోషం. గత సంవత్సరం కంటే గణనీయంగా పెంచారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వోద్యోగాలలో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయించడం అనేది సంతోషకరమయిన విషయం. ఇవ్వటికే 3, 4 వేల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. రాష్ట్రంలో 52 శాతం వెనుకబడిన జనాభా వుంటే దానికి తగిన బడ్జెట్ లేదు. ఈ 250 కోట్లను ఇంకా పెంచితే బాగుంటుందని నా అభిప్రాయం. 93 కులాలకు ప్రాతినిధ్యం కల వెనుకబడిన తరగతులలో 59 కులాల వారు వివిధ వృత్తులలో వున్నారు. చాకలి, మంగలి, కుమ్మర, వడ్డెర, కమ్మరి మొదలైన వారి సంక్షేమం చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. బి.సి.లకు 25 శాతం మాత్రమే రిజర్వేషన్ ఉంది. మండల్ కమిషన్ 27శాతం అంది. మురళీధరరావు కమిషన్ కూడా 27 శాతం ఇంప్లిమెంట్ చేయాలని అన్నారు. అలా కాకుండా జనాభా

ప్రాతిపదికగా 44 శాతం కావాలని అన్నారు. అందువలన బి.సి.లకు 44 శాతం రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ బి.సి.లలో కొందరు తమను ఎస్.సి., ఎస్.టి.లుగా గుర్తించాలని రిప్రజెంటేషన్ చేసుకొన్నారు. ఏదన్నా కులాన్ని బి.సి.లో కానీ ఇంకా ఎందులో కానీ ఇన్‌క్లూడ్ చేసినప్పుడు వారి జనాభా ప్రకారంగా రిజర్వేషన్ కూడా పెంచవలసి ఉంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అలాగే ఎస్.సి., ఎస్.టి.ల గురించి పోస్టుల క్యారీఫార్వర్డ్ కోసం సోషల్ వెల్‌ఫేర్ వారు జి.వో. నెం. 325, తేది 18.3.96న ఒక జి.వో. ఇష్యూ చేశారు. అది ఇంతవరకు పాటించలేదు. చెనుకబడిన తరగతులలో కూడా రిజర్వేషన్‌కు సంబంధించి ఉద్యోగాల నియామకంలో వారికి అవసరం అయితే ప్రత్యేకమయిన ట్రైనింగ్ ఇచ్చి అర్హులయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇక హాస్టల్స్ విషయానికి వస్తే 1079 హాస్టల్స్‌లో 250 గరల్స్ హాస్టల్స్ ఉన్నాయి. 350 మండల్ హెడ్ క్వార్టర్స్‌లో హాస్టల్ లేని పరిస్థితి ఉంది. అందువలన సోషల్ వెల్ఫేర్ గానీ, ట్రైబల్ వెల్ఫేర్ గానీ, బి.సి. వెల్ఫేర్ గానీ కనీసం మండలానికి 1, 2 హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే విద్యాభివృద్ధి సక్రమంగా జరగాలి. అందువలన రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేశాము. అందులో 90 శాతం వరకు రిజల్ట్స్ వస్తున్నాయి. కొన్ని సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేని పరిస్థితి ఉంది. దీనిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి – ఉపాధ్యాయులు లేని కారణంగా నిల్ రిజల్ట్స్ వచ్చిన సందర్భాలు వున్నాయి – కాబట్టి ఏ ఉద్దేశ్యం కోసం వీటిని నిర్వహిస్తున్నారో ఆ లక్ష్యం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంది కాబట్టి సత్వరమే ఆ పోస్టులు భర్తీచేసి పర్‌ఫెక్ట్‌గా రిజల్ట్స్ వచ్చే విధంగా చూడాలని మనవి చేస్తున్నాను.

5.50 సా.

మహిళా సంక్షేమం విషయానికి వస్తే గరల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో పురుష ఉపాధ్యాయులున్నారు. మేము పోచంపాడు పర్యటించినపుడు బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పురుష ఉపాధ్యాయులున్నారు. ఇది చట్ట విరుద్ధం. వారు ఆ విధంగా ఉండడానికి అవకాశం లేదు. ఆటువంటి విషయాలలో వుమన్ వెల్ఫేర్ మినిస్టర్ కానీ, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు కాని శ్రద్ధ తీసుకుని, బాలికలకు నిర్దేశింపబడ్డ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు మాత్రమే ఉండేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది.

ఇంకా డి.ఆర్.డి.ఎ. స్కీములున్నాయి. ఇటువంటి స్కీములలో ఎస్.సి., ఎస్.టి.లకు ఏ రకంగా ప్రాధాన్యతనిస్తున్నామో, బి.సి.లకు కూడా అదే రకంగా ఒక నిర్ణీత పర్సంటేజ్‌ను ఇవ్వవలసిన అవసరం ఉంది. మురళీధరరావు కమిషన్‌ను దృష్టిలో ఉంచుకుని 44 శాతం రిజర్వేషన్లను అమలు జరపాలని మనవి చేస్తున్నాను. ఎస్.సి.ల కోసం రు. 75.00 లక్షలతో బాబు జగజ్జీవన్‌రామ్ భవనాన్ని ప్రభుత్వం కట్టాలని నిర్ణయించడం చాలా సంతోషకరం. 50 శాతం జనాభా ఉన్న బి.సి.ల కోసం ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కేవలం రు. 10.00 లక్షలు మాత్రమే కేటాయించడం సమంజసంగా లేదు. దీనిని పునరాలోచించి 50 శాతం ప్రజానీకానికి ప్రతీకగా ఉండవలసిన భవనం కాబట్టి దానికి సంక్షేమ భవనమని పేరు పెట్టండి, మండల

భవనమని పేరు పెట్టండి, ఈ బడ్జెట్‌ను ఎక్కువ శాతం పెంచి బి.సి. భవనం ఉన్నత స్థాయిలో ఉండేటట్లుగా ఒక భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బి.సి. కమిటీ పర్యటనలు జరిపి, ఎక్కడెక్కడైతే బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయో అక్కడ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి గతంలో సిఫార్సు చేయడం జరిగింది. అది సక్రమంగా అమలు జరగడం లేదు. కొన్నిచోట్ల ఉద్యోగస్తులకు ఫాల్స్ సర్టిఫికెట్లు ఇవ్వడం, మరికొన్ని చోట్ల ఒకరికి కేటాయించిన ఉద్యోగాలలో ఇంకొకరిని చేర్చుకోవడం వంటివి జరిగాయి. ఇటువంటి విధాన లోపం ఎక్కడెక్కడైతే జరిగిందో, తమ దృష్టికి వచ్చిన వాటిపైన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ, దానికి ఒక ప్రత్యేకమైన యంత్రాంగం ఉండాలని మనవి చేస్తున్నాను. గతంలో ఏ కులానికైతే రిజర్వేషన్లు ఉన్నాయో, వాటిని ఉంచాలా, తీసివేయాలా అనేది సిఫార్సు చేయడానికి బి.సి. కమిషన్ ఏర్పడింది. కొన్ని కొత్త కులాల వారిని చేర్చుకునేందుకు గాను పరిశీలన జరిపి సిఫార్సు చేయడానికి ప్రభుత్వం అధికారం ఇవ్వడం చాలా సంతోషకరం. అయితే ఎక్కడ డీవియేషన్లు జరుగుతున్నాయో వాటి మీద చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇటీవల రాష్ట్రంలో సుమారు 20, 30 వేల ఉపాధ్యాయ పోస్టులను ఫిలప్ చేయడం జరిగింది. అనేక జిల్లాలలో ఓ.సి. క్యాటగిరీ అంటే, అదర్‌దేన్ బి.సి. అన్నట్లుగా అదర్ కేస్ట్స్ వారితో భర్తీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ సందర్భంగా నేను ప్రత్యేకంగా మనవి చేసేదేమిటంటే, ఇటీవల జరిగిన ఉపాధ్యాయ రిక్రూట్‌మెంట్ విషయంలో బి.సి.లకు ఎన్ని రిజర్వు చేయబడ్డాయి, ఎస్.సి., ఎస్.టి.లకు ఎన్ని రిజర్వు చేయబడ్డాయి, జనరల్ క్యాటగిరీలో ఎంతమంది సెలక్ట్ చేయబడ్డారు. ఆ జనరల్ క్యాటగిరీలో బి.సి.లు, ఎస్.సి./ఎస్.టి.లు ఎంతమంది వచ్చారు. వారికి టెస్ట్‌లో ఎన్ని మార్కులు వచ్చాయి, ఇంటర్వ్యూలలో ఎన్ని మార్కులొచ్చాయి, అనే విషయాలను బహిరంగపరచిన నాడు ఈ అవకతవకలు బయటపడతాయి.

అలాగే గిరిజన సంక్షేమం విషయానికి వస్తే, మేము ఎన్నో జిల్లాలలో తిరగడం జరిగింది. గిరిజనుల యొక్క జీవన పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టులున్నాయి. సబ్‌ప్లాన్ ఏరియాలలోనూ, షెడ్యూలు ఏరియాల లోనూ గిరిజనులున్నారు. అయితే ప్రభుత్వం షెడ్యూల్డు ఏరియాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని వారికి ఎక్కువ నిధులను ఇవ్వడం జరుగుతోంది. కాని నాన్ షెడ్యూల్డు ఏరియాలలో 30 శాతం, 40 శాతం గిరిజనులున్నారు. వారికి ఒక ప్రత్యేకమైన ప్రణాళిక లేదు. వారికి 6 శాతం నిధులు అందజేయాలంటే ''మాడా'' కాని, వేరే ఇతర పథకాలను కాని అమలు చేయడం జరుగుతోంది. ఇప్పటివరకూ ఆ గ్రామాల లోపల రోడ్లు కాని, నీటి వసతులు కాని పాఠశాలలు కాని లేవు. మైదాన ప్రాంతాలలో కూడా పాఠశాలలున్నాయి. సింగిల్ టీచర్‌లతో, ఐ.టి.డి.ఎ. నిధులతో షెడ్యూల్డు ఏరియాలలో పాఠశాలలను నడుపుతున్నారు. అక్కడ కూడా గిరిజన సంక్షేమ శాఖ నిధుల ద్వారా ఉపాధ్యాయులను ఏర్పాటుచేసి, పాఠశాలలను ఏర్పాటుచేసి, తగువిధంగా ప్రాజెక్టు రిపోర్టులను తయారు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను. ఇటీవల మన గౌరవ ముఖ్యమంత్రి గారు

మా నిజామాబాద్ జిల్లాలో జరిపిన పర్యటనలో గాంధారిలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ఇస్తామని చెప్పడం జరిగింది. నేను అడుగుతున్నాను. అక్కడ రెసిడెన్షియల్ పాఠశాలను ఎప్పుడు ప్రారంభిస్తారు? ఇదే ఆర్థిక సంవత్సరంలోనని చెప్పడం జరిగింది. ఇక్కడ ముఖ్యంగా మీరు గ్రహించవలసింది ఏమిటంటే, ఎక్కడైతే దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారున్నారో, అక్కడ సక్రమమైన అభివృద్ధి జరగకపోవడం వల్లనే తీవ్రవాదం ఏర్పడుతోంది. ఆటువంటి ప్రాంతాలు ఈ రాష్ట్రంలో ఎక్కడున్నాయో వాటిని గుర్తించి, ప్రత్యేకంగా వాటి కోసం రోడ్లు కాని, పాఠశాలలు కాని, ఇతర సదుపాయాలను కాని ఏర్పాటు చేయవలసిన బాధ్యత మనందరిపైన ఉంది.

ఎస్.సి., ఎస్.టి.ల కోసం ఎటువంటి సామాజిక భద్రత ఉందో, అటువంటి భద్రతా స్కీములను బి.సి.లకు కూడా వర్తింపజేయాలని మనవి చేస్తున్నాను. ఎవరైనా కులం పేరు పెట్టి తిడితే వారి మీద అట్రాసిటీస్ క్రింద కేసు పెట్టడం జరుగుతోంది. గ్రామాలలో ఇప్పటికీ కూడా చాకలి, మంగలి, అని కులం పేరు పెట్టి తిడుతున్నారు. ఈ విధంగా ఎవరైనా తిట్టినపుడు వారికి కూడా ఈ సెక్షను వర్తింపజేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఉన్నత పదవులలో బి.సి.లను నియమించడం చాలా సంతోషకరం. ఇంత కాలం అగ్ర వర్ణాల వారికే ఈ ఉన్నత పదవులు లభించేవి. ఎన్నో రిప్రజంటేషన్లు వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం వారు ఉస్మానియా యూనివర్సిటీ వి.సి. పదవిని బి.సి. అభ్యర్థికి ఇవ్వడం చాలా సంతోషకరం. న్యాయ స్థానాలలో కాని, ఎగ్జిక్యూటివ్ బాడీలలో కాని ఉండే ఉన్నత పదవులను వెనుకబడిన వర్గాల వారికి ఇవ్వవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉంది. డి.ఆర్.డి.ఎ. ద్వారా వెనుకబడ్డ వర్గాల వారి కోసం అమలు జరుపుతున్న స్కీములు చాలావరకు అమలు జరగడం లేదు. రు. 1.5 కోట్లతో దోభీఘాట్ల నిర్మాణమని అంటున్నారు. అయితే ఈ దోభీఘాట్లు చూసినట్లయితే, చాలావరకు అసంపూర్తిగా ఉన్నాయి. అక్కడ చాకలి వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. మొత్తం 100 శాతం ప్రభుత్వం వారు చేపట్టి, చిన్న స్థాయిలో, అంటే ఒక లక్ష రూపాయలలో అయినా కాని వారికి ఒక బోరు వేయడం, చిన్న టాంకు కట్టడం వంటివి చేసినట్లయితే, దోభీఘాట్ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది. కాని ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న స్కీము ద్వారా దోభీఘాట్‌కు రు. 1.00 లక్ష, లేక రు. 1.50 లక్ష ఇస్తామంటే ఎవరూ ముందుకు రావడం లేదు. అందుచేత నేను ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే దానికి ఒక క్రొత్త సిస్టమ్‌ను ఏర్పాటుచేసి తక్కువ ఖర్చుతో అయ్యే విధంగా దోభీఘాట్‌లను ఏర్పాటుచేసినట్లయితే ఎక్కువ శాతం ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది.

బి.సి. కుల వృత్తులున్నాయి. మత్స్యకారులున్నారు. వారికి ప్రత్యేక బడ్జెట్ ఉంది. వారు చేపలు పట్టుకునేందుకు. వీలుగా నెట్లు, బోట్లు వంటివి కొనుక్కునేందుకు గాను రుణాలిచ్చేందుకు ఎస్.సి.డి.సి. ద్వారా కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు ఇస్తున్నా, వాటిని కూడా సక్రమంగా వినియోగించుకోలేని పరిస్థితులున్నాయి. మత్స్యకారులకు కూడా గ్రామాలలో చెరువులను, కుంటలను

ఏర్పాటు చేసినట్లయితే, వారి వృత్తిని చేసుకునేందుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

బి.సి.లలో చేనేత కార్మికులున్నారు. వారు ఈనాడు చాలా దీనావస్థలో ఉన్నారు. లక్షలాది కార్మికులు పని లేక వారి వృత్తిని మరచిపోయి, బజారుపాలు అయ్యారు. ప్రభుత్వం వారు బాక్సుల విషయంలో ఒక విధానం ప్రకటించడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ, గ్రామాలలో ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. వారికి రాయితీలు ఇచ్చి, పవర్‌లూమ్స్ విషయంలో కాని, ఇతర విషయాలలో కాని, వారికి రాయితీలిచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవలసిన ఆవసరం ఉంది.

ఇంకా ఫైనాన్స్ కార్పొరేషన్ విషయానికి వస్తే, దీని ద్వారా ఇచ్చే లోన్స్ పెద్ద పెద్ద ఇండస్ట్రీలకే ఇస్తున్నారు. ఉన్నత వర్గాల వారికిస్తున్నారు. అలా కాకుండా ఆ సంస్థ ద్వారా ఇచ్చే రుణాలలో 50 శాతం వెనుకబడిన వర్గాల వారికి ఇండస్ట్రీలు పెట్టుకునేందుకు కాని, ఇతరత్రా కాని ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో మెస్ ఛార్జెస్ రు. 150/- నుండి రు. 210/-కి పెంచడం సంతోషదాయకం. మురళీధర్, పుట్టుస్వామి కమిషన్లో ఉన్నాయి. దానిలో బి.సి.లు ఉండవద్దూ? న్యాయస్థానంలో ఖాళీ కొన్ని పోస్టులు, ఎగ్జిక్యూటివ్ పోస్టులలో సముచిత స్థానంలో బి.సి.లను నియమించాలి. వైస్ ఛాన్స్‌లర్ పోస్టులు ఇటువంటి వాటిలో బి.సి.లకు స్థానం కల్పించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

6.00 సా.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ఇది సాంఘిక సంక్షేమం, ట్రైబల్ వెల్‌ఫేర్, వుమెన్ వెల్‌ఫేర్ సంబంధించింది. ఇవి ప్రధానమయిన పద్దులు. సమాజంలో ఈనాడు వెనుకబడిన తరగతుల వారు, షెడ్యూల్డు జాతుల వారు, మహిళలు, షెడ్యూల్డు తెగలవారు వీరందరికి ప్రాధాన్యత ఇవ్వాలి. అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజలు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వేచ్ఛాయుత వాతావరణంలో బానిస సంకెళ్లను తెంచుకోవడం కాకుండా దోపిడీ వ్యవస్థను ఛేదించుకుని ముందుకుపోతోంది. పోవాలనే ఆశ వారికి ఉంటుంది. వివిధ రాజకీయ నాయకులు అదేవిధంగా ఆశించారు. కాని స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దాదాపు 50 సంవత్సరాలు అయినా అనుకున్న విధంగా మనం అభివృద్ధి సాధించలేదు. ప్రపంచంలో ఎన్నో దేశాలతో పోల్చినప్పుడు ఇది పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థ. అయినా మనం విఫలం అయినాము. ఈ పద్దులలో చాలీచాలని కేటాయింపులు ఉన్నాయి. వారే శ్వేతపత్రం ఆధారంగా ప్రజలకు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ బడ్జెట్ జీతభత్యాలకు, ఎస్టాబ్లిష్‌మెంట్‌కి మాత్రం సరిపోతుంది. ఎక్కువ కేటాయింపు ఉండదని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు వాస్తవాన్ని గుర్తించాయి. వెంటనే వనరులను సమీకరించి కొన్ని కోట్ల రూపాయలు కేటాయిస్తారు అని అనుకోలేదు. ఆ విధంగా ఊహించడం కూడా సరయినది కాదు. కాని ఈ ప్రభుత్వమే మొత్తం రాష్ట్రాన్ని నడిపించడం లేదు. ప్రభుత్వానికి అతీతంగా కులవృత్తుల ఆధారంగా ఎన్నో కులాలు ఉన్నాయి. షెడ్యూల్డు కులాలు, తెగలకు సంబంధించి 59 కులాలు ఉన్నాయి.

బి.సి.లకు సంబంధించి 33 కులాలు ఉన్నాయి. వ్యక్తిపరంగా సమాజంగా లభించే గాలి, వాన ఈ సమాజ సంపదను ఆధారం చేసుకుని కరతధాలుగా సంక్రమించిన సాంకేతిక పరిజ్ఞానంతో వారు బ్రతుకుతున్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్, బిజెపి ఏ ప్రభుత్వం అయినా ఏ మంత్రి అయినా వారు అలా బ్రతకడానికి మేము బాధ్యులం అని గర్వంగా చెప్పే పరిస్థితి లేదు. వారి బ్రతుకు వారే బ్రతుకుతున్నారు. చాలీచాలని నిధులు ఉన్నప్పటికే చట్టపరంగా కొన్ని చర్యలు గైకొనాలి. అన్నింటికి సంబంధించి కొన్ని సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా ఈనాడు కొంత అభివృద్ధి సాధించే అవకాశం ఉంది. ఆ మేరకు ప్రభుత్వం ఆలోచించాలి. ఈ మధ్య కాలంలో షెడ్యూల్డు ఏరియాల్లో నివసించే సోదరుల గురించి చర్చకు వచ్చింది. అక్కడ గతంలో ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థ విఫలం అయింది. రాజస్థాన్‌లో నాగూర్, ఆంధ్రప్రదేశ్‌లో షాద్‌నగర్‌లో ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ మొట్టమొదటగా విఫలమయినది. 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా మనం కొత్త చట్టాన్ని రూపొందించుకున్నాము. స్వపరిపాలనలో స్వావలంబన సాధించడం కోసం మారుమూల ప్రాంతాలలో స్వపరిపాలన కేంద్రాలుగా వారి వనరులు వారు సమకూర్చుకుని వారే చేసుకునే ఆలోచనతో వందల వేల సంవత్సరాలకు పూర్వం మన సంస్కృతిని ఆధారం చేసుకునే ఆ విధంగా చేస్తే బాగుంటుందని మన పెద్దలు నిర్ణయించి ఎన్నికలు జరుపుకున్నాము. పంచాయతీ ఎన్నికలకు గాను పంచాయతీరాజ్ కమిషన్, ఫైనాన్స్ ఎన్నికలకు గాను పంచాయతీరాజ్ కమిషన్, ఫైనాన్స్ కమిషన్‌ని వేసుకున్నాము. పంచాయతీరాజ్ కమిషన్‌ని వేసుకుని ఎన్నికలు నిర్వహించుకున్నాము. కాని ఫైనాన్స్ కమిషన్ ఇంతవరకు రిపోర్ట్ ఇవ్వలేదు. దానికి సంబంధిత అధికారులు, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ వ్యవస్థ ఘోరంగా విఫలం అయ్యింది. ఫైనాన్స్ కమిషన్ సరయిన రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తే మనకు అత్యధిక నిధులు వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇందులో విఫలం అయ్యింది. షెడ్యూల్డ్ ఏరియాల్లో ఎన్నికలు నిర్వహించడంలో, నిర్వహించిన తరువాత ఫలితాలు ప్రకటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యింది. రాజ్యాంగ 73 సవరణ ప్రకారం పంచాయతీరాజ్ చట్టం షెడ్యూల్డ్ ఏరియాకి వర్తించదు. అలా ఒక ఆధికరణ ఉంది. పార్లమెంట్ సరయిన చట్టం చేస్తూ ఎన్నికలు మళ్లీ నిర్వహించాలి అనేది ఉంది. షెడ్యూల్డు ఏరియాలో ఎన్నికల ఫలితాలు ప్రకటించడంలో విఫలం అయ్యింది ఈ ప్రభుత్వం. కొన్ని గ్రామ పంచాయతీల్లో ఉప సర్పంచ్ ఎన్నికలు జరగలేదు. ఎందుకంటే షెడ్యూల్డు తెగల అభ్యర్థులు లభించకపోవడం వల్ల ఎన్నికలు జరగలేదు. కేవలం ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగ సవరణ ఆధారంగా ఈ రాష్ట్రంలో షెడ్యూల్డు ఏరియాలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించడం లేదు. కాబట్టి ఈ పరిస్థితులను అధిగమించడానికి పార్లమెంట్‌లో ఒక సవరణ తీసుకువచ్చి దానికి అనుగుణంగా రాష్ట్రంలో ఎన్నికలు జరిపించడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎన్నో సందర్భాలలో రాష్ట్ర శాసనసభలో ప్రస్తావిస్తే ఒక్కసారి కూడా మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని శాసనసభలో గాని, శాసనసభ బయట ఈనాడు స్టేట్‌మెంట్ ఇవ్వని పరిస్థితి ఉంటే ఈరోజు మన రాష్ట్ర శాసనసభలో చర్చలు జరిగాయి. ఈనాడు గిరిజనులు, గిరిజనేతరుల మధ్య వైరుధ్యం నెలకొని ఉంది. ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుని ఘోరమయిన పరిస్థితి ఏర్పడింది.

గిరిజనులు ''మాకు ప్రత్యేకమయిన రక్షణ కల్పించాలని, ప్రత్యేకమయిన జిల్లాని కేటాయించాలని'' డిమాండ్‌కి పోజు ప్రమాదకరమయిన పరిస్థితి వచ్చు. అధ్యక్షా,

6.10 సా.

మంత్రులు కాని, ఎం.ఎల్.ఎ.లు కాని ఈ అవకాశం ఉపయోగించుకొని, దానికి ఆజ్యం పోసే పరిస్థితిలో ఉన్నట్లు మొన్న మనం జరిపిన చర్చల సరళితంగా చూశాము. ఈనాడు వెస్ట్ గోదావరిలో కానీ ఇతర ప్రాంతాలలో అదే విధంగా చేస్తూ రాజకీయాల వారు వారి ప్రభ్యం గడుపుకోవడానికి ఈనాడు దళితులను, గిరిజనులను ఉపయోగించుకొనే పరిస్థితి వచ్చింది. ఈనాడు క్రొత్త క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ వచ్చింది. ఈ క్రొత్త కోడ్, షెడ్యూల్డ్ ఏరియాలకు వర్తిస్తుందా? మంత్రిగారు చెప్పాలి. వైట్ కాలర్ వారు యాంటిసిపేటరీ బెయిల్ తీసుకోడానికి అవకాశం ఉంది. కాని ఒక గిరిజనుడికి ఈ రాష్ట్రంలో నాన్ బెయిలబుల్ అఫెన్స్ ఉంటే యాంటిసిపేటరీ బెయిల్ తీసుకొనే అవకాశం లేదు. మొన్న వెస్ట్ గోదావరిలో జరిగిన సంఘటనలో కొంత మంది బ్రాక్టర్లలో వెళ్లారు. వారు యాంటిసిపేటరీ బెయిల్ కూడా తీసుకోవచ్చు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపే అవకాశం లేదు. కాని గిరిజనులకి ఈ అవకాశం లేదు. ఒకవేళ ఉంటే మంత్రి శ్రీహరి గారు చెప్పవచ్చు. కనీసం చట్టబద్ధంగా తన యొక్క సామాజిక హక్కుని అక్కడ గిరిజనేతరునికి ఉన్న హక్కు కూడా గిరిజనునికి లేని పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. దీని గురించి ఎన్నో సందర్భాలలో మనవి చేశాము. దీనికి గవర్నర్ గారి అసెంట్ ఇవ్వాలి. ప్రెసిడెంట్ గారు అసెంట్ ఇవ్వాలి. అసెంట్‌తో కొత్త ఏ.ఆర్.పి.ఎస్. మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో వర్తిస్తుందని చెప్పవచ్చు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఓల్డ్ ఏ.ఆర్.పి.ఎస్. ప్రకారం ట్రయల్ మరియు బెయిల్ అన్నీ జరుగుతున్నాయి. దీని గురించి మంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను. యాక్ట్ 1/70 మనం తీసుకువచ్చాము. The transfer of land from tribal to non-tribal is prohibited. గిరిజనేతరుడికి, గిరిజనేతరుడికి మధ్య ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ ఉండ వద్దన్నారు. దీని యొక్క స్ఫూర్తి ఏమంటే షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న భూమి అంతా గిరిజనులదే. అక్కడ వచ్చే ఫలసాయం అంతా గిరిజనులకే చెందుతుంది. అక్కడ ఉన్న భూమిలో గిరిజనేతరులు ఉన్నప్పటికీ వారు భూములను అమ్ముకోకూడదని యాక్ట్ 1/70ని పెట్టాము. ఇది భారతదేశంలో ఎక్కడా లేదు. మన రాష్ట్రంలోనే ఉంది. ఇది కేవలం తాత్కాలికం. గిరిజనేతరులు ఈ షెడ్యూల్డ్ ప్రాంతములోకి ఎట్లా వచ్చారు. ఈ విషయం మన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందా? ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి సర్వే చేసి డిమార్కేషన్ చేసి గిరిజనుల భూమి గిరిజనులకే డిమార్కేషన్ చేస్తూ గిరిజనేతరులను సపరేట్ చేసిన తరువాత ఈ యాక్ట్ 1/70 పోతుంది. ఇది ఎవరికీ నమ్మకం లేదు. గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య ఒక భయంకరమైన వాతావరణం సృష్టించారు. కొన్ని ప్రాంతాలలో ఒక్క గిరిజనుడు కూడా లేడు. కానీ అది షెడ్యూల్డ్ ఏరియాలో ఉంది. ఒక ఎకరం భూమి గిరిజనేతరుడు అమ్ముకొని తన బిడ్డ పెళ్లి చేద్దామనుకొన్నా, తన కుటుంబ అవసరాలకు ఖర్చు పెడదామన్న పరిస్థితిలేదు. వారు కూడా ఈనాడు వైరుధ్యం పెంచుకొంటున్నారు. వీరిద్దరి మధ్య సమన్వయం సాధించడానికి మీరు ఏమి చేయబోతున్నారు. యాక్ట్ 1/70 పీరియడ్ ఎంత? దీనిని ఎప్పుడు పూర్తిగా అమలు చేస్తారు? దీని విషయమై అన్ని పార్టీలతో గాని, గిరిజన

పెద్దలతో గాని, గిరిజనేతరుల పెద్దలతో గానీ ఇతర స్వచ్ఛంద సంస్థలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రతిష్టంభనను తొలగించాల్సిన అవసరం ఉంది. లేకపోతే గిరిజనులు మా ప్రాంతం మాకే అనే నినాదం తెచ్చే పరిస్థితి ఉంది. షెడ్యూల్డ్ కులానికి సంబంధించి 59 కులాలు ఉన్నాయి. గుడిగెజంగం అనే వారు ఎప్పుడూ సంచరిస్తూ ఉంటారు. వారు గ్రామ గ్రామాలకు వెళుతు, తిరుగుతూ ఉంటారు. వారి కళ వేరు. వారి సంబంధిత పద్ధతులు వేరు. అసలు వారికి స్వాతంత్ర్యం వచ్చిందన్నది కూడా తెలియదు. ఈ స్వతంత్ర భారతావనిలో వారికి కూడా కొన్ని హక్కులు ఉన్నాయనీ, ప్రభుత్వం వారిని గురించి ఆలోచిస్తుందనీ, వారి వృత్తిని గౌరవిస్తుందనీ, వారికి తెలియదు. ప్రభుత్వం కూడా వీరి గురించి ఆలోచించాలి. జోగినుల గురించి ఏవిధంగా అయితే ఆలోచించి చేశారో అలా వీరి గురించి ఆలోచించలేదు. కుల సర్టిఫికెట్ల జారీ గురించి సాంఘిక సంక్షేమ శాఖ సరిగా వని చేయడం లేదు. కుల సర్టిఫికెట్స్ ఇవ్వడానికి ఎన్ని కమిషన్లు తెచ్చినా సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితిలో లేరు. ఈ మధ్య ఎల్లాపి అనే కులం బి.సి.లలో ఉందా? లేక ఎస్.సి.లలో ఉందా? అని కమీషన్లు పెట్టడం పెద్ద తతంగంగా అయిపోయింది. ఎల్లాపి అనేది బి.సి. (ఎ)కి చెందిందని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. ఎంతో మంది దీని ద్వారా డాక్టర్లు, ఇంజనీర్లు అయినారు. ఇప్పుడు ఆ కులం ఎందులో వస్తుందోనని సంశయిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులకు ఎం.బి.బి.ఎస్., ఇంజనీరింగ్ అడ్మిషన్లు లేకుండా పోయాయి. వెంటనే నిర్ణయాలు చేసి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమౌతోంది. ఏ విధంగా కులాన్ని నిర్ణయించాలనే సరైన అవగాహన ప్రభుత్వానికి లేదు. బెంతోరా కులం ఎస్.సి.లలో ఉందా? బి.సి.లలో ఉందా? ఎస్.టి.లలో ఉందా? అని ఈ శాసనసభలో అనేక పర్యాయాలు క్వశ్చన్ చేయడం జరిగింది, కాలింగ్ అటెన్షన్‌లో మెన్షన్ చేయడం జరిగింది. కానీ ఇంకా ఒక కొలిక్కి రాలేదు. అంతేకాకుండా హైదరాబాద్‌లో పార్థీ అనే కులంలో భర్త ఎస్.సి., భార్య ఎస్.టి. ఇదేమిటో అర్థం కావడం లేదు. మీరు ఏ విధంగా కులాలవి నిర్వచిస్తున్నారో అర్థం కావడం లేదు. బి.సి.లలో కమ్మరి, కుమ్మరి, నేత, గీత తదితర ఐదుగు వర్గాల ప్రజలు ఉన్నారు. వారి గురించి కూడా సరిగా ఆలోచించడం లేదు. ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు దోభీఘాట్‌ల గురించి మాట్లాడారు. ఈనాడు రాష్ట్రంలో 44 లక్షల మంది రజకులు ఉన్నారు. ఒక్కో గ్రామంలో ఒక్కో దోభీఘాట్ అయినా ఏర్పాటు చేశారా? దోభీఘాట్‌లు ఏర్పాటు చేయడంలో విఫలం అయినారు. దోభీఘాట్‌ల కోసం ఎలక్ట్రిసిటీ కనెక్షన్ గురించి అప్లికేషన్ పెట్టుకొంటే అది స్మాల్ స్కేల్ ఇండస్ట్రీగా ప్రభుత్వం చెపుతున్నారు. ఈనాడు కనెక్షన్ ఇవ్వాలంటే 50 వేల రూపాయలు ఖర్చు అవుతోంది. అగ్రికల్చర్ కనెక్షన్స్ ఇచ్చిన మాదిరిగానే ఎలక్ట్రిసిటీ బోర్డు వారు అమెండ్‌మెంట్ తీసుకువచ్చి, ఈ కనెక్షన్ ఇవ్వండి అంటే మీరు చేయరు. శ్రీ ఎన్.టి. రామారావు గారు ఉన్నప్పుడు దోభీఘాట్‌లకు ఉచితంగా కరెంటు కనెక్షన్స్ ఇస్తామని అన్నారు. కానీ ఆ హామీ ఎలక్ట్రిసిటీ బోర్డుకి వెళ్లలేదు. దీనికి సంబంధించిన రూల్స్ కానీ, జి.ఓ. కానీ రూపొందించలేదు. దీనివల్ల దోభీఘాట్‌ల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. అంతేకాదు అవమానకరమైన విషయం ఏమంటే రజకులు దోభీఘాట్ కావాలని ఎం.ఎల్.ఎ.లకు అప్లికేషన్ ఇస్తే అయన దానిపై

ఎన్‌డార్స్ చేసి ఎం.డి.ఓ.కి పంపితే ఆయన, ఆయన క్రింది అధికారులు పరిశీలించి దానిని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారికి పంపిస్తారు. వారు అక్కడ నుంచి జిల్లా కలెక్టర్‌కి పంపిస్తారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి తెలుగుతల్లి విగ్రహం ప్రక్కనున్న సచివాలయంలోని సాంఘిక సంక్షేమ శాఖకు చేరుతుంది. అక్కడ ఉన్న వారు రంగు రంగు వ్రాతలతో ఎండార్స్ చేసి సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్‌కి పంపిస్తారు. అక్కడ వారు పరిశీలించి ప్రిన్సిపాల్ సెక్రెటరీ, సాంఘిక సంక్షేమ శాఖ వారికి పంపితే ఆయన దానిని మంత్రి గార్కి పంపడం జరుగుతుంది. ఈలోపు మంత్రిగారు మారవచ్చు. ప్రభుత్వం మారవచ్చు. అదృష్టవశాత్తు ఏదో ఒక మంత్రి ఉంటారు. చివరగా మంత్రి గారు ఎండార్స్ చేయవచ్చు. తిరిగి అది ఏదైతే ప్రాసెస్‌లో పైకి పంపబడిందో అదే ప్రాసెస్‌లో తిరిగి ఎం.డి.ఓ. దగ్గరకు చేరుతుంది. ఆ ఎం.డి.ఓ. గారు ప్రజల వద్దకు పాలన పేరిట-ఇచ్చిన అప్లికేషన్‌ను ఆ సంబంధితుల దగ్గరకు తెచ్చి నీవు ఇచ్చిన అప్లికేషన్ హైదరాబాద్‌కి వెళ్లి వచ్చిందనీ ప్రస్తుతం మా దగ్గర నిధులు లేవు కాబట్టి దోభీఘాట్ తీసుకోడానికి వీలు లేదని అంటారు. ఈ అప్లికేషన్ సెక్రెటరీ వరకు వెళ్లిరావడానికి దాదాపు 5లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. 50 వేల రూపాయలు దోభీఘాట్‌కి లేవనడానికి 5 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ఈ 50 లక్షల రూపాయలు వెచ్చించి దోభీఘాట్ నిర్మించి ఇవ్వలేకపోతున్నారు. మీరు గ్రామాల గురించి ఆలోచించండి. స్వచ్ఛంద సంస్థల గురించి ఆలోచించండి. ఫైనాన్స్ కంపెనీల వారు ఉంటున్నారు. బ్యాంకర్స్ ఉన్నారు. ఈనాడు క్రెడిట్ డిపాజిట్ రేషియో ఎవరూ మేనేజ్ చేయడం లేదు. ఈ ప్రభుత్వం దివాళా తీసింది కానీ ప్రజలు దివాళా తీయలేదు. మీరు డిస్ట్రిక్ట్ కలెక్టర్‌తో మీటింగ్ పెట్టండి. గ్రామాలలో బ్యాంకర్స్‌తో చర్చించి దోభీఘాట్‌లు పెట్టండి. స్వచ్ఛంద సంస్థలతో, ఫైనాన్స్ కంపెనీలతో చెప్పండి. అలా చర్చించి ఏర్పాటు చేయవచ్చు. కానీ మీరు ఎంతసేపూ మీ అధికారం గురించి అసమ్మతి గురించి మాత్రమే ఆలోచిస్తారు. ప్రజలకు కావలసిన ఈ కార్యక్రమాల గురించి ఆలోచించే ప్రశ్నే లేదు. దాని గురించి ఒక ఊహ లేదు, ప్రణాళిక లేదు.ఈనాడు దోభీఘాట్ అప్లికేషన్

6.20 సా.

మారుమూల గ్రామం నుంచి హైదరాబాదు వచ్చి, అక్కడి నుంచి తిరిగి గ్రామానికి చేరేలోగా 6 మాసాలు ఏర్‌కండిషన్ గదిలో వుండే పరిస్థితి వుంది. ఆది లేకుండా 50 వేల రూపాయలు యివ్వరు. కమ్మరి, కుమ్మరి, నేత, గీత, చేనేత, వడ్రంగి వంటి వారు ప్రభుత్వ పాలిటెక్నిక్స్‌లో ట్రైనింగ్ కాలేరు. ఈనాడు వ్యవసాయదారుడు నాగలి కర్రు కావాలంటే ఈనాడు టాటా నాగలి కావాలంటున్నారు. అలాగే మన కమ్మరి, కుమ్మరి, విశ్వ బ్రాహ్మణులు చేసుకునే వృత్తులలో వారిని ప్రభుత్వం వారు, పోలీసులు పీడిస్తున్నారు. అతని వృత్తిని మెరుగుపరచే విధంగా ప్రయత్నించకుండా సర్వనాశనం చేస్తున్నారు. బంగారు, వెండి నగలు తయారు చేసే విశ్వ బ్రాహ్మణుల విషయంలో కూడా నేడు మన దేశంలో 100ల కేజీల బంగారు, వెండి వుంది. వాటితో విశ్వ బ్రాహ్మణులు వుస్తెలు నుండి వివిధ రకాల నగలు చేస్తున్నారు. చాలామంది ఈ వృత్తిలోనే ఆధారపడి బ్రతుకు తున్నారు. ప్రభుత్వం వారిని ప్రోత్సహించకుండా బాధపెట్టిన పరిస్థితులే ఎక్కువగా వున్నాయి. కొన్నిసార్లు పోలీసులు అరెస్టుచేసి నానావిధాలుగా హరాజ్ చేస్తున్నారు.

ఇకపోతే వడ్రంగుల విషయంలో చూస్తే, నేడు మన వడ్రంగులు పెండ్లి పీటలు వంటివి చేస్తున్నారు. నా నియోజకవర్గంలో 100 కుటుంబాల వారు ఈ వృత్తిలో జీవిస్తున్నారు. మన బంజారా హిల్స్ వంటి చోట్ల కట్టడాలకు వడ్రంగం పని చేసిన వారు పల్లెల నుంచి వచ్చి చేసినవారే. పాలిటెక్నిక్స్‌లో నేర్చుకుని బయటకు వచ్చి పనిచేసిన వారు ఎవరూ లేరు. ఢిల్లీ కాలేజీల నుంచి వచ్చి చేసిన వారూ లేరు. వీళ్లు చేసిన పెండ్లి పీటలు వంటి వాటిని పల్లెలోనూ అక్కడ వడ్రంగులు తయారు చేసి వుంటే పోలీసులు వాటిని తీసుకుపోతున్నారు. పోనీలే అని అతను యింకోటి తయారుచేసేలోగా ఈలోపు మరో పోలీసు దానిని తీసుకోవడం యిలా జరుగుతోంది. ఈ విషయంలో రిప్రజెంటేషన్ కూడా యివ్వడం జరిగింది.

మన గ్రామీణ జీవితాల గురించి కారల్ మార్క్స్ లండన్‌లో వుండి ''దాస్ క్యాపిటల్'' అనే బుక్‌లో చక్కటి అవగాహనతో వ్రాయడం జరిగింది. అందులో అతను మన గ్రామీణులలోని సహజీవనం గురించి చక్కగా వివరించాడు. అయితే ఎక్కడో వున్న పరదేశస్తులు మన గ్రామీణుల గురించి ఆలోచించిన విధంగా మన దేశంలోని ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. కారల్ మార్క్స్ మన గ్రామీణుల సహజీవనాన్ని చక్కగా అర్థం చేసుకున్నాడు. మనం మాత్రం అర్థం చేసుకోవడం లేదు, వారికి ఎటువంటి సహాయం, సహకారం అందించడం లేదు. నేడు వ్యవసాయదారుడు నాగటి కర్రకు టాటా కర్ర కావాలని, టాటా చెప్పులు కావాలని అనుకుంటున్నారు. పదేపదే స్కాముల గూర్చి చెప్పుకుంటున్నాం. నరసింహారావు అనీ, పెద్ద పెద్ద స్కాముల గూర్చి ఆలోచిస్తున్నాము. పేదల గురించి ఆలోచించడం లేదు. వేలాది కోట్ల రూపాయల గూర్చి ఆలోచించడం, వాటిని నర్వనాశనం చేయడం చేస్తున్నాము. లీడ్ క్యాప్ గురించి, నేత, వడ్రంగుల గూర్చి ఆలోచించము. కనుక మనం ప్రణాళికానుగుణంగా వీరికి సహాయం అందించే విధంగా ప్రణాళికలు చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మనకు సమర్థవంతమైన ఐ.ఎ.ఎస్. అధికారులు వున్నారు. వాళ్లు యిచ్చే ఆలోచనల ద్వారా బడుగు బలహీనవర్గాల వారికి, వృత్తి కల్పించి సహాయ సహకారాలను అందించవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఇక ఇందులో బి.సి. వెల్ఫేర్ విషయంలో ఎంత ప్రగతి సాధించారన్న విషయం గూర్చి స్పష్టంగా చెప్పారు. ఈ రాష్ట్రంలో 1996-97 నాటికి 1.6.96 నాటికి నిర్మించదలచిన గృహాల సంఖ్య ఒక లక్ష 86వేల 553 అయితే 15.8.1996 నాటికి 39 వేల 636 మాత్రమే గృహాలను నిర్మించడం జరిగిందని తెలిపారు. అంటే స్పష్టంగా మేము సమర్థవంతంగా చేయలేకపోయాము. టార్గెట్ రీచ్ కాలేకపోయామని చెప్పడం జరిగింది. ఇకపోతే బి.సి, ఎస్.సి., ఎస్.టి.ల సంక్షేమం విషయంలో కూడా ఆశించినంత వెల్ఫేర్ సాధించలేదు.

మహిళా సంక్షేమానికి సంబంధించి చూసినట్లయితే మన జనాభాలో సామాజికంగా నగం మహిళలు వున్నారు. స్త్రీ, శిశు సంక్షేమ మంత్రిగారు ఈ విషయం వినాలి. ఫిమేల్ వర్కింగ్ ఫోర్స్ లెక్కలు చూసినట్లయితే, చాలా తక్కువగా వున్నారు. సాధారణంగా మన భారతదేశాన్ని చూసినప్పుడు ప్రపంచ దేశాల వారు శ్రీమతి ఇందిరాగాంధీని మహిళా ప్రధానిగా ఎరిగి వున్నారు, కనుక మన దేశంలో

స్వాతంత్ర్యానంతరం చాలా ఎక్కువ మంది మహిళలు విజ్ఞానవంతులు అని, చాలా అభివృద్ధిని సాధించారని అనుకుంటారు. కానీ ఆ ఆలోచన చాలా తప్పు. కేవలం కొంతమంది మాత్రమే మంత్రులుగాను, మరో విధంగాను పురుషులతో సమానంగా సహజీవనం సాగిస్తున్నారు.

మొత్తం విమెన్ ఫోర్స్‌ను గురించి చూసినట్లయితే చాలా తక్కువగా వుంది. 1901లో పురుషుల ఫోర్స్ 61.1 శాతం వుంటే, స్త్రీలు 31.1 శాతం వుంది. 1911లో మహిళలు 33.7 శాతంగాను, 1921లో 32.7 శాతం, 1941లో 27.6 శాతం, 1951లో 23.3 శాతం, 1961లో 23.3 శాతం, 1971లో 28 శాతం, 1981లో 14 శాతం వుంది. ఈ విధంగా ఈ ఆధునిక ప్రపంచంలో మహిళలకు చాలా తక్కువ అవకాశాలు వస్తున్నాయి. ఈమధ్య అందుకే రిజర్వేషను కావాలన్నారు. అది వచ్చిన తరువాత కూడా రాజకీయాలలో చూసినట్లయితే పురుషాధిక్యం కనపడుతున్నది. మహిళలను పైకి రానివ్వడం లేదు. మన శాసనసభలలో కూడా మంత్రులు కాకుండా చూస్తున్నారు. చాలా జాగ్రత్తలు పడుతున్నారు. మన ఈ ప్రభుత్వంలో చూసినట్లయితే చీకూ చింతాలేని సీతారామమ్మ గారు మంత్రిణి అయ్యారు తప్ప, క్యాబినెట్‌లో 10 శాతం కూడా మహిళా సభ్యులు లేరు. అరుణమ్మ, అన్నపూర్ణమ్మలను మంత్రులను చేస్తారని, మంత్రులు అవుతారని అనుకున్నాను. కానీ యిక్కడ మంత్రులను చేసే పరిస్థితి లేదు. ఇది పురుషాధిక్య సమాజానికి నిదర్శనం.

(అంతరాయం)

మనకు వున్న పరిస్థితులను గూర్చి చెపుతున్నాను. మొరార్జీ దేశాయ్ కమిటీ మహిళల గూర్చి వివరించింది. అయితే యిక్కడ మహిళలకు అధికారం వచ్చే ప్రసక్తి లేదు. అందులోనూ ఈ టి.డి.పి. ప్రభుత్వంలో ఖచ్చితంగా పురుషాధిక్యత కలిగి వుంది. ఈ ఆంధ్రప్రదేశ్‌లో పురుషాధిక్యం వుంది. మన శాసనసభను 1989లో చూసినట్లయితే 18 మంది శాసనసభ్యురాండ్రు వున్నారు. అదే ఈ శాసనసభలో 8 మంది మాత్రమే వున్నారు. 1901 నుంచీ మనం లెక్కలను చూసినట్లయితే మహిళలు సమాజంలో, శాసనసభలో, చట్టసభలలో మహిళా ప్రతినిధులు తక్కువగా వస్తున్నారు.1972లో 23 మంది మహిళా సభ్యులుంటే 1989లో 18 మంది మహిళా సభ్యులు ఉన్నారు. 1995 వచ్చేటప్పటికి 8 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు.ఇప్పుడు 3వ వంతుకు ఎందుకు వచ్చిందో మీరే ఆలోచించండి. 1994లో శ్రీ ఎన్.టి.రామారావు గారు స్త్రీలకు 7 స్థానాలు కేటాయించగా, కాంగ్రెస్ పార్టీ 18 స్థానాలు కేటాయించడం జరిగింది. సి.పి.ఎం. ఒక స్థానం కేటాయించింది. సి.పి.ఐ. ఒక్క స్థానం కూడా కేటాయించలేదు. నేను మిమ్మల్ని అనే ముందు నేను సవరించుకొనే మాట్లాడుతున్నాను. మేము 16 మంది మహిళలను నిలబెట్టాము, గెలవలేదు. అది వేరే సంగతి. 1994లో 49 మంది ఇండిపెండెంట్లు నిలబడ్డారు. మా ప్రతిపక్ష పార్టీలలో సి.పి.ఎం. తరపున శ్రీమతి భారతి గారు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీమతి రత్నకుమారి గారు ఉన్నారు. దీనికి సంబంధించి భవిష్యత్తులో అయినా దీనిని సవరించుకోవలసిన అవసరం ఉంది.

6.30 సా.

మహిళల పట్ల జరిగే అత్యాచారాలను, వరకట్న దురాచారాలను రూపుమాపడానికి చర్యలు తీసుకొంటున్నాము. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ వారు వెల్లడించినటువంటి ఆశ్చర్యకరమైన వాస్తవ పరిస్థితి చెబుతున్నాను. వారు ప్రకటించిన దానిని చూస్తే ప్రతి 54 నిముషములకు ఒక రేప్ జరుగుతున్నది. ప్రతి 7 నిముషములకు మహిళల పట్ల అత్యాచారాలు జరుగుతున్నాయి. ప్రతి 25 నిముషములకు ఒక అఘాయిత్యం జరుగుతున్నది. ప్రతి 102 నిముషములకు వరకట్నపు చావు జరుగుతున్నది అని వారి నివేదికలో ప్రకటించారు. బీజింగ్‌లో ఈ మధ్య జరిగినటువంటి మహిళా సదస్సులో భారతదేశంలో వరకట్నపు చావులు నీచాతి నీచంగా జరుగుతున్నాయి, వీటిని అరికట్టే నాధుడే లేడా అని హిల్లరీ క్లింటన్ చెప్పడం జరిగింది. వీటిని పెరగకుండా అడ్డుకోవడం కోసం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. 1996లో మన రాష్ట్రంలో వరకట్న చావులు 232 జరిగినాయి. ఎబేటింగ్ టు సూసైడ్ 426, హెరాస్‌మెంట్ 1637, మర్డర్సు 295, డి.పి. యాక్టు క్రింద 118, రేప్స్ 469, కిడ్నాప్ అండ్ అబడక్షన్ 416, మోడస్టీ 1549, రెండవ వివాహాలకు సంబంధించిన నేరాలు 380. నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పురుషునికన్నా స్త్రీ అత్యాచారానికి గురి అవుతున్నది. ఆమెపైన నేరాలు జరుగుతున్నాయి. స్త్రీలకు సమానంగా ఆస్తిలో హక్కు కల్పించాము. బైగామి మొదలైన వాటికి సంబంధించి చట్టాలు మనం సవరించుకొన్నాము. ఈ నేరాలను అరికట్టడానికి మనం ప్రయత్నం చేయాలి. 1990-93లో 20,538 మహిళలు వరకట్న చావులకు గురి అయినారు. మనకు న్యాయస్థానాలు వున్నాయి. స్త్రీ శిక్షాస్మృతి చట్టాలు ఉన్నాయి. మారుతున్న సమాజానికి అనుగుణంగా కొత్త చట్టాలను రూపొందిస్తున్నాము. అయినా కూడా మహిళల పట్ల అత్యాచారాలు పెరుగుతున్నాయి. మహిళల పట్ల జరిగే అత్యాచారాల కేసుల విచారణను బహిరంగంగా కాకుండా ''ప్రొసీడింగ్స్ ఇన్ కెమెరా'' అని చెప్పి సుప్రీం కోర్టు ఆదేశించింది. దేశ జనాభా 2.3 శాతం పెరుగుతూ వుంటే మహిళలపైన అత్యాచారాలు 6.4 శాతం పెరుగుతూ పోతున్నాయి. అభివృద్ధిలో లేము కాని మహిళలపైన అత్యాచారాలు చేయడంలో దేశంలో 4వ స్థానంలో ఉన్నాము. 1933 కన్నా అత్యాచారాల రేటు చూస్తే 16 శాతం ఈనాడు పెరిగింది. లెక్కలు మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యునిసెఫ్ రిపోర్టు మనం చూస్తే మహిళల పావులేషన్ రోజురోజుకు తరిగిపోతున్నది. ఈ రాష్ట్రంలో ఏ తల్లి అయితే ఆడబిడ్డ కంటుందని తెలుస్తుందో, ఆ తల్లి గర్భంలో ఉండగానే ఆడబిడ్డను వెతికి వేటాడి వెంటబడి చంపేటటువంటి పరిస్థితి ఉన్నది. మెసిన్‌డెటీన్ నివారించడానికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్నో సందర్భాలలో చెప్పాము. దీనికి సంబంధించిన చట్టాలు మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లలో ఉన్నాయి. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు డా. వెంకటేశ్వరరావు గారు ఇక్కడ వైద్య, ఆరోగ్య శాఖామాత్యులుగా ఉన్నప్పుడు మేము ప్రయివేటు బిల్లు తీసుకొస్తే ప్రభుత్వమే చట్టం తీసుకువస్తుందని చెప్పారు. దాని తరువాత ఈ శాసనసభలో ఎన్నో ప్రయివేటు బిల్లులు వచ్చాయి, చర్చలు జరిగాయి. మహిళల సంఖ్య తగ్గిపోవడానికి చావులే కారణం. ఇందుకోసం ఒక కాంప్రెహెన్సివ్ చట్టం తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ జి.అప్పల సూర్యనారాయణ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

1991 లెక్కల ప్రకారం 927 మంది మహిళలు ఉంటే 1000 మంది పురుషులు ఉన్నారు. ఎక్కువగా శిశు మరణాలు జరగడమే దీనికి కారణం. పౌష్టికాహారం పర్సంటేజి చూస్తే 51 శాతం లోపభూయిష్టమైన పోషకాహారం స్వీకరిస్తుంది ఈ రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ.

6.40 సా. అధ్యక్షా, యునిసెఫ్ గానీ, ప్రపంచ వ్యాపితంగా వున్న వివిధ మహిళా సంఘాలు గానీ ఒక విషయాన్ని చాలా స్పష్టంగా తేల్చి చెప్పాయి. సహజంగా ఆడకూతురు బలంగా పుడుతుంది. కాబట్టి పుట్టిన బిడ్డకు లోపభూయిష్టమైన ఆహారం ఇచ్చినా, సరైన మందులు ఇవ్వకపోయినా, ఆడబిడ్డ అని తల్లిదండ్రులు ఎంత వివక్షత చూపినా ప్రతుకుతోందంటే అందుకు కారణం పుట్టినప్పుడు సహజంగా బలంగా వుట్టడం వల్లే తప్ప వేరే కాదని మనవి చేస్తున్నాను. లెక్కల ప్రకారం 71 పర్సెంట్ అమ్మాయిలకు పోషకాహారం దొరకడం లేదు, వారికి బాగానే పోషకాహారం దొరుకుతోందని చెప్పడం జరిగింది. ఆడబిడ్డ అయితే తల్లిదండ్రులు కూడా వివక్షత చూపుతున్నారు. ఎందుకంటే సమాజంలో వున్న ప్రభావం తల్లిదండ్రుల మీద కూడా వడుతుంది కాబట్టి మగవాడిని ఏవిధంగా చూస్తున్నారో ఆడబిడ్డను ఆవిధంగా చూడడం లేదని చాలా స్పష్టంగా అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈనాడు రాష్ట్రంలో లక్షలాది మంది వితంతువులు ఉన్నారు, వారికి సరైన కార్యక్రమం తీసుకోవడం లేదు. మన ఆంధ్ర రాష్ట్రంలోని వితంతువులలో 65.2 శాతం నిరక్షరాస్యత ఉందని మనవి చేస్తున్నాను.

ఇక రిజర్వేషన్ విషయానికి వస్తే రాష్ట్రంలో ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. ఉద్యోగాలలో గానీ, పంచాయతీరాజ్ వ్యవస్థలో గానీ మహిళలకు 30 శాతం రిజర్వేషన్ ఉంది. రాజకీయపరంగా ఈ విధమైన రిజర్వేషన్స్‌ను తెచ్చుకొన్నాం. మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్ వుందని చెపుతున్నారు కాని దానిని అమలు చేసేందుకు ఏ జి.ఓ. ఉందో ఒకసారి గౌరవ స్పీకర్ గారి ముందు ఉంచమని మనవి చేస్తున్నాను. మీరు ఆ విధంగా ఉంచలేరని గట్టి నమ్మకంతో చెపుతున్నారు. ఈ రిజర్వేషన్స్‌కు సంబంధించి 1984లో ఒక జి.ఓ. ఇచ్చారు, ప్రిఫరెన్షియల్ రిజర్వేషన్ 30 పర్సెంట్ అన్నారు. ఎన్.టి.ఆర్. గారి నేతృత్వంలో అది రావడం, తరువాత ఛాలెంజ్ కాబడడం, హైకోర్టులో గానీ, సుప్రీం కోర్టులో గానీ దానిని ఎన్నో విధాలుగా నిర్వచించారు. ఫలితంగా ఈ రాష్ట్రంలోని మహిళలు 1984 నుంచి 1995 వరకూ రిజర్వేషన్స్ పొందలేకపోయారు. 1995 అక్టోబర్ 6వ తారీఖునాడు జి.ఓ.ఎం.ఎస్. నెం. 928 జారీ చేశారు. ప్రివరెన్షియల్ రిజర్వేషన్ అంటే ఒక అమ్మాయికీ, అబ్బాయికీ ఈక్వల్ మార్క్స్ వచ్చినప్పుడు అమ్మాయికి ప్రిఫరెన్స్ ఇవ్వాలని ఈ జి.ఓ.ను జారీ చేయడం జరిగింది. ఆ తరువాత హైకోర్టు స్పష్టంగా ఒక ఆర్డరు ఇవ్వడం జరిగింది. ఆర్డరులోని లాస్ట్ పేజీలో వున్న అంశాలు చదువుతున్నాను.

In the light of the constitutional provisions if we look at Rule 22 (2), it is apparent that the rule does not make certain special provisions for the women as contemplated under Article 15, sub-clause III. Rule 22 (a) provides for preference being given to women

to the extent of 30% to the post while other things are being equal. This is clearly not a reservation for women in the normal sense of the terms. Reservation for women in the normal sence of the terms. Reservations normally implys a spearate quota which is reserved for a special category of persons. బి.సి.లకు, ఎస్.సి.లకు, ఎస్.టి.లకు అట్లాగే స్పెషల్ కేటగిరీ ఆఫ్ పర్సన్స్‌కు రిజర్వేషన్స్ కల్పించాం. స్పెషల్ కేటగిరీ ఆఫ్ పర్సన్స్‌లో స్త్రీలకు కూడా 30 పర్సెంట్ రిజర్వేషన్ ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పులో చాలా స్పష్టంగా పేర్కొనడం జరిగింది. దీనిని ఆసరాగా తీసుకొని అక్టోబర్ 6, 1995 నాడు జారీచేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం. 928 కూడా వివాదాస్పదంగా తయారైంది. ఈ 30 పర్సెంట్ రిజర్వేషన్‌పై ఎంతో మంది క్లోకు పోవడం జరిగింది. కోర్టుకు పోయిన తరువాత దానిని రకరకాలుగా ఇంటర్‌ప్రిట్ చేయడం జరిగింది. తత్ఫలితంగా ఇందులో క్లారిటీ లేక 700 పోస్టులు కాకతీయ యూనివర్సిటీలో ఫిలప్ కాలేదు, బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీలో 50 పోస్టులు, ఉస్మానియాలో 300 పోస్టులు ఫిలప్ కాలేదు. ఈ కాంట్రవర్సీ ఏమిటంటే మండల్ కమిషన్ కేసులో 1992 నవంబరు 16న రిజర్వేషన్స్ 50 పర్సెంట్‌కు మించకూడదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌లో పేర్కొనడం జరిగింది. ఇందిరా సహానీ వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేసులో ఆ రకంగా పేర్కొనడం జరిగింది కాబట్టి సుప్రీం కోర్టు ప్రిఫరెన్షియల్ రిజర్వేషన్స్‌కు సంబంధించి క్లారిఫికేషన్ ఇచ్చింది. మీకు తెలుసు, టోటల్ రిజర్వేషన్స్ 47.5 పర్సెంట్ ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు ఉంది. బి.సి.లకు 25 పర్సెంట్, ఎస్.సి.లకు 15 పర్సెంట్, ఎస్.టి.లకు 7.5 పర్సెంట్ ఉంది. వుమెన్‌కు ఇచ్చే 30 పర్సెంట్‌లో 15 పర్సెంట్ రిజర్వేషన్ అమాంగెస్ట్ రిజర్వేషన్ అనుకొన్నా లేక 15 పర్సెంట్ ఓవర్ అండ్ ఎబౌ ఇచ్చినా సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం 50 పర్సెంట్ క్రాస్ అవుతుంది. కాబట్టి దీని గురించి రాష్ట్ర ఆలోచించవలసిన అవసరం ఉంది. దీనిని అధిగమించాలంటే రిజర్వేషన్స్‌ను రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లోచేర్చాలి. By invoking Article 31 (b) of the constitution, the Government has to include in the IX Schedule. దీనిని గురించి ఒకసారైనా ఆలోచించారా? ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ గానీ, ఇతర ఆఫీసర్స్ గానీ ఆలోచించారా? పోస్టు ఫిలప్ కాకుంటే రిజర్వేషన్ ఏ విధంగా కల్పించినట్టు? ముఖ్యమంత్రి గారు చెప్పుతున్నారు, అందరూ చెపుతున్నారు. మేము 33.3 పర్సెంట్ రిజర్వేషన్ కల్పించామంటున్నారు. కాని మీరు ఒకసారి వెరిఫై చేసుకోండి, 1984 నుంచి 1995 వరకు ఇచ్చిన జడ్జిమెంట్స్ చూడండి. ఆర్టికల్ 31 (బి)కి అనుగుణంగా కర్ణాటకలో గాని, తమిళనాడులో గాని ఏ విధంగా రిజర్వేషన్ ఉందో చూడండి. ఈనాడు కర్ణాటకలో 69శాతం, తమిళనాడులో 73 శాతం రిజర్వేషన్ ఉంది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లోని ఆర్టికల్ 31 (బి) ఆధారంగా వారు ఈ విధంగా చేయగలుగుతున్నారు. కాని మనం ఆవిధంగా చేయలేదు. కేవలం ఓట్ల కోసం మహిళల గురించి మాట్లాడడం తప్ప ఈ పని మీరు చేయలేదు. 15 పర్సెంట్ అమాంగెస్ట్ రిజర్వ్‌డ్ కేటగిరీస్ కాకుండా ఓవర్ అండ్ ఎబౌ 15 పర్సెంట్ రిజర్వేషన్ మహిళలకు ఇచ్చినా మొత్తం రిజర్వేషన్ 62.5 పర్సెంటే అవుతుంది. కర్ణాటక, తమిళనాడులతో

పోల్చుకుంటే ఇది తక్కువ. అందువల్ల దీనిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి మహిళలకు హక్కు కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అంతేకాకుండా జాతీయాదాయాన్ని లెక్క పెట్టినప్పుడు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో వున్న మానవ వనరుల అభివృద్ధి సంఘాలు జాతీయ ఆదాయాన్ని అంచనా వేస్తాయి. 1995, మానవ అభివృద్ధి నివేదికలో జాతీయాదాయాన్ని లెక్కవేస్తూ ఒక విషయం చెప్పారు. ప్రపంచవ్యాపితంగా మొత్తం ఈ ఆదాయం 23 లక్షల కోట్ల డాలర్లు. 130 దేశాలకు సంబంధించి వారు కేలిక్యులేట్ చేశారు. ఈ 23 లక్షల కోట్ల డాలర్లను ఇండియన్ కరెన్సీల్లోకి మారిస్తే 7 కోట్ల రూపాయలు అవుతుంది.

ఛైర్మన్:- కంక్లూడ్ చేయండి...

Sri Ch. Vidyasagar Rao:- Human resources development under the control of United Nation's report for the year 1995. మీరు వుదయం నుంచి ఎంతో టైం వేస్ట్ చేశారు, నేను సజెషన్స్ ఇస్తున్నాను. ఇది మహిళలకు సంబంధించి కాబట్టి చెపుతున్నా, లేకుంటే చెప్పేవాడిని కాదు. మొత్తం 130 దేశాలలో ఆదాయాన్ని లెక్కవేసి 23 లక్షల కోట్ల డాలర్లు అన్నారు, దానిని ఇండియన్ కరెన్సీలోకి మారిస్తే 7 కోట్ల రూపాయలు అవుతుంది. ఇందులో మహిళల ఉచిత సేవల ఆదాయం ఎంతో కూడా కాలిక్యులేట్ చేశారు. నేను గౌరవనీయులైన సీతాదేవికి మనవి చేసేది మీరు కూడా కాలిక్యులేట్ చేయండి. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో వున్న మహిళలు, వారు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు అయినా, ఐ.పి.ఎస్. ఆఫీసర్లు అయినా అందరూ వివక్షతకు గురి అవుతున్నారు. కొందరు కోర్టుకు పోయారు, భర్తలు జరిపే అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. నేను మనవి చేసేది మీరు కూడా ఆంధ్ర రాష్ట్రంలో మహిళల ఉచిత సేవలకు సంబంధించిన ఒక నివేదికను తయారుచేయండి. మీరు తయారు చేయకపోతే మళ్లీ మేము చెపుతాం. 130 దేశాలలో మహిళల సేవల ఖరీదు 11 లక్షల కోట్ల డాలర్లుగా వారు కాలిక్యులేట్ చేశారు.

6.50 సా. మహిళల సేవలంటే వంట వండడం, ఇల్లు ఊడవడం, పిల్లలను సాకడం ఎన్నో చేస్తున్నారు. గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో భర్తతో బాటు పని చేయడానికి పోతూ ఇంటికి వచ్చి మళ్లీ అన్నం వండడం, భర్త త్రాగి వచ్చి తన్నితే పడడం ఇవన్నీ ఉన్నాయి.

(అంతరాయం)

It may not be our individual problem, but it is a general problem. I am highlighting it. ఐ యామ్ కన్‌క్లూడింగ్. ఈ మహిళలు చేసే ఉచిత సేవలు 11 లక్షల క్రోట్ల డాలర్లని నిర్ణయించిందంటే మన డబ్బులో 143 లక్షల కోట్ల రూపాయలు. 130 దేశాలలో చూస్తే 99వ స్థానం ఉంది మన దేశం. లక్షల కోట్ల రూపాయల ఉచిత సేవలు ఇక్కడ పురుషులు మహిళల నుంచి స్వీకరిస్తున్నారు.

శ్రీ ఆర్.చంద్రశేఖరరెడ్డి:- మన రాష్ట్రంలో ఎంత ఉంది సర్?

శ్రీ సిహెచ్.విద్యాసాగరరావు:- మన రాష్ట్రం గురించి మీరు కాలిక్యులేట్ చేయాలి. మీరు చెబితే మళ్లీ మేము చెబుతాము. ఐక్యరాజ్య సమితి ఇచ్చిన మానవాభివృద్ధి నివేదికలో చెప్పడం జరిగింది. మన భారతదేశానికి సంబంధించి 99వ స్థానంలో ఉన్నారని అన్నారు. 11 లక్షల కోట్ల డాలర్లు ఈ పురుషులు దోచుకుంటున్నారని చెప్పారు. మన ఆంధ్ర దేశంలో పురుషులు ఏ మేరకు దోచుకుంటున్నారో లెక్కలు ప్రభుత్వం చేయాలి, మంత్రిగారు చేయాలి. కాబట్టి దానికి అనుగుణంగా సీతారామమ్మ గారు వెట్టి చాకిరీ అన్నిటిని పరిగణనలోకి తీసుకుని మహిళా సంక్షేమ స్త్రీ సంక్షేమానికి విస్తృతమైన కోట్లాది రూపాయలు బడ్జెట్‌లో కేటాయించవలసిన అవసరం వుంది. మహిళలు ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురవుతున్నారు. కాబట్టి ఇది అవసరం. దీనిమీద కాలిక్యులేట్ చేయాలి. ఈ ఆలోచనతో ఉండాలి. డబ్బు లేకపోయినా దీనికి అనుగుణంగా చట్టం తీసుకు రావాలని ప్రభుత్వాన్ని మంత్రి గారిని కోరుతున్నాను. నన్ను డిస్టర్బ్ చేసినా ఇంత సమయాన్ని ఇచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్: -భారతి గారూ మీరు బ్రీఫ్‌గా కంప్లీట్ చేయండి.

శ్రీమతి పి.భారతి: అధ్యక్షా, స్త్రీ శిశు సంక్షేమం, ట్రైబల్ వెల్ఫేర్ డిమాండ్ల మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ముందుగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. స్త్రీ శిశు సంక్షేమ డిమాండ్ మీద మాట్లాడబోయే ముందు మన రాష్ట్రంలో మొట్టమొదటగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు స్త్రీ శిశు సంక్షేమం కొరకు, శిశు మరణాలను అరికట్టడానికి ప్రవేశపెట్టిన డిమాండ్ పట్ల మన ఆంధ్రప్రదేశ్ మహిళాసంఘం మార్క్సిస్ట్‌పార్టీ తరఫున, నా తరఫున కూడా మొట్టమొదటగా తమరి ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్వతంత్రం సాధించే రోజులలో, స్వతంత్రం అనంతరం భారత పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదిస్తామని చెప్పి వాగ్దానంచేయడం జరిగింది. అలాగే మన రాజ్యాంగంలో కూడా రూపొందించుకున్నాము. ఇప్పుడు గౌరవసభ్యులు, సోదరులు విద్యాసాగరరావు గారు చాలా విషయాలు స్త్రీల గురించి వివరించి మాకంటే ఎక్కువగా తెలియజేశారు. వారికి కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కాని వారి రాజకీయ వాదనలు మాత్రం పూర్తి విరుద్ధంగా ఉన్నాయి కాబట్టి క్షమించమని కోరుతున్నాను. అందుకని ఈ స్త్రీ శిశు సంక్షేమం-సంక్షేమం అనే దాని కంటే సంక్షోభంలో ఉన్నది అంటే బాగుంటుంది. దీనికి ఒకటే ఉదాహరణ - ఒక కవి చెప్పినట్లు - ఆకాశంలో నగం మాది, సమాజంలో నగం మేము, కాని ప్రతి దానికి అసమానత కొట్టవచ్చినట్లు కనిపిస్తున్నది. ఇక్కడ కూడా విధాన సభలో మేము మాట్లాడేటప్పుడు ఎప్పుడైనా అవకాశం అడిగినా ఇవ్వరు. ఇప్పుడు కూడా ప్రధానమైన డిమాండ్ మీద మాట్లాడడానికి ఆంక్షలు పెడుతున్నారు. గంటలు గంటలు మాట్లాడడానికి టైం వారికి ఇస్తున్నారు. అవసరమైన విషయాలు సభ దృష్టికి తీసుకురావడానికి మాకు మాత్రం టైం నిబంధనలు పెడుతున్నారు. అందుకని...

చైర్మన్:- అన్నిట్లో మీరు మాట్లాడుతున్నారు. తమకు అన్నిటికి అవకాశం

ఇస్తున్నారు.

శ్రీమతి పి. భారతి:- స్త్రీ శిశు సంక్షేమం గురించి ఈ డిమాండ్లలో అనేక పేర్లతో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టినట్లు లెక్కలు చూపించారు. పేరు మార్పు తప్ప ఆచరణలో అన్ని ఒక్కటే. బాల్వాడీలలో 3 నుంచి 6 సంవత్సరాల వయసు వారు, క్రెచ్‌లలో 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలు అన్నారు. నాకు అసలు అర్థం కాలేదు. క్రెచ్ అంటే నాకు తెలిసినంత వరకు తెలుగులో ఉయ్యాల కేంద్రాలు అని. ఈ ఉయ్యాల కేంద్రాలలో 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలను వేస్తే వడుకుంటారా? వారు చెప్పిన మాట వింటుంటే ఎలా వ్రాశారో అర్థం కాలేదు. మంత్రిగారు మాట్లాడేటప్పుడు చెప్పవలసిన అవసరం ఉంది.

బాల్వాడీలు, బాల సదనాలు అలాగే స్త్రీ సదనాలు ఇలాంటి పేర్లేవో ఉన్నాయి. అందరూ ఒక వయసు వారే. అన్నిట్లోనూ 3 నుంచి 6 సంవత్సరాల లోపు వారే. ఫలహారం, విద్య, వైద్యం, భోజన సదుపాయాలు ఇవన్నీ సమకూరుస్తున్నామని వ్రాయడం జరిగింది. వీటి అన్నిటికి కలిపి రోజుకు ఒక్క రూపాయి పిల్ల ఒక్కింటికి అంటే భోజన ఫలహారాలు, వీటితో బాటు ఉచిత వైద్య విధానం, ఉచితంగా నృత్యం, కళారూపాలు నేర్పిస్తున్నామని వ్రాయడం జరిగింది. అందుచేత ఇవన్నీ కూడా మహిళలకు మాత్రం చాలా వినసొంపుగా, చూడసొంపుగా ఉన్నాయి. ఆచరణలో మాత్రం ఇవన్నీ కరక్టు కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అలాగే క్రెచ్‌లు 46 ఉన్నాయి. అంటే ఇవి విహార క్రెచ్‌లు. ఎక్కడ పని ఉంటే అక్కడకు వెళ్లి వారి బిడ్డలను చూసేవి. వాళ్లు రాసింది అది. సంచార క్రెచ్‌లు నిజంగా ఎక్కడైనా ఉంటే - మా గుంటూరు దగ్గర పేరేచర్ల దగ్గర కొండరాళ్లు కొట్టేవారు వేల మంది జీవనోపాధి పొందుతున్నారు. నేను అనేక సందర్భాలలో అక్కడకు వెళ్లి చూడడం జరిగింది. జిల్లా పరిషత్ మీటింగులలో ప్రస్తావన తెచ్చాను. ఆ సందర్భంలో ఒక క్రెచ్ ఉందని చెప్పారు. పేరేచర్లలో లేదు. ఆ బిడ్డలు వారితో బాటు దుమ్ము, ధూళి ఆహారం కంటే ఎక్కువ మింగుతూ ఉంటారు. బిడ్డలను వడుకోబెట్టుకోవడానికి చెట్టు నీడ కూడా ఉండదు. కొండ వక్కన బిడ్డలను వడుకోబెట్టుకుంటారు రాళ్లు కొట్టే మహిళలు. ఈ రకంగా ఉన్నాయంటే ఆటువంటి ప్రాధాన్యత కలిగిన చోట ఉండాలి. ఎక్కడున్నాయి ఈ ఉయ్యాల కేంద్రాలు. అలాగే ఇవ్వాళ స్త్రీలు అన్ని రంగాలలో పని చేస్తున్నారు. ఇప్పుడు విద్యాసాగరరావు గారు చెప్పినట్లు వ్యవసాయంలోను, పరిశ్రమలలోను, మిల్లుల్లోను రాత్రనక పగలనక పని చేస్తున్నారు. నైట్ డ్యూటీస్ మహిళలు చేయకూడదని చట్టం ఉంది. రాత్రిపూట కూడా మహిళలు, బాలబాలికలు పని చేస్తున్నారు. ఒక ఉదాహరణ - గత ఆగస్టులో ట్రైన్ యాక్సిడెంట్‌లో చనిపోయిన వారు సామూహికంగా 14 మంది చనిపోయిన సంఘటన సాయంకాలం ఫ్యాక్టరీకి తరలిస్తుంటే 6 గంటలకు రైల్వే యాక్సిడెంట్‌లో చనిపోయిన సంఘటన గమనించినప్పుడైనా సరే చట్టాలను వకడ్బందీగా అమలు జరువుదామన్న స్పృహ పాలక వర్గాలకు ఉండడం లేదు.

అలాగే స్త్రీ సదనాలున్నాయి. ఈ సదనాలలో దత్తత స్వీకారం నుంచి వీరు బాధ్యత వహిస్తారు. బిడ్డలు లేని వారికి పెంచుకోవడానికి ఇస్తామని చెప్పారు.

ఎంతమందికి ఇచ్చారు? ఎన్నిచోట్ల ఇచ్చారు? ఏ విధంగా పెరుగుతున్నారు? దత్తత తీసుకున్న తరువాత భద్రంగా పెరుగుతున్న బిడ్డలు ఎంతమంది ఉన్నారు మన రాష్ట్రంలో? మహిళా సంక్షేమ సదనాలున్నాయి. ఈ మహిళా సంక్షేమ సదనాలు అన్నవి మహిళలు సమాజంలో మోసగించబడి లేకపోతే భర్తలు లేక, ఎవరూ దిక్కు లేక ఉన్న మహిళలకు రక్షణ కల్పించే అనేక చేతివృత్తులు కల్పించి వారికి జీవనోపాధి కల్పిస్తున్నామని ఇక్కడ చెప్పుకుంటున్నాము. ఆ జీవనోపాధిని ఏ విధంగా కలుగ జేస్తున్నారు? ఒక మహిళా ప్రాంగణం గుంటూరులో ఉంది. దీనిలో సంవత్సరానికి 10, 15 మంది ఉండి వారికి నేర్పిస్తున్నది రొట్టెలు తయారు చేయడం, అగరబత్తీలు తయారు చేయడం, బుక్ బైండింగ్ ట్రైనింగ్ ఇస్తున్నారు. ఇంతటితో మొత్తం సమస్య పరిష్కారం అవుతుందా? దిక్కు లేని మహిళలకు ఆ రకంగా ఉపాధి కల్పించామన్నది పరిపుష్టిగా లేదు.

7.00 రా. అలాగే వృద్ధుల సదనాలున్నాయి. వృద్ధుల మహిళా సదనాలు ఆసి చెబుతున్నారు. అది హైదరాబాదులో ఒక్కటే ఉంది. మహిళా కమిటీ తరపున మేము అక్కడికి వెళ్లాము. ఇంకొకటి చిత్తూరులో ఉంది. ఈ సదనాలలో 10, 15, 20 మంది ఉండవచ్చు కాని వారికి జీవితం పట్ల ఆసక్తి కలిగించి ఆఖరి రోజులలో సంతోషదాయకంగా బ్రతికే ఏర్పాట్లు అక్కడ ఏమీ లేవు. వారు కూడా ఓపిక ఉన్నంతవరకూ పనిచేసి బ్రతుకుతున్నారు. అక్కడ భోజనం పెడుతున్నారు. రక్షణ కల్పిస్తున్నారు. అంతవరకూ మాత్రం ఉంది. ప్రతి జిల్లాలో ఇవి ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా రెండు సదనాలు ఉంటే పరిష్కారం కాదు. 30, 40 మంది ఒక్కోదానిలో ఉన్నారు. ఈ దేశంలో చాలామంది నిరాదరణకు గురయ్యి, కుటుంబాలు జరగక, వృద్ధులైపోయిన తల్లిదండ్రులు కొడుకులు, కూతుళ్లు, కోడళ్లు ద్వారా నిరాదరణ పొందుతున్న స్త్రీలే కాదు, పురుషులు కూడా ఉన్నారు.

అందుకని ఇవి వృద్ధ స్త్రీ సదనాలు అనకుండా ''వృద్ధ సదనాలు'' అని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆ రకంగా ఏర్పాటు చేసేట్లయితే వృద్ధులకు న్యాయం జరుగుతుంది. పురుషులు కూడా నిరాదరణకు గురయిన వారు చాలా మంది ఉన్నారు. మన దేశంలో మన ఆంధ్ర రాష్ట్రంలో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ఉంది. ఈ ఐ.సి.డి.ఎస్. ద్వారా కోట్లాది రూపాయలు సెంట్రల్ గవర్నమెంట్ ఖర్చు పెడుతున్నది. కాని వారికి ఇస్తున్నది. నామమాత్రమే. వీరితో ఎక్కువ శ్రమ తీసుకుంటున్నాము. ఇన్ని రకాల బాల సదనాలు, బాల్వాడీలు, స్త్రీ శిశు సంక్షేమ సదనాలు వీటి అన్నిటి బదులు దాంతో కలిపేసి ఒకే రకమైన ప్రోగ్రామ్ పెట్టి ఆ రకంగా వధకాన్ని డబ్బుని దానికి కలిపి జోడించి ఖర్చు పెట్టండి. ఎలాగూ శ్రమ తీసుకుంటున్నాము. వారి శ్రమను ఉపయోగించుకుని ఆ రకంగా బాధ్య కలిగిన వారితో దీనిలో భాగాస్వాములను చేసి అన్నిటిని కలిపి ఒక రూపంగా పేద వారికి అందించేట్లు చేస్తే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఈ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టుల ద్వారా బిడ్డల సంరక్షణ కోసం పెడితే ఏదో కాస్త తిండి పెడుతున్నారు, పంపిస్తున్నారు. కొంతసేపు కూర్చోపెడుతున్నారు. వారికి ఇచ్చే వేతనాలు నామమాత్రం. దాని కారణంగా దానికోసం ఎక్కువ టైం

తీసుకోవడం ఎక్కువ శ్రద్ధ వహించడం సాధ్యం కాదు. పట్టణ, గ్రామాలలో తరతమ తేడాలతో ఆ బిడ్డలను పగలు కూర్చుండబెట్టడానికి కాస్త ఆఫీసు వాతావరణం, స్కూలు లాంటివి నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు ఏమీ లేకుండా రు. 100లు 25లు అద్దెలతో మీరు ఈ సెంటర్స్ నిర్వహించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. దీనిలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టులు సక్రమంగా ఉపయోగించుకుని బాల బాలికల సంక్షేమం కోసం వీటిని వినియోగించుకోవాలని మనవి చేస్తున్నాను. మన దేశంలో మన రాష్ట్రంలో జాతిలో సగం మందిగా ఉన్న మహిళలు సమాజంలో ఎదుర్కొనే సమస్యలు ఆర్థికంగా ఎదుర్కునే సమస్యలు సాంఘికంగా అదే విధంగా అనేక సంఘ విద్రోహ శక్తుల ద్వారా వారిపై జరుగుతున్న దాడులు అన్యాయాలు నిన్నా, మొన్న కూడా చూశాము. వ్యవసాయ విశ్వ విద్యాలయంలో జరిగిన సంఘటన. అనూరాధ అనే స్టూడెంట్ నిండు జీవితం ఏ రకంగా బలి తీసుకున్నది. అందుకని ఆ రకంగా యువతులు, బాలికలు, వయసు మీరిన వారు ఈ సమాజంలో అనేక రూపాలుగా దాడులకు గురవుతున్నారు. దానికి సంబంధించి కట్టుదిట్టమైన చట్టాలను చేయడం మాత్రం జరగడం లేదు. ఉన్న చట్టాలలో అనేక లొసుగులున్నందువల్ల తప్పించుకుని బయటపడి తిరిగి పునరావృతం కావడం జరుగుతోంది. అందుచేత ఈ చట్టాలను సవరించవలసిన అవసరం ఉంది.

వరకట్న నిషేధం చట్టం ఉంది. చట్టం అలాగే ఉంది. దానిని ధిక్కరించి నిర్లక్ష్యం చేసి ఏ రకంగా వరకట్న బేరసారాలు జరుగుతున్నదీ మనం చూస్తున్నాం. వరకట్నం ఇచ్చిన తరువాత సరిపోలేదని అవసరం అయినప్పుడు మహిళలను వత్తిడులకు గురి చేస్తూ డబ్బు తీసుకురమ్మని వేధించడం, వెళ్ళగొట్టడం, వదిలేయడం, రెండవ పెళ్లి, మూడవ పెళ్లి చేసుకోవడం, ఇద్దరు, ముగ్గురు పిల్లలు పుట్టిన తరువాత కూడా భార్యను బిడ్డలను వదిలేయడం ఇలా లెక్కకు మిక్కుటంగా ఉన్నారు. వారిపై ఏ రకమైన కంట్రోలు లేదు. చట్టం నుండి తప్పించుకుంటున్నారు. పోలీసు స్టేషన్స్‌లో కంప్లయిట్ చేస్తున్నా, బిడ్డలున్నారు, చట్ట విరుద్ధంగా ఇంకో పెళ్లి చేసుకున్నాడని అరెస్టు చేయమని అంటే మళ్లీ పెళ్లి చేసుకున్నట్లుగా ఆధారాలు చూపించమని అడుగుతున్నారు. ఇటువంటి వాటికి ఆధారాలు తీసుకుని రమ్మంటే రిజిస్ట్రేషన్ ఉండదు: కనీసం గుళ్లో పెళ్లి చేసుకున్నా సరే రసీదు ఇవ్వడానికి పురోహితుడు సిద్ధపడడు. ఆడవారు ఈ రకంగా దగాపడుతున్నారు. ఉన్న చట్టాలను సవరించి కట్టుదిట్టమైన చట్టాలను ఏర్పాటు చేయకుండా మనం ఏదో కాయకల్ప చికిత్సల ద్వారా ఆవి ఇస్తున్నాము, ఇవి ఇస్తున్నామని దయాదాక్షిణ్యాలతో స్త్రీ జాతిని కాపాడాలంటే సాధ్యం కాదు. చట్టరూపంగా మాత్రమే ఇది అమలులోకి తీసుకురావాలి. చట్టాలను తీసుకొని వచ్చి ఆ రకంగా స్త్రీలు ఎదుర్కునే వీటిని కంట్రోలు చేయాలి.

ఈ సమాజంలో స్త్రీలు ఎదుర్కునే సమస్యల కోసం కట్టుదిట్టమైన చట్టాలను చేయాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా మనకు ఇక్కడ మహిళా స్త్రీ సంక్షేమ డిపార్ట్‌మెంట్ ఉంది. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ భవనంలో పెద్ద ఆఫీసు,

సిబ్బంది పకడ్బందీగా ఉన్నా దీన్ని పరిధిలో జరుగుతున్నది ఏమిటి? నాకు అర్థం కావడం లేదు. ఇదీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా దీని మీద ఒక ఎంక్వయిరీ వేశారు. వనజాక్షి అనే ఆఫీసర్ ద్వారా ఎంక్వయిరీ జరిపారు. మొత్తం అవినీతి పుట్ట అని నివేదిక సమర్పించింది. ఆ సందర్భంగా ప్రభుత్వం ఈ డిపార్టుమెంట్‌ను రద్దు చేయాలని ఆలోచన చేసింది. అయితే ఈ డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఆఫీసర్స్ మా దగ్గరకు వచ్చి ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘంగా మీరు బలవరచండి. ఈ మహిళలకున్న ఫెసిలిటీస్ లేకుండా చేస్తున్నారు. డిపార్టుమెంట్ రద్దు చేస్తామన్నారు. దీనిని నిలబెట్టడానికి మీరు కూడా సహకరించమని మా దగ్గరకు వచ్చి మాట్లాడారు. కాని ఇవ్వాళ ఆ డిపార్టుమెంట్ ఏమి చేస్తున్నది? మాకయితే అర్థం కావడం లేదు. మాకు గుంటూరులో వుమన్ వెల్ఫేర్ ఆఫీస్ ఉంది. ఆఫీసర్ ఉండరు. ఉన్నా వారు సరయిన జవాబు చెప్పరు. వారి దగ్గర ఏ రకమైన సమాచారం ఉండదు. వారికసలు కార్యక్రమం లేదు. ప్రభుత్వం ఇవ్వాళ కొన్ని కార్యక్రమాలు ప్రవేశపెట్టింది. పాడువు ఉద్యమం అని, పర్యావరణం, కుటుంబ నియంత్రణ, ఇటువంటి కార్యక్రమాలు మహిళల్లోకి వెళ్లి ప్రచారం చేసి చైతన్యం చేయడం కాని వుమన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి గ్రామ సేవికలు ఉన్నారు. వారికి ఆ రకమైన చైతన్యం లేదు. వారికి ఎందుకు వేతనాలు ఇస్తున్నాము? మేము ఒకవైపు 33 శాతం మహిళలకు ఉద్యోగాలు ఇవ్వమని చెబుతున్నాము. నిరర్థకంగా ఏ రకమైన కార్యక్రమాలులేని, ఏరకంగా మహిళలకు ఉపయోగపడని ఇటువంటి కార్యక్రమాలకు అరాచకంగా డబ్బు వృధా అవుతున్న వాటిని కంట్రోలు చేయాలని మనవి చేస్తున్నాను. ఈ మధ్య దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ భవనానికి వెళ్లాను. అక్కడ 10, 15 వెహికల్స్ విడివిడిగా పడేసి ఉన్నాయి. ఎందుకు ఈ రకంగా పడేసి పెట్టారంటే అవన్నీ రిపేర్‌లో ఉన్నాయన్నారు. అసలు ఆ సంస్థకు అన్ని వెహికల్స్ అవసరం ఉందా? అవసరం ఉంటే అన్నీ రిపేర్‌లో ఉంటే ఉపయోగపడకుండా ఉంటే ఎలా

7.10 ప్రా.

పని జరుగుతుంది? అసలు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అన్ని వెహికల్స్ అక్కడ నిరర్థకంగా పడి వున్నాయి. ఎన్ని వేల రూపాయలు, ఎన్ని లక్షల రూపాయల ఖరీదు అవుతాయండి? 15 లేదా 16 వరకు వ్యానులు, జీపులు అక్కడ పడి వున్నాయి. ఎందుకు అలా పడి వున్నాయని అడిగితే రిపేరీలో వున్నాయని చెప్పారు. ఎన్ని వెహికల్స్ ఆర్డర్‌లో వున్నాయని అడిగితే రెండు మాత్రమే వున్నాయని చెప్పారు. ఈ రకంగా డబ్బు దుర్వినియోగం అవుతూ వుంటే, ఆచరణలో నిజమైన బాధితులకు చాలా తక్కువగా ఉపయోగపడుతున్నాయి. ఈ రకంగా మనం చెప్పుకోడానికి, నివేదికలు సమర్పించుకోడానికి మాత్రమే ఉపయోగపడుతున్నది. ఎంతమాత్రం సరిచేయవలసిన బాధ్యత వున్నది?

కుటుంబ నియంత్రణ వధకం వున్నది. దీనిని ఆమలుజరిపే దానికి కూడా స్త్రీలనే బలి చేస్తున్నారు. ఇదే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గనుక పురుషులు చేయించుకున్నట్లయితే చాలా తేలికగా, ఎక్కువ శ్రమ, బాధ లేకుండా సరిపోతుంది. ప్రధానంగా వాళ్లలో ఎవేర్‌నెస్ పెంచాలి. కానీ అలా గాకుండా స్త్రీలనే బలి చేస్తున్నారు. ఏదో చీర ఇస్తామనో, స్టీల్ బిందె ఇస్తామనో లేకపోతే వంద రూపాయలు

ఇస్తామనో ఈ రకంగా ప్రేరేపించి స్త్రీలను బలి చేస్తున్నారు. పోషక ఆహారం లేక, రక్త హీనతతోటి ఈ రకమైన ఆపరేషన్లకు బలి అయి చనిపోతున్న సంఘటనలు కూడా అనేకం మేము చూస్తున్నాము. ఆ ఆపరేషన్‌లు సక్రమంగా జరగక, సరైన మందులు లేక, ఈ విధంగా స్త్రీలు బలి అయిపోతున్నారు. అందుకని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోడానికి పురుషులను కూడా ఎందుకు ప్రోత్సహించకూడదు? నేను మాట్లాడేది స్త్రీ, పురుషుల వ్యతిరేకత కోసం కాదు. సమాజంలో బలహీన వర్గాలు స్త్రీలు ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సరైన ఆహారం వుండడు. ధరలు పెరిగి, నిరుద్యోగం పెరిగి, దారిద్ర్యం పెరిగి స్త్రీ అష్టకష్టాలు అనుభవిస్తున్నది. కట్టుకోడానికి బట్ట వుండదు. రాత్రి ఉతికి ఆరవేసుకొని మరల పగలు కట్టుకొంటుంది. ఆ రకంగా దరిద్రం అనుభవిస్తున్న స్త్రీలకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాం అని చెబుతున్న మనం, వారికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాము. ఏమి ప్రయోజనం చేస్తున్నాము? ఈ రకంగా సామాజిక భారాన్ని భరిస్తున్న స్త్రీని చిన్నచూపు చూడడం అనేది అన్ని ప్రభుత్వాలలో, అన్ని కాలాలలోను జరుగుతున్నది. ఈ కాలంలో కూడా అందులో ఏమీ మినహాయింపు లేదని మనవి చేస్తున్నాను. ఇవాళ ఆధునిక యుగంలో ప్రయాణం చేస్తున్నాము. ఈ కంప్యూటర్ యుగంలో కూడా స్త్రీ ఇవాళ సెకెండరీగానే చూడబడుతున్నది. సమాజానికి అవసరం అయ్యే ఉత్పత్తులలో నాలుగింట మూడు వంతులు స్త్రీ శ్రమదానం జరుపుతున్నది. భర్తను సమయానికి ఉద్యోగానికి పంపించడంలో కానీ, వంట చేయడంలోకానీ, పాలాలకు కానీ, పరిశ్రమలకు కానీ వెళ్లి శ్రమ పడుతున్నది.

ఛైర్మన్:- 20 నిమిషాలు అయిపోయింది. అరుణ గారు మాట్లాడండి.

శ్రీమతి పి. భారతి:- అధ్యక్షా, నేను అవభ్యం ఏ ఏ పథకాలు ప్రవేశపెట్టింది. ఈ పథకాల ద్వారా నిరుపయోగం ఏమిటి, ఉపయోగం ఏమిటి అని మాత్రం చెప్పాను. నాకున్న అవగాహన, మాకు వున్న అనుభవాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం వున్నది. మేము మహిళల దగ్గరకు వెళ్లి వని చేస్తున్న వాళ్లం. స్త్రీల గురించి మాట్లాడుతున్నప్పుడు అవకాశం యివ్వకపోతే ఎలా?

(బెల్)

ఛైర్మన్:- సమయం అయిపోయింది. కోఆపరేట్ చేయండి.

శ్రీ జక్కా వెంకయ్య:- మహిళల గురించి మాట్లాడుతూ వుంటే బెల్ కొట్టకూడదు. ఇంకా వారిని ప్రోత్సహించాలి.

శ్రీమతి పి. భారతి:- స్త్రీ ఇవాళ అన్ని రకాల అసమానలతో బాటు, మూడు రకాల బాధలను ఎదుర్కొంటున్నది. స్త్రీ సామాజిక పౌరురాలుగాను, స్త్రీగాను, కార్మికురాలిగాను, మూడు రకాల బాధలను ఎదుర్కొంటున్నది. అందుకని స్త్రీలను ఒకసారి గమనించమని, స్త్రీలకు కేటాయించిన నిధులు చాలా నామమాత్రంగా వున్నాయని మనవి చేస్తున్నాను. ఈ నామమాత్రపు నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నాయి. దొడ్డిదారిన పోతున్నాయి. స్త్రీలకు ఉపయోగపడే విధంగా పథకాలు

రూపొందించాలని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా సమగ్ర వేతన చట్టం చేయమన్నాము. స్త్రీ, పురుషులు సమానమైన టైమ్‌లో పని చేస్తున్నారు. అలాంటప్పుడు సమాన వేతనం ఇవ్వడానికి ప్రభుత్వాలు ఎందుకు ముందుకు రావడం లేదు? ఈ సమాన వేతన చట్టం చేసినట్లయితే కార్మికులకు, అలాగే ప్రభుత్వం కొబ్బరున్న ఇట్టడుగు, బడుగు వర్గాలు, బలహీన వర్గాలు అందరికి ఉపయోగంగా వుంటుంది. అందుచేత ఆవరణ సాధ్యం అయిన వెంటనే సమగ్ర వేతన చట్టాన్ని ప్రవేశపెట్టమని నేను మనవి చేస్తున్నాను. నేను ప్రాక్టికల్‌గా చూసిన ఒక సంస్థను సభ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. వేసవి కాలంలో భూమి చాలా గట్టిపడి రాయిలాగా వుంటుంది. ఆ పరిస్థితులలో మట్టి పని, రోడ్డు పని చేసే స్త్రీలు బరువైన, బలమైన గడ్డపలుగులతో భూమిని పెల్లగిస్తూ వుంటే, ఇద్దరు పురుషులు ఆ మట్టిని మోసుకెడుతున్న సంఘటనలను మేము రోజూ చూస్తున్నాం. అంత భారమైన, బరువైన పని చేస్తున్న స్త్రీకి ఆ పురుషులతో పాటు సమానపాటు కూలి వుండదు. సగం కూలి మాత్రమే ఆమెకు ఇస్తారు. అందుకని అసమానతలను తొలగించే విధంగా సమగ్ర వేతన చట్టం చేయమని నేను మనవి చేస్తున్నాను. ఇవాళ తెలుగుదేశ ప్రభుత్వం స్త్రీలను గౌరవించి, గుర్తించి, విలువ ఇచ్చి, స్త్రీలకు ఇచ్చే స్థలాలు కానీ నివాస స్థలాలు కానీ, లేకపోతే ఎక్కడయినా ఇచ్చే సాగు భూమి కానీ ఇద్దరికి కలిపి జాయింట్ పట్టాలు ఇస్తూ వున్నారు. మేము చేసిన డిమాండ్ అదే. ఆచరణలోకి తీసుకువచ్చినది తెలుగుదేశ ప్రభుత్వం. అందుకని వారిని అభినందిస్తున్నాను. అదే విధంగా స్త్రీలకు ఆస్థిలో సమాన వాటా కావాలని మేము ఆందోళన చేస్తూ వుంటే స్వర్గీయ ఎన్.టి.రామారావు గారే ఆ చట్టాన్ని ఈ చట్ట సభలో పాస్ చేశారు. కానీ ఢిల్లీలో వున్న కేంద్ర ప్రభుత్వం దానిని ఆమోదించలేదు. త్రొక్కి పెట్టడం జరిగింది. అందుకని స్త్రీల కోసం, స్త్రీల ప్రయోజనాల కోసం కొన్ని అయినా చేసిందంటే, ఈ తెలుగుదేశ ప్రభుత్వం చేసిందనే దానిని మేము అంగీకరిస్తున్నాం. అదే విధంగా ఇవాళ 33 శాతం రిజర్వేషన్ అని చెబుతున్నారు. ఇవాళ టీచర్ పోస్టులు భర్తీ చేస్తాము అంటున్నారు. 30 వేల రూపాయలు ఇస్తే కానీ పోస్టు ఇవ్వడం లేదు. నేను వాస్తవంగా చెబుతున్నాను. రు. 30 వేలు, రు. 40 వేలు లేదా రు. 50 వేలు పెట్టి పోస్టు కొనుక్కొంటే తప్ప, వాళ్ల అర్హతకు తగినట్లుగా పోస్టు యివ్వడం లేదు. అదే స్త్రీలు ఆ విధంగా కొనుక్కోలేరు. స్త్రీలు అర్హులయిన వారు టీచర్ పోస్టులకు ప్రిఫేర్ అయితే సెలక్ట్ అయిన వాళ్లకు యివ్వకుండా పురుషులకే ఇస్తున్నారు.

(బెల్)

15 నిమిషాలు సమయం ఇవ్వవలసిన చోట, 10 నిమిషాలే ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:- అరుణగారు బ్రీఫ్‌గా మాట్లాడండి. సమయం తక్కువగా వున్నది.

శ్రీమతి పి.అరుణ (గజపతినగరం):- అధ్యక్షా, నేను ఇంకా మొదలే పెట్టలేదు. అప్పుడే బ్రీఫ్‌గా అంటే నేను ఏమి మాట్లాడుతాను. ఈరోజు సోషల్ వెల్ఫేర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ట్రయబల్ వెల్ఫేర్, హాండీక్యాప్డ్ డిమాండ్స్ అన్నిటిని కూడా నేను సమర్థిస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమరికి నా హృదయపూర్వక

ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి చాలా సమస్యలు వున్నాయి. ఈ సంస్థ చూడడానికి మాత్రమే చాలా పెద్దగా కనిపిస్తుంది. లోపాలు మాత్రం మనకు కనిపించవు. పిల్లలకు ఎన్నో రకాలుగా సదుపాయాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నెన్నో చేస్తున్నా సరే క్రింద వున్న ఉద్యోగులు మాత్రం పిల్లలకు అందనియ్యకుండా మధ్యలో గాడి పెట్టే పరిస్థితి ఏర్పడుతున్నది. హాస్టల్ బిల్డింగ్స్ విషయంలో కనీసం ఎప్పుడో 1984-85లో కట్టిన బిల్డింగ్స్ తప్పించి క్రొత్తగా బిల్డింగ్స్ లేవు. వాటికి కూడా కనీసం ఫండింగ్ లేని పరిస్థితి వున్నది. కరెంట్ విషయంలో బల్బులు లేని పరిస్థితి వున్నది. సోషల్ వెల్ఫేర్ కమిటీలో నేను మెంబర్‌గా వున్నప్పుడు చెప్పడం జరిగింది. ప్రతి హాస్టల్ బిల్డింగ్ గోడలు పెయింట్ వేయించమని, కరెంట్ వేయించమని చెప్పడం జరిగింది. దుస్తుల విషయం కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చిన లవసరం ఎంతయినా వున్నది. ఇక్కడ ఏమో పాలిస్టర్ ఇవ్వమంటున్నారు. కనీసం లవి ఒక్కసారి ఉతికే వరకే పట్టే లయ్యే పరిస్థితి వున్నది. అలాగే ట్రంకు పెట్టు శతలాచ్చాలో వున్నాయి. క్రొత్తగా తప్పించే పరిస్థితి లేదు.

7.20 రా.

సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను ఎన్నింటినో లభృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. ముఖ్యంగా పిల్లల విద్యా విషయంలో మాత్రం తగిన శ్రద్ధ చూపవలసిన అవసరం వున్నది. ఎందుకంటే, లాస్ట్ టైమ్ కంటె యీ సంవత్సరం హాస్టల్స్‌లో రిజల్ట్స్ చాలా తక్కువగా వచ్చాయి. 10వ తరగతి, 7వ తరగతిలలో చాలా తక్కువ పర్సెంటు వచ్చింది. అధ్యక్షా, కులాంతర వివాహం గురించి తెలియచేసుకుంటున్నాను. దీని గురించి మీకు తెలుసు. 3 వేల నుంచి 10 వేలకు పెంచారు. డబ్బు యిచ్చి చేతులు దులుపుకోవడం కాదు. సమస్య పరిష్కారం అయిపోయిందని చెప్పే దృష్టి కాకుండా ఇంకా ఎక్కువ సౌకర్యాలు కల్పించాలి. 10 వేలకు యీరోజు ఏమీ వచ్చే పరిస్థితి లేదు. కాని, వారికి లోన్ శాంక్షన్ చేసి, పిఎంఆర్‌వై కింద ఇద్దరికి హౌసింగ్ స్కీమును ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. బి.సి. వెల్ఫేర్ గురించి మీకు తెలియచేయాల్సిన అవసరం వున్నది. దీనిలో కూడా హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలున్నాయి. వాటిలో కూడా చాలా తక్కువ పర్సెంట్ వుంది. నా నియోజకవర్గంలో నా స్వంత గ్రామం అయిన దేవరాపల్లిలో సంచార జాతులకు చెందిన ఆశ్రమ పాఠశాల వున్నది. 5వ క్లాసు వరకు వున్నది. బొండపల్లి, గజపతినగరంలో గాని యిబ్బందికరమైన పరిస్థితులు వున్నాయి. దయ వుంచి, 5వ క్లాసు నుంచి 10 క్లాసుకు పెంచాలని సభాముఖంగా తెలియచేస్తున్నాను. వికలాంగుల గురించి తెలియచేయాల్సిన అవసరం వున్నది. వికలాంగుల గురించి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను రూపొందించింది కాని పెన్షన్ కార్యక్రమాలు వారికి లేవు. చాలా గ్రామాలలో వున్నారు. వికలాంగులు విధి వంచితులు. చాలా మంది తల్లిదండ్రులకు భారమై, ప్రతి ఒక్కరికి భారం అవుతున్నారు. వారికి కంవల్సరీగా విడివో, జె.ఇ., ఎండివోలు ప్రజల వద్దకు పరిపాలన కార్యక్రమంలో వారి ద్వారా కనీసం పెన్షన్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుచున్నాను. ఎందుకంటే, వారు స్కూలుకు రాలేని పరిస్థితి వున్నది. ద్విచక్ర వాహనాలు, సైకిల్ రిక్షాలు యిస్తున్నాము. అవి అందరికీ

అందుబాటులో వుండడం లేదు. పెద్ద తరహా ప్రజలు వుంటే, వారు తీసుకోవడం లేదు. పెన్షన్ కార్యక్రమం చేయాలి. ట్రైబల్ వెల్ఫేర్ వున్నది. నాకు కూడా భాగస్వామ్యం వుంది. ఆనందపూర్ మండలంలో వున్నాయి. కొన్ని కార్యక్రమాలు విశాఖపట్నం జిల్లాలో వున్నాయి. వాటిని నోచుకోలేని పరిస్థితి యీరోజు వున్నది. ప్రభుత్వం మాత్రం ఐటిడిఎ గ్రాంటు బ్రహ్మాండంగా యిచ్చినా అక్కడ మాత్రం చాలా మందికి ఎక్కడ ఏమీ లేని పరిస్థితి వున్నది. చెక్ డామ్‌లు మళ్లీ కొన్ని శాంక్షన్ అయ్యాయి. కానీ పేపర్లో డబ్బులు వచ్చినట్లు వర్క్ అయిపోయినట్లు, వాటర్ వచ్చినట్లు కనిపిస్తాయి. అక్కడ నేను వెళ్లి చూస్తే చెక్‌డామ్‌లు లేవు. మీ అందరికి తెలుసు. పంచాయతీరాజ్ రోజ్‌గార్ గ్రాంట్సు ఉన్నాయి. కనీసం వారు చేయడానికి అవకాశం లేదు. యీరోజు వైజాగ్ జిల్లాలో ప్రెసిడెంటు లేరు, చెక్ పవర్ లేదు. కనీసం అభివృద్ధికి కూడా నోచుకోలేని పరిస్థితి వున్నది. ఈరోజు జిల్లా పరిషత్ గ్రాంట్లు వస్తున్నాయి. రోడ్లు లాంటి అన్ని రకాల గ్రాంట్లు వస్తున్నాయి. అమలు జరగడం లేదని యీ సభలో తెలియచేయాల్సిన అవసరం వుంది. ఇంకొక విషయం, ఇరిగేషన్ బోర్‌వెల్స్ విషయంలో మీటింగ్‌కు నేను వెళ్లడం జరిగింది. కనీసం వర్క్ కంప్లీట్ అయిందా? ఎండివో, జె.ఇ. అధికారులు మీకు ఇచ్చారు. నేను స్వయంగా వెళ్లి చూసినపుడు నీరు లేదు ఏమీ లేదు. అక్కడ వుండే జె.ఇ. గారు చెప్పారు అన్ని కంప్లీట్ అయ్యాయని. నేను స్వయంగా వెళ్లడం జరిగింది. అక్కడ ఏమీ లేవు. ఇక్కడ మాత్రం పేపరు మీద అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి. గిరిజనుల గ్రామాల్లో మంచినీటి ఎద్దడి చాలా వుంది. ఇటుప్రక్కన వున్న వారికి మంచినీరు దొరకకుండా 4-5 కి.మీ. కడవతో నీరు తెచ్చుకునే పరిస్థితి వున్నది. రిగ్గు వేయాలంటే చాలా కష్టం. ఎటువంటి మంచినీటి సౌకర్యం లేకపోవడం వల్ల నానా రోగాలతో వున్నారు. వారికి రక్షణ పథకాలు ఏమైనా శాంక్షన్ చేస్తే బాగుంటుంది. చాలా గిరిజన గ్రామాలలో పేరుకు మాత్రం బోర్లు వేస్తున్నారు. లాబ్స్ టు లాండు విషయానికి వస్తే ఎప్పుడో ఇచ్చిన ఇనాం ల్యాండ్సు ఉన్నాయి. కాని అక్కడ సాగు చేస్తున్నవారు ఒకరు అయితే వట్టాదారు పాస్‌బుక్‌లు ఇంకొకరికి ఇస్తున్నారు. ఇంకొకరి పేరుమీద వున్నాయి. కంప్లయింట్ ఇచ్చాము, యాక్షన్ లేని పరిస్థితి యీరోజు వున్నది, ఆని యీ సభాముఖంగా మనవి చేస్తున్నాను. రైతుల అక్యుపేషన్‌లో వున్నది. ప్రత్యేకమైన ఎంక్వయిరీ చేయించి గిరిజన గ్రామాలలో ప్రాధాన్యత యివ్వాలని మంత్రిగారిని కోరుచున్నాను. వుమెన్ అండ్ వెల్ఫేర్ మినిస్టర్ గారు సమాధానం యిచ్చారు కాని-మన ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత 33 1/2 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు సదుద్దేశ్యంతో చేశారు. ఆచరణలో కొన్ని లోపాలు వున్నాయి కాదనడంలేదు. ప్రక్షాళన అన్నీ సక్రమంగా జరగాలంటే కష్టం. మహిళా ప్రాంగణాలలో ఎంతోమంది గృహిణులున్నారు. వారు తాత్కాలికంగా పనిలో వున్నారు. కమిటీ వెళ్లినపుడు రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. 3 సంవత్సరాల నుంచి 8 సంవత్సరాలు ఉద్యోగంలో వుండి కూడా రెగ్యులర్ కాకుండా ఆటు కనీసం బయటకి రాలేని పరిస్థితి వుంది. ఎంప్లాయిమెంటులో కూడా ఏజ్ బార్ అయిపోయే పరిస్థితి వున్నది. మంత్రిగారు రెగ్యులర్ చేయాలని, వుమెన్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో చాలా వేకెంట్ పోస్టులు వున్నాయి. ఆవన్నీ కూడా ఫిలప్ చేసి, రెగ్యులర్ చేస్తే బాగుంటుంది ఆని నా

సలహా అధ్యక్షా. మహిళా గృహం అనేది హెడ్ క్వార్టర్స్‌లో వున్నాయి. నా కోరిక ఏమిటంటే, జిల్లాకు ఒకటి చొప్పున పెట్టాల్సిన అవసరం వున్నదని సభాముఖంగా మనవి చేస్తున్నాను. అదేవిధంగా వుమెన్ ప్రొటెక్షన్ సెల్ వున్నది. దీనిలో కూడా ఎక్కడో శ్రీకాకుళంలో, విజయనగరంలో ఎక్కడ ఎవరికి ఏది జరిగినా హైదరాబాదుకు వచ్చి కంప్లయింట్ చేయాలంటే చాలా కష్టతరమైన పని అని తెలియచేసుకుంటున్నాను. కనీసం వీటిని మూడు, నాలుగు జిల్లాలకు కలిపి ఒకటి పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పోలీసు స్టేషన్లో 40-50 మంది పి.సి.లు వుంటారు. మర్డర్స్ గాని, ఏక్షన్ గాని జరిగినపుడు ఇవాళ మహిళలను డెప్యుటేషన్‌పై పంపించే పరిస్థితివున్నది. మీరు ఎక్కువమందిని రిక్రూట్‌మెంట్ చేయాలి. 33 1/2 పర్సెంటు తప్పకుండా అమలుచేసి ఎక్కువ మందిని పి.సి.లుగా వేసుకోవాలని కోరుచున్నాను. మీరు ఎస్.ఐ.లను యిచ్చారు. కాని, కనీసం సౌకర్యాలు లేని పరిస్థితి వున్నది. వారు ఎవరికి జవాబుదారు అనే ప్రశ్న వున్నది. ఎందుకంటె, అక్కడ ఎసిపి, డిసిపి వుంటారు. ఎక్కడ చెప్పాలి అనేది కూడా మీ మనసులో వున్నదని నాకు తెలుసు. దీని మీద కూడా హోం మంత్రి గారు సరైన నిర్ణయం తీసుకుని సమస్యలకు పరిష్కారం చేయాలని కోరుచున్నాను. ఈరోజు ముఖ్యమంత్రి గారు ఉన్నప్పటికి కూడా మంత్రివర్యులు స్పందించేందుకు అవకాశం యివ్వవలసిన అవసరం వున్నది. ఐసిడిఎస్‌లో ఖాళీలలో వేస్తున్నారు కాని సూపర్‌విజన్ మాత్రం ఎక్కడా జరగడం లేదు. అవకతవకలు ఆ శాఖలో జరుగుతున్నాయి. 'క్రైసిస్' వున్నాయి. వీటిలో కూడా కోటి రూపాయలు యిస్తున్నారు. ఆ చిన్నపిల్లలకు ఎక్కడ సరిపోతుంది. ఒకసారి ఆలోచించండి? ఈరోజు పెరుగుతున్న భారాన్ని బట్టి అన్ని రంగాలలో పెంచుతున్నాము; సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో పెంచుతున్నాము. అన్నిటిలో కూడా పెంచుకుంటూ పోతున్నాము. చిన్న పిల్లలకు వచ్చేసరికి వివక్షత చూపుతున్నాము. ఆ ఒక కోటి రూపాయలు కాకుండా 3 కోట్ల వరకు బడ్జెట్ పెంచాలని సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే తల్లిదండ్రులు వికలాంగులైన పిల్లలను

7.30 రా.

విడిచిపెట్టి పాలాలకు వెళ్లి పని చేసుకొంటున్నారు. వారిని తీసుకువచ్చి పోషణ భారం స్వీకరిస్తున్నాం. ఆలాంటిది ఈరోజు బడ్జెట్‌లో కూడా చాలా తక్కువ కేటాయించి వాళ్లకు అవకాశం లేకుండా చేస్తున్నారు. వికలాంగుల విషయంలో ప్రత్యేకంగా మంత్రివర్యులకు నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. వాళ్లు విధి వంచితులు. బాధితులు వాళ్ల విషయంలో తప్పనిసరిగా సర్వే చేయించి ప్రతి జిల్లాలోను, ప్రతి మండలంలోను, ప్రతి గ్రామంలో వున్న వికలాంగులకు పెన్షన్ కార్యక్రమం అందించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వం రు. 75లు ఇస్తున్నది. ఆ రు. 75లు కూడా ప్రతి ఒక్కరికీ అందే ఏర్పాటు చేయాలి. వాళ్లు పాలాలకు వెళ్లి పనులు చేయలేరు. తల్లిదండ్రులకు భారం అయి వున్నారు కాబట్టి, వాళ్లకు ప్రభుత్వం సహాయం అందించవలసిన అవసరం ఎంతయినా వున్నది. మహిళా కోర్టులు వున్నాయి. అవి హైద్రాబాద్‌లో ఒకటి వున్నది. హైద్రాబాద్‌లోనే గాకుండా జిల్లాల్లో కూడా ఈ కోర్టులను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం తప్పకుండా దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మా డిమాండ్స్ అన్ని తప్పకుండా ప్రభుత్వం అంగీకరించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందులకు

ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri K.R.Suresh Reddy:- Sir, I thank you for giving me this opportunity for winding up this debate. I would like to assure the Government that there will be no repetition of the points. When you look at the budgetary allocations for the Demands like Social Welfare, Tribal Welfare, B.C. Welfare and the Women & Child Welfare we will come to know certain things. The announcements were being made for the past six months by the Chief Minister and the hon'ble Ministers. When we look at the budget to-day, it is surprisingly very low. We expected some better allocations so that the premises made by the Government would have been fulfilled. We can classify this line of activity or line of development into four spheres. They are, the Education, Training etc. falling under one sphere, Economic support scheme, Housing and other schemes, Social Security, social welfare schemes and finally the most important is the special component plan and the Tribal Sub-plan. In the words of late Sri Sanjeevaiah Garu while talking about Education, he mentioned that Education holds the key for the development of the down-trodden. That was the emphasis. The inequalities in the society should be removed. The major thrust of the Government should be to continue education. When we look at this sphere of the acitivity of the Government, education with reference to social welfare department, education with reference to Tribal Welfare Department, after years of investment, we have some quantity but the quality is still lacking. To-day for example, when we look at the hostels of S.C.s, S.T.s. and B.Cs., they are a typical case of exploitation, mis-use, mis-management and an area with nefarious activities. Unfortunately, this has been going on inspite of the fact that so many Assembly Committee have visited so many times. It was also raised in the Assembly but there was not much mention on improving this system. There are no baisc facilities in these areas. When we look at the hostels and students coming out of them and the examinations results, we know certain things. What are the examination results? What is the final achievement of the Government? Can we directly link it to the examination results? What are the results to-day? Is there any accountability fixed? Is there any particular policy? Certain responsibility should fixed on the Wardens. Have you planned any programme to see that the

percentage of passes has increased? The Government has now come out with a good programme. They have increased the medical aid and the games facilities from Rs. 200/- to Rs. 1,000/-. It is good. It is now in the right direction but at the same time the Government must have a machinery to check the purchases which have been allocated so that there will be proper utilisation of purchases. To-day the Government has increased the mess charges from Rs. 150/- to Rs. 210/-. I do not know what level of measurement they have taken. This is absolutely insufficient. There should be all round development of the student. Most vital component is food, whether in terms of calories or the other. We have seen several times when we visited the hostels the children used to complain that they have not eaten eggs for the last ten days. The Government says that they have given sufficient protein food. On this I disagree. I suggest that these mess charges should be raised. For the better functioning of the hostels the Government had directed the Mandal officers or some officers in the mandal to see the functioning of the hostels. I am asking the Minister that whether any mandal officer whom you have put incharge, has visited the hostels and if he has visited the hostels, did he possess any guts to question the Almighty Warden. He is the supremo. We have seen that inspite of the fact that you have appointed Mandal level officers, there is no improvement in the condition of the students. They are dying in hostels. I can quote a lot of instances. This being the social welfare department, I would suggest that the Government should take the help of the police, Intelligence to monitor the activities of these hostels. This would improve the quality also. It is stated that there are 2,209 hostels out of which, 1,185 have their own buildings. There are almost 1011 hostels without buildings and in the budget you have proposed only 63 buildings which is very insufficient. It will not provide much relief. If the Government is starved of funds, you may try under U.R.Y. or under Rural Development. Some funds might be utilised for the hostel buildings. To-day there are some social welfare residential schools. The intention of starting the schools is not only quantity but quality of education is required. They have stated that in 95-96 about 81 of the students have passed. That is the only mention. But quality has to be gauged not in terms of percentage of pass but in percentage of

marks. How many students have secured first class and how many have secured second class? The Government have not mentioned about that. What is the number of schools you have sacntioned this year? In 92-93 about 23 schools are sanctioned. During 94-95, about 22 schools were sanctioned, but this year I did not see any mention of the schools which the Government has sanctioned. Today the Chief Minister has given a direction to all the departments stating that wherever there are irrigation buildings at the project site lying vacant, they could easily be converted into residential school complex. For example, in my constituency, there is a social welfare residential school functioning at Pochampad in Sriramsagar project. That is situated in the best atmosphere. The students are happy, the parents are happy about the place. The teachers are happy and the results are proving good. But I was informed by the students that there is a proposal to shift the school to some other area. When the students are happy and when there is no expenditure on the Government, what is the necessity for shifting it? On one side we are starved of funds and on the other side you have this institute where buildings are there. Everybody is happy because of good results. At this point the Government is thinking in terms of shifting such schools. It will be very based and the students are agitated. They have raised objection. I would like the Government to rethink over this issue.

Regarding A.P.Study Circle, it is basically meant for higher education and to those prosecuting I.A.S. and I.P.S. studies. We have a circle functioning in Hyderabad and the other at Vizag. The Vizag centre has to be upgraded so that the main examination facility can be given to the students appearing for those public examinations there. Today, it is not merely the son of an I.A.S. officer becomes I.A.S. officer, but the Government should feel proud that some young men from the rural areas also occupy the chair. Then only your achievement or dream or your plan would be really fulfilled. There are no parametres fixed to gauge the requirements of the students. For example very proudly the Government has made an announcement in the budget Demand that there is one student who is studying in A.P. Flying School. They could send one boy to the flying school and that boy was paid the tuition fee, hostel fee. Since this is highly professonal job, we are giving him

Rs. 200/- per month a scholarship. It is for a man who has to become a pilot. I wonder under what mood, what parametres and under what thought, This Government has fixed it. This shows the unclear, monotonous planning on the part of the Government. It is a very insensitive thinking on the part of the Government. They should change their attitude. Here the skill of the students is put to test in certain areas where you are giving only Rs. 200 per month and the other students are spending thousands. The Government have to rethink over this issue. There is nothing to feel proud about it. We are almost in the end of September and the students are without text books. This is not only for social welfare run schools but in other schools also where the text books are not made available for Class I students. మొదటి తరగతి విద్యార్థులకు ఈరోజు వరకు పుస్తకాలు లేవు. మొన్ననే మా మిత్రులు చెప్పారు పుస్తకాలు లేకుండానే చదువుకోవాలేమో అని విద్యార్థులు అనుకొంటున్నట్లు. They enter into the school in Class I and till October they will be having no books. What is the reason? There are some whispers that some printing man in being given the benefit and the other man is being preferred and somebody was sayin 'keep quiet' and somebody was saying is 'Chief Minister's relative'. That we are giving the work to him, they said. These are the doubts raised. This is the issue related to the students. I demand that the Government should order for a proper enquiry. The students are suffering without text books and the Government has not responded. We have given notices in Assmebly under various forms to bring this issue to the notice of the Government. In a democracy the Legislature is supreme. Everybody looks towards Legislature for any help, for any solace, but for all practical purposes, it is the Chief Minister who is all powerful. It is the council of Ministers to whom the people look forward. Any announcement being made by the Government, either by the Chief Minister or by the Ministers, should be treated as a G.O. మంత్రిగారు చెప్పాలని, ముఖ్యమంత్రి గారు చెప్పాలని అంటున్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పితే అది జీ.వో. అయిపోవాలి. ఆ జి.వో.కి కార్యరూపం ఇచ్చే బాధ్యత అధికారుల మీద ఉంటుంది. కార్యరూపం ఇప్పించే బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది. To my experience, from the last six months, I have gone through some papers here and there. It is amazing. We have been blamed. Our leadership was blamed for indecisiveness. What is this Government doint to-day? You say something today and the

next day you are retreating. I have got certain figures. Hon'ble Chief Minister had announced on 14th August, 196 about the regional conferences of Telugu Desam to be held at Warangal. It was a very big show. They were held before the Lok Sabha elections. Seeing the enthusiasm of the people the Chief Minister came out with proposals which related to social welfare and tribal welfare departments. It was stated that 1,300 backlog of posts will be filled up by March 96. Now we are reaching the end of September 96 and the Minister said that 3,683 posts were filled up till 23rd Spetember. The Chief Minister announced that 1,300 backlog of posts will be fill up. ఫిబ్రవరి 96లో చెప్పారు 13 వేల పోస్టులు మార్చికల్లా ఫిల్ అవ్ చేస్తామని. ఇవ్వటికే ఆరు మాసాలైపోయింది. ఎలక్షన్స్ అయిపోయాక వాటి గురించి మరిచిపోయారు. The Second announcement is about Sri Ambedkar Bhavans in all the distrcits. అదే వేదిక మీద చెప్పారు అన్ని జిల్లాలో అంబేద్కర్ భవనాలు నిర్మాణం చేస్తామని. The Hon'ble Social Welfare Minister has attended a conference at Delhi on welfare. He made this suggestion. The Government of India appreciated the stand taken by the Government of Andhra Pradesh about the construction of Ambedkar Bhavans in all the district headquarters. There was a log of enthusiasm when we see the budget... అయితే తీరా చూస్తే, ఈరోజు బడ్జెట్‌లో మీరు చెపుతున్నది ఏమిటంటే, 50 పర్సెంట్ గవర్నమెంట్ భరిస్తుంది, మిగతా 50 పర్సెంట్ భరించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని. ముఖ్యమంత్రి గారు ఈరోజు రాష్ట్రాభివృద్ధి కొరకు అనేక ప్యాకేజీలు అనౌన్స్ చేశారు. అందులో ఒక ప్యాకేజ్‌ను వరంగల్ కాన్ఫరెన్స్‌లో అనౌన్స్ చేశారు. The Chief Minister had announced that a sum of Rs. 185 crores would be spent for S.C., S.T. development in Adilabad, Khammam and Warangal districts. There is not a mention anywhere in the Budget. It is very conveniently forgotten. I would like the Government to respond on this. Inspite of all the social welfare measures which the Government is taking today, the end result is the S.Cs and S.Ts are not able to get bank loans. బ్యాంక్‌ల నుండి రుణాలు రావడం లేదు. బ్యాంక్‌ల నుండి వచ్చే రుణాలు విషయంలో ఇవ్వవలసిన మార్జిన్ మనీని ప్రభుత్వం నుండి ఇచ్చి రాష్ట్రంలోని ఎస్.సి., ఎస్.టి.లను ఆదుకొంటామని ఆదే బహిరంగ సభలో చెప్పారు, దానిని గురించి There is no mention in this year. ఈరోజు వేలాది ఎస్.సి., ఎస్.టి. స్టూడెంట్స్‌కు బ్యాంక్‌లోనే ఫెసిలిటీస్ కల్పిస్తున్నామని చెపుతున్నారు కాని, అవన్నీ కేవలం పేపర్ మీద ఉన్నాయి కాని Nothing has come out of it. The hon'ble Chief Minister also announced about the appointement of High Power

Committee. ఈ హై పవర్ కమిటీకి ముఖ్యమంత్రి గారే అధ్యక్షత వహిస్తారని చెప్పిన తరువాత అందరం కూడా ఆనందించాం. It needs monitoring, It needs the Chief Minister's intervention at every level so that social justice can be achieved even in the Budget. హై పవర్ కమిటీ ఏర్పాటు చేస్తామని ఆరు నెలల క్రిందట చెప్పారు. ఇప్పుడు మీరు బడ్జెట్ ఫార్ములేట్ చేశారు. ఇంకా కొద్దిసేపట్లో దానిని పాస్ చేయబోతున్నారు. కాని హై పవర్ కమిటీ ఇంతవరకు మీట్ కాలేదు. బడ్జెట్‌లో ఎక్కడా దాని గురించి ప్రస్తావన లేదు. తరువాత అయినా ఏర్పాటు చేస్తామని చెప్పి ఎస్.సి., ఎస్.టి.లకు విశ్వాసం కల్గిస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. When this High Power Committee was appointed? Who are the members of this High Power Committee? అధ్యక్షా, ఈరోజు ట్రైబల్ వెల్ఫేర్ గురించి ప్రభుత్వం అనేక ప్రకటనలు చేస్తున్నది. కాని వారు చేసుకునే పండుగల గురించి ఆలోచించడం లేదు. వరంగల్ జిల్లాలోని మేడారం దగ్గర సమ్మక్క, సారక్కల జాతర జరుగుతుంది. ఆరోజున ఆ జాతరలోని ఉత్సాహం చూసి, ముఖ్యమంత్రి గారు అక్కడ ఉన్నారు, ఈ జాతర కేవలం వరంగల్ జిల్లాకు మాత్రమే కాకుండా స్టేట్ ఫెస్టివల్‌గా డిక్లేర్ చేశారు. You have declared that as a state festival. మరో 6,8 మాసాల్లో మళ్ల ఆ జాతర రాబోతున్నది. There is no mention of it in your budget. అది కేవలం పేపర్ మీద వరకే పరిమితమైపోయింది. జాతర గురించి చెప్పారు. కాని బడ్జెట్‌లో దానికి ప్రావిజన్ లేదు. ట్రైబల్స్‌కు అది పెద్ద పండుగ. దానిని గురించి మీరు మరచిపోవద్దని నేను మీకు మనవి చేస్తున్నాను. The year 1996 was declared as an Year of Irrigation. ట్రైబల్ ప్రాంతాలలో నీటి పారుదల సంవత్సరంగా ప్రకటించేక 9 మాసాలు పూర్తయినప్పటికీ What is the allocation you have made with regard to S.T. wells ఈరోజు వేలాది మంది ఎస్.టి.లు కరెంటు కనెక్షన్లు లేవని దరఖాస్తులు పెట్టుకున్నారు. మాకు కమ్యూనిటీ యిరిగేషన్ వెల్సు శాంక్షను చేయమని అడుగుతున్నారు. జిల్లా అధికారులు ఈ సంవత్సరం కోటా పూర్తయిందని అంటున్నారు. ఇది యిరిగేషను ఇయర్. బడ్జెటులో ఎలక్ట్రిఫికేషన్‌కు ప్రత్యేకమైన కేటాయింపులు కనబడటం లేదు. బోర్డు వాళ్లను అడిగితే, మాకు ప్రత్యేకమైన కోటా ఏదీ లేదని అన్నారు, ఎస్.సి., ఎస్.టి.లకు స్పెషల్ కనెక్షన్లు ఏర్పాటు చేయలేదు. How will you fulfill this achievement in the year of Irrigation?

7.50 రా.

సంవత్సరం పూర్తి అవుతోంది గానీ, The goal is not yet achieved. పీకర్ సెక్షన్లకు స్లాట్లు యివ్వడానికి కలెక్టర్లు 100 శాతం మార్కెట్ వాల్యూతో ఎంక్వయిరీ చేసి, పేద ప్రజలకు పూర్తిగా యివ్వడానికి అధికారాలిస్తున్నామని, కేటాయింపులు ఈ సంవత్సరం జరుగుతాయని చెప్పారు. సంవత్సరం పూర్తయినా యింకా లక్ష కుటుంబాలు స్లాట్ల కోసం తిరుగుతూనే వున్నారు. పోయిన సంవత్సరం రూ. 75 కోట్లు యిస్తే, This year you have reduced it to Rs. 35.50 crores. వచ్చే సంవత్సరం యింకా తగ్గిపోయే ప్రమాదం వుంది. ల్యాండ్ ఎక్విజిషన్ ప్రాసెస్‌ను స్పీడప్ చేయాలి. At the same time, in the Warangal meeting,

he had promised to give ration cards. ఈ రాష్ట్రంలో ఎవరైనా గిరిజనులకు తెల్ల రేషను కార్డులు లేకపోతే వెంటనే యిస్తామని చెప్పారు. బడ్జెటులో కూడా పెట్టారు. ఎందరిని ఐడెంటిఫై చేశారు? ఐడెంటిఫై అయిన వారికి కోటాలు పెంచలేదు. సివిల్ సప్లయిస్‌లో రైస్ కోటా చూస్తే there has been no increase. So, I wonder... how he is going to keep up his word? సర్వే చేసి, ఏ గిరిజనులకు తెల్లకార్డులు యిస్తారో వారి ఫిగర్సు వుంటే తెలపాలి. చివరిగా, ఈ సంవత్సరం 300 హేబిటేషన్సు విషయంలో, Sir, I will quote from the figures revealed by the Government, nothing on my own. ఈ సంవత్సరం ఆల్ రౌండ్ ఎస్.సి. కాలనీల డెవలప్‌మెంట్‌కు 300 హేబిటేషన్స్ తీసుకుని, రోడ్లు, కాల్వలు తీసుకుని వాటిని తీర్చిదిద్దుతామని అన్నారు. ఈరోజు ఎలొకేషన్ చూస్తే రూ. 1.4 కోట్లు యిచ్చారు. 300 హేబిటేషన్సుకు చూస్తే రూ. 46,666 ఒక కాలనీకి వస్తుంది. ఈరోజు ఎక్కువ కాలనీలలో బేసిక్ ఎమినిటీస్ లేవు. You are silent on that. You should also react on that. అవి 10 స్టేట్‌మెంట్సో, 10 కమాండుమెంట్సో తెలియదు. Sir, 10 statements were made at the Telugu Desam Party Meeting held on 22-2-1996. But, unfortunately, not a single scheme out of these, have reached the people. They have not yet taken any shape. They never benefitted the people. That is what I want the Government to react, to see atleast that some justice will be done. Sir, we are also hearing and it quite amazing that the funds meant for Scheduled Tribes is being diverted to pay salaries to the Government Servants. గవర్నమెంటు ఉద్యోగుల జీతాలు యివ్వడానికి ఈరోజు ఎస్.సి., ఎస్.టి. ఫండ్సు నుంచి డైవర్టు అవుతున్నాయి. దీని మీద చెక్ వుంచాలి. The number of actrocities, I would go on record, were enhanced. Nothing has been done to curb the atrocities. We enacted certain Acts and made some amendments. But చట్టాన్ని స్ట్రింజెంట్‌గా చేసే ప్రయత్నంలో వుండాలి. But what we see today is, many arrests were being made due to political reasons. రాజకీయ కక్షలతో ఈ ఎస్.సి., ఎస్.టి.ల పైన ప్రత్యేకమైన వేధింపులు జరుగుతున్నాయి. వీటిల్లో నిందితులు వుంటే, We should see that they should be debarred from political activity. వారిని 6 లేక 10 సంవత్సరాలు రాజకీయాలలో ఏ పోస్టులకు అర్హులు కాకుండా చట్టం తీసుకురండి. Probably this might reduce the tension. Sir, Next coming to the Dalit Christians, there is talk all over. We have made an ordinance. Now, the United Front Government is in Delhi, and the Hon'ble Chief Minsiter, I hope will do his best and see that justice is done in their case. ఈరోజు ఎస్.సి.ల్లో చాలామంది క్రిస్టియన్సుగా వున్నట్లు చెప్పి, వారికి ఎస్.సి. సర్టిఫికెట్లు యివ్వడంలో వేధింపులు చేస్తున్నారు. మంత్రిగారు ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి. మాదిగ దండోరా విషయంలో, the Hon'ble Chief Minister had stated nothing on that.

Regarding Land Purchasing Scheme, Sir, the Government have enhaced from Rs. 24,000/- to Rs. 30,000/-, which is insufficient. In developed areas, it is impossible to get at this price. You have to extend it even to the S.Ts. Sir, at the same time, hundred percent subsidy for Drip Irrigation may also be given to S.Ts.

Sir, the medical and engineering students belonging to STs, today inspite of the scholarships being paid are starved of funds. Let the Government come up with a proposal to give them some amount which would be reapid later on. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో పాండవులు ఎస్.టి.లు. But they are not treated as S.Ts. పాండవులు ఎస్.టి.లు. వాళ్లకు కూడా ఎస్.టి. సర్టిఫికెట్సు యివ్వాలి. Sir, these are all my suggestions. Sir, at district level, The Government are giving Tractors, Jeeps etc., and for this nearly 10,000 to 20,000 applications were received in each distrcit. Sometimes, the requests are going upto the level of the Chief Minister. My suggestion is, you strictly adhere to the norms. Insteat of giving room for any such exercises, see that the genuing S.T. candidates will get benefited.

Sir, I am not a person, who just go on criticising the Government and I only want to make some valuable suggestions. I do not want to go on record as a person only criticising the Government.

Sir, regarding the wells to be undertaken by B.C. Corporation, it seems the DRDA is ready to give share of funds but whereas the B.C. Corporation has failed to do so, with the result many programmes got affected. Finally, Sir, in districts such as Srikakulam, Vizianagaram etc., the B.C. population constitutes around 80%, It is very unfortunate that the number of hospitals are very less, due to allocation constraints. Our Hon'ble Finance Minister is from that area, and I do not know why he has not acted liberally with regard to his own district.

Sir, lot of members suggested about Dhobighats. There is heavy demand but there are no funds. Sir, the profession os Naibrahamn's is a sensitive one. They are not even considered as artisans and I do not call them as artisans. But we have to do a lot in their case. Sir, today AIDS is a killer disease, and we all know that apart from STC transmission, the other way the desease spreads is through cuts, or wounds, The disease is getting alarming proportions. We have to make these people aware of this fact.

There is no mention on such important issue in the Government's proposals. Sir, we all know that from centuries and centuries, the SCs have been exploited. Article-46 of the Constitutions clearly says about the Right to Education. But sir, today, what is shocking is inspite of these safeguards that the Government is taking, if you look at the figures for 10 years, i.e., from 1986 to 1996, nearly Rs. 286 crores of rupees, which were allocated for S.C. development, were unspent by the Social Welfare Department. దీనికి సరైన ప్లాన్ ప్రివరేషన్ అవసరం. లెతార్జినెస్, లేజీనెస్ చోటుచేసుకొని ఉన్నాయి. వీటిని తొలగించాలి. చాలా కాలనీలలో రోడ్లు, విద్యుచ్ఛక్తి, దీపాలు లాంటి మౌలిక సదుపాయాలు లేవు. ముఖ్యమంత్రి గారు చాలాసార్లు అందరినీ కలువుకుపోవడం గురించి మాట్లాడుతూ వుంటారు. కాని అధ్యక్షా... Sir, I am not going into all these details. I know you are uncomfortable. But facts are facts and they should be known. Sir, even the Parliamentary Committee has suggested that one of the most important component of the Social Welfare Department is the Special Component Plan for the SCs and Tribal Sub Plan for the STs. But it is pointed out that the implementation of this was not upto the mark and I have a few suggestions to offer on this, Since these are not monitored well at the district level. We got Collector as District Head, who is terribly and terribly burdened with many things such as law and order, revenue and such other things to look after. Hence, he is not having sufficent time to look after these schemes. He should not be blamed for that. So, an officer, most ideally the Joint Collector, may be entrusted with the responsibility, so that there will be more authority on it and the implementation of the schemes will be much better. Sir, at the time of preparation of these plans none of the Minsiters was involves. Sir, this is an area not limited to Social Welfare Department, but which invovled all the Ministers and hence, at the time of preparation of these plants, I would request the Government to invovle all the Ministers. ఎస్.సి. సబ్ ప్లాన్ మరియు ట్రైబల్ కాంపొనెంటు ప్లాన్ విషయానికి వస్తే... Even Government of India accepted this fact. When 16.48% is the S.C. population, but in the sub-plan component the benefit given to them is only 10 to 11%. I do not know what Andhra pradesh's share in this. It is a fact that only 11% is being utilised for them. Sir, coming to housing... Sir, lot of whisparing is going on in the corridors. We do not know what is actually happening. So, I request the

8.00 ద.

Government to take the House into confidence and involve all the MLAs in this programme, so that all fell that it is our responsibility to do something concrete in this direction. Sir, today, we have got Ministers who are very enthusiastic in their approach. They are more positive in their thinking. They have very good plans and new ideas. But some how or other these ideas are still yet to be transformed into reality to benefit the people. I hope sincerely and wish that they should suceed in that direction.

Thank you Sir,

శ్రీ కె.శ్రీహరి:- అధ్యక్షా, సుదీర్ఘమైన చర్చల తరువాత ఈరోజు సమాధానం చెప్పే అవకాశం వచ్చింది. దేశంలో, రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనుకబడిన తరగతుల వారు ఏ రకమైన జీవితాన్ని అనుభవిస్తున్నారో 12 మంది గౌరవ సభ్యులు వాళ్ల యొక్క అనుభవాలను చెప్పారు. ప్రజాస్వామ్య ఫలాలు ఏమేరకు వాళ్లకు అందుతున్నాయి, పరిపాలనలో రాజకీయ పార్టీలు ఏ విధంగా వైఫల్యం చెందుతున్నాయి అనే విషయాలను చాలా చక్కగా వివరించారు. వీటి అన్నిటిని పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ కులాల వారి యొక్క సమగ్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకొంటున్నాను. అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 50 సంవత్సరాలు కావస్తున్నది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 46 సంవత్సరాలు కావస్తున్నది.

8.10 రా.

మన భారతదేశంలో ఉన్న వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, ఈ వ్యవస్థలో అనేక రకమైన దోపిడీలకు గురవుతున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగంలో కొన్ని రాయితీలను పొందుపరచడం జరిగింది. ఆ రాయితీలను అమలుపరచే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. చాలా ఖచ్చితమైన ఆదేశాలు భారత రాజ్యాంగంలోని 46వ నిబంధనలో పొందుపరచడం జరిగింది. దానికి అనుగుణంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు చేస్తున్నాయి, చట్టాలను చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తరువాత ఒకసారి వెనుకకు తిరిగి చూసుకుంటే, ఇప్పటికి కూడా సమాజంలో కోట్లాది మంది దారిద్ర్యంలో మగ్గుతున్నారు. కోట్లాది మంది నిరక్షరాస్యులుగానే ఉన్నారు. కోట్లాది మంది రాజ్యాంగంద్వారా రావలసిన రాయితీలు కాని, హక్కులుకాని పొందలేకపోతున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఒకసారి, భారతదేశంలో ఉన్న షెడ్యూల్డు కులాలవారి అక్షరాస్యతను పరిశీలించిచూసినట్లయితే చాలా విచారకరమైన గణాంక వివరాలున్నాయి. ఒకసారి గౌరవ శాసనసభ్యుల సమాచార నిమిత్తం నా గద్దర ఉన్న గణాంక వివరాలను ఇవ్వాలనుకుంటున్నాను.

1991 జనాభా లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 84.69 కోట్ల మంది జనాభా ఉంటే, అందులో షెడ్యూల్డు కులాల వారు 6.65 కోట్ల మంది ఉన్నారు. వారి అక్షరాస్యతా శాతం 44 శాతమని తెలియజేస్తున్నాను. జనరల్ లిటరసీ రేటు 52 శాతం ఉంటే, ఎస్.సి. లిటరసీ రేటు 37 శాతం ఉంది. మన రాష్ట్రంలో జనరల్

లిటరసీ రేటు 44 శాతం, ఎస్.సి. లిటరసీ రేటు 31 శాతం మాత్రమే ఉన్నది. అందులో ప్రదానంగా మహిళలకు సంబంధించిన వివరాలు తీసుకుంటే, జనరల్ లిటరసీ రేటు 54 శాతం ఉంటే, ఎస్.సి. లిటరసీ రేటు 20 శాతం మాత్రమే ఉన్నది. ఈ వర్గాల వారిని ప్రభుత్వాలు ఏమేరకు అభివృద్ధి చేయాలి, ఏమేరకు ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను చేపట్టాలని.గణాంక వివరాలు తెలియజేస్తున్నాయి. అయితే ఈ నేపథ్యంలో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం గణనీయమైన కార్యక్రమాలను చేపడుతున్నదని తెలియజేయడంలో ఎలాంటి సందేహం లేదు.

అంతే కాకుండా మనం చేపట్టే కార్యక్రమాలు యావత్ భారతదేశానికి కూడా మార్గదర్శకత్వంగా ఉంటాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం విషయానికొస్తే మన రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల వారి యొక్క విద్యావసరాలపైననే గౌరవ సభ్యులు సూచించిన విధంగా ఎక్కువ శ్రద్ధ ఉంచి బడ్జెట్‌లో 84 శాతం ఖర్చు పెడుతున్నాము. రు. 351.00 కోట్లను మనం ఈ సంవత్సరం షెడ్యూల్డు కులాల వారి అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో ప్రతిపాదిస్తే దాంట్లో దాదాపు రు. 224 00 కోట్లు షెడ్యూల్డు కులాల వారి విద్యావసరాలపైననే ఖర్చు పెడుతున్నాము. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డు కులాల వారికి స్కూలర్ షిప్పులకు కాని, హాస్టల్స్‌కు కాని, రెసిడెన్షియల్ పాఠశాలలకు కాని, వీటన్నిటికీ దాదాపు రు. 224.00 కోట్లు ఖర్చు పెడుతున్నాము. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,209 షెడ్యూల్డు కులాల బాలబాలికలకు హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో దాదాపు 2,20,900 మంది బాల బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 121 ఆశ్రమ పాఠశాలలున్నాయి. వీటిలో దాదాపు 60,000 మంది బాలబాలికలకు ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను అందించడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

ఇందాక గౌరవ సభ్యులు కొందరు పరీక్షా ఫలితాల గురించి చెప్పారు. ఈ సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థుల విషయంలో కాని, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న వారిలో కాని ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదని, ఉన్నత ప్రమాణాలు రావడం లేదని చెప్పారు. గడిచిన 3 ఏళ్ల కాలంలో, రాష్ట్రంలో ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణతా శాతం 46 నుంచి 58 శాతం వరకు వచ్చింది. షెడ్యూల్డు కులాల వసతి గృహాలలో ఉండి చదువుతున్న విద్యార్థులకు ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణతా శాతం ఈరోజు 38 శాతం నుండి 53 శాతానికి వచ్చింది. అదే రెసిడెన్షియల్ పాఠశాలలలో చూసుకుంటే, 76 శాతం నుండి ఈ సంవత్సరం 81 శాతం వరకు వచ్చింది. రాష్ట్ర సగటు ఉత్తీర్ణతా శాతం 58 ఉంటే, షెడ్యూల్డు కులాల ఆశ్రమ పాఠశాలలలో ఎస్.ఎస్.సి.లో 81 శాతం ఉత్తీర్ణతా శాతం ఉంది.

అదే విధంగా ఆశ్రమ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలను చూసినట్లయితే ఇంకా ప్రోత్సాహకరంగా ఉన్నాయి. ఇంటర్మీడియట్‌లో రాష్ట్ర సగటు 40 శాతం ఉంటే, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో 60 శాతం ఉంది. మంచి వసతులు కల్పించి, విద్యార్థులకు చక్కటి వాతావరణాన్ని నెలకొల్పినట్లయితే ఈ

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల నుంచి వచ్చిన విద్యార్థులు ఇతరులతో సమానంగా పోటీపడి, చక్కటి ఫలితాలను సాధించగలరని మా ఆశ్రమ పాఠశాలల ఫలితాలు నిరూపిస్తున్నాయి.

ఎ.పి. స్టడీ సర్కిల్‌కు 2 బ్రాంచిలున్నాయి. ఒకటి హైదరాబాదులో, ఇంకొకటి విశాఖపట్నంలో ఉంది. వీటి ద్వారా సివిల్ సర్వీసెస్‌కు కోచింగ్ ఇస్తున్నాము. ప్రిలిమినరీ పరీక్షలకు కాని, మెయిన్ ఎగ్జామినేషన్స్‌కు కాని కోచింగ్ ఇస్తున్నాము. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కంటె, మన రాష్ట్ర ఫలితాలు చాలా బాగున్నాయని నేను సగర్వంగా మనవి చేస్తున్నాను.

ఈ వివరాలను గౌరవ సభ్యులకు నేను ఎందుకు చెబుతున్నానంటే, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఖర్చు పెట్టే డబ్బు, కాలేజీలపై కాని, వసతి గృహాలపై కాని ఖర్చు పెట్టే డబ్బు; ఈ స్కాలర్‌షిప్పులు నిరుపయోగమవుతున్నాయని, ఫలితాలను సాధించడం లేదనే అపవాదు ఉంది. దానిని తొలగించడానికి నా ప్రయత్నం చేస్తున్నాను. మొన్న ఈ మధ్యన ఒక ప్రైవేటు సంస్థ వారు స్టేట్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌ను కండక్ట్ చేశారు. అవి జూనియర్ స్టూడెంట్స్, సీనియర్ స్టూడెంట్స్ అని 2 గ్రూపులుగా చేసి నిర్వహించడం జరిగింది. 10వ తరగతి వరకు ఉన్న స్టూడెంట్స్‌కు జూనియర్ ఒలింపియాడ్ కండక్ట్ చేస్తే, దాదాపు 20,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో మనం చెప్పుకునే పెద్ద పెద్ద ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌కు సంబంధించిన బాలబాలికలు పరీక్షలలో పాల్గొన్నారు. ఆ[illegible]లో ఫస్ట్ ర్యాంకు, నిజామాబాదు జిల్లాలోని ఉప్పల్‌వాయిలో చదువుకున్న విద్యార్థికి వచ్చింది.

అంటే, తెలివి ఎవరి సొత్తు కాదు, సమానావకాశాలు కల్పించినపుడు ప్రతివారూ తమ ప్రతిభను కనబరచడానికి అవకాశం ఉందని మా ఆశ్రమ పాఠశాలలు నిరూపించాయి. దానిని ప్రోత్సాహంగా తీసుకుని, ఆశ్రమ పాఠశాలలు మంచి ఫలితాలనిస్తున్నాయనే దృక్పథంతో, ఈ సంవత్సరం అదనంగా మరొక 25 ఆశ్రమ పాఠశాలలను స్థాపించడానికి నిర్ణయం తీసుకున్నాము. ఇవి కేవలం బాలికల కొరకే ప్రారంభించబడ్డాయని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము ప్లేసెస్ ఐడెంటిపై చేయడం జరుగుతోంది. అతి త్వరలోనే ఈ పాఠశాలలను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాము.

అన్నింటికంటె ముఖ్యమైన విషయం – మన ముఖ్యమంత్రి గారు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారిలో ఈ రాష్ట్రంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉందని భావించి, ప్రోత్సాహకాలతో కూడిన నిర్బంధ విద్యను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలియజేస్తున్నాను.

ఈరోజు ప్రాథమిక స్థాయిలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతులకు చెందిన బాలబాలికలకు కొన్ని ప్రోత్సాహకాలు ఇచ్చి, వారిని ప్రైమరీ స్కూల్స్‌కు ఆహ్వానించి, అక్షరాస్యత పెంచాలని

ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నాము. దానికి గాను సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా 6 మాసాల కాలం ఒక సాంపుల్ సర్వే కండక్ట్ చేసి, దాని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల బాల బాలికలకు నిర్బంధ విద్య ప్రవేశపెడతామని మనవి చేస్తున్నాను. వచ్చే 5 సవంత్సరాల కాలంలో షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల వారిలో అక్షరాస్యతను జనరల్ లిటరసీ రేటుకు సమానంగా తీసుకురావాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం పని చేయాలనుకుంటున్నది.

ప్రోత్సాహకాలతో కూడిన నిర్బంధ విద్య, ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆశ్రమ పాఠశాల విద్యను లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పని చేస్తున్నది. ఈ సంవత్సరం 25 ఆశ్రమ పాఠశాలలను, వచ్చే సంవత్సరం ఆదనంగా ఇంకొక 25 ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంతకుముందు చెప్పిన విధంగా 2,209 షెడ్యూల్డు కులాల సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయి. వాస్తవంగా ఈ వసతి గృహాల వనితీరు ఆశించిన మేరకు లేదని చెప్పుకోడానికి ఎలాంటి సందేహం లేదు. ముందుగా వసతి గృహంలో నివాసం ఉంటున్న విద్యార్థులకు కనీస వసతి కల్పించే, వారి మెస్ ఛార్జెస్ పెంచి ఆతరువాత నిర్వహణకి సంబంధించి పెంచాలన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. పోయిన సంవత్సరం అక్టోబర్ నెలలో ఈ వసతి గృహాల్లో కనీస వసతులు కల్పించడానికి ఎలక్ట్రిఫికేషన్, వాటర్ సప్లయి, వైట్ వాషింగ్, సానిటేషన్ మొదలగు కార్యక్రమాలు చేపట్టడానికి రు. 4.41 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఇతర హాస్టళ్లలో రిపేర్లు, రెనొవేషన్స్, ఫర్నీచరు మొదలగు వాటికి గాను రు. 5 కోట్లు ఖర్చు పెట్టాలనే ఆలోచన ఉంది. డిసెంబర్ 31, 1996 వరకు ప్రభుత్వ భవనాల్లో ఉన్న అన్ని హాస్టల్స్‌లో కంపల్సరీగా మినిమం ఫెసిలిటీస్ కల్పిస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దాదాపు ఐదారు సంవత్సరాల క్రితం మెస్ ఛార్జెస్ పెంచారు. అన్ని రాజకీయ పార్టీలు అన్ని విద్యార్థుల సంఘాలు పోరాటం చేస్తూ వచ్చాయి. వారి డిమాండ్స్‌ని, పోరాటాన్ని పెడచెవిన పెట్టడం జరిగింది. గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లినప్పుడు నెలకు రు. 150/-తో కడుపు నిండా తిండి పెట్టడం సాధ్యం కాదు, మెస్ ఛార్జెస్ పెంచాలని రు. 150/- నుండి రు. 210/-కి పెంచడం జరిగింది. సాలీనా రు. 12 కోట్ల ఆర్థిక భారం ఈ విధంగా పడుతోంది. అయినా బాలబాలికలకు మెరుగయిన భోజనం అందచేయాలని ఈ నిర్ణయం తీసుకొన్నామని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు 1122 హాస్టళ్లకు పక్కా భవనాలు ఉన్నాయి. సురేష్‌రెడ్డి చెప్పినట్లు దాదాపు 1,087 హాస్టల్స్‌కి ఇంకా భవన నిర్మాణాలు చేయవలసిన ఆవసరం ఉంది. ఈ సంవత్సరం 157 బాలికల హాస్టల్స్‌కి పక్కా భవనాలు లేవు. అవి ప్రైవేట్ బిల్డింగ్స్‌లో ఉన్నాయి. ఈ 157 బాలికల హాస్టల్స్‌కి పక్కా భవనాలు నిర్మించడానికి నిర్ణయం తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 66 బాలికల వసతి గృహాలకు కాంపౌండ్ గోడలు లేకపోవడం వల్ల రు. 66

8.20 ర.

లక్షలు మంజూరు చేసి అన్ని హాస్టల్స్‌కి రక్షణ కల్పించే నిమిత్తం ప్రహరీగోడలు కట్టించడం జరిగింది. 13,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇందాక సురేష్‌రెడ్డి గారు చెప్పారు. అందులో 3,600 పైచిలుకు పోస్టులు భర్తీ చేశారు. దాదాపు వది, వదిహేను సంవత్సరాల నుండి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలనే డిమాండ్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల నుంచి వస్తోంది. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఈ సమస్యను పెడచెవిన పెట్టాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పదవీ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈరోజు ఎన్ని పోస్టులు భర్తీ చేసామని కాదు. జిల్లా సెలెక్ట్ కమిటీలను ఏర్పాటు చేశాము. అవి వాటి బాధ్యతను నిర్వహిస్తున్నాయి. అతి త్వరలోనే మిగతా పోస్టులు భర్తీ చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ బ్యాక్‌లాగ్ పోస్టులు ఎందుకు వస్తున్నాయి? రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా ప్రభుత్వ సంస్థల్లో, ప్రభుత్వ కార్పొరేషన్స్‌లో ఎందుకు పాటించడం లేదు? దీనిని పరిశీలించాలి. ఏ సంస్థ రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని పాటించదో, ఏ అధికారి పాటించడో వారిని శిక్షించే విధంగా అయితే బాగుంటుంది. అది అతి త్వరగా ఈ శాసనసభలో బహుశా ఈ సెలాఖరులో బిల్లు కూడా తయారయి ఉంది. ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించని సంస్థలపై అధికారులపై చర్య తీసుకునే విధంగా నూతన చట్టం ఈ రాష్ట్రంలో తీసుకువస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థల్లో బ్యాక్‌లాగ్ పోస్టులు చాలా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఇటువంటి చట్టం చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా చేస్తేనే ఎస్.సి., ఎస్.టి., బ్యాక్‌లాగ్ పోస్టులను ఎప్పటికప్పుడు నిర్దేశించిన విధానాల ప్రకారంగా భర్తీ చేయడానికి వీలుంటుంది. షెడ్యూల్డు కులాల ఆర్థిక సహకార సంస్థ ద్వారా బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. మేము వేల లక్షల సంఖ్యలో లబ్ధిదారులను ఎంపిక చేశాము, వారికి రుణ సౌకర్యం కల్పించమని చెబుతున్నాము. కొంత మేరకు బ్యాంకులకు అది సాధ్యం కాలేదు. కాబట్టి డైరక్ట్ లోనింగ్ ఇచ్చే సిస్టం ఇన్‌వాల్స్ చేశాము. రాష్ట్ర స్థాయిలో ఉన్న ఎన్.ఎఫ్.ఎస్.డి.సి. సహాయంతో డైరెక్ట్‌గా లోన్స్ ఇవ్వడానికి ప్రతిపాదన తయారుచేశాము. ఈ సంవత్సరం మన రాష్ట్రంలో దాదాపు 16,798 మందిని ఎన్.ఎఫ్.ఎస్.డి.సి. ద్వారా కవర్ చేయాలనే ఆలోచనతో ఉన్నాము. ఇది షెడ్యూల్డు కులాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకి ఇంప్లిమెంట్ చేయడానికి ఈ పథకం వీలుగా ఉంటుంది. ముఖ్యంగా ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్‌లో 80 శాతం ఆసెట్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. డైరెక్ట్‌గా డబ్బు ఇవ్వడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌ని ప్రవేశపెట్టాము. భూమి లేని నిరుపేదలకు షెడ్యూల్డు కులాల వారికి వ్యవసాయ భూములు కొనుగోలు చేసి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రవేశపెట్టాము. గత సంవత్సరం 5,542 కుటుంబాలకు ఈ పథకాన్ని విస్తరించాము. ఈ సంవత్సరం ఎక్కువ మందికి ఇవ్వడానికి ప్రత్యేకంగా రు. 15 కోట్లు కేటాయించడం జరిగింది. అందులో సీలింగ్ యూనిట్ కాస్ట్ రు. 24,000 నుండి 30,000లకు పెంచడం జరిగింది.

శ్రీ కె. బాపిరాజు:- అది మన స్కీమా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాదా?

శ్రీ కె. శ్రీహరి:- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి ఏ సబ్సిడీ, గ్రాంటు లేదు. నూరు శాతం స్టేట్ గవర్నమెంట్ స్కీమ్. విద్యాపరంగా ఎన్నో అవకాశాలు కల్పించాము. ఎన్నో పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాము. ఎంతో మందికి ఉద్యోగాలు కల్పించాము. ఎంతో మందికి ఆర్థిక సహాయం కల్పించాము. వారు ఈసమాజంలో భాగస్వాములనే నమ్మకం కల్పించాలి. వారికి సామాజిక భద్రత కల్పించాలి. సామాజిక రక్షణ కావాలి. దానిని దృష్టిలోపెట్టుకుని షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులపైన అట్రాసిటీస్ జరిగినప్పుడు ట్రయల్స్ ఆలస్యమవుతున్నాయి. 3 స్పెషల్ కోర్ట్స్ అంటే గుంటూరు, మహబూబ్‌నగర్, చిత్తూరులలో ఉన్న ట్రయల్స్ ఆలస్యం అవుతున్నాయి. ట్రయల్స్ ఎక్స్‌పిడైట్ చేయవలసిన ఆవశ్యకత ఉందని రాష్ట్రవ్యాప్తంగా 23 స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేశాము. దేశంలో ఎక్కడ ఇంత పెద్ద సంఖ్యలో స్పెషల్ కోర్టులు లేవని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ విషయంలో గతంలో ఎస్.సి., ఎస్.టి.ల మీద విచారణ జరిగినప్పుడు మ్యాగ్జిమం ఎక్స్‌గ్రేషియా రు. 25,000/-లు చెల్లించే అవకాశం ఉండేది. ఈరోజు రు. 25,000ల నుండి రు. 2.00 లక్షలకు పెంచడం జరిగింది. కేస్ టు కేస్ బేస్ చేసుకుని ఎక్స్‌గ్రేషియా పెంచాము. కలెక్టర్లకు అధికారాలు ఇచ్చాము. వెంటనే ఇన్సిడెంట్ జరిగిన తరువాత 50శాతం పే చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వివిధ కోర్టులలో, పోలీసు స్టేషన్లలో 779 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 69 పోలీసు శాఖలో ఉన్నాయి. వాటిని సత్వరమే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాము. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి మొన్ననే అసెంబ్లీలో ఒక అంశం చర్చకు వచ్చింది. సాంఘిక దురాచారానికి గురవుతున్న నీచమయిన హేయమయిన దేవదాసీల గురించి, బసవినుల గురించి, జోగినీల గురించి ప్రశ్న వచ్చింది. రాష్ట్రంలో సర్వే ప్రకారం 11,000 మంది ఈ సాంఘిక దురాచారానికి అవాహీనులయి జీవితాన్ని కోల్పోయి సమాజంలో దూరంగా నిక్రుష్టమయిన జీవితాన్ని గడుపుతున్నారు. ఆ విషయం మనందరికి తెలుసు. వారికి ఈ సంవత్సరం పునరావాసం కల్పించడానికి ఒక ప్రత్యేకమయిన పథకం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించింది. ఆరోజు రాష్ట్ర శాసనసభలో చెప్పడం జరిగింది. రు. 10,000/-లు గ్రాంటుగా ఈ పథకంలో జోగినీలకు, దేవదాసీలకు, బసవినులకు అందజేయడం జరుగుతుంది. వీరికి పక్కా ఇండ్లు ఐ.ఎ.వై. క్రింద నిర్మాణం చేసి ఇవ్వాలనే ఆలోచన ఉంది. స్కావెంజర్స్‌కి సంబంధించి పథకాలు ఉన్నాయి. కులాంతర వివాహం చేసుకున్న వారి విషయాల్లో కూడా ప్రత్యేకమయిన పథకాలు చేపట్టడం జరుగుతుంది. కులాంతర వివాహానికి గతంలో రు. 3,000/-లు ఇన్సెంటివ్ అవార్డ్ ఉండేది. దానిని ఇప్పుడు రు. 10,000/-లకు పెంచడం జరిగింది.

(అంతరాయం)

8.30 ప్రా.

అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడినదంతా విన్నాము. ఈ ప్రభుత్వం చేసిన కొన్ని మంచి కార్యక్రమాలకు వారు అప్రిసియేషన్ తెలియజేయాల్సిన అవసరం ఉంది. గత 10, 15 సంవత్సరాల కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ పని తీరు ఏ విధంగా ఉంది, ఈ ఒక్క సంవత్సర కాలంలో ఏ

విధంగా ఉందో వారు బేరీజు వేసుకోవాలి. నిధులు ఏ విధంగా విడుదల చేశామో, పనులు ఏ విధంగా జరుగుతున్నాయో తెలియజేయాలన్న తపనతోనే ఈ ఉపన్యాసం చేస్తున్నానని తెలియజేస్తున్నాను.

అన్ని జిల్లాలలో డా. బి.ఆర్.అంబేద్కర్ భవన్‌ల నిర్మాణం నిమిత్తమై 5 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. స్టేట్ గవర్నమెంటు షేర్ 50 శాతం ఇచ్చాము. మిగతా 50 శాతం లోకల్ బాడీస్ ద్వారా మీరు చెప్పే ఎస్.సి.పి. ద్వారా మీట్ కమ్మని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అన్ని జిల్లాలలో ఎస్.సి.పి. ఉంది. అక్కడ నిధులు ఉంటాయి. ఎస్.సి.పి.ని ఉపయోగించాలన్న ఉద్దేశ్యంతోనే ఆ ఛాయస్‌ని కలెక్టర్‌కి ఇచ్చాము. గౌరవ సభ్యులందరూ తమ తమ జిల్లాలలో జరిగే డి.డి.ఆర్.సి. మీటింగ్స్‌లో 20 లక్షల రూపాయలు ఈ భవన్‌లకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గతంలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ శాఖ నిధుల నుంచి 75 కోట్ల రూపాయలు ఉపయోగించి మూడు లక్షల నివాస స్థలాలు కొనుగోలు చేయాలని నిర్ణయించి 2 లక్షల 30 వేల నివేశన స్థలాలను కొనుగోలుచేసి డిస్ట్రిబ్యూషన్ కూడా చేయడం జరిగింది. జిల్లాలవారీగా నా దగ్గర సమాచారం ఉంది. నేను పూర్తి వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ రెడ్యానాయక్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మూడు కోట్ల రూపాయలు వసతి గృహాల దాంట్లో దుర్వినియోగం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కావాలనే దీనిని దాటవేస్తోందని అన్నారు. కానీ, ఈరోజు సమాధానం చెప్పే సమయంలో ఆయన ఇక్కడ లేరు. అధ్యక్షా, ఇది 1991 నుంచి 1994 ఈ మధ్య కాలంలో జరిగిన దుర్వినియోగం. అనాడు బి.జె.పి.కి చెందిన శాసనసభ్యుడు డా. టి.రాజేశ్వరరావు గారు ఈ అంశాన్ని సభలో లేవనెత్తారు. అనాడు ఉన్న ప్రభుత్వానికి ధైర్యం, స్తోమత లేక విచారణ జరిపించలేదు. మేము వచ్చిన తరువాత విచారణ జరిపించడం జరిగింది. ఈ కేసు సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చిన తరువాత ఒక కోటి 9 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు తెలిసింది. అందులో 36 లక్షల రూపాయలు రికవరీ చేశాము. దాదాపు 50 మందిని సస్పెండ్ చేశాము.

శ్రీ కె.బాపిరాజు:- మీరే సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చారా? లేక....

శ్రీ కె.శ్రీహరి:- ఈ యింక్వయిరీ జనవరి, 1995లో వేయడం జరిగింది. 50 మందిని సస్పెండ్ చేశాము. ఇందులో కొంత మందిపై విచారణ జరిపి రీ ఇన్‌స్టేట్ చేయడం కూడా జరిగింది. 40 లక్షల రూపాయలు దుర్వినియోగం చేసిన ఒక హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు. అతనిని డిస్మిస్ చేశాము. జుడిషియల్ కస్టడీలో ఉన్నాడు. అతనిపై క్రిమినల్ కేసులు పెట్టాము. అవినీతికి పాల్పడిన ఏ ఒక్క అధికారిని రక్షించాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు. అది మా లక్ష్యం కాదని సభ్యులకు తెలియజేస్తున్నాను.

అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కి సంబంధించి 70 లక్షల రూపాయల పుస్తకాలు

కొనుగోలు చేశారనీ, అందులో కూడా డబ్బు దుర్వినియోగమయిందని చెప్పారు. ఈ ప్రశ్న కూడా శాసనసభలో వచ్చింది. ఆరోజు నేను చెప్పాను. 70 లక్షల రూపాయల విలువ గల పుస్తకాలు కొనుగోలు చేయలేదనీ, కేవలం 36 లక్షల రూపాయల విలువైన పుస్తకాలు మాత్రమే కొనుగోలు చేశాము. ఈ కేసుని విజిలెన్స్ కమిషన్‌కి అప్పజెప్పడం జరిగింది. ఆ రిపోర్టు రాగానే సంబంధిత అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సారయ్య గారు మాట్లాడుతూ గత సంవత్సరం (1995-96)లో 350 కోట్ల రూపాయలు బడ్జెటులో ఉంటే 1996-97కి 351 కోట్లు మాత్రమే ఉందని, పెరుగుదల లేదని చెప్పారు. నేను తెలియజేసేది ఏమంటే గతంలో ఓల్డ్ ఏజ్ పెన్షన్, అగ్రికల్చర్ లేబర్ పెన్షన్ ఈ రెండూ కూడా సాంఘిక సంక్షేమ శాఖలోనే ఉండేవి. ఈ సంవత్సరం వాటిని పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేయడం జరిగింది. ఆ విధంగా 29 కోట్ల రూపాయలు సాంఘిక సంక్షేమ శాఖ నుంచి పంచాయతీరాజ్ శాఖకు బదిలీ అయినవి. ఇవి పరిగణనలోకి తీసుకొంటే 380 కోట్ల రూపాయలు అవుతుంది. అంటే 31 కోట్ల రూపాయల పెరుగుదల ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

స్టేషన్ ఘనపూర్‌కి సంబంధించి ఒక విద్యార్థి చనిపోయాడని చెప్పారు. ఆ విద్యార్థి బ్రయిన్ ట్యూమర్ అనే వ్యాధి వల్ల చనిపోయాడని చెపుతున్నాను. దీనికి కూడా మీరు మంత్రిగారి నియోజకవర్గం అంటే నేనేమి సమాధానం చెప్పాలి. గౌరవ సి.పి.ఐ. సభ్యులే ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె.శ్రీరాములు గారు మాట్లాడుతూ వెస్ట్ గోదావరి జిల్లా, డెవ్యూటీ డైరెక్టర్, సాంఘిక సంక్షేమ వారు అనేక అవకతవకలకు పాల్పడ్డారని చెప్పారు. వీటిపైన విచారణ జరిపించమని చెప్పారు. ఈ అంశం 304 నిబంధన క్రింద రాబోతోంది. అప్పుడు పూర్తి వివరాలు తెలియజేస్తానని చెపుతున్నాను. శ్రీకాకుళం జిల్లాకి సంబంధించి రెండు గ్రామాలలో ల్యాండ్ ఆక్విజిషన్ చేయాలని చెప్పారు. అటువంటి ల్యాండ్ ఆక్విజిషన్ ప్రతిపాదన మా దగ్గర లేదు. ఒకవేళ ప్రష్ అప్లికేషన్ ఇస్తే దానిపైన చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్.సి.పి.కి సంబంధించి ఒక మంచి సూచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఎస్.సి.పి.ని సరిగా ఉపయోగించడం లేదు. దానికి గాను అక్టోబరు నెలలో 16, 17వ తేదీలలో వెల్ఫేర్ మినిస్టర్ల కాన్ఫరెన్స్ జరగబోతోంది. అప్పుడు నేను ఈ నబ్జక్టుపై ఈ అంశాలన్ని రాష్ట్రప్రభుత్వం తరపున లేవనెత్తాలనుకొంటున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దీని విషయమై ఒక లెజిస్లేషన్ చేయాల్సి ఉంది. అన్ని రాష్ట్రాలలో తప్పనిసరిగా ఎస్.సి.పి.ని, అలొకేషన్ విషయంలో, ఖర్చు చేసే విషయంలో అమలు జరిపే విధంగా చర్యలు తీసుకోడానికి నేను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తాను.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- మన రాష్ట్రంలో సెపరేట్ బడ్జెటు క్రియేట్ చేయండి.

Sri K. Srihari:- That we will examine. But it is a central subject and I think it will be more feasible if we have a Government

of India Legislation. ఈ విధంగా ఈ సంవత్సర కాలంలో షెడ్యూల్డ్ కులాల వారి యొక్క అభ్యున్నతికి, సంక్షేమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. చాలా మంది కోత తీర్మానాలు ప్రవేశపెట్టారు. కోత తీర్మానాల ద్వారా మీరు నా దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను నేను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను. ఆ ప్రయత్నాలను మీకు ఎప్పటికప్పుడు తెలియజేస్తానని చెపుతున్నాను. గౌరవ సభ్యులు కోత తీర్మానాలను ఉపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను. అలాగే నేను ప్రవేశపెట్టిన సాంఘిక సంక్షేమ డిమాండ్స్‌ను సహృదయంతో ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్: క్లారిఫికేషన్స్ తరువాత తీసుకొందాము. మంత్రుల రిప్లయిలు అయిపోయిన తరువాత క్లారిఫికేషన్స్.

(అంతరాయం)

శ్రీ టి.దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, వారు అన్ని డిమాండ్స్ పైన కలిపి మాట్లాడారు. మేమందరం కూడా రిప్లయిలు ఇచ్చినాక క్లారిఫికేషన్స్ అడిగితే మేము చెపుతాము.

(అంతరాయం)

8.40 ద్రా. *శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-* అందరు మంత్రులు సమాధానం యిచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగాలి. బాపిరాజు కూడా లెజిస్లేషన్ ఎఫైర్స్ మినిస్టరుగా పనిచేశారు. వారు ఏ పద్ధతిలో చేశారో అదే విధంగా ఇప్పుడు నడుస్తున్నది. మరి ఈరోజు వారు కొత్తగా అడగడం నాకు విచిత్రంగ వుంది. దయచేసి let us not deviated from the conventions.

Chairman:- Now, reply by the Minister for Tribal Welfare.

శ్రీ కె.బాపిరాజు:- వారు ప్రెసిడెంట్ అన్నట్లుగా చెపుతున్నారు. అదేదో గతంలో చేసినట్లు, రూల్ పొజిషన్ చెప్పినట్లుగా చెప్పారు. మంత్రిగారు మంత్రిగారు అంటూ అన్ని రకాల శ్రమవడి చెప్పక్కరలేదు. We will be briefed. We will confine to one question for each member. ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రశ్న వేయడం సరిపెట్టుకోవడం జరుగుతుంది. రాజుగారు దయచేసి కూర్చోండి.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, నేను బాపిరాజు గారిని కూర్చోమని చెప్పేంత సాహసం చేయను. Because it is not done that way, I appeal to the chair that there is no new ground to create a new precedent.

Chairman:- I will give opportunity to all. Please cooperate.

శ్రీ జి.నగేష్:- వెల్ఫేర్ డిమాండ్స్‌పై దాదాపు 12 మంది మాట్లాడడం జరిగింది. అందులో ట్రైబల్ వెల్ఫేర్ పైన 9 మంది మాట్లాడారు. అయితే వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖను తీసుకుని అది రాష్ట్రంలో జరుపుతున్న కార్యక్రమాలను గూర్చి వివరించారు. గిరిజనుల పితిగతులను గమనించి వారిని

ఏవిధంగా ముందుకు తీసుకురావాలన్న ఆలోచనతో ఈ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహించింది. అందులో ముఖ్యంగా వారికి విద్యను నేర్పేందుకు గాను పథకాలను చేయడం జరిగింది. నేడు మనం చూసినట్లయితే గిరిజనులలో అక్షరాస్యతా శాతం చాలా తక్కువగా వుంది. 17, 18 శాతం కన్నా ఎక్కువ లేదు. కనుక దానిని అధిగమించాలన్న ఉద్దేశ్యంతో, ముందుగా వారిలో ఆర్థిక సామాజిక, అసమానతలను తొలగించాల్సి వుంది. అవి తొలగినప్పుడే వారు ముందుకు పోగలుగుతారు. కనుక యుద్ధ ప్రాతిపదికపై కార్యక్రమాలను అమలు చేయాల్సి వుంది. అందులో యూనివర్సల్ ప్రైమరీ ఎడ్యుకేషన్ పథకం ఒకటి. మన రాష్ట్రంలో 4 వేల ప్రాథమిక పాఠశాలలున్నాయి. అనేక ఆశ్రమ పాఠశాలలు వున్నాయి. గిరిజన విద్యాభివృద్ధి జరగాలంటే ఆశ్రమ పాఠశాలల ఆవశ్యకత చాలా వుంది. ఆ విధంగా వివిధ ప్రాంతాలోని గిరిజన బాల బాలికలను ఆశ్రమ పాఠశాలలో చేర్చుకొని వారికి విద్యను గరపడం ద్వారా కూడా గిరిజనులలోని నిరక్షరాస్యతను మాపవచ్చు. అందుకొరకు ఈ ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపట్టుతున్నది. గిరిజన జనాభా అధికంగా వున్నచోట్ల ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలను మరియు ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను ఎక్కువ చేసి వారిలో చైతన్యాన్ని తెచ్చి వారందరినీ నాగరిక సమాజంలోకి తెచ్చేందుకు చక్కని కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపడుతున్నది. టి.డి.పి. ప్రభుత్వం గిరిజన, హరిజన కులాల వారిలో అక్షరాస్యతను పెంచేందుకు చక్కని ప్రణాళికలను చేపట్టవలసి వుందని మొన్న రెడ్యా నాయక్ గారన్నారు. వారు యిప్పుడు నేను సమాధానం యిస్తున్నప్పుడు లేరు. వారు కూడా వుంటే బాగుండేది. ఏది ఏమైనా మా టి.డి.పి. ప్రభుత్వం గిరిజనులలోని అక్షరాస్యతను పెంపొందించడానికి అనేక విధాలుగా పాటుపడుతున్నదని, కార్యక్రమాలను చేపడుతున్నదని సభాముఖంగా తమ ద్వారా మనవి చేసుకొంటున్నాను.

(అంతరాయం)

శ్రీ బాపిరాజు గారు మాట్లాడుతూ, గిరిజనుల కోసం విద్యా కార్యక్రమాలను మా ప్రభుత్వం చేయలేదన్నారు. 1983లో ఈ రాష్ట్రంలో గిరిజనుల ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలలెన్ని వున్నాయో, ఈనాడు ఎన్ని వున్నాయో చూస్తే మనకు తెలుస్తుంది. నేడు దాదాపు 3 వేల 377 ప్రాథమిక పాఠశాలలు వున్నాయి. ఈ సంవత్సరం 400 ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలను మంజూరు చేయడం జరిగింది. ఒకప్పుడు రెసిడెన్షియల్ పాఠశాలలు 3 మాత్రమే వుండేవి.

1996లో 43 రెసిడెన్షియల్ పాఠశాలలను మేము ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ ఆశ్రమ పాఠశాలలో సరైన ఫలితాలు రావడం లేదని అంటున్నారు. కాని అది సత్యదూరం. మన రాష్ట్ర ప్రభుత్వం గిరిజనాభివృద్ధి కోసం ఈ సంవత్సరం 60 ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించింది. ముఖ్యమంత్రి గారు వీరి అభివృద్ధి కోసం అభివృద్ధి కార్యక్రమాలను, వాటి అమలు విధానాన్ని ప్రకటించారు. అయితే శ్రీ సురేష్ రెడ్డి గారు మాట్లాడుతూ గిరిజనాభివృద్ధి కొరకు ఏ విధమైన కార్యక్రమాలను చేపడుతున్నారని ప్రశ్నించారు. అయితే ముందుగా నేను గిరిజనాభివృద్ధి కొరకు తీసుకోబడిన కార్యక్రమాలను చెప్పిన తరువాత వారికి సమాధానం చెపుతానని

తమ ద్వారా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో 2 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిల్లా పరిషత్తు స్కూల్సులో కాని ప్రభుత్వ స్కూల్సులో కాని గిరిజనుల కోసం ప్రత్యేకమైనటువంటి ఈ పోస్టులను త్వరలోనే భర్తీ చేయడానికి జి.ఓ.లు జారీ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాలలో వాళ్ల యొక్క అక్షరాస్యతను పెంచడానికి ఒక్కొక్క విద్యార్థికి 3 కలోల చొప్పున బియ్యం ఇస్తున్నది. గిరిజన పిల్లలను స్కూలుకు రప్పించడం కోసం ఆయా ప్రాంతాలలో దశలవారీగా మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది. ఆశ్రమ పాఠశాలలను మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాలలుగా జిల్లా స్థాయిలో హైస్కూల్సుగాను చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో 1986 సంవత్సరంలో స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు గిరిజన విధానంపై ఒక మంచి కార్యక్రమం తీసుకోవడం జరిగింది. 1986 నుంచి గిరిజనుల యొక్క అభివృద్ధి కోసం కార్యక్రమాలు తీసుకోవడం ఒక మంచి స్వర్ణ యుగంగా భావించడం జరుగుతావున్నది. గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి మూడు వేల పాఠశాలల్లోని ఖాళీలను గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి యువకులతోటే భర్తీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి కార్యాలయాలలో దాదాపు 130 కేటగిరీస్‌కు సంబంధించినటువంటి ఉద్యోగాలను గిరిజనులకే కేటాయించడానికి నిర్ణయం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు గారు గిరిజన విధానాన్ని ప్రకటించిన తరువాత గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి వారికి నిత్యావసర వస్తువులు సరఫరా చేయడం కోసం 200 డి.ఆర్. డిపోలను ఏర్పాటు చేయడం జరిగింది. దాంట్లో 184కి మంజూరు ఇవ్వడం జరిగింది. 1996 సంవత్సరాన్ని నీటి పారుదల సంవత్సరంగా ప్రకటించడం జరిగింది. గత సంవత్సరం బడ్జెట్‌లో 10 కోట్లుగా ఉన్నటువంటి దానిని ఈ సంవత్సరం 26 కోట్ల రూపాయలకు పెంచుతూ కేటాయించడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో ఉన్నటువంటి సాగునీటి సౌకర్యాలు చేపట్టడానికి, రైతులకు దాదాపు 75 వేల హెక్టార్లలోనీటి పారుదల సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో 9వ పంచవర్ష ప్రణాళికలో పెట్టడం జరిగింది. సహకార సంస్థల ద్వారా గిరిజనులకు రుణం ఇవ్వడం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం కూడా జరుగుతున్నది. ఇంటర్‌నేషనల్ ఫండ్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామును తెలంగాణా జిల్లాలు అయినటువంటి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు వర్తింపచేశాము. ఐఫాడ్ సెకండ్ ప్రాజెక్టు క్రింద 37,810 కుటుంబాలకు 1016 గ్రామాలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఇప్పటికి 8 కోట్ల 34 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. హై పవర్ కమిటీలో ముఖ్యమంత్రి గారు చైర్మన్‌గా సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులు, హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ అందరూ కూడా సభ్యులుగా ఉంటారు. నమ్మక్క సారక్క జాతరని స్టేట్ ఫెస్టివల్‌గా చేయడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో రక్షణ చట్టాలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతున్నది. చాలామంది సభ్యులు కట్ మోషన్స్ ఇచ్చారు. వాటిని ఉపసంహరించుకొని నా పద్దులను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

8.50 ప్రా.

శ్రీ కె.దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, వెనుకబడిన తరగతులకు సంబంధించి ఆరుగురు సభ్యులు సూచనలు ఇచ్చారు. వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సమాజంలో నూటికి 50 శాతం మంది తమ యొక్క చేతివృత్తులనే స్వయంగా చేసుకొంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఈ ప్రజానీకానికి గుర్తింపు వచ్చిన సంగతి మీ ద్వారా సభ్యులకు గుర్తు చేస్తున్నాను. వెనుకబడిన తరగతుల వారిని ముందుకు తీసుకుపోవడానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది. వారిని రాజకీయంగా పైకి తీసుకురావడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్న విషయాన్ని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

9.00 ది.

అధ్యక్షా, ఈనాడు ఈ వర్గాలను విద్యావరంగా ముందుకు తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో హాస్టల్స్‌ను కట్టడం జరిగింది. అయితే హాస్టల్స్‌లో వున్న లక్షలాది మంది విద్యార్థుల్ని మంచి విద్యావంతుల్ని చేయాలన్న ఉద్దేశంలో క్రమేపీ ఈ హాస్టల్స్‌ను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చాలని, ఒక టైం బౌండ్ ప్రోగ్రాంను ఏర్పాటుచేసి ఈ విధంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోందని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈనాడు రెసిడెన్షియల్ స్కూల్స్ చాలా చక్కగా వుండి, రిజల్ట్స్ బాగా వస్తున్నాయి. పిల్లలు కూడా ఎట్రాక్ట్ అవుతున్నారు. కాబట్టి అందుకు కృషి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని అందరికీ తెలియజేస్తున్నాను. మీకు తెలుసు, గతంలో డైట్ ఛార్జెస్ క్రింద 150 రూపాయలు ఇవ్వడం జరిగేది, 16.1.96 నుంచి దానిని 210 రూ.లకు పెంచడం జరిగింది కాబట్టి అప్పటికీ ఇప్పటికీ కొంత మెరుగైన ఆహారాన్ని ఇచ్చేందుకు ప్రభుత్వం చర్య తీసుకొందని తెలియజేస్తున్నాను. ఇక అప్పటికీ, ఇప్పటికీ కొన్ని మార్పులు వచ్చాయి కాబట్టి ఇన్‌కం లిమిట్‌ను పెంచాలని చాలా రోజులుగా విద్యార్థులు కోరిన విషయం మీకు తెలుసు. అందువల్ల అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్స్‌ను పొందడానికి ఇన్‌కం లిమిట్‌ను 12 నుంచి 15 వేల వరకూ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పొందడానికి 12 నుంచి 18 వేల వరకూ, ప్రొఫెషనల్ కోర్సులలోని విద్యార్థులకు సంబంధించి 12 నుంచి 24 వేల రూపాయలకు పెంచడం జరిగింది. అదేవిధంగా వెనుకబడిన తరగతుల వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచాలన్న ఉద్దేశంతో ఐ.ఆర్.డి.పి. ప్రోగ్రామ్స్ వంటి ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల క్రింద ఆర్థత పొందడానికి ఇన్‌కం లిమిట్‌ను 6 వేల నుంచి 11 వేలకు పెంచడం జరిగిందని మనవి చేస్తున్నాను. అట్లాగే ఇదివరలో ఋణాలు ఇచ్చేటప్పుడు 5 వేల రూపాయలు మార్జిన్ మనీ క్రింద ఇవ్వడం జరిగేది, వివిధ యూనిట్స్‌ను ఏర్పాటు చేయడానికి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మార్జిన్ మనీని 5 వేల నుంచి 10 వేల రూపాయలకు పెంచామని కూడా మనవి చేస్తున్నాను. ఇక అన్నింటి కంటే ప్రధానంగా సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందిన పేద రైతులకు 10 వేల బోర్సును ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకు 50 కోట్లు ఖర్చు పెడుతున్నాం, ఆ ప్రోగ్రామ్ కూడా ప్రారంభమైందని మనవి చేస్తున్నాను. ఇక మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే గతంలో లా ఆఫీసర్స్‌కు రిజర్వేషన్ ఉండేది, కాని వారి పుణ్యమా అని గత ప్రభుత్వంలో లా ఆఫీసర్స్‌కు వున్న రిజర్వేషన్‌ను ఎత్తివేసారు, గతంలో సభలో అందోళన చేసినా, సభ్యులు చాలా

చర్చ చేసినా దాని గురించి పట్టించుకోలేదు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత లా ఆఫీసర్స్ పోస్టులలో కూడా బి.సి.లకు రిజర్వేషన్ కల్పించిందని తెలియ జేస్తున్నాను. దానికి సంబంధించిన జి.ఓ.ను కూడా మేము రిలీజ్ చేశామని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఉద్యోగాలలో కేరీ ఫార్వర్డ్ ప్రిన్సిపుల్ బి.సి.లకు ఏనాడూ లేదు, ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి మాత్రమే కేరీ ఫార్వర్డ్ సిస్టం వుండేది. కాని ఈ ప్రభుత్వం బి.సి.లకు కూడా ఆ సిస్టాన్ని వర్తింపచేసింది. అందుకు సంబంధించిన జి.ఓ.ను కూడా విడుదల చేశామని తెలియజేస్తున్నాను. ఇక బి.సి.లకు ఎన్నో విధాలుగా అన్యాయాలు జరుగుతున్నాయి. రిజర్వేషన్‌ను సరిగా అమలు చేయకపోవడం, అదేవిధంగా కొందరు దొంగ సర్టిఫికెట్లు తేవడం - ఇలాంటివెన్నో ఉన్నాయి. ఇచ్చిన రిజర్వేషన్స్ తక్కువగా ఉన్నాయనే ఆందోళన ప్రజానీకంలో ఉంది.కాని ఉన్న రిజర్వేషన్స్ కూడా సరిగా అమలు కావడం లేదు. సరైన విధానాన్ని అవలంబించడం లేదన్న విమర్శ కూడా ఉంది. కాబట్టి దీనిని పటిష్టంగా అమలు చేయడానికి బి.సి. కమిషన్‌కు అధికారాలిస్తూ ఎమెండ్‌మెంట్ తేబోతున్నాం. మొన్ననే బిల్లును కూడా ఇంట్రడ్యూస్ చేశాం. ఈ సెషన్‌లోనే ఆ బిల్లు కూడా పాస్ అవుతుందని తమకు మనవి చేస్తున్నాను. రిజర్వేషన్స్ సరిగా అమలు కావడం లేదని కంప్లెయింట్ వస్తే చట్టపరంగా విచారణ జరపడానికి బి.సి. కమిషన్‌కు ఈ బిల్లు ద్వారా అధికారాన్ని ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని మనవి చేస్తున్నాను. ఆ బిల్లు త్వరలోనే సభ యొక్క ఆమోదం కోసం సభ ముందుకు వస్తుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఈనాడు బి.సి.లకు సంబంధించి రమారమి 38 జి.ఓ.లు ఇష్యూ చేయడం జరిగింది. కమ్మరి, కుమ్మరి, గీత కార్మికులు, గొర్రెల కాపరులు, నాయి బ్రాహ్మలు మొదలైన వారికి అనేక అంశాలలో సరైన ప్రాధాన్యత లేదనే ల్యాండ్స్ కేటాయింపులు చేసేందుకు, కుంటగట్లను రిజర్వ్ చేసేందుకు, చెరువులలో మట్టి తీసుకుపోవడానికి కుమ్మరులకు అవకాశం కల్పించేందుకు - ఇలా అనేక జి.ఓ.లు జారీ చేయడం జరిగింది. వీటి మూలంగా వెనుకబడిన తరగతుల ప్రజానీకానికి కొన్ని బెనిఫిట్స్‌ను కల్పించడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇక గౌరవ సభ్యులు కొన్ని కట్‌మోషన్స్ ఇచ్చారు. వారు చేసిన సూచనలను పరిశీలిస్తాం కాబట్టి దయచేసి వారు ఇచ్చిన కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకొని మేము ప్రవేశపెట్టిన డిమాండ్స్‌ను ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఐ.సీతారామమ్మ:- అధ్యక్షా, మహిళా, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి మొత్తం 14,032.14 లక్షల డిమాండ్‌ను ప్రవేశపెట్టడం జరిగింది, అందులో ప్రణాళిక క్రింద 11,604.60 లక్షలు కాగా ప్రణాళికేతరం క్రింద 2,427.54 లక్షలు కేటాయించడం జరిగింది. ఈ డబ్బుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు, శిశు సంక్షేమం కొరకు వివిధ రకాలైన కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది. సేవా సదనాలు మొత్తం ఆరు ఉన్నాయి. ఈ సేవా సదనాలు అనహాయులైన మహిళలకు, వితంతువులు మొదలైన వారి కోసం ఉద్దేశించబడినవి, అధ్యక్షా, రాష్ట్ర సదనాలు. వీటిని స్టేట్ హోమ్స్ అంటారు. 5 సదనాలు ఈ రాష్ట్రంలో పెట్టడం జరిగింది. ఇకపోతే వీటిలో ఒక్కొక్క చోట 30 మంది వున్నారు. సెలకు

9.10 రా. రు. 210లు చొప్పున ఇవ్వడం జరుగుతోంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం వీరికి భోజన సదుపాయాలు, 3 నుంచి 5 సంవత్సరాలలోపు వారి బిడ్డలతో ఉండడానికి వసతి గృహం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో రెస్క్యూ హోం ఒకటి ఉంది. 1956 వ్యభిచార నిర్మూలన చట్టం క్రింద కోర్టులో కేసులు నిర్ణయం అయ్యే వరకు ప్రభుత్వం ఉదార స్వభావంతో రెస్క్యూ హోమ్స్ పెట్టడం జరిగింది. దగ్గర దగ్గర వారికి శిక్షా కాలంలో ఆహారం, దుస్తులు, వైద్య సదుపాయాలు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఎంతయినా పూనుకుంది. వృద్ధ మహిళల గురించి ఇందాక భారతి గారు అడిగారు. ఓల్డేజ్ హోమ్స్ ఈ రాష్ట్ర ప్రభుత్వం రెండు నడుపుతోంది. చిత్తూరు, హైదరాబాద్‌లో ఉన్నాయి. వారు వృద్ధులకు కూడా అన్నారు. ఇది మహిళా సంక్షేమం కోసం. వృద్ధులకంటే ఆ విషయం సోషల్ వెల్ఫేర్ వారు చెబుతారు. వారికి విన్నవించండి. దిక్కులేని వారికి 60 సంవత్సరాల వయసు వారు సుఖ జీవనం గడవడానికి ఉచిత ఆహారం, ఆశ్రయం, దుస్తులు ఇస్తున్నాము. రు. 210ల చొప్పున రు. 6.67 లక్షలు కేటాయించడం జరిగింది.

ఉద్యోగులకు గృహ వసతి. ఇవి కూడా 21 ఉన్నాయి. బాలికల సదనాలు రాష్ట్రంలో 6 ఉన్నాయి. 10వ తరగతి పాసయిన 15 నుంచి 20 సంవత్సరాల వయసు గల బాలికలు ఇక్కడ నేర్చుకుంటున్నారు. భోజన వసతులు, సదుపాయాలు, సౌకర్యాలు కలుగజేస్తున్నాము. దీనికి కూడా రు. 210లు ఒక్కొక్కరికి ఇవ్వడం జరుగుతోంది.

శిశు విహార్‌లు 3 ఉన్నాయి. ఈ రాష్ట్రంలో హైదరాబాదు, చిత్తూరు, విజయవాడలలో ఉన్నాయి. ఒక్కొక్క విహార్‌లో 30 మంది ఉన్నారు. ఒక సంవత్సరం నుంచి 6 సంవత్సరాల వరకు ఉన్న అనాథ పిల్లలను చేర్చుకుంటాము. బాలవిహార్‌లు 28 ఉన్నాయి. 6 నుంచి 12 సంవత్సరాల పిల్లలను చేర్చుకుంటాము. ఒక్కొక్క విహార్‌లో 30 మంది ఉంటారు. శారీరకంగా, మానసికంగా అభివృద్ధి వరుస్తాము. గ్రంథ పఠనం, లలిత కళలు, చేతి పనులు, సంగీతం నేర్పించడానికి ఒక టీచర్ ఒక ఆయా ఉన్నారు.

ఛైర్మన్:- క్లారిఫికేషన్ అడుగుతారులెండి.

శ్రీమతి ఇ.సీతారామమ్మ:- అయిపోయింది. సంచార క్రచ్‌లు 239 ఉన్నాయి. వీటిలో 23 క్రచ్‌లు గిరిజనుల పిల్లలకు ఇచ్చాము. 116 సంచార క్రచ్‌లలో ఒక్కొక్క దానిలో 30 మంది పిల్లలుంటారు. 6 సంవత్సరాల వయసులోపు వారు ఉంటారు. వ్యవసాయం ఇతర కూలీ పనులకు వెళ్లే వారికి సహాయ సహకారాలు అందజేస్తున్నాము.

మహిళా సాంకేతిక శిక్షణా కేంద్రం దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్ కాలేజిలో ట్రైనింగ్ ఇస్తున్నాము. రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఒక్కటే ఉంది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారికి బాలికలకు ఇంజనీరింగ్, హార్టికల్చర్, డిప్లొమా కోర్సులు, సివిల్ ఇంజనీరింగ్ కూడా పెట్టడం జరిగింది.

ఇకపోతే తెలుగు బాలల శిక్షణా కేంద్రాలు ప్రతి జిల్లాలో పెట్టడం జరిగింది.

హైదరాబాదు, మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లో మొత్తం 20 బాలల శిక్షణా కేంద్రాలు పని చేస్తున్నాయి. దగ్గర దగ్గర 100 మంది మహిళలకు, 30 మంది బాలికలకు ఇక్కడ శిక్షణ ఇవ్వడానికి బాల మహిళా ప్రగతికేంద్రాలు పని చేస్తున్నాయి. కుటీర పరిశ్రమలు వొకేషనల్ ట్రైనింగ్ ఇస్తున్నాము. కుట్టు తయారీ, బేకరీ, కంప్యూటర్స్, సబ్బుల తయారీ, అగరబత్తీల తయారీ, ముద్రణ, టి.వి., రేడియో, ఎలక్ట్రానిక్స్, స్క్రీన్ ప్రింటింగ్, వృత్తి విద్యలు మొదలైనవి శిక్షణ ఇస్తున్నాము. వారి బిడ్డలకు ఫ్రీ స్కూల్, భోజన సదుపాయాలు కూడా కలుగజేస్తున్నాము. అనియత విద్య బాలల కేంద్రాలలో వోపెన్ చేసి చెబుతున్నాము. డిప్లొమా కోర్సులు ఇస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార సంస్థ 1975లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 20 శాతం మార్జిన్ మనీ ఇవ్వడం జరుగుతోంది. 80 శాతం డబ్బు బ్యాంకుల ద్వారా ఇస్తున్నాము. సంవత్సరానికి 28.60 లక్షలు మంజూరు చేయగా ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

మహిళల రిజర్వేషన్ మీకు తెలిసిందే. ఈరాష్ట్రంలో ఎప్పుడూ ఎక్కడా కనీవినీ ఎరుగనిరీతిలో మాముఖ్యమంత్రి, ప్రియతమనాయకుడు నారా చంద్రబాబునాయుడు గారు 1996లో జి.ఓ.ఎం.ఎస్.నెం. 41 ద్వారా రిజర్వేషన్స్ ఇవ్వడం జరుగు తోంది. ఎక్కడా, ఏ రాష్ట్రంలో లేని పరిస్థితి ఇవ్వాళ ఈ రాష్ట్రంలో 33 1/3 పర్సెంట్ మహిళలకు ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

అధ్యక్షా, ఏమిటండి? చెప్పాలి. చెప్పనివ్వండి. మహిళలు మాట్లాడుతుంటే చెప్పవద్దు, చెప్పవద్దు అంటారా? బాలికల సంరక్షణా వధకం ఎక్కడా, ఏ రాష్ట్రంలో కూడా, ఏ దేశంలో కూడా లేదనుకుంటాను. మొట్టమొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో పెట్టడం జరిగింది.

9.20 రా.

స్టేట్ మహిళా కమిషన్ వేయడానికి బిల్ ప్రవేశపెడుతున్నాము. ప్రపోజల్ పంపించాము. జి.ఓ.ఎం.ఎస్. నెం. 12 దీనిలో ఈ యొక్క కమిషన్ వేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వమే ఎక్కడా, ఏ రాష్ట్రంలోనూ కూడా మహిళా కమిషన్ పెట్టలేదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గారి ఆధ్వర్యంలోనే జరుగుతోంది. కాబట్టి మహిళా సంక్షేమానికి నాంది అని ఈ సభకు తెలియజేస్తున్నాను. మహిళల కొరకు, బిడ్డల కొరకు, పిల్లల కొరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందంజ వేస్తున్నదని సభకు విజ్ఞప్తి చేస్తున్నాను. స్వామిదాసు గారు, విద్యాసాగరరావు గారు, అరుణ, ఆంజనేయులు గారు, భారతి గారు మాట్లాడారు. ఇందాక విద్యాసాగర రావు గారు చెబుతూ పురుషాధిక్య సమాజం. ఆ సమాజంలో 33 పర్సెంట్ అన్నారు. రిజర్వేషన్ ఏది? మహిళలు ఎక్కడున్నారు అన్నారు. ఇవ్వాళ మీరు మాట్లాడింది ఎంతమంది మాట్లాడారు? మీరు మహిళా సంక్షేమం గురించి ఏమీ మాట్లాడకుండా ఏదేదో మాట్లాడి రిజర్వేషన్ వచ్చేసరికి ఏది అని అడుగుతున్నారు. విద్యాసాగరరావు ఇక్కడ లేరు. ఎక్కడికి వెళ్లారో? నాకు తెలియడం లేదు.

(సభలో నవ్వులు)

ఐక్యరాజ్య సమితి స్టడీ అని చెప్పారు. దానిలో ఏమి చెప్పారంటే మహిళల శ్రమ డబ్బు రూపంలో చెప్పారు. కాని అది వెలకట్టలేనిది. వారు డబ్బు రూపంలో వెబుతున్నారు. ఏ పరిస్థితులలోను మహిళల శ్రమ, మహిళల శక్తిని ఎవరూ కూడా వెలకట్టలేనిది, తూకం వేయలేనిది. ఇంకొక మాట చెప్పారు. చట్టసభలలో కూడా రిజర్వేషన్ పెట్టాలని అన్నారు. ఇక్కడ అసెంబ్లీలో కూడా చాలా తక్కువ మంది ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడో 33 వర్సెంట్ రిజర్వేషన్‌కు రికమెండ్ చేసి పంపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాళ రాజ్యసభలో కాని, పార్లమెంట్‌లో కాని పాస్ చేయకుండా సెలక్టు కమిటీకి పంపించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ శాసనసభలో 33 1/3 రిజర్వేషన్ కావాలని ఎప్పుడో కేంద్రానికి పంపించారు.

ఆడపిల్లల విషయానికి వస్తే చాలా తక్కువ మంది ఉన్నారని ఇక్కడ ఎందుకిలా జరుగుతోందని మహిళా సంక్షేమ మంత్రి చెప్పాలని అడిగారు. గర్భస్థ శిశు హత్యలు నివారించాలని చెప్పారు. (నవ్వులు) ఈ రాష్ట్రంలో గర్భస్థ శిశు హత్యలు జరగడం లేదు. గర్భంలోనే ఆడపిల్లలను హత్య చేసే విధానం ఈ రాష్ట్రంలో లేదు. రాజస్థాన్‌లో, గుజరాత్‌లో ఉంది. వారు ఈ విషయం చెప్పడం చాలా విచారకరం. అధ్యక్షా, ఇవ్వాళ సంఖ్య చెప్పమన్నారు. ఆడవారు ఎంత మంది ఉన్నారు? మగవారు ఎంతమంది ఉన్నారు? మన రాష్ట్రంలో మహిళల సంఖ్య 3 కోట్ల 27 లక్షల 83 వేలు. పురుషుల సంఖ్య 3 కోట్ల 37 లక్షల 25 వేలు. 60 వేల తేడాతో ఉన్నాము. పురుషాధిక్య సమాజం కాబట్టి 60 వేల తేడాలో ఉన్నామని చెప్పి మీ ద్వారా మనవి చేస్తున్నాను. రాబోయే రోజులలో ఇంతకన్నా ఎక్కువ 4 కోట్ల మహిళలు రావచ్చు. భారతి గారు చెప్పారు. గుంటూరు జిల్లాలో క్రెచ్‌లు లేవు. ఎక్కడా సరిగా పని చేయడం లేదు అన్నారు. అమ్మా, గుంటూరు జిల్లాలో ఉన్నాయి. విజయపురిలో ఉంది. చిలకలూరిపేట, గుంటూరులో 4 క్రెచ్‌లు ఉన్నాయి.

ఛైర్మన్:- బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీమతి ఇ.సీతారామమ్మ: క్రెచ్‌లు అక్కడ బాగానే పనిచేస్తున్నాయి. బాల్వాడీలు కూడా బాగానే పని చేస్తున్నాయి. బాల విహార్‌లు కూడా బాగానే పని చేస్తున్నాయి. అనాథ బాలల సంక్షేమం కోసం శిశు సదనాలు పెట్టాము. అవి కూడా బాగానే పని చేస్తున్నాయి. పిల్లల దత్తత విషయంలో ఈ శాఖ ద్వారా 9 మంది పిల్లలను దత్తతకు ఇవ్వడం జరిగింది. 16 దత్తతల విషయం పరిశీలనలో ఉన్నాయి. వృద్ధ మహిళల సదనాలు ఎక్కడా సరిగా పని చేయడం లేదన్నారు. బాగానే పని చేస్తున్నాయి. అందుచేత ఈ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఈ వృద్ధ మహిళల కోసం వారి సంక్షేమం కోసం అవసరం అయితే ఇంకా ఎక్కువ ఎమౌంట్ బడ్జెట్‌లో కేటాయించగలమని మనవి చేస్తున్నాను.

ఛైర్మన్:- హౌసింగ్ రిప్లయ్ కూడా ఇవ్వాలి. కంప్లీట్ చేయండి.

శ్రీమతి ఇ. సీతారామమ్మ:- చిరంజీవి అరుణ అడిగిన దానికి యు.డి.సి.లు,

టైపిస్టులు, స్టోర్ కీపర్స్, ఆయా కమ్ కుక్, అటెండర్లు, డ్రైవర్లు, రాత్రి కావలాదార్లను వీరినందరినీ ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తుంది. గవర్నమెంట్‌కి వ్రాశాము. తప్పకుండా రెగ్యులరైజ్ చేస్తాము. బాల ప్రగతి ప్రాంగణాలలో పనిచేస్తున్న వారిని తప్పకుండా పరిశీలించి సహకారం అందజేస్తామని మీ ద్వారా అరుణకు తెలియజేస్తున్నాను. సభ్యులు ఇచ్చిన కట్ మోషన్స్ ఉపసంహరించుకోవలసినదిగా కోరుతూ నేను ప్రతిపాదించిన డిమాండ్స్ నెం. 27 ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

చైర్మన్:- రిప్లయ్ బై ది మినిస్టర్ ఫర్ హౌసింగ్.

శ్రీ కె. జయరాం:- అధ్యక్షా, సమాజంలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల అభ్యుదయం కోసం చేపట్టిన...

శ్రీ కె. బాపిరాజు:- ఇదెక్కడుంది? మేము దాని గురించి మాట్లాడలేదు.

శ్రీ కె. జయరాం:- సోషల్ వెల్ఫేర్ హెడ్‌లో వస్తుంది. ఇది కూడా అందులో ఒక సబ్జెక్ట్. మీరు చూడండి.

శ్రీ కె. రామకృష్ణ:- ఒక్క సభ్యుడు కూడా దీనిపైన మాట్లాడలేదు. మేము మాట్లాడలేదు. మీరు రిప్లయ్ ఇస్తూ పోతే ఎలా?

శ్రీ కె. సుబ్బరాజు:- హౌసింగ్ అంటే చాలా ఇంపార్టెంట్.

చైర్మన్:- డిమాండ్స్‌లో ఇన్‌క్లూడ్ అయింది. చూడండి.

Sri P. Ashok Gajapathi Raju:- There appears to be a little confusion. Housing is a major Demand and it comes under the welfare Demands. That is why the group is answered here. Moreover some members raised some points on Housing. Let it be answered. It gets voted with social welfare. Throughout the country it is uniform. It does not vary. We have 50 Demands. This Demand is covered by welfare. Some 2 or 3 members talked about Housing. Even Mr. Suresh Reddy, in his winding speech, talked about it. We cannot compel anybody. This is the situation. The Minister may be allowed to reply.

9.30 రా. | శ్రీ కె. బాపిరాజు:- దీని మీద ఎంతమంది మాట్లాడారో చెప్పమనండి. ఎవరూ మాట్లాడకుండానే మంత్రిగారు సమాధానం ఎలా చెబుతారు.

(అన్ని ప్రతిపక్ష పార్టీల నుంచి అంతరాయం)

చైర్మన్:- హౌసింగ్ డిమాండ్ అని సెపరేట్‌గా లేదు. సోషల్ వెల్ఫేర్‌లోనే ఇంక్లూడ్ అయి వుంది. కోఆపరేట్ చేయండి.

శ్రీ కె. రామకృష్ణ:- రిప్లయ్ ఇస్తే ఎలా సర్. ముఖ్యంగా గత సంవత్సరం 3

లక్షల ఇళ్లకు ప్లాన్ చేశారు. 7 లక్షల ఇళ్లు కట్టాలని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. ఇది అతి ముఖ్యమైన విషయం. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె ప్రాంతాలలో, గూకుండా, పట్టణాలలో లక్ష ఇల్లు కట్టాలని అంటున్నారు. ఇంత ముఖ్యమైన సబ్జక్ట్ గురించి ఇప్పుడు మాట్లాడిన సభ్యులు ఎవ్వరు మాట్లాడలేదు. అందుచేత రేపు చర్చకు తీసుకోండి. లేదు ఇప్పుడే అయిపోవాలంటే గిలిటన్ చేసుకోండి. మంత్రిగారు రిప్లయ్ చెప్పడం వలన ఉపయోగం లేదు. కావున దీనిపైన కూడా చర్చ జరగాలని నేను మనవి చేస్తున్నాను. రూల్స్ మాకు అంతగా తెలియవు. మంత్రిగారు బుక్ తీస్తే మేము క్రింద కూర్చోవలసి వస్తుంది.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- 50 డిమాండ్లు వున్నాయి. What all you have missed out in the Demand, can be made up in the appropriation Bill. This Demand definitely covers quite a few things, Welfare of S.C.s, land acquisition for house sites, social security and welfare schemes, scholarship to economically poor communities, welfare of physically handicapped, employment promotion programme, special employment programme, Sainik welfare and other related programmes, weaker section housing etc. These things are covered. Now that we have come to the end of it, let the Minister reply. Any clarification can be answered if you are not satisfied or if you like to speak you can raise in the Appropriation Bill.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, తమరే ఆలోచించండి. ఇప్పుడే మంత్రి గారు రిప్లయ్ ఇచ్చే పద్ధతి బాగా లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- రేపు తీసుకోండి సర్.

చైర్మన్:- వెల్ఫేర్ డిమాండ్‌లో కవర్ అయిందని చెప్పారు కదా.

(అంతరాయం)

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, వెల్ఫేర్ డిమాండ్‌లో చాలా అంశాలు వున్నాయి. వాళ్లు చూడలేదు. ఫిజికల్లీ హ్యాండీకాప్ వెల్ఫేర్, హౌసింగ్ వున్నది. ఇవన్నీ డిమాండ్స్‌లో వున్నాయి. వాళ్లు ఏదయినా చెప్పదలచుకుంటే ఎప్రోప్రియేషన్ బిల్లు మీద మాట్లాడవచ్చు. డిమాండ్‌లో చాలా క్లియర్‌గా వున్నది.

శ్రీ కె. జయరాం:- అధ్యక్షా, ముఖ్యమైనది కాబట్టే రిప్లయ్ ఇస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- క్వశ్చన్ వేసినప్పుడు మాత్రం వివరంగా డిమాండ్స్ అప్పుడు మాట్లాడమంటారు. డిమాండ్స్ అప్పుడు అడిగితే సమయం లేదంటారు.

శ్రీ కె. రామకృష్ణ:- ప్రభుత్వానికి మంచి మాట చెబుతున్నాను.

శ్రీ వై. కిష్టారెడ్డి:- ప్రభుత్వానికి మంచి పేరు రావాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాము.

శ్రీ కె. జయరాం:- రామకృష్ణగారు మంచి మాట చెబుతామని అంటున్నారు. ఇంత పెద్ద డిమాండ్ ఇక్కడ పెడితే మాట్లాడదలచుకొన్న వాళ్లు ఏవీ డిమాండ్స్ వున్నాయో వాటి మీద మాట్లాడాలి. ఇప్పటికి ఆరు రోజుల నుంచీ డిమాండ్స్ మీద చర్చ చేసుకొంటూ కూర్చున్నాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఆరు రోజుల నుంచీ ప్రొద్దున, సాయంత్రము ఇలా కూర్చుంటూనే వున్నాము. ఈరోజే రిప్లయి కావాలి అంటున్నందున రేపటి నుంచి మంత్రులు హౌస్‌లో వుండరా?

చైర్మన్:- దయచేసి కోఆపరేట్ చేయండి. మంత్రిగారు మాట్లాడండి.

శ్రీ కె. జయరాం:- సమాజంలోని బడుగు వర్గాల వారి అభ్యున్నతి కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు పెట్టింది.

